RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

17 వసంతంలోకి వ దిగ్విజయంగా

అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను..

తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణపత్రిక" కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8919586239

కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 362 | ఎడిటర్ : బి. వెంకటేశం | గురువారం, ఏప్రిల్, 10, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-

## అస్వస్థతకు గురైన కేంద్ర మాజీ మంత్రి చిదంబరం

### గుజరాత్‌లోని ఆసుపత్రికి తరలింపు

విపరీతమైన వేడి కారణంగా డీహైడ్రేషన్‌కు గురయ్యారని వెల్లడి

ప్రస్తుతం తాను క్షేమంగా ఉన్నానంటూ చిదంబరం ట్వీట్



కాంగ్రెస్ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి పి.చిదంబరం అస్వస్థతకు గురయ్యారు. మంగళవారం గుజరాత్‌లోని సబర్మతి ఆశ్రమంలో జరిగిన సీడబ్ల్యూసీ సమావేశంలో ఆయన ఒక్కసారిగా సొమ్మసిల్లి పడిపోయారు. దీంతో కార్యకర్తలు వెంటనే ఆయనను స్థానిక ఆసుపత్రిలో చేర్పించారు. చిదంబరం అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చేరిన విషయం సోషల్ మీడియా ద్వారా ప్రజలకు తెలిసింది. దీంతో మంగళవారం రాత్రి చిదంబరం ట్విట్టర్ వేదికగా స్పందిస్తూ తన అనారోగ్యంపై వివరణ ఇచ్చారు. అధిక వేడి కారణంగా డీహైడ్రేషన్‌కు గురయ్యానని పేర్కొన్నారు. అన్ని పరీక్షలు సాధారణంగా ఉన్నాయని, ప్రస్తుతం తాను క్షేమంగా ఉన్నానని పేర్కొన్నారు. మరోవైపు ఆయన కుమారుడు కార్తి చిదంబరం మీడియాతో మాట్లాడుతూ తన తండ్రి ఆరోగ్య పరిస్థితిపై స్పందించారు. తీవ్రమైన వేడి, డీహైడ్రేషన్ కారణంగానే ఆయన అస్వస్థతకు గురయ్యారని చెప్పారు. హృదయ, న్యూరో వైద్య నిపుణులతో సహా అత్యవసర వైద్య బృందం ఆయనను పరీక్షించిందని, అన్ని వైద్య పరీక్షలు సాధారణంగానే ఉన్నాయని తెలిపారు. ప్రస్తుతం ఆయన స్థానిక జైడస్ ఆసుపత్రిలో వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారని వివరించారు.

# రాహుల్ తెలంగాణకు వచ్చి హామీలు ఇచ్చారు...

## అమలు చేసి చూపించాం: రేవంత్

### అహ్మదాబాద్‌లో జరిగిన ఏఐసీసీ సమావేశంలో రేవంత్



**హైదరాబాద్,ఏప్రిల్,9,తెలంగాణ పత్రిక:** తెలంగాణలో రాహుల్ గాంధీ పాదయాత్ర సందర్భంగా కుల గణనతో సహా పలు హామీలు ఇచ్చారని, ఆయన ఇచ్చిన మాట ప్రకారం వాటిని తమ రాష్ట్రంలో అమలు చేసి చూపించామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. అహ్మదాబాద్‌లో జరిగిన ఏఐసీసీ సమావేశంలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. రానున్న రోజుల్లో బీజేపీని ఓడించే బాధ్యతను ప్రతి కాంగ్రెస్ కార్యకర్త తీసుకోవాలని అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేస్తున్న విభజన రాజకీయాలకు వ్యతిరేకంగా ప్రజలను ఏకం చేసేందుకు సబర్మతి ఒడ్డున సమావేశమయ్యామని, గాంధీజీ ఆలోచనలకు అనుగుణంగా దేశాన్ని ముందుకు తీసుకువెళ్లేందుకు రాహుల్ గాంధీ నాయకత్వంలో తాము ప్రయత్నిస్తున్నామని తెలిపారు. రాహుల్ గాంధీ కులగణన, రైతు రుణమాఫీ, నిరుద్యోగ నిర్మూలన, మహిళల సంక్షేమానికి కట్టుబడి ఉన్నట్లు తెలంగాణలో పాదయాత్ర చేసిన సమయంలో చెప్పారని గుర్తు చేస్తూ, వాటిని అవచేస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు.

## తోక లేని యుద్ధ విమానం...

చైనా ఆవిష్కరణ

చైనా మరోసారి సంచలన ఆవిష్కరణతో ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచింది. సాంప్రదాయ విమానాలకు భిన్నంగా, తోకలేని యుద్ధ విమానాన్ని అభివృద్ధి చేసింది. చైనాలో ఓ జాతీయ రహదారిపై తక్కువ ఎత్తులో ప్రయాణిస్తూ ఈ విమానం కెమెరా కంటికి చిక్కింది. ఈ వినూత్న డిజైన్ విమానం పనితీరును మెరుగుపరచడమే కాకుండా, రాడార్లకు చిక్కకుండా ఉండేలా చేస్తుందని నిపుణులు భావిస్తున్నారు. ఈ ఆరో తరం యుద్ధ విమానం %జే%-36 పేరుతో చైనా వైమానిక దళంలో చేరనున్నట్లు తెలుస్తోంది. తోక లేకపోవడం వల్ల విమానం బరువు తగ్గడంతోపాటు, గాలిలో మరింత వేగంగా, సులువుగా విన్యాసాలు చేయగలదని భావిస్తున్నారు. ఇందులో మూడు ఇంజిన్లు అమర్చినట్లు తెలుస్తోంది.

# ఛత్తీస్‌గఢ్‌కు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి...!



కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి రెండు రోజుల పర్యటన నిమిత్తం ఛత్తీస్‌గఢ్‌కు బయలుదేరారు. అక్కడ ప్రపంచంలోని 2వ అతిపెద్ద బొగ్గు గని సౌత్ ఈస్టర్న్ కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్ పరిధిలోని గెవ్రాలో కార్యకలా పాలను సమీక్షిస్తారు. ఒక బిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి మైలురాళ్లను సాధించడంలో కీలకపాత్ర పోషించిన గని కార్మికులతో సహా మైనింగ్ పర్యావరణ వ్యవస్థలోని వాటాదారులతో కేంద్ర మంత్రి సమావేశమవుతారు. ఈ చారిత్రాత్మక మైలురాయిని సాధించడంలో కోల్ మైనింగ్ కుటుంబం చేసిన కృషిని ఆయన ప్రశంసిస్తారు. పరిశ్రమల వాటాదారులతో పాటు, మైనింగ్ రంగానికి సంబంధించిన రోడ్‌మ్యాప్‌పై కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి చర్చిస్తారు. రెండు రోజుల పర్యటలో భాగం గా ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి శ్రీ విష్ణు దేవ్ సాయిని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి భేటీ అవుతారు. భారత ప్రభు త్వానికి చెందిన కోల్ ఇండియా లిమిటెడ్ అను బంధ సంస్థ అయిన సౌత్ ఈస్టర్న్ కోల్ ఇండియా లిమిటెడ్ మెగా ప్రాజెక్ట్ గెవ్రా గని త్వరలో ప్రపంచంలోనే అతిపెద్ద ఓపెన్ కాస్ట్ బొగ్గు గనిగా మారనుంది. ఇది ఏటా ఒక బిలియన్ టన్నుల బొగ్గును ఉత్పత్తి చేయడానికి పర్యావరణ అనుమతి పొందింది. దీని తరువాత, యాజమాన్యం గని విస్తరణకు వేగంగా కృషి చేస్తోంది. తాజాగా ఒక బిలియన్ టన్నుల ఉత్పత్తితో కొత్త రికార్డు సృష్టించింది. ప్రస్తుతం, ప్రపంచంలోనే అతిపెద్ద ఓపెన్ కాస్ట్ బొగ్గు గని యునైటెడ్ స్టేట్స్‌కు చెందిన బ్లాక్ థండర్ మైండ్ నిలిచింది. కానీ ఇప్పుడు త్వరలో ఈ గని ప్రపం చంలోనే అతిపెద్ద బొగ్గు గని అనే అర్హతను కోల్పోతుంది. ఈ రికార్డు కోర్బా జిల్లాలో ఉన్న గెవ్రా కోల్ మైన్స్ పేరు మీద నమోదు చేసుకోనుంది. 1981 లో గెవ్రా గని నుండి మొదటిసారిగా బొగ్గు తవ్వకం ప్రారంభమైంది. గత 43 సంవత్సరాలుగా దేశ ఇంధన అవసరాలను తీరుస్తోంది.

## హైదరాబాద్‌కు ప్రభాకర్ రావు..!?


### ప్రభాకర్‌రావుకు బిగుస్తున్న ఉచ్చు..!

- పాస్‌పోర్ట్ రద్దు - తెలంగాణలో తీవ్ర సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు..




**హైదరాబాద్,ఏప్రిల్,9,తెలంగాణ పత్రిక:** ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడు ప్రభాకర్ రావును రప్పించేందుకు హైదరాబాద్ పోలీసులు చర్యలు చేపట్టారు. అమెరికా కాన్సులేట్-విదేశీ వ్యవహారాల శాఖ సహకారంతో ఆయన్ని ఇండియాకు రప్పించేందుకు ప్రయత్నాలు తీవ్రతరం చేశారు. పాస్‌పోర్టు రద్దు కావడంతో ఇప్పుడున్న పరిస్థితుల్లో ఆయన ఇండియాకు రావాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ కేసులో ఇప్పటికే రెడ్ కార్నర్ నోటీసులు జారీ అయిన సంగతి విదితమే. తెలంగాణలో తీవ్ర సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు క్లైమాక్స్‌కు చేరుకోనుంది. ఈ కేసులో కీలక నిందితుడు, మాజీ పోలీసుల అధికారి ప్రభాకర్‌రావు పాస్‌పోర్ట్ ను రద్దు చేసింది పాస్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా. ఈ విషయాన్ని హైదరాబాద్ పోలీసులకు తెలిపారు. కీలక నిందితుడి పాస్‌పోర్ట్ రద్దు కావడంతో అమెరికాలో ప్రభాకర్‌రావుకు గ్రీన్‌కార్డు వచ్చే అవకాశం లేదు.

## చైనాకు భారీ షాక్ ఇచ్చిన ట్రంప్..!



ప్రతీకార సుంకాలు విధిస్తూ ప్రపంచ దేశాలను వణికిస్తున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చైనాకు గట్టి షాకిచ్చారు. ఆ దేశం నుంచి దిగుమతయ్యే వస్తువులపై ఏకంగా 104 శాతం సుంకాలు విధిస్తున్నట్టు ప్రకటించారు. ఈ దెబ్బతో ప్రపంచ మార్కెట్లు మరోమారు కుదేలయ్యాయి. అమెరికా మార్కెట్లు ఇప్పటికే నష్టాలను చవిచూశాయి. నిన్న ఆసియా మార్కెట్లు కూడా నష్టాల్లోకి జారుకున్నాయి. అమెరికా మార్కెట్లు తొలుత లాభాలతోనే ప్రారంభమయ్యాయి. అయితే, ట్రంప్ ప్రకటన తర్వాత ఒక్కసారిగా కుదేలయ్యాయి. ఎస్అండ్‌పీ 500 సూచీ ప్రారంభంలో 4.1 శాతానికిపైగా లాభంతో ట్రేడ్ అయింది. చివరికి 1.6 శాతం పతనమైంది. ఫిబ్రవరిలో నమోదైన రికార్డు నుంచి ఈ సూచీ ఇప్పటి వరకు 19 శాతం దిగజారింది.

## భారత షూటర్ సురుచికి స్వర్ణం..



ఐఎస్‌ఎస్‌ఎఫ్ షూటింగ్ వరల్డ్ కప్‌లో భారత్ ఖాతాలో మూడో స్వర్ణం చేరింది. మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టోల్ ఈవెంట్‌లో సురుచి ఇందర్ సింగ్ గోల్డ్ మెడల్ కైవసం చేసుకుంది. క్వాలిఫికేషన్ రౌండ్‌లో ఆమె 583 స్కోరుతో టాప్ పొజిషన్‌లో నిలిచింది. ఫైనల్‌లోనూ సురుచి అదే జోరు కొనసాగించింది. ఆరంభంలో కాస్త వెనుకబడిన ఎలిమినేషన్ రౌండ్‌లో పుంజుకుంది. 244.6 స్కోరుతో అగ్రస్థానంలో నిలిచి స్వర్ణం సొంతం చేసుకుంది. 50 మీటర్ల రైఫిల్ 3 పొజిషన్స్ ఈవెంట్‌లో సిఫ్ట్ కౌర్,10 మీటర్ల ఎయిర్ రైఫిల్ కేటగిరీలో రుద్రాంక్ష్ పాటిల్ ఇప్పటికే గోల్డ్ మెడల్ సాధించిన విషయం తెలిసిందే.

## నైట్‌క్లబ్‌లో కూలిన పైకప్పు..

### 98 మంది మృతి...!



శాంటో డొమింగో : డొమినిక్ రిపబ్లిక్‌లో ఘోర ప్రమాదం జరిగింది. నైట్‌క్లబ్ పైకప్పు కూలిపోవడంతో సుమారు 98 మరణించినట్లు అధికారులు తెలిపారు. సుమారు 160 మందికి తీవ్రగాయాలయ్యాయని అన్నారు. 400 మంది అత్యవసర బృందాలు సహాయక చర్యలు చేపడుతున్నాయి. ఈ ఘటన డొమినిక్ రిపబ్లిక్ రాజధాని శాంటో డొమింగ్‌లోని జెట్ సెట్ నైట్‌క్లబ్‌లో జరిగింది. అయితే నైట్‌క్లబ్‌లో ఎంతమంది ఉన్నారనే అంశంపై స్పష్టత లేదని అన్నారు. మృతుల్లో ప్రావిన్షియల్ గవర్నర్, మేజర్ లీగ్ మాజీ బేస్‌బాలర్ పిచర్ ఆక్టావియా డోటెల్‌లు ఉన్నట్లు దేశ అత్యవసర ఆపరేషన్స్ సెంటర్ డైరెక్టర్ జువాన్ మాన్యుయేల్ మెండెజ్ తెలిపారు. పిచర్‌ను ఆస్పత్రికి తరలిస్తుండగా మరణించారని అన్నారు. ప్రముఖ మెరెంగ్యూ గాయకుడు రూబీ పెరెజ్ నిర్వహిస్తున్న కన్సర్ట్‌లో రాజకీయ నేతలు, అథ్లెట్లు, ఇతర ప్రముఖులు హాజరయ్యారు. ప్రదర్శన జరుగుతున్న సమయంలో మంగళవారం రాత్రి ఒక్కసారిగా పైకప్పు కూలిపోయింది. ఈ ప్రమాదంలో చిక్కుకున్న వారిలో ఆయన కూడాఉన్నట్లు సమాచారం. కన్సర్ట్ సమయంలో క్లబ్‌లో 500 నుండి 1000 మంది వరకు ఉన్నట్లు తెలుస్తోంది. అత్యవసర బృందాలు సహాయక చర్యలు చేపడుతున్నాయి.


## సచివాలయంలో... నకిలీ ఉద్యోగుల కలకలం..!

- ఫేక్ ఐడిలతో ఉద్యోగులుగా హాల్ చల్..?!
- ఇద్దర్ని అదుపులోకి తీసుకున్న భద్రతా సిబ్బంది...



**హైదరాబాద్,ఏప్రిల్,9,తెలంగాణ పత్రిక:** తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో నకిలీ ఉద్యోగులు తిరగడం కలకలం రేపింది. ఫేక్ ఐడీ కార్డు మెడలో వేసుకుని నేడు అన్ని సెక్షన్లు తిరుగుతూ హల్చల్ చేస్తున్న ఇద్దర్ని భద్రతా సిబ్బంది అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. ఉన్నతాధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. సెక్రటేరియట్ లో నిఘా పెట్టిన ఇంటెలిజెన్స్ శాఖ.. మంగళవారం ఇద్దరు నకిలీ ఉద్యోగులను అదుపులోకి తీసుకుంది. ఖమ్మం జిల్లాకు చెందిన భాస్కర్ రావు, డ్రైవర్ రవిలు ఫేక్ ఐడీ కార్డులు తయారుచేసి సెక్రటేరియట్ లో దందా చేస్తున్నారని తేలింది. సెక్షన్ ఆఫీసుల్లో తిరుగుతూ అక్కడికి వచ్చిన వారిని మాటల్లో పెట్టి వివరాలు రాబడుతున్నారు. వారి పని పూర్తిచేయిస్తామని నమ్మించి డబ్బులు వసూలు చేస్తున్నారు. నకిలీ ఉద్యోగుల సమాచారంతో అప్రమత్తమైన సచివాలయ భద్రతా సిబ్బంది, ఇంటెలిజెన్స్ శాఖ అధికారులు నిఘా పెట్టారు. ఎస్పీఎఫ్ ఇంటెలిజెన్స్ ఏఎస్ఐ యూసుఫ్, హెడ్ కానిస్టేబుల్ ఆంజనేయులు చాకచాక్యంగా వ్యవహరించి నకిలీ ఉద్యోగులు ఇద్దరినీ రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.

## ఇజ్రాయిల్ దాడలో 20 మంది పాలస్తీనియన్లు మృతి



గాజా: ఇజ్రాయిల్ నివాస భవనాలను లక్ష్యంగా చేసుకుని వైమానిక దాడికి పాల్పడింది. ఈ దాడిలో మహిళలు, చిన్నారులతో సహా 20 మంది పాలస్తీనియన్లు మృతి చెందారు. డజన్లమందికి పైగా గాయాలపాలయ్యారు. మరికొంతమంది శిథిలాల కిందే చిక్కుకుపోయారు. ఈ దాడి తూర్పు గాజా నగరంలోని షుజాయే జిల్లాలో జరిగింది. ఇజ్రాయిల్ బాంబు దాడికి పాల్పడడంతో ఆకాశంలో పొగమేఘాలు కమ్ముకున్నాయి. గాయాలతో ఉన్న వారు గాజా నగరంలోని అల్- అహ్లీ అరబ్ ఆసుపత్రిలో చేర్పిస్తే.. అక్కడ రక్తం అందుబాటులో లేదు. దీంతో రక్తాన్ని దానం చేయాలని బాధితులు వేడుకుంటున్నారని మీడియా వర్గాలు పేర్కొన్నాయి.

# ఆరోగ్యకరమైన సమాజానికి-అంగన్వాడీ కృషి

**- బాలల అభివృద్ధికి బలమైన అడుగు - గర్భిణీ మహిళలు తల్లులకు పోషణపై అవగాహన - ఆరోగ్యానికి మార్గం పోషణ్ పక్వాడ - ఈ కార్యక్రమంలో పాల్గొన్న.సిడిపిఓ, పద్మాశ్రీ**





కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 9 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. చుంచుపల్లి మండల కేంద్రంలోని. వెంకటేశ్వర కాలనీ గ్రామపంచాయతీలో. అంగన్వాడీ కేంద్రంలో,పిల్లలు భవిష్యత్తులో ఆరోగ్యంగా ఉండాలంటే చిన్ననాటి నుండే సరైన పోషకాహారం ఎంతోకీలకం ఈ లక్ష్యంతోనే ప్రభుత్వం ప్రారంభించిన పోషణ్ అభియాన్‌లో భాగంగా ప్రతి సంవత్సరం ఈనెల 8 నుండి 22 వరకు "పోషణ్ పక్వాడ" కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి . ఈ కార్యక్రమం ద్వారా పోషకాహారంపై అవగాహన పెంపొందించడానికి, పిల్లలు, గర్భిణీమహిళలు, మరియు తల్లులలో సజీవ చైతన్యం నింపేందుకు అంగన్వాడీ కేంద్రాలు విశేష కృషి చేస్తున్నాయానే చెప్పాలి, కొత్తగూడెం పట్టణంలోని చుంచుపల్లి మండలం కిన్నెరస్టీల్,వెంకటేశ్వర కాలనీ అంగన్వాడీ కేంద్రంలో ఈ సంవత్సరం పోషణ్ పక్వాడ సందర్భంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.ఇందులో భాగంగా పోషకాహార ప్రదర్శన స్థానికంగా లభ్యమయ్యే కూరగాయలు,కందులు, మిల్లెట్లు ఆధారంగా తయారు చేసిన ఆరోగ్యకరమైన ఆహారాలను ప్రదర్శించారు.తల్లులకు మరియు మహిళలకు శరీరానికి అవసరమైన పోషకతత్వాల గురించి వివరించడమేకాకుండా సరైన ఆహార అలవాట్లు ఎలా ఉండాలో సూచనలు ఇచ్చారు.

పోషకాహార ప్రదర్శనలు.

అంగన్వాడీ కేంద్రాల్లో స్థానికంగా లభించే తక్కువ ఖర్చుతో అధిక పోషక విలువలున్న ఆహార పదార్థాల ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. ఆరోగ్య పరీక్షలు. చిన్నపిల్లలకు,గర్భిణీలకు ఉచిత ఆరోగ్యతనిఖీలు, బరువు కొలవడం, హీమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించారు. తల్లులకోసం అవగాహన శిబిరాలు. గర్భధారణ సమయంలో తినాల్సిన ఆహారం, పుష్కలమైన పాల ఉత్పత్తికి అవసరమైన పోషకతత్వాలు గురించి సూచనలు ఇచ్చారు. పిల్లల నాటికలు, పాటలు. చిన్నారులు పోషకాహారంపై నాటికలు, పాటల ద్వారా సందేశాన్ని అందించారు. పోషణ్ పక్వాడ పథకంతో ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి నాంది పలుకుతూ అంగన్వాడీ టీచర్ల కృషి, స్థానిక ప్రజల సహకారంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు ఈకార్యక్రమంలో సీడీపీఓ.పద్మశ్రీ,సెక్టార్ సూపర్వైజర్,సీతామంగమ్మ అంగన్వాడీ టీచర్లు శ్రీపతిరాజేశ్వరి,ఏర్పుల గునమ్మ,ఆయాలు జి.పద్మ,ఎల్.గంగా,ఎం విజయలక్ష్మి తల్లులు,గర్భిణీ స్త్రీలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం పెంచిన

# గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి

**- పట్టణ పేదరిక నిర్మూలనకు పాలకులు కార్యాచరణ రూపొందించాలి- ఉపాధి హామీ పథకాన్ని పట్టణ పేదలకు వర్తింప చేయాలి - అర్హులైన వారందరికీ రాజీవ్ యువ వికాస పథకం అందించాలి- సిపిఐ శత వసంతోత్సవాలు పార్టీ విస్తరణకు దోహదపడాలి - సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం**

కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 9 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. పాల్వంచ: అధికారం చేపట్టిన నుంచీ ధరలు అమాంతం పెంచుకుంటూ పోతున్న కేంద్ర ప్రభుత్వానికి దేశ ప్రజలు బుద్ధి చెప్పాలని, పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని,సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, డిమాండ్ చేశారు. మంగళవారం రాత్రి పట్టణ పరిధిలోని ఒడ్డుగూడెం సీపీఐ శాఖ మహాసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ తను ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన రోజు నుండి పేదోడి కష్టార్జితాన్ని తన మిత్రులైన ఆదా నీ అంబానీ లాంటి అనేక కార్పొరేట్ సంస్థలకు దోచిపెట్టటమే తన ధ్యేయంగా పెట్టుకొని పరిపాలన కొనసాగిస్తున్నాడని విమర్శించారు. నరేంద్ర మోడీ అధికారం చేపట్టిన తర్వాత ఇప్పటివరకు గ్యాస్ ధరలు 225% పెంచి మహిళలను మళ్లీ కట్టెల పొయ్యి వైపు వెళ్లే విధంగా చేస్తున్నాడని ఎద్దేవా చేశారు. పట్టణ ప్రాంతాలలో పేదరిక నిర్మూలనకు పాలకులు కార్యచరణ రూపొందించి, గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం అమలు చేస్తున్నట్టు పట్టణ ప్రాంతాల్లో ఉండే పేదలకు వర్తింపజేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన రాజీవ్ యువ వికాస పథకం లో పైరవీలకు తావు లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి కోరారు. వందేళ్లగా పేద ప్రజల పక్షాన పోరాటాలు చేస్తూ సీపీఐ శతవసంతాలు వేడుకలు సందర్భంగా ఈ ఉత్సవాలను ప్రతి



వార్డులో ఘనంగా నిర్వహించాలని, తద్వారా పట్టణంలో మరింత పార్టీ విస్తరణకు శతవసంతాల ఉత్సవాలు దోహదపడాలని పిలుపునిచ్చారు. స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు నియోజకవర్గని అన్ని విధాల అభివృద్ధి చేయటానికి కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో,సీపీఐ జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, పట్టణ సహాయ కార్యదర్శి ఉప్పుశెట్టి రాహుల్, ఏఐటీయూసీ నాయకులు మడుపు ఉపేంద్ర చారి, వైఎస్ గిరి, గోపాల్ రావు, వెంకటేశ్వర్లు, రామాచారి, శ్రీను, నాగమణి, కృష్ణవేణి, లక్ష్మి, తిరుమలలి తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఒడ్డుగూడెం సిపిఐ నూతన శాఖ కార్యదర్శిగా జి రవి, సహాయ కార్యదర్శిగా మడుపు వెంకట్ తో పాటు 15 మందితో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## ఎన్ఎస్ యూఐ ఆవిర్భావ దినోత్సవ

# వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు





సత్తుపల్లి, ఏప్రిల్ 09 (తెలంగాణ పత్రిక) ఎన్ఎస్ యూఐ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సత్తుపల్లి నియోజకవర్గ ఎన్ఎస్ యూఐ అధ్యక్షులు అర్వపల్లి సందీప్ గౌడ్ ఆధ్వర్యంలో సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ద్వారకాపూరి కాలనీ నుండి సత్తుపల్లి ఎమ్మెల్యే నివాసం వద్ద గల కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ వరకు ఎన్ఎస్ యూఐ నాయకులు, కార్యకర్తలతో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ఎన్ఎస్ యూఐ జెండా ఆవిష్కరించి, కేక్ కట్ చేసి స్వీట్స్ అందించి ఎన్ఎస్ యూఐ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో నే ఎన్ఎస్ యూఐ కీలక పాత్ర పోషిస్తుందని, ఎన్ఎస్ యూఐ విద్యా విభాగం నుండి కాంగ్రెస్ పార్టీ లో ఎంతో మంది కష్టపడి అనేక ఉన్నత పదవుల్లో ఈ రోజు వరకు వున్నారని తెలిపారు. నేటి సమాజం లో అసాంఘిక కార్యక్రమాలపై ఎన్ఎస్ యూఐ పోరాడాలని తెలిపారు. సత్తుపల్లి నియోజకవర్గం ఎన్ఎస్ యూఐ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న అనేక రాజకీయ, సేవా, విద్యా కార్యక్రమాలకు వారికీ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్, సత్తుపల్లి నియోజకవర్గం ఎన్ఎస్ యూఐ అధ్యక్షులు సందీప్ గౌడ్, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహ రావు, కమల్ పాషా, సత్తుపల్లి పట్టణ మాజీ కౌన్సిలర్స్, సత్తుపల్లి మండలం ఎన్ఎస్ యూఐ అధ్యక్షులు దోమ దీపక్, ఖమ్మం జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కన్నీగంటి లోకేష్, జొన్నలగడ్డ రాజు, జొన్నలగడ్డ వంశీ, తేజా, రాజా, ప్రశాంత్, ఎన్ఎస్ యూఐ నాయకులు, కార్యకర్తలు, సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# "నవార"వరిపంట..కూలీలతో కోత

**హార్వెస్టర్ తో మిత్ర కీటకాలకు ముప్పు-జిల్లా ఉత్తమ రైతు వెంకన్న పటేల్**

(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి ఏప్రిల్ 9: మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలం అయ్యగారిపల్లి లో జిల్లా ఉత్తమ రైతు పెండెం వెంకన్న పటేల్ సేంద్రీయ పద్ధతిలో సాగు చేసిన ఆరోగ్య ప్రదాయిని నవార వరి కోతను బుధవారం కూలీలతో కో యించారు.ఈ సందర్భంగా రైతు వెంకన్న మాట్లాడుతూ..వరి నారు విత్తిన నాటి నుంచి 120 రోజుల్లో వరి పంట కోతకు రావడంతో కోస్తున్నామన్నారు.వరి పంటను హార్వెస్టర్ యంత్రంతో కోసే అవకాశం ఉన్నప్పటికీ యంత్రం బరువుకు,వైబ్రేషన్ వలన భూమిలోని ఎర్రలతో పాటు,పంటల మిత్ర క్రిమి కీటకాలు చనిపోతాయన్నారు.గడ్డిలో పోషక విలువలు తగ్గి పశువులకు ఉపయుక్తంగా ఉండదన్నారు. నవా రార వరి రకం బియ్యం షుగర్ వ్యాధిని,శారీరక అధిక బరువును



నియంత్రిస్తుంది.పక్షవాతం,మోకాళ్ళ నొప్పులు తగ్గిస్తుందని తెలిపారు. కాక సంపందిత వరి కోత పనులను వ్యవసాయ కళాశాల రావెప్ ప్రోగ్రాం విద్యార్థిని బాలినేని ఉషా రెడ్డి సందర్శించి పరిశీలించారు.

# రజతోత్సవ సభను విజయవంతం చేయాలి- సండ్ర

తల్లాడ, ఏప్రిల్ 09 (తెలంగాణ పత్రిక):ఈ నెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ రజతోత్సవ సభను పండుగలా నిర్వహించబోతున్నామని, ఈ కార్యక్రమానికి ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పిలుపునిచ్చారు. బుధవారం తల్లాడ మండలం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రెడ్డం వీరమోహన్ రెడ్డి గృహం నందు వీర మోహన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన మండల ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో సండ్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ ఈ నెల 27న జరగనున్న రజతోత్సవ సభపై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, మండల ప్రధాన కార్యదర్శి దుగ్గిదేవర వెంకటలాల్, టౌన్ అధ్యక్షుడు జీవిఆర్ , మైనారిటీ నాయకులు షేక్ యూసఫ్, తల్లాడ మండల బి ఆర్ ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు శీలం శ్రీనివాస్ రెడ్డి, జోనల్ ఛైర్మెన్ లు బద్దం కోటిరెడ్డి, దగ్గుల శ్రీనివాస్ రెడ్డి, కేతినేని చలపతిరావు, దిరిశాల దాసు రావు, వైరా మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్ నాయుడు శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ లు తూము శ్రీనివాసరావు, వజ్రాల రామిరెడ్డి, శెట్టిపల్లి లక్ష్మణరావు, ఇంజం కృష్ణార్జున రావు, చంద్రరావు, కాంపల్లి వంశీ, ఆయిలూరి శివారెడ్డి , ఇనపనురి అంబేద్కర్ , వనిగండ్ల అశోక్, వరపర్ల ఉదయ్, జొన్నలగడ్డ



కిరణ్ , వైస్ ప్రెసిడెంట్ గుండ్ల వెంకటేశ్వరావు, గుండ్ల నాగయ్య, ఇజ్జీగాని గోవిందరావు, గరిడిపల్లి రాము, కంపాటీ జమలయ్య, అద్దంకి వెంకటేశ్వరావు, నరసింహ, రామిరెడ్డి, పోతులూరి వెంకట్, తాళ్లూరి నరసింహారావు, వజ్రాల రామిరెడ్డి, అంబేద్కర్, ఉదయ్, సీతారామరెడ్డి, చావ నాగేశ్వరరావు, కట్టా రామారావు, విశనేపల్లి వీరయ్య, రఘు, సత్తుపల్లి నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ సోషల్ మీడియా విభాగం అధ్యక్షులు వినుకొండ వెంకటేశ్వరావు, యూత్ నాయకులు యూసేన్ , తల్లాడ మండల బి ఆర్ ఆర్ యువజన విభాగం కార్యదర్శి కంపాటి శశి కుమార్, తల్లాడ బిఆర్ఎస్ పార్టీ టౌన్ ఉపాధ్యక్షులు సంగసాని శ్రీను, మండల బి ఆర్ ఎస్ పార్టీ సోషల్ మీడియా పమ్మి కృష్ణారావు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేద,మధ్యతరగతి ప్రజలపై భారం వేయొద్దు

**- వంటగ్యాస్ ధరలు తగ్గించాలి- కేంద్ర బీజేపీ ప్రభుత్వం వంట గ్యాస్ సిలెండర్ పై 50రూపాయలు పెంచడం దారుణం-సిపిఎం నాయకుల డిమాండ్**

కొండపాక, ఏప్రిల్ 09,(తెలంగాణ పత్రిక ):అంతర్జాతీయ మార్కెట్లో క్రుడాయిల్ ధరలు తగ్గినందున వినియోగదారులకు గ్యాస్ సిలెండర్ ధరలు తగ్గించి, ఆ ఫలితాలు అందించాలని సిపిఎం కొండపాక మండల కమిటీ డిమాండ్ చేసింది. బుధవారం ప్రజాసంఘాల కార్యాలయం వద్ద సిపిఎం నాయకులు విలేకరులతో మాట్లాడారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం పంటగ్యాస్ సిలెండర్ పై 50రూపాయలు పెంచడం దారుణమన్నారు. దీనివల్ల ఉజ్వల పథకం లబ్దిదారులు, సాధారణ వినియోగదారులతో పాటు, మహాలక్ష్మి స్కీం అమలు చేస్తున్న తెలంగాణ ప్రభుత్వంపై కూడా పెద్ద భారం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. మోడీ ప్రభుత్వం పెంచిన సిలిండర్ ధరలను ఉపసంహరించుకోవాలని, దీనికోసం కేంద్రంపై రాష్ట్రప్రభుత్వం ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు. నిత్యావసర సరుకుల ధరలపై నియంత్రణ తెస్తామని చెప్పిన కేంద్ర బీజేపీ ప్రభుత్వం, అన్ని రకాల సరుకులు, వస్తువుల ధరలను విపరీతంగా పెంచిదని మండిపడ్డారు. అధికారంలోకి వచ్చినప్పటి నుండి గ్యాస్ సిలిండర్ ధరలు 130.57 శాతం పెంచడంతో పాటు, గ్యాస్ బండపై సబ్సిడీని కూడా తగ్గించుకుంటూ వస్తుందన్నారు. కార్పోరేట్ కంపెనీలకు లక్షల కోట్లు రాయితీలిస్తూ, రాష్ట్రంలోని వినియోగదారులపై సంవత్సరానికి



100 కోట్ల భారం మోపుతున్నదని. పెంచిన వంటగ్యాస్ ధరలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ఎండకట్టి పోరాటాలు చేయాల్సి వస్తుందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు, మండల కార్యదర్శి అమ్ముల బాలనర్సయ్య, మండల కమిటీ సభ్యులు ముదోజు కనకచారి, కొమురవెల్లి కనకయ్య, తటోజు రవీంద్ర చారి, సిఐటీయు మండల కార్యదర్శి బర్మ కొమురయ్య పాల్గొన్నారు.

## ఇంటర్, పదవ తరగతి

# పెన్ స్కూల్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు.

**అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్. మహేందర్ జి**



ఏటూరునాగారం(ములుగు) ఏప్రిల్9 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: ఈ నెల 20 నుండి నిర్వహించనున్న ఇంటర్, పదవ తరగతి ఓపెన్ స్కూల్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్. మహేందర్ జి. అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్లో ఇంటర్ పదవ తరగతి ఓపెన్ స్కూల్ పరీక్షల నిర్వహణ పై వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రశ్నపత్రాలను, కేంద్రాలకు తరలించే సమయంలో పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు. ఇతరులు ఎవరూ కూడా పరీక్షా కేంద్రాల్లో ఉండరాదని, గుర్తింపు పొందిన వారిని తప్ప ఎవరినీ కేంద్రాలకు అనుమతించరాదని ఆదేశించారు. ఇంటర్ పరీక్షల కోసం జిల్లాలో 3 సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామని, 712 మంది పరీక్ష రాస్తున్నారని తెలిపారు. 10వ తరగతి ఓపెన్ స్కూల్ పరీక్షల కోసం 3 సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామని, 521 మంది పరీక్షలు రాస్తున్నారని అన్నారు. వేసవి దృష్ట్యా వైద్య శాఖ అధికారులు పరీక్షా కేంద్రాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు. ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్ లను నియమించాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన చోట మహిళా పోలీస్ సిబ్బందికి డ్యూటీ కేటాయించాలని సూచించారు. కేంద్రాల్లో పరీక్ష రాసేవారికి అన్ని వసతులు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి జి. పాణిని, డిఎం అండ్ హెచ్ ఓ గోపాలరావు, జిల్లా ప్రభుత్వ పరీక్షల సహాయ నియంత్రణ అధికారి అప్పని జయదేవ్, పంచాయతీరాజ్, ఎలక్ట్రిసిటీ, రెవెన్యూ, పోస్టల్, ఇంటర్మీడియట్ విద్య, ఆర్టీసీ సంబంధిత శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# సిఎం సహాయనిధి పేదలకు వరం

**బిఆర్ఎస్ కొండపాక మండల అధ్యక్షులు నూనె కుమార్**

కొండపాక, ఏప్రిల్ 09,(తెలంగాణ పత్రిక):సిఎం సహాయనిధి పేదలకు వరమని కొండపాక మండల బిఆర్ఎస్ అధ్యక్షులు నూనె కుమార్ అన్నారు. బుధవారం కొండపాక మండలం రవీంద్ర నగర్ గ్రామంలో కోడెల ఐలవ్వ అనే మహిళకు 81500 రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కును రవీంద్ర నగర్ గ్రామ అధ్యక్షులు కోడెల మల్లేశం, మండల రైతు నాయకులు మంద ఐలయ్యలతో కలిసి నూనె కుమార్ యాదవ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నూనె కుమార్ యాదవ్ మాట్లాడుతూ రవీంద్ర నగర్ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన కోడెల ఐలవ్వ గతంలో అనారోగ్య బారిన పడి ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం చేయించుకోగా ఆర్థిక స్తోమత లేకపోవడంతో అప్పులు చేసి వైద్యం చేయించుకోవడం జరిగిందన్నారు. మాజీ మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి ల దృష్టికి తీసుకెళ్లగా సీఎంఆర్ఎఫ్ ద్వారా 81500 రూపాయల చెక్కును మంజూరు చేయించడం జరిగిన్నారు. లబ్ధిదారులు సహకారం అందించినందుకు కృతజ్ఞతలు



తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు కోడెల మల్లేశం యాదవ్, మండల బిఆర్ఎస్ నాయకులు మంద ఐలయ్య యాదవ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు గుగ్రాల నాగయ్య, కుసుంబ శేఖర్, మార్క బుచ్చయ్య, మూడోజు శుక్లాచారి, మూడోజు సాయి తేజ, చిన్నబోయిన శేఖర్, మూడోజు విద్యాసాగర్, ఆసర్ల కరుణాకర్, చిక్కుడు బాను, గాధగోని రాకేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# చంద్ర రాజేశ్వర్రావు చిరస్మరణీయుడు:ఎమ్మెల్యే కూనంనేని

కొత్తగూడెం టౌన్ ఏప్రిల్ 09 ( తెలంగాణ పత్రిక) దేశంలో భూపోరాలకు శ్రీకారం చుట్టి నిరుపేదల జీవనోపాది కల్పించిన చంద్ర రాజేశ్వరరావు చిరస్మరణీయుడని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, స్వాతంత్ర్య సమరయోధులు, తెలంగాణ సాయుధ పోరాట యోధులు చంద్ర రాజేశ్వర్రావు 31వ వర్ధంతిని బుధవారం శేషగిరిభవన్లో ఘనంగా నిర్వహించారు. తొలుత సిఆర్ చిత్ర పఠానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం జరిగిన సభలో కూనంనేని మాట్లాడారు. జమీందారి కుటుంబంలో జన్మించి కమ్యూనిస్టు ఉద్యమాలకు ఆకర్షితుడై తన యావదాస్తిని పేదలకు పంపిణీ చేసిన మహనీయుడని కొనియాడారు. పేదలకు భూమి దక్కితనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని విశ్వసించిన సిఆర్ దేశవ్యాప్త భూపోరాటాలకు నాందిపలికాడన్నారు. మహిళలపై దాడులు, అరాచకాలను అరికట్టేందుకే, ఉద్యమాలను అనిచివేతను పూనుకుంటున్న ప్రభుత్వాలకు అడ్డుకట్ట వేసేందుకు ఉద్యమాల్లో పాల్గొనే ప్రజలకు రక్షణ కల్పించేందుకే ఆరు దశాబ్దాల క్రితమే జనసేవాదళ్ను ఏర్పాటు చేసిన ముందు చూపు ఉన్న



మహనేత అని కొనియాడారు. ఆయన చూపిన మార్గంలో పయనించి ప్రజా ఉద్యమాలకు నిర్మించడమే ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళి అని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా నాయకులు కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, వంగ వెంకట్, భూక్యా దస్రు, భూక్యా శ్రీనివాస్, కె రత్నకుమార్, ఎస్ కె ఫహీమ్, నేరెళ్ల రమేష్, ధర్మరాజు, జహీర్, వుల్లోజు వెంకట్, లక్ష్మి, గుత్తుల శ్రీనివాస్, పల్నాటి వీణ రాణి, షమీమ్, మర్రి కృష్ణ, రసూల్, జలీల్ తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## ట్రంప్ సుంకాలతో 'ఆక్వా' కుదేలు

'అమెరికాను మళ్లీ గొప్ప దేశంగా చేద్దాం, అమెరికా ఫస్ట్' నినాదాలతో అమెరికా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన డోనాల్డ్ ట్రంప్ తన దూకుడు స్వభావంతో వాణిజ్య యుద్ధానికి తెర లేపాడు. ఏప్రిల్ రెండవ తేదీన వాణిజ్య లోటును తగ్గించడం, దేశీయ తయారీని ప్రోత్సహించే లక్ష్యంతో వ్యాపార సంబంధ దేశాలపై ప్రతీకార సుంకాలను విధించాడు. పెంచిన సుంకాలు ఏప్రిల్6 నుండే అమలవుతాయని అమెరికా స్పష్టం చేసింది. ఈ సుంకాల వల్ల 60 పైగా దేశాలు ప్రభావితం అవుతున్నాయి. భారత్‌పై 27 శాతం, చైనాపై 34 శాతం, తైవాన్‌పై 32 శాతం, జపాన్‌పై 24 శాతం, యూరోపియన్ యూనియన్‌పై 32 శాతం, ఇతర దేశాలపై 10 శాతం సుంకాలు విధించారు. భారత్‌కు అమెరికా అతి పెద్ద వాణిజ్య భాగస్వామి. 2024 ఆర్థిక సంవత్సరంలో అమెరికాకు ఎగుమతుల విలువ 77.5 బిలియన్ డాలర్లు. భారత్ నుండి ఎగుమతి అయ్యే ప్రధాన వస్తువులు ఎలక్ట్రానిక్స్, రత్నాలు, ఆభరణాలు, ఫార్మా ఉత్పత్తులు, యంత్రాలు, పెట్రోలియం ఉత్పత్తులు. అయితే ఈ సుంకాల ప్రభావం భారత ఆర్థిక వ్యవస్థపై గణనీయంగా పడనుంది. ముఖ్యంగా మన రాష్ట్రానికి సంబంధించిన సీ ఫుడ్స్, ఆక్వా రంగాలను తీవ్రంగా నష్టపరచనున్నాయి. రొయ్యల ఉత్పత్తిలో భారతదేశం అగ్ర స్థానంలో ఉంది. 2022-23 సంవత్సరంలో భారత్ నుండి 63.969 కోట్ల విలువ కలిగిన 1.73 మిలియన్ టన్నుల మత్స్య ఉత్పత్తులు ఎగుమతి అయ్యాయి. అమెరికా మత్స్య ఉత్పత్తులకు పెద్ద మార్కెట్. మొత్తం 5.6 బిలియన్ డాలర్ల విలువైన రొయ్యలు ఎగుమతి అయితే అందులో 2.4 బిలియన్ డాలర్ల విలువైన రొయ్యలు అమెరికాకు ఎగుమతి అయ్యాయి. దాదాపు 40 శాతం మార్కెట్ వాటా భారత్‌దే. మన దేశం నుండి విదేశాలకు ఎగుమతి అవుతున్న మాంస ఉత్పత్తిల్లో రొయ్యలు మూడవ స్థానంలో ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో శ్రీకాకుళం నుండి నెల్లూరు జిల్లా వరకు ఆక్వా కల్చర్ అభివృద్ధి ఉంది. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా నుండి అత్యధికంగా ఆక్వా ఉత్పత్తులు ఎగుమతి అవుతున్నాయి. ఈ జిల్లాలో దాదాపు 1.20 లక్షల ఎకరాలు, రాష్ట్ర వ్యాప్తంగా 5.75 లక్షల ఎకరాల్లో ఆక్వా సాగవుతుంది. పశ్చిమ గోదావరి నుండే 3.5 లక్షల టన్నుల రొయ్యలు విదేశాలకు ఎగుమతి అవుతున్నాయి. మొత్తం 18 వేల కోట్ల వ్యాపారం జరుగుతుంది. ఇందులో విదేశీ ఎగుమతుల వాటానే అధికం. కోవిడ్-19 కారణంగా ఎగుమతులు నిలిచిపోయి పరిశ్రమ నష్టాల్లో కూరుకుపోయింది. దీనికి తోడు వైరస్‌ల బెడద, ధరలు పతనం కావడం, రైతులకు సాగు పెట్టుబడి పెరిగి పోవడంతో ఆక్వా పరిశ్రమ ఒడిదుడుకులను ఎదుర్కొంటున్నది. ఇటువంటి సమయంలో ట్రంప్ 27 శాతం సుంకాలు విధించడంతో పరిస్థితులు మరింత దిగజారిపోతున్నాయి. అమెరికా సుంకాలు విధించగానే 100 కౌంట్ రొయ్య ధర 240 నుండి 200 రూపాయలకు పడిపోయింది. కంపెనీలు కొనడానికి ముందుకు రావడం లేదని రైతులు ఆవేదన చెందుతున్నారు. మరోవైపు అమెరికా ఏప్రిల్-6వ తేదీ నుండే సుంకాల పెంపు అమల్లోకి వస్తుందని స్పష్టం చేసింది. ఇప్పటికే ఒప్పందాలు కుదుర్చుకున్న వాటి పరిస్థితి ఏంటి? ఆరవ తేదీ తరువాత అమెరికా రీచ్ అయ్యే ప్రతి సరుకుపై పెరిగిన సుంకాలు అమలు చేస్తామని అమెరికా అధికారులు స్పష్టం చేస్తున్నారు. ఈ టారిఫ్ అమలైతే లక్ష రూపాయలు విలువ చేసే రొయ్యలు అమెరికాకు ఎగుమతి చేస్తే 26 వేల రూపాయల పన్ను కట్టాలి. అంతేకాకుండా రవాణా, ప్యాకింగ్, ఇతర ఖర్చులు కలిపి దాదాపు 50 శాతం పెరిగే అవకాశం ఉంది. ఇప్పటికే భారత్ ఎగుమతులపై యాంటీ డంపింగ్ డ్యూటీలు (ఎ.డి.డి)-3.88 శాతం, కౌంటర్ వైలింగ్ డ్యూటీలు (సి.వి.డి)-5.77 శాతం సుంకాలను వసూలు చేస్తున్నారు. కొత్తగా ప్రకటించిన టారిఫ్‌తో కలుపుకుంటే 35 శాతం వరకు ఉంటుంది. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా సుమారుగా 1 లక్ష టన్నుల రొయ్యలు ఎగుమతికి సిద్ధంగా ఉన్నాయి. ఇవి కోల్డ్ స్టోరేజ్‌లో ఉన్నాయి. అమెరికాకు 20-40 కౌంట్ ఉన్న రొయ్యలనే ఎగుమతి చేస్తారు. ఎగుమతిదారులు 30 కౌంట్ రొయ్యలను 480 రూపాయలకు కొని కోల్ట్ స్టోరేజ్‌లో నిల్వ ఉంచారు. కొత్త టారిఫ్ ప్రకారం ఎగుమతి చేస్తే మరో 80 రూపాయలు అదనంగా ఖర్చు అవుతుంది. అంటే టన్నుకు రూ.8.50 లక్షలు నష్టం వస్తోంది. ఉన్న సరుకును ఎగుమతి చేయలేరు. కోల్డ్ స్టోరేజ్ ఖర్చులు భరించలేరు. మరోవైపు వడ్డీల భారం ఉండనే ఉంది. ఈ సుంకాల విధింపు వల్ల ఎగుమతిదారులే కాకుండా%౩% రొయ్యల రైతులు, కార్మికులకు తీవ్ర నష్టం జరగనుంది. ఒడిదుడుకుల ప్రభావం మొట్టమొదట పడేది రైతులు, కార్మికుల పైనే. కౌలుకు తీసుకుని సాగు చేసే రైతుల పరిస్థితి మరింత దారుణం. సాగుతో పాటు దీనికి అనుబంధంగా ఉన్న ఫీడ్ కంపెనీలు, టెస్టింగ్ ల్యాబులు, మెడిసిన్ కంపెనీలు, ప్యాకింగ్ యూనిట్లు, ఇందులో పని చేసే కార్మికులపై వీటి ప్రభావం తీవ్రంగా పడుతుంది. రాష్ట్రంలో 450 పైగా రొయ్యల హేచరీలు, 50 పైగా ఫీడ్ మిల్లులు, 2 లక్షల పైగా రొయ్యల చెరువులు, 250 ప్రాసెసింగ్ ప్లాంట్లు, 6 వేలకు పైగా పడవలు, నౌకల ద్వారా కూడా వేలాది మందికి ఉపాధి కల్గుతుంది. 1.5 లక్షల మంది రైతులున్నారు. ప్రత్యక్షంగా పరోక్షంగా లక్షల మందికి ఆక్వా పరిశ్రమ ఉపాధి చూపుతుంది. పరిశ్రమ సంక్షోభంలోకి వెళ్లిపోతే వీరంతా ఉపాధిని కోల్పోతారు. ట్రంప్ భారత పర్యటన సందర్భంలోనే భారత్‌పై సుంకాలు విధిస్తానని ప్రకటించినా కేంద్ర ప్రభుత్వం అప్రమత్తం కాలేదు. అమెరికాతో సత్సంబంధాలు ఉన్నా సంప్రదింపులు జరపలేదు. ట్రంప్ నా స్నేహితుడు, హౌడీ-మోడీ అని ప్రచారం చేసిన ప్రధాని ఇప్పుడు స్పందించటంలేదు. ఆక్రమ వలసదారుల పేరు చెప్పి భారతీయుల కాళ్లకు గొలుసులు కట్టి బానిసల్లా ఇండియాకు పంపినా నోరు మెదపలేదు. సుంకాలు విధించి ఆర్థిక వ్యవస్థను ప్రభావితం చేస్తున్నా కిమ్మనడం లేదు మన ప్రధాని. దీంతో రూ.18 వేల కోట్ల టర్నోవర్ కలిగిన ఆక్వా పరిశ్రమ సంక్షోభంలోకి వెళ్లిపోతుంది. లక్షల మంది రైతులు, కార్మికులు, ఎగుమతిదారులు నష్టపోతున్నారు. కేంద్రంపై ఒత్తిడి తేవాల్సిన రాష్ట్ర ప్రభుత్వం సిక్స్, ఫోర్ అంటూ పథకాల ప్రచారంలో మునిగిపోయింది. ఈక్విడార్ నుండి ఎగుమతిలో గట్టి పోటీ ఎదురవుతుంది. ఇదే అలసత్వం ప్రభుత్వాలు ప్రదర్శిస్తే, ఇండియన్ మార్కెట్ అంతా ఈక్విడార్, ఇండోనేషియా వంటి దేశాలకు షిఫ్ట్ అయిపోతుంది. ఆక్వా రంగం నిలదొక్కుకోవాలంటే ఎగుమతులను ప్రోత్సహించే చర్యలు తీసుకోవాలి. దేశీయ మార్కెట్‌ను అభివృద్ధి చేసే విధంగా, అమెరికాపై ఆధార పడకుండా ప్రత్యామ్నాయ మార్కెట్లను ఏర్పాటు చేసుకోవడానికి దీర్ఘకాల వ్యూహాన్ని అమలు చేయాల్సిన అవసరం ఉంది. తక్షణ ఉపశమనంగా రైతుల రుణాలను రీషెడ్యూల్ చేయాలి. ఎగుమతిదారులకు, కార్మికులకు ఆర్థికంగా అండగా నిలవాలి. ఎ.పి ఆర్థిక వ్యవస్థలో ఆక్వా రంగం కీలకమైంది. కనుక దీన్ని కాపాడాల్సిన అవసరం ప్రభుత్వానికి ఎంతైనా ఉంది.

## గెలుపే లక్ష్యంగా యూత్ కాంగ్రెస్

# నాయకులకు దిశా నిర్దేశం

### -మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు హరీష్ గౌడ్



పాలకుర్తి ఏప్రిల్ 09(తెలంగాణ పత్రిక):పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి ఆదేశాల మేరకు పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఝాన్సీ రెడ్డి నాయకత్వంలో పాలకుర్తి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసు హరీష్ గౌడ్ యూత్ కాంగ్రెస్ బలోపేతం కోసం బుధవారం రోజు గూడూరు గ్రామంలో యూత్ కాంగ్రెస్ ముఖ్య నాయకులతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి కాంగ్రెస్ పార్టీలో యూత్ కాంగ్రెస్ కీలకమని ప్రతి ఒక్క యూత్ నాయకుడు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పథకాలను ప్రజల్లోకి తీసుకుపోవాలని,పాలకుర్తిలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజలకు చేరవేసే వారదులుగా యూత్ కాంగ్రెస్ నాయకులు ఉండాలని, ప్రభుత్వం అభివృద్ధి పనులు చేస్తున్నా ,బురదజల్లే ప్రయత్నం చేస్తున్న ప్రతిపక్ష నాయకుల విమర్శలను తిప్పికొట్టాలని, ప్రజా ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను పేద ప్రజలకు అందేలా చేయడంలో యూత్ కాంగ్రెస్ ముందుండాలని, పార్టీ కార్యక్రమాలలో యూత్ కాంగ్రెస్ నాయకులు చురుకుగా పాల్గొనాలని వారికి దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో గూడూరు గ్రామ పార్టీ అధ్యక్షులు బెల్లి దేవేందర్ సీనియర్ నాయకులు కోడూరి మురళీధర్ రెడ్డి గుగ్గిళ్ళ ఆదినారాయణ గూడూరు గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బెల్లి రాజు గుగ్గిళ్ళ కళ్యాణ్, మునిగే నరేష్, కాసోజు చారి, ప్రేమ్, అశోక్, ముత్యాల రాజు, తోడుసు అజయ్, చెరిపెల్లి రాహుల్, గుండె పరుశరాములు, బెల్లి రవి, బెల్లి సాంబరాజు, మునిగే అనిల్, వల్లాల శ్రీను, చిక్కుడు శ్రీకాంత్, బెల్లి సంపత్, చిక్కుడు రాము, జిట్ట బోయిన రాకేష్ , బెల్లి అఖిల్, గౌరీ శంకర్, సతీష్ ప్రశాంత్,సంపత్, సతీష్,, శ్రీనివాస్, తరుణ్,సాయి,శ్రీధర్, తదితర యువజన నాయకులు పాల్గొన్నారు.

## జై భీమ్, జై బాపూ, జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు.



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్,9(తెలంగాణ పత్రిక): భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 16,17,29 వార్డు లు రాంనగర్ సుభాష్ కాలనీలల్లో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దేవన్ అధ్వర్యంలో నిర్వహించిన జై బీం, జై బాపు , జై సం విదాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ పాల్గొన్నారు. పాల్గొన్నారు. ముందుగా బాపూజీ, అంబేద్కర్, భారత రాజ్యాంగ పీఠిక చిత్రపటాలకు ఎమ్మెల్యే పూల మాల వేసి, రాజ్యాంగ పరిరక్షణ ప్రతిజ్ఞ చేసి యాత్రను ప్రారంభించారు. యాత్ర అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ... మన దేశ రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. నేడు పేద, బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరటం లేదని, ప్రధానికి పేద ప్రజల కంటే బడా బాబులు ముఖ్యమన్నారు. రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదని, అంబేద్కర్, గాంధీ, పూలే లాంటి గొప్ప వాళ్ళ ఆలోచనలతో కూడిన ఒక పవిత్ర గ్రంథమన్నారు. గ్రామ, మండల స్థాయిలో ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు. గాంధీ అంబెడ్కర్ ఆశయాలను సిద్ధాంతాలను దేశంలో అమలు చేయాల్సిన సమయం వచ్చిందన్నారు. పాదయాత్ర సాగుతున్న క్రమంలో పలువురు కాలనీ వాసులు వారి సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, త్వరితగతిన సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

# మొట్లపల్లి విద్యార్థుల ప్రభంజనం

### -విద్యార్థులను అభినందించిన ఉపాధ్యాయ బృందం

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్,9(తెలంగాణ పత్రిక): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని మొట్లపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యనభ్యసించిన విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. 4వ తరగతి విద్యనభ్యసించి 5వ తరగతిలో గురుకుల పాఠశాలలో చేరడానికి 10 మంది విద్యార్థులు గురుకుల ప్రవేశ పరీక్షకు హాజరైనారు. ప్రవేశ పరీక్షకు హాజరైన 10 మంది విద్యార్థులు ఉత్తీర్ణత చెంది గురుకుల పాఠశాలలో సీట్లను సాధించారు. గురుకుల పాఠశాలలో సీట్లను సాధించిన విద్యార్థినీ, విద్యార్థులు కె మౌనిష, జె అద్విత్, ఎం మనస్వి, పి నందు, పి సిరి చందన, పి సాత్విక్, డి అమ్ములు, ఎం లక్కీ, జె కీర్తన, కె జెస్సినలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి మహేష్, పాఠశాల ఉపాధ్యాయ బృందం పుష్పగుచ్ఛం అందించి.. విద్యార్థినీ, విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేష్ మాట్లాడారు. మొట్లపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థినీ, విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుంటారని, మా పాఠశాల విద్యార్థులు వందకు వందశాతం ఉత్తీర్ణత సాధించడం సంతోషకరమైన విషయమన్నారు. అదేవిధంగా భవిష్యత్తులో గొప్ప లక్ష్యాన్ని ఎంచుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని విద్యార్థినీ, విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి లత, ఆర్ సునితా దేవి, డి నాగేందర్, యు సురేందర్, పి శ్రీధర్, ఎం రమేష్ తదితరులు పాల్గొన్నారు.




# భారత రాజ్యాంగాన్ని అవమానపరిచిన కాంగ్రెస్

### బీజేపీ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు బూరుగు సురేష్ గౌడ్

చేర్యాల, ఏప్రిల్ 09, (తెలంగాణ పత్రిక):చేర్యాల భారతీయ జనతా పార్టీ రూరల్ అధ్యక్షులు వడ్లకొండ సంజీవ్ గౌడ్ అధ్యక్షతన జరిగినది. సమావేశానికి ముఖ్యఅతిథిగా బీజేపీ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు బూరుగు సురేష్ గౌడ్ పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గ్రామాలలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ గ్రామాలలో ర్యాలీలు తీయడం జరుగుతుందని, భారత రాజ్యాంగాన్ని అనేక రకాలుగా అవమానపరిచిందని ఆరోపించారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను రెండుసార్లు ఓడగొట్టిన ఘనత ఈ కాంగ్రెస్ పార్టీదని ఏ ముఖం పెట్టుకొని గ్రామాలలో ఈ దొంగ ర్యాలీలు తీస్తున్నారని ప్రశ్నించారు. అదేవిధంగా పౌరసరఫరాల శాఖ ద్వారా సన్నబియ్యాన్ని మేమే ఇస్తున్నమని కాంగ్రెస్ నాయకులు గ్రామాలలో ఉన్న రేషన్ షాపుల ముందు కొబ్బరికాయలు కొడుతూ ప్రజలను మభ్యపెడుతున్నారని అన్నారు. కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం గరీబ్ కళ్యాణ్ యోజన పథకం కింద కేంద్ర ప్రభుత్వం నేరుగా ఒక కిలో బియ్యాని 39.9 పైసలు అయితే కేంద్ర ప్రభుత్వం వాటాగా కిలో బియ్యానికి 37.52 ఇస్తుందని, అదేవిధంగా ఈ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కిలో బియ్యానికి కేవలం 1.57 పైసలు మాత్రమే ఇస్తుంది కాబట్టి గ్రామాల్లో ఉన్న భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు ప్రతి రేషన్ షాపులో ఈ విషయాన్ని ప్రజలకు చెప్పి ఆ రేషన్ షాపులో నరేంద్ర మోడీ చిత్రపటాన్ని పెట్టాలని సూచించారు.

# పూరి గుడిసెకు కూడా చేరినసన్నబియ్యం

### - లబ్ధిదారులతో కలిసి భోజనం చేసిన కొమ్ము విజయ్ కుమార్

కొండపాక, ఏప్రిల్ 09,(తెలంగాణ పత్రిక):పూరి గుడిసెలో జీవించే ప్రతి పేదవారికి కూడా సన్నబియ్యం చేరాయని కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షులు కొమ్ము విజయకుమార్ అన్నారు. కొండపాక మండలం అంకిరెడ్డిపల్లి గ్రామంలో తలారి రాములు ఇంట్లో విజయ్ కుమార్ తో పాటు యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అనీల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు ఏర్పుల మల్లేశం, గ్రామ ఉపసర్పంచ్ నర్సింగారావులతో కలిసి సన్న బియ్యం తో భోజనం చేసారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ పేదల కడుపు నింపాలనే దృఢ సంకల్పం తో సన్న బియ్యం కార్యక్రమం చేపట్టిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేద ప్రజలందరికీ వరంలా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో దండుగుల లక్ష్మణ్, చెంద్రం, గౌడలక్ష్మి, దండుగుల రాజు, నక్క రమేష్, నర్సింలు, మహిపాల్, తిమ్మారెడ్డిపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు బ్రహ్మం, సీనియర్ నాయకులు నాగరాజు, యువజన కాంగ్రెస్ గజ్వేల్ నియోజక వర్గ ఉపాధ్యక్షులు నందకుమార్, ఎన్ఎస్యుఐ జిల్లాకార్యదర్శి కొమ్ము భాను చందు, యువజన కాంగ్రెస్ మర్కుక్ మండల ఉపాధ్యక్షులు ప్రభు, సీనియర్ నాయకులు మహబూబ్, జప్తి నాచారం ఇందిరమ్మ కమిటీ మెంబర్ కిషన్, రవితేజ తదితరులు పాల్గొన్నారు.



## 18 వ వార్డులో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం




సత్తుపల్లి, ఏప్రిల్ 09 (తెలంగాణ పత్రిక):ఏఐసీసీ పిలుపు మేరకు సత్తుపల్లి పట్టణం,18 వ వార్డులో సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ లు బుధవారం జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జాతి పిత మహాత్మా గాంధీజీ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ లు మనకు అందించిన రాజ్యాంగ హక్కుల నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి పట్టణం, సత్తుపల్లి మండలం, మహిళా, యూత్, ఎన్ఎస్‌యూఐ నాయకులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన మట్టా దయానంద్



తల్లాడ, ఏప్రిల్ 09 (తెలంగాణ పత్రిక):తల్లాడ మండలం కలకోడిమ గ్రామ వాస్తవ్యులు ఆ దూరి వీరయ్య - అంజలి దంపతుల కుమార్తె చిన్నారి శ్రేష్ట జన్మదిన వేడుకకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ హాజరై చిన్నారిని అక్షింతలు వేసి దీవించారు.ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్, దిరిశాల నరసింహారావు, గణేశుల రవి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన బిజెపి నాయకులు



కల్లూరు, ఏప్రిల్ 09 (తెలంగాణ పత్రిక):కల్లూరు మండలం పేరువంచ గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం భారతీయ జనతా పార్టీ ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు, కల్లూరు మండలం అధ్యక్షులు గుమ్మా రామకృష్ణ లు పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి కేంద్ర ప్రభుత్వం అందించే గన్ని బ్యాగులు అందరికీ అందుతున్నాయా లేదా, మిల్లర్ల నుంచి రైతులకు ఎదురయ్యే సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మంగళవారం రాత్రి వచ్చిన గాలి దుమారం, అకాల వర్షం వల్ల ధాన్యం తడిచాయ అని రైతులను అడిగి తెలుసుకున్నారు. రైతులు చెప్పిన సమస్యలు విని జిల్లా కలెక్టర్ తో మీ సమస్యలపై మాట్లాడుతానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు ఆనందగి నరసింహారావు, ఎస్సీ మోర్చా నాయకులు కల్లేపల్లి భీమరాజు, కల్లూరు మండల ప్రధాన కార్యదర్సులు మండవ వెంకటరామిరెడ్డి, గుండపునేని అనిల్ కుమార్, నాగేశ్వరరావు, ఇతర బిజెపి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## కాబోయే వధూవరులను ఆశీర్వదించిన సండ్ర



సత్తుపల్లి, ఏప్రిల్ 09 (తెలంగాణ పత్రిక):సత్తుపల్లి పట్టణం రామనగరం గ్రామానికి చెందిన రతికంటి యోగేంద్రరావు - శైలజ దంపతుల కుమార్తె జాహ్నవి ప్రియ వెడ్స్ సాయి తేజ నిశ్చయతాంబూల వేడుకకు బుధవారం సండ్ర వెంకట వీరయ్య హాజరై కాబోయే వధూవరులను ఆశీర్వదించారు. వీరితోపాటు సత్తుపల్లి మండలం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు యాగంటి శ్రీనివాసరావు, కూసంపూడి మహేష్, కొత్తూరు ఉమ, అద్దంకి అనిల్ తదితరులున్నారు.

## పేదల సంతోషమే కాంగ్రెస్ లక్ష్యం....

### కాంగ్రెస్ పార్టీ మండల యూత్ ప్రెసిడెంట్ విదర్శన్ రెడ్డి



రాయికోడ్ ఏప్రిల్ 09(తెలంగాణ పత్రిక): ప్రతి పేదవాడు సన్న బియ్యంతో వండిన అన్నం తినాలని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రతి ఒక్కరికి ఆరు కిలోల చొప్పున సన్న బియాన్ని అందిస్తోందని, ప్రజల సంతోషమే కాంగ్రెస్ పార్టీ సంతోషమని అన్నారు రాయికోడ్ మండలం కాంగ్రెస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ విదర్శన్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ఖజానాను ఖాళీ చేసి అప్పుల కుప్పగా మార్చి రాష్ట్రాన్ని దివాళా తీశారని అన్నారు. ఆర్థిక భారమైనప్పటికీ పేదలకు కడుపునిండా తిండి అందించాలని ఉద్దేశంతో సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించింది అన్నారు. ఈ పథకాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు

## ఎల్లమ్మ తల్లి కళ్యాణానికి ఎస్ఐకి ఆహ్వానం....



పాలకుర్తి, ఏప్రిల్ 09(తెలంగాణ పత్రిక):పాలకుర్తి మండలంలోని విస్నూర్ గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా అత్యంత వైభవోపేతంగా నిర్వహిస్తున్న శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవానికి పాలకుర్తి ఎస్ఐ పవన్ కుమార్ ను కలిసి ఆహ్వాన పత్రికను అందజేసిన విస్నూర్ గౌడ సంఘం కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## భూపాలపల్లిలో శాన్వి గ్రాండ్ హోటల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎస్సార్



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్,9(తెలంగాణ పత్రిక): భూపాలపల్లి పట్టణంలోని అంబేద్కర్ సెంటర్లో నూతనంగా ఏర్పాటు చేసిన శాన్వి గ్రాండ్ ఏసీ వెజ్ అండ్ నాన్ వెజ్ హోటల్ ను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా బృందావన్ ఉడిపి హోటల్ గత 24 ఏళ్లుగా ఆతిథ్య రంగంలో చేస్తున్న సేవలను ఎమ్మెల్యే గుర్తు చేశారు. నాణ్యత, రుచి, శుభ్రతతో కూడిన ఆహారాన్ని అందిస్తుండటంతో కస్టమర్ల అభిమానాన్ని సంపాదించుకున్నట్లు తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి భీమా డబ్బులు అందజేత

### సంఘం అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ గౌడ్



నర్సంపేట ఏప్రిల్ 09 (తెలంగాణ పత్రిక) నర్సంపేట మండలంలోని చంద్రయ్యపల్లి గ్రామంలో గల చంద్ర పురుషుల సంఘం సభ్యుడు అజ్మీర సారయ్య ఇటీవల కొమురయ్య అనారోగ్యంతో మృతి చెందాడు.కాగా మృతుని కుటుంబ సభ్యులకు సంఘం అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన దుగ్గొండి పురుషుల సమితి అధ్యక్షుడు మహమ్మద్ ఉస్మాన్ చేతుల మీదుగా బుధవారం పాలకవర్గం సమావేశంలో భీమా డబ్బులను అందజేశారు. సామాజిక నిధి పథకం నుండి రూ.70 వేలు,అభయనిధి పథకం నుండి రూ.10 వేలు మొత్తం రూ.80 వేలు మృతుని భార్య శ్యామలకు అందజేసినట్లు అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు బానోతు రమేష్, పాలకవర్గ సభ్యులు వల్లేపల్లి మృత్యుంజయుడు, భాషబోయిన రాజు,సంపాల ప్రభాకర్, ఉప్పుల రాజు,మామిడి ఐలయ్య, భాషబోయిన చరణ్ రాజ్,పాక రాజయ్య,బానోతు సాంబయ్య,సయ్యద్ బషీర్, సంఘ ఘణకులు ఏడెల్లి మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## భాజపా క్రియాశీల సభ్యుల సమావేశం



పాలకుర్తి ఏప్రిల్ 09(తెలంగాణ పత్రిక):భారతీయ జనతా పార్టీ పాలకుర్తి మండల శాఖ క్రియాశీల సభ్యుల సమావేశానికి పాలకుర్తి బిజెపి మండల అధ్యక్షుడు మారం రవి కుమార్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి లేగా రాంమోహన్ రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హాజరై మాట్లాడుతూ... ఏప్రిల్ 06 తారీకు భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం నుంచి ఏప్రిల్ 22వ తారీకు వరకు అనేక కార్యక్రమాలు అంబేద్కర్ జయంతి కార్యక్రమాలు స్వచ్ఛ భారత్, గావ్ చలో బస్తీ చలో అనేక కార్యక్రమాలు గురించి మాట్లాడడం జరిగింది, ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు దుంపల సంపత్, మండల ప్రధాన కార్యదర్శులు వేల్పుల దేవరాజు, పెనుగొండ సోమేశ్వర్, కొడిశాల యాదగిరి, బీజేవైఎం జిల్లా నాయకులు పూజారి మహేష్,గిరిజన మోర్చ మండల అధ్యక్షులు లకావత్ రవి,బోనగిరి శ్రీనివాస్,బూత్ అధ్యక్షులు చిక్కుడు అశోక్,బెల్లి సతీష్,యాదగిరి, కొమురయ్య,బాధావత్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ

చేర్యాల, ఏప్రిల్ 09, (తెలంగాణ పత్రిక):చేర్యాల మండలంలోని శభాష్ గూడెం గ్రామంలో గురువారం సాయంత్రం 4:00గంటలకు భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ జరుగుతుందని ఎమ్మార్పీఎస్ చేర్యాల పట్టణ అధ్యక్షులు భూమిగారి మధుకర్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ విచ్చేస్తున్నారని తెలిపారు. కావునమండలంలోని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, అంబేద్కర్ యువజన సంఘాలు, అనుబంధ సంఘాలు, అందరూ హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా ఆయన కోరారు.

# ఆరోగ్య కార్యకర్తల తో జూమ్ మీటింగ్ నిర్వహించిన జిల్లా వైద్యాధికారి గోపాల్ రావు





ఏటూరునాగారం(ములుగు) ఏప్రిల్ 9 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు ములుగు జిల్లా లోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాల మిడిల్ హెల్త్ ప్రొవైడర్స్ మరియు ఆరోగ్య కార్యకర్తలతో, వడదెబ్బ మరియు జాతీయ ఆరోగ్య కార్యక్రమాల మీద జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఈ మీటింగ్ లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. గోపాలరావు మాట్లాడుతూ, జిల్లాలో జరుగుతున్న ఉపాధి హామీ పథక ప్రాంతాలను గుర్తించడము మరియు అక్కడ పనిచేసే కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేయడం, పంపిణీ చేయడం మీద రోజువారీ నివేదికను జిల్లా కార్యాలయానికి పంపాలని, లేనియెడల అలసత్వం వహిస్తే శాఖ పరమైన కఠిన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. ఉపాధి హామీ పని జరుగుతున్న ప్రాంతాలే కాకుండా మిర్చి తోటలలో, వ్యవసాయ పనులలో, ఇటుక క్వారీలలో పనిచేసే కూలీలకు, ఓఆర్ఎస్ పాకెట్లను పంచడంతోపాటు ఎండ తీవ్రతకు తీసుకోవలసిన జాగ్రత్తల పట్ల అవగాహన కల్పించాలని వివరించారు. దానితోపాటు జాతీయ ఆరోగ్య కార్యక్రమాల మీద ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వారిగా సమీక్షను నిర్వహించి, తక్కువ పని సామర్థ్యం ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులను, ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలలో పనిచేసే మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ లను మరియు ఆరోగ్య కార్యకర్తలను హెచ్చరించారు. పనితీరును మెరుగుపరుచుకోవాలని లక్ష్యాలను సాధించాలని లేనియెడల కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్. శ్రీకాంత్ డాక్టర్. పవన్ కుమార్ డాక్టర్. చంద్రకాంత్ డాక్టర్ .రణధీర్, డెమో .సంపత్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పూర్ణ సంపత్ రావు, ఎస్ ఓ స్వరూప రాణి, మానిటరింగ్ సూపర్వైజర్ సురేష్ బాబు డిడిఎం ప్రవీణ్ మొదలవారు పాల్గొన్నారు.

# జివో 29తో ఎస్సీ ఎస్టీ బీసీలకు అన్యాయం

### -సేవాలాల్ విద్యార్థి సేన జిల్లా అధ్యక్షులు లావుడియా అనిల్ చౌహాన్



పాలకుర్తి, ఏప్రిల్ 09(తెలంగాణ పత్రిక): పాలకుర్తి మండల కేంద్రంలో అనిల్ చౌహాన్ మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో 29 వల్ల ఎస్సీ ఎస్టీ, బీసీ మైనార్టీలు ఈబీసీలకు అన్యాయం జరుగుతుందని సేవాలాల్ విద్యార్థి సేన జిల్లా అధ్యక్షులు లావుడియా అనిల్ చౌహాన్ మండిపడ్డారు. ఎస్సీ ఎస్టీ బీసీ అభ్యర్థులకు టాప్ మార్కులు వచ్చిన జనరల్ గా కాకుండా రిజర్వేషన్ గా పరిగణించడం వల్ల మరో రిజర్వుడ్ అభ్యర్థికి అవకాశం లేకుండా పోతుందని స్పష్టం చేశారు. యూపీఎస్సీ అమలు చేస్తున్న ఆ విధానాన్ని టీజీపీఎస్సీ ఎందుకు అమలు చేయడం లేదని నిలదీశారు. గత ప్రభుత్వం లో ఉన్నప్పుడు జీవో 55 ప్రకారం అన్ని వర్గాల నిరుద్యోగులు, విద్యార్థులకు న్యాయం చేశారని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ రాజ్యాంగ పరిరక్షణ కోసం రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకుని సభలు నిర్వహిస్తుంటే తెలంగాణలో రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నారని ఆరోపించారు డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ఆ వర్గానికి ప్రతినిధిగా ఉండి మౌనం వహిస్తున్నారు దళితులు గిరిజనులు బీసీలు, మైనార్టీలు మంత్రులు ఎమ్మెల్యేలు బలహీన వర్గాల హక్కులను కాపాడాలన్నారు.

విద్యార్థులు నిరుద్యోగుల ఆధ్వర్యంలో అశోక్ నగర్ ప్రాంతం మార్మోగుతుంది రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడాలని రిజర్వేషన్లు అమలు చేయాలని విద్యార్థులు రోడ్డెక్కితే వారిని కొడుతున్నారు ఆడపిల్లల్ని కూడా అర్ధరాత్రి పోలీస్ స్టేషన్ లో పెడుతున్నారు కోరందరూ ఎందుకు మౌనంగా ఉంటున్నారని ప్రశ్నించారు జీవో 29 రద్దు చేసి గ్రూప్ అభ్యర్థులకు విద్యార్థుల న్యాయం చేయాలి విద్యార్థుల జీవితాలతో చెలగాటం వద్దు రాజకీయాలు పక్కన పెట్టి విద్యార్థుల సమస్య పరిష్కారంపై దృష్టి పెట్టాలని సేవలాల్ విద్యార్థి సేన జిల్లా అధ్యక్షులు లావుడియా అనిల్ చౌహాన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# శాశ్వత యోగిక్ అగ్రికల్చర్ అంశంపై శిక్షణ

### రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో





పెబ్బేరు వనపర్తి జిల్లా (తెలంగాణ పత్రిక ) ఏప్రిల్09తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో బ్రహ్మ కుమారీస్ సంస్థ సహకారంతో తేది 3/4/2025 నుండి 6/4/2025 వరకు రాజస్థాన్ రాష్ట్రంలో గల మౌంట్ అబు నందు తెలంగాణ రాష్ట్రం నుండి 45 మంది రైతులకు శాశ్వత యోగిక్ అగ్రికల్చర్ అనే అంశముపై శిక్షణ ఇవ్వడం జరిగినది.దీనికి గాను ప్రతి జిల్లా నుండి ఒకరు లేదా ఇద్దరు చొప్పున ఎంపిక చేసిన రైతులను ఈ శిక్షణకు పంపించడం జరిగినది. వనపర్తి జిల్లా నుండి పెబ్బేరు కు చెందిన ప్రకృతి వ్యవసాయ రైతు ప్రవీణ్ కుమార్ రెడ్డిని ఈ కార్యక్రమంలో ఎంపిక చేసి శిక్షణ కొరకు రాజస్థాన్ లోని మౌంట్ అబూ ప్రాంతానికి పంపడం, వారితో పాటు వ్యవసాయ శాఖ నుండి ఇద్దరు అధికారులు, వి.వినోద్ కుమార్, ఏ.డి.ఏ., శ్యామ్ సుందర్ ఏ.డి.ఏ. అదేవిధముగా బ్రహ్మ కుమారీస్ సంస్థ నుండి గైడ్లు మొత్తం 54 మంది నాడు బయలు దేరారు. శిక్షణ అనంతరం 8/4/2025 రోజు రాష్ట్రానికి చేరుకున్నారు. నాలుగు రోజుల కార్యక్రమంలో వ్యవసాయంలో రసాయన ఎరువులు పురుగు మందుల వల్ల కలిగే దుష్పరిణామాలు, ప్రకృతి కాలుష్యం అవుతున్న విధానం తద్వారా జరిగే ప్రకృతి వైపరీత్యాలు, ఆహారం విషాహారంగా మారడం, మానవ జాతికి విషాహారం ద్వారా కలిగే పరిణామాల గురించి వివరించారు.ఈ పరిణామాల నుండి విముక్తి జరగాలంటే ముందుగా ప్రకృతిని అర్థం చేసుకోవడం, ఈ ప్రకృతిని విష వలయం నుండి బయట పడవేసేందుకు సంకల్పాన్ని తీసుకొని, భూమిని అర్థం చేసుకొని, సాగు భూమి సంస్కరణ చేసి, ఎవరి విత్తనాన్ని వారు తయారు చేసుకొని, భూమిలో మరియు సూక్ష్మ వాతావరణంలో పంటలకు మేలు చేసే సూక్ష్మ జీవుల పెరుగుదలకు తోడ్పడే చర్యలు చేపట్టి, పచ్చి రొట్ట ఎరువుల వినియోగం పెంచడం లాంటి పద్దతులు పాటించాలి అని శిక్షణలో తెలియజేసారు.అదే విధముగా పురుగులు, తెగుళ్ల నివారణకు, దశపత్ర కషాయం, గో కృప యోగామృతం, గోవు ఆధారిత వ్యవసాయం చేయడం, పంట మార్పిడి విధానాలు పాటించడం, ఒకే భూవిస్తీర్ణంలో మల్టి లేయర్ విధానం ద్వారా ఎక్కువ పంటలు పండించే విధానం ద్వారా అధిక దిగుబడులు సాధించుకునే విధానాలను నేర్పించినారు.వీటితో పాటు, రైతులలో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించే విషయాలు,యోగ, ధ్యానం ఆచరించడం, నిశ్చింత జీవితం గురించి, రైతులు కృషి నుండి ఋషిగా మారవలసిన అవసరం గురించి, ప్రపంచానికి విషాహారం కాకుండా స్వచ్ఛమైన ఆహారాన్ని పెట్టే రాజుగా మారవలసిన సందర్భాన్ని సవివరంగా రైతులకు నేర్పించారు. ఈ శిక్షణలో పాల్గొన్న రైతులకు సర్టిఫికెట్స్ ప్రదానం చేసారు.

## పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను

# నిరసిస్తూ కేంద్ర ప్రభుత్వంపై నిరసన

### సిపిఐ (ఎం-ఎల్) న్యూ డెమోక్రసీ,ప్రగతిశీల యువజన సంఘం( పి వై ఎల్ )



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 09కార్పొరేట్ కు రాయితీలు, ప్రజలపై పన్నుల భారాలను మోపుతున్న బిజెపి ప్రభుత్వం. మూడవసారి అధికారంలోకి వచ్చి ప్రజలను ఆర్థికంగా దివాలా తీస్తున్నదని ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్ అన్నారు.యాదగిరిగుట్ట మండలం చిన్న గౌరాయపల్లి గ్రామంలో కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను నిరసిస్తూ సిపిఐ (ఎం-ఎల్) న్యూ డెమోక్రసీ,ప్రగతిశీల యువజన సంఘం ఆధ్వర్యంలో బిజెపి కేంద్ర ప్రభుత్వ పై గ్యాస్ సిలిండర్ తో నిరసన చేశారు. ఈ సందర్భంగా బేజాడి కుమార్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మత ముసుగులో అధికారంలోకి వచ్చి 70% పైగా ఉన్న హిందువులను ఆర్థికంగా దోచి, కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతున్నదని తెలిపారు.బిజెపి అధికారంలోకి వచ్చిన 12 ఏళ్ల కాలంలో ఇప్పటికి 20 సార్లు నిత్యవసర ధరలను, పెట్రోల్,డీజిల్,గ్యాస్ ధరలను పెంచి ప్రజలపై విపరీత భారం వేసిందని పేర్కొన్నారు. ఒకవైపు లక్షల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని కార్పొరేట్ బహుళజాతి సంస్థలకు కట్టబెడుతూ, వేలకోట్ల రూపాయలను ఖర్చులల్లో రాయితీ ఇస్తూ,మరోవైపు ప్రజలను జీఎస్టీ రూపంలో పీల్చి పిప్పి చేస్తున్నారని తెలిపారు. కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం, దేశభక్తి పేరుతో దేశ ప్రజలను నయవంచనకు గురి చేస్తుందని దుయ్యబట్టారు.బిజెపి ప్రభుత్వం హిందువుల కోసం ఏర్పడిన పార్టీ కాదని, కార్పొరేట్ అనుకూల విధానాలను అనుసరించే పార్టీ అని ఎద్దేవా చేశారు.మెజారిటీ ప్రజల మనోభావాలతో బిజెపి మత రాజకీయాలు చేస్తుందని,ప్రజలు గుర్తించి కేంద్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ డివిజన్ నాయకులు కొంగర సాయిలు,గ్రామ నాయకులు గడ్డం యాదగిరి,పి ఓ డబ్ల్యు జిల్లా నాయకులు కొంగరి ప్రమీల,శ్యామల,లక్ష్మి, పి వై ఎల్ నాయకులు గడ్డం శేఖర్,రమేష్,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## గొత్తి కోయ గ్రామాలను సందర్శించిన చీఫ్ ఇంజనీర్..



ఏటూరునాగారం(ములుగు) ఏప్రిల్9 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:పంచాయతీరాజ్ (గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి ఆదేశాల అనుసారము తేదీ 09 -04- 2025 రోజున కే సురేష్ చీఫ్ ఇంజనీర్ హైదారాబాద్ కె మల్లేశం పర్యవేక్షక ఇంజనీరు హనుమకొండ మరియు ఎమ్ వెంకటసతీష్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఏటూరునాగారము మరియు సంబంధిత ఏఈలు ఏటూరునాగారము మండలం లో గల గుత్తి కోయ గ్రామాలు అయినటువంటి గంటలకుంట మరియు గుండెగొయ్య గ్రామాలను సందర్శించడం జరిగినది. వారి యొక్క త్రాగునీటి వనరులను పరిశీలించినారు మరియు ప్రజల యొక్క వినతులను ఆలకించి మంత్రి కి విన్నవించగలమని హామీ ఇచ్చినారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



శ్రీరంగాపూర్ మండల్ తెలంగాణ పత్రిక ప్రతినిధి ఏప్రిల్ 8 మండల పరిధిలో నాగరాల గ్రామానికి చెందిన కోమారి ఈశ్వరమ్మ, విజయలక్ష్మి మరియు ఉష్శ కి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు నరేందర్ రెడ్డి , గ్రామస్తులు కలిసి లబ్ధిదారుల ఇంటికి వెళ్లి చెక్కుల పంపిణీ చేయడం జరిగింది. చెక్కులు ఇంటికి పంపడం పట్ల లబ్ధిదారులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇన్చార్జిలతో కొనసాగుతున్న మండల పాలన

గుండాల, తెలంగాణ పత్రిక: ఉమ్మడి నల్గొండ జిల్లాకు మారుమూల ప్రాంతమైన గుండాల మండలంలో సరైన సమయంలో మండల ప్రజలకు అందాల్సిన సేవలు, సౌకర్యాలు అందక మండల ప్రజలుసతమతమ వుతున్నారు. జిల్లాల పునర్విభజనలో భాగంగా నల్గొండ జిల్లాలో ఉన్నటువంటి గుండాల మండలాన్ని జనగామ జిల్లాలో కలిపారు. మండల ప్రజలంతా ఏకతాటిపై అలుపెరుగని పోరాటంతో జనగామ జిల్లా నుండి యాదాద్రి భువనగిరి జిల్లాలో కలిపారు. శాఖల వారిగా అధికారులు ఉండాల్సి ఉండగా మండల తహశీల్దార్ గా నయబ్ తహశీ ల్దార్ ,మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గా మండల సూపరింటెంట్, మండల వ్యవసాయ అధికారిగా ఇంచార్జ్ అధికారి,పశువైద్యాధికారిగా సుద్దాల పశు వైద్య ఉపకేంద్రం అధికారి, మండల పంచాయతీ అధికారిగా ఇలా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు .ఎఫ్ఎసి గా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న ఆయా శాఖల అధికారులు.ఇకనైనా మా మండలానికి పూర్తిస్థాయిలో అధికారుల కేటాయించాలని సంబంధిత పై అధికారులను మండల ప్రజలు కోరుతున్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన టెస్కాబ్ రాష్ట్ర మాజీ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి



గుండాల, తెలంగాణ పత్రిక :మరిపడిగ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త పొర్ల రామచందర్ గారి కుమారుడు పొర్ల అనిల్ వివాహానికి టెస్కాబ్ రాష్ట్ర మాజీ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఎండి.ఖలీల్,గ్రామ బీ ఆర్ఎస్ కార్యకర్తలు వివాహానికి హాజరైనారు

## ఘనంగా ఎన్ ఎస్ యు ఐ 55 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

నల్లబెల్లి ఏప్రిల్ 09 (తెలంగాణ పత్రిక) నల్లబెల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎన్ ఎస్ యు ఐ నర్సంపేట నియోజకవర్గ అధ్యక్షులు బేతి భరత్ ఆధ్వర్యంలో 55 వ ఎన్ ఎస్ యు ఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించగా ఈ కార్యక్రమానికి నల్లబెల్లి మండల పార్టీ అధ్యక్షుడు చిట్యాల తిరుపతి రెడ్డి ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు జయ్యారపు అఖిల్ ముఖ్య అతిథులుగా హాజరై కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు వైనాల అశోక్ , ఇస్తారి శేఖర్, మండల ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి నాయకులు జెట్టి రామ్మూర్తి , దుగ్గెల కృష్ణ , బత్తిని మహేష్ , శివ కోటి , సురేష్ , పవన్ , చోటు , రాయసాబ్ , వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు , మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## వరంగల్ ఎల్కతుర్తి వద్ద జరిగే
# భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలి

మెదక్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 9 (తెలంగాణ పత్రిక) మెదక్ జిల్లా కేంద్రంలోని బిఆర్ ఎస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో యం. పద్మ దేవేందర్ రెడ్డి గారు, మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరేళ్ల. మల్లికార్జున్ గౌడ్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆకిరెడ్డి.కృష్ణారెడ్డి పట్టణ కన్వీనర్ తాజా మాజీ కౌన్సిలర్ మామిళ్ళ ఆంజనేయులు, నాయకులతో కలిసి గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 2001 సంవత్సరంలో గులాబీ పార్టీ జెండా పట్టి 14 సంవత్సరాలు పోరాటం చేసి రాష్ట్రాన్ని సాధించి తెలంగాణలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి దేశంలోనే తెలంగాణను నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దక్కుతుందన్నారు. ఏప్రిల్ 27వ తేదీన ప్రతి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించి వరంగల్ భారీ బహిరంగ సభకు పార్టీ శ్రేణులు నాయకులు కార్యకర్తలు బయలుదేరాలని విజ్ఞప్తి చేశారు. వరంగల్లో జరిగే భారీ బహిరంగ సభకు పార్టీ తరపున వాహనాలు ఏర్పాటు చేస్తామన్న కార్యకర్తలు వద్దన్నారని వారే స్వయంగా తామే వాహనాలు ఏర్పాటు చేసుకొని వరంగల్‌బి ఎల్కతుర్తి లో జరిగే బహిరంగ సభకు హాజరు అవుతామని కార్యకర్తలు చెప్తా ఉన్నారని తెలిపారు. వరంగల్ ఎలుకతుర్తి లో జరిగే భారీ బహిరంగ సభ విజయవంతం చేయడానికి పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ తాజా మాజీ ఉ



పాధ్యక్షురాలు ఎం లావణ్య రెడ్డి , మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్ , మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆకిరెడ్డి కృష్ణారెడ్డి, మెదక్ మండల పార్టీ అధ్యక్షులు యం. అంజ గౌడ్,పట్టణ కన్వీనర్ మామిళ్ళ ఆంజనేయులు, మున్సిపల్ తాజా మాజీ కౌన్సిలర్ జయరాజ్, పట్టణ కొ కన్వీనర్ జుబేర్ అహ్మద్,మెదక్ పిఎసిఎస్ చైర్మన్ హనుమంత్ రెడ్డి, నాయకులు కిష్టయ్య, మేకల సాయిలు, నిజ్జని. లింగం,చెన్న గౌడ్, శ్రీహరి,రామచంద్ర రెడ్డి, సతీష్ రావు, సాప. సాయిలు,యాదగిరి, సుబ్బారావు,శ్రీనివాస్,రాజు,రంజిత్, చంద్ పాషా, లడ్డు నాయక్ తదితరులు పాల్గొన్నారు..

# జ్యోతిబాపూలే స్ఫూర్తితో ఉద్యమాలకు సిద్ధం కావాలి

**- బీసీల తెగింపు, ఆత్మ గౌరవాన్ని దెబ్బతీస్తే ఎంత మాత్రం సహించేది లేదు - అసెంబ్లీ ఆవరణలోజ్యోతి బాపూలే విగ్రహా ఏర్పాటుకు సీఎం రేవంత్ రెడ్డి స్పందించాలి - బిఆర్ఎస్ లీగల్ సెల్ నేత కొట్టాల యాదగిరి**

గజ్వేల్ ప్రతినిధి, ఏప్రిల్ 09,(తెలంగాణ పత్రిక): జ్యోతిబాపూలే స్ఫూర్తితో బీసీలు సంఘటిత ఉద్యమాలకు సిద్ధమై హక్కులు సాధించుకుందామని రాష్ట్ర ముదిరాజ్ మహాసభ ఉపాధ్యక్షులు, బిఆర్ఎస్ లీగల్ సెల్ నేత కొట్టాల యాదగిరి ముదిరాజ్ తెలిపారు. బుధవారం గజ్వేల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీల ఆత్మగౌరవ ప్రతీకగా నిలిచిన సర్వాయి పాపన్న, పండగ సాయన్న, కొరివి కృష్ణ స్వామిల స్ఫూర్తితో ఉద్యమించి కాంగ్రెస్ కామారెడ్డి డిక్లరేషన్ మేరకు పార్లమెంటులో 42 శాతం బిల్లు ఆమోదించే వరకు తెలంగాణ తెగింపును ప్రదర్శిస్తామని పేర్కొన్నారు. ముఖ్యంగా ఈనెల 11వ తేదీలోపు సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ ఆవరణలో జ్యోతిబాపూలే విగ్రహా ప్రతిష్ట ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అభివృద్ధికి అట్టడుగున నిలిచిన వెనుకబడిన వర్గాలు ఎమ్మెల్సీ కవిత నేతృత్వంలో ఉద్యమించి హక్కుల సాధనలో చారిత్రాత్మక నిర్ణయాలను సొంతం చేసుకుందామనిచెప్పారు.బిఆర్ ఎస్ పార్టీ ఆవిర్భావం నుండి అణగారిన, వెనుకబడిన వర్గాల కోసం కేసీఆర్ ఎన్నో కలలు కనగా, వాటిని నిజం చేసుకునే బాధ్యత మనపై ఉ



ందన్నారు. 2017లో బీసీలకు 37 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని అసెంబ్లీలో బిల్లు ఆమోదింపజేసిన కేసీఆర్ చిత్తశుద్ధిని మర్చిపోవద్దని హితవు పలికారు. బడుగు, బలహీన వర్గాలకు చెందిన యువత కడుపులు ఎండి సమైక్యవాదుల కుట్రలకు మండి తెలంగాణ ఉద్యమాలకు ఊపిరి పోసినట్లు గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు అన్ని రకాల న్యాయం జరుగుతుందని భావించగా, మళ్లీ అన్యాయ%శీ%, అణచివేత నిత్య కృత్యమైందని ఆవేదన వ్యక్తం చేశారు. వెనుకబడిన వర్గాల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే చర్యలను ఎంత మాత్రం సహించమని, పాలకులు బీసీలను మభ్యపెట్టడం కాకుండా ఇచ్చిన హామీల అమలుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని, లేనిపక్షంలో ఎమ్మెల్సీ కవిత నేతృత్వంలోని ఉద్యమాలకు ఊపిరి పోసి హక్కులు సాధించుకుంటామని తెలిపారు.

# ఘనంగాఎన్.ఎస్.యూ.ఐ 55వ ఆవిర్భావ వేడుకలు

### హరీష్ వర్ధన్ ముదిరాజ్..


మెదక్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 9 (తెలంగాణ పత్రిక) ఎన్.ఎస్.యూ.ఐ 55వ ఆవిర్భావ దినోత్సవాన్ని నర్సాపూర్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఆవుల రాజి రెడ్డి క్యాంప్ కార్యాలయంలో విద్యార్థి నాయకుడు హరీష్ వర్ధన్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఎన్.ఎస్.యూ.ఐ స్థాపకులు,భారత మాజీ ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ గారి చిత్రపటానికి పుష్పార్చన చేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం స్థానిక ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిని సందర్శించిన హరీష్ వర్ధన్ ముదిరాజ్ ఆయన బృందం, రోగులకు వృద్ధులకు పండ్లు, బ్రెడ్‌లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా హరీష్ వర్ధన్ ముదిరాజ్ మాట్లాడుతూ, "ఎన్.ఎస్.యూ.ఐ 55 ఏళ్ల చరిత్రలో విద్యార్థుల హక్కుల కోసం, సామాజిక సేవల కోసం ఎన్నో పోరాటాలు చేసింది. ఆ తత్వాన్ని అనుసరిస్తూ మనం యువతగా సమాజంలో మార్పు తీసుకురావా లి," అన్నారు.అలాగే, విద్యా రంగంలో విద్యార్థుల సమస్యల పరిష్కా రానికి ఎన్.ఎస్.యూ.ఐ ఎల్లప్పుడూ ముందుంటుందని, నిరుద్యోగ సమస్య, ఫీజుల భారం, విద్యా నాణ్య త వంటి అంశాలపై పోరాటం కొనసాగుతుందని హరీష్ వర్ధన్ ముదిరాజ్ తెలిపారు.ఎన్.ఎస్.యూ.ఐ ఒక్క రాజకీయ వేదిక కాదు, ఇది ప్రతి విద్యార్థి కోసం ఉన్న న్యాయ పోరాట వేదిక,అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభులింగం ముదిరాజ్, కృష్ణారెడ్డి,నవీన్,నితీష్,సాయి, ఆంజనేయులు, రవి,దశరథ్ తదితరులు పాల్గొన్నారు..



# అక్షరాల సాధనకు... అపూర్వ గౌరవం.!

### - ఎజాస్ అహ్మద్ కు ఉగాది పురస్కారం

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 09 (తెలంగాణ పత్రిక) తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం అందించే ఉగాది పురస్కారానికి సిద్దిపేటకు చెందిన ప్రముఖ చేతిరాత నిపుణులు, వ్యాఖ్యాత, న్యూస్ రీడర్ ఎజాస్ అహ్మద్ ఎంపికయ్యారు. తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం 2024- 25 సంవత్సరానికి అందించే ఉగాది పురస్కారాలకు తెలుగు రాష్ట్రాల్లోని 100 మంది తెలుగు జర్నలిస్టులను ఎంపిక చేసింది. జర్నలిజం, విద్యా రంగాల్లో అక్షరాల ఘనతను చాటుతూ, ప్రజల గుండెల్లో స్థానం సంపాదించిన తెలుగు జర్నలిస్టులకు ఉగాది పురస్కారాన్ని అందిస్తారు. విద్యా రంగంలో అపూర్వ సేవలందించిన సిద్దిపేటకు చెందిన ప్రముఖ చేతి రాత నిపుణులు, వ్యాఖ్యాత, న్యూస్ రీడర్ ఎజాస్ అహ్మద్ విద్య వైద్య విభాగంలో ఉగాది పురస్కారానికి ఎంపికయ్యారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగే కార్యక్రమంలో సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎన్వీ రమణ చేతుల మీదుగా ఈ అవార్డును అందుకోనున్నారు. ఉగాది పురస్కారంలో భాగంగా రూ. 5 వేల నగదు, ప్రశంసా ప్రతం, రూ.20 లక్షల ప్రమాద బీమా సౌకర్యాన్ని అందిస్తారు. టిక టిక టిక, టిక, టికొక్కటి.." అంటూ అందమైన చేతి రాతను సులభంగా వ్రాసే మెళకువలు నేర్పే ఎజాస్ అహ్మద్ వీడియోను యూట్యూబ్ లో 40 దేశాల్లో 10 కోట్లకు పైగా మంది ఇప్పటికే వీక్షించారు. సులభమైన రీతిలో సున్నాలు, గీతలతో లక్షలమంది చేతి వ్రాతను అందంగా తీర్చిదిద్దారు. పాఠశాల ఉపాధ్యాయులకు విద్యార్థులకు తెలుగు, హిందీ, ఆంగ్ల భాషల్లో చేతి వ్రాతపై 2,650కి పైగా శిక్షణా తరగతులు నిర్వహించిన ఎజాస్ అహ్మద్ సిద్దిపేటై నివాసి. 1965, నవంబర్ 11వ తేదీన జన్మించిన ఎజాస్ అహ్మద్ మొదట్లో చాలా కష్టమైన జీవితాన్ని అనుభవించాడు. పలు పాఠశాలల్లో ఉపాధ్యాయుడిగా పనిచేశారు. సిద్దిపేటలో శుభోదయ విద్యాలయం అనే పాఠశాలను స్థాపించారు. ఎందరో విద్యార్థులను తీర్చిదిద్దాడు. "అందమైన చేతిరాత అందరికీ సాధ్యమే" అనే పుస్తకానికి రూపకల్పన చేశారు. అది 150 పునర్ముద్రణలు పొందింది.



చాలా మంది చేతి రాతను మార్చింది.. మారుస్తూనే ఉంది. ఎజాస్ అహ్మద్ "డిఫరెంట్ స్ట్రోక్స్" సంస్థ ద్వారా రాష్ట్రంలోని సాంఘిక సంక్షేమ, గిరిజన ఆశ్రమ పాఠశాలలు, కరీంనగర్ జిల్లాలోని అన్ని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలలో విద్యార్థులకు చేతి రాతపై శిక్షణ ఇచ్చారు. భారతీ ఫౌండేషన్ ద్వారా సిరిసిల్ల జిల్లాలోని 50 కి పైగా ప్రభుత్వ పాఠశాలల్లో , మెదక్ జిల్లాలోని పీఎం శ్రీ పాఠశాలల్లో శిక్షణ తరగతులు నిర్వహించారు. బ్యాక్ టు నాలెడ్జ్ సంస్థ ద్వారా ఆన్ లైన్ లో చేతిరాత పై శిక్షణ ఇచ్చారు. దూరదర్శన్ తో బాటు బీబీసీ ఛానల్ లోనూ ఆయన వీడియోలు ప్రసారమయ్యాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలతో రెండు రాష్ట్రాలలోని పలు సంస్థలు ఘనంగా సత్కరించాయి. కాపు రాజయ్య అంతర్జాతీయ ఆర్టిస్ట్ అవార్డ్, జాతీయ స్థాయిలో సీఈడీ సంస్థ వారిచే "గ్రాండ్ జ్యూరీ నేషనల్ టీచర్ 2018" అవార్డు, "క్లాస్ మేట్" సంస్థ ద్వారా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు, లయన్స్ క్లబ్ వారిచే రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు, మెదక్ జిల్లా కలెక్టర్ చే "సామాన్యుల్లో అసామాన్యుడు" పురస్కారం, మెదక్ ఎస్పీ చే "అక్షర శిల్పి" బిరుదు, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం నుంచి కీర్తి పురస్కారం అందుకున్నారు. ఎజాస్ అహ్మద్ చేతిరాత నిపుణుడు మాత్రమే కాక మంచి గాయకుడు, వ్యాఖ్యాత, టీవీ న్యూస్ రీడర్, వ్యక్తిత్వ వికాస నిపుణుడు, ఉత్తమ సభా నిర్వాహకుడు కూడా. సిద్దిపేటలోని ఎస్సెస్సీ ఛానల్ లో 20 సంవత్సరాలుగా వార్తలు చదువుతున్నారు. జీవన చిత్రం కార్యక్రమం ద్వారా ఎస్సెస్సీ ఛానల్ లో సిద్దిపేటలోని ప్రముఖులను పరిచయం చేయడంలో ప్రముఖ పాత్ర పోషించారు.తనను ఉగాది పురస్కారానికి ఎంపిక చేసిన తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మేడవరపు రంగనాయకులు, అవార్డుల కమిటీ సభ్యులకు ఎజాస్ అహ్మద్ ధన్యవాదాలు తెలిపారు.

# ఘనంగా ఎన్ఎస్యుఐ ఆవిర్భావ దినోత్సవం

ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 09, (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గ అధ్యక్షులు సనత్ రెడ్డి ఆధ్వర్యంలో 55వ ఎన్ఎస్యుఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బుధవారం నిర్వహించారు. హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్ర కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 54వ సంవత్సరం పూర్తి చేసుకుని 55వ సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా నియోజకవర్గ అధ్యక్షులు సనత్ రెడ్డి జెండా ఆవిష్కరణ చేసి ఎన్ఎస్యుఐ కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణి చేసి సంబరాలు జరుపుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అధ్యక్షులు సనత్ రెడ్డి మాట్లాడుతూ మొదట విద్యార్థుల సమస్యలే పరిష్కారంగా ఏజెండాగా పెట్టుకొని పని చేస్తున్న కార్యకర్తలకు, విద్యార్థులకు, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న ప్రతి ఒక్క ఎన్ఎస్యుఐ సైనికులకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ చారిత్రాత్మక రోజున, విద్య, సమానత్వం, ప్రజాస్వామ్య ఆదర్శాల ద్వారా విద్యార్థులను శక్తివంతం చేయడానికి దివంగత ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ దృష్టి నుండి పుట్టిన నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా స్థాపనను జరుపుకుంటున్నందుకు ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. అలాగే అందరికీ నాణ్యమైన విద్య కోసం ఎల్లప్పుడు పోరాడుతూ భారతదేశ విద్యార్థుల గొంతుగా ఎన్ఎస్యుఐ నిలుస్తుందని తెలిపారు. దేశంలో అతి పెద్ద విద్యార్థి విభాగంగా పేరు గాంచిన ఎన్ఎస్యుఐ విభాగంలో అనేక మంది విద్యార్థి నాయకులుగా ఎదిగి నేడు పార్టీలో, ప్రభుత్వంలో క్రియాశీల పాత్ర వహిస్తున్నారని, అందుకు ఉదాహరణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా పొన్నం ప్రభాకర్,



టీపీసీసీ అధ్యక్షులుగా బొమ్మ మహేష్ గౌడ్, ఏఐసీసీ ప్రత్యేక ఆహ్వానిత సభ్యులు జాతీయ కార్యదర్శులు వంశీచందర్ రెడ్డి, సంపత్ కుమార్, ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ లాగ అనేక మంది నాయకులు ఇదే విభాగంలో పని చేసిన వారేనని గుర్తు చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభాగం అధ్యక్షుడిగా పనిచేసిన పొన్నం ప్రభాకర్ సారధ్యంలో స్థానికంగా మేము మా కార్యవర్గ సభ్యులు పనిచేయడం సంతోషంగా ఉందని వారి అడుగుజాడల్లో ముందుకు వెళుతూ ప్రజాసేవలో కొనసాగుతామని అన్నారు. ఈ సందర్భంగా ఈ ప్రాంతంలో విద్యారంగ వ్యవస్థపై పొన్నం ప్రభాకర్ ప్రత్యేక దృష్టి పెట్టారని భవిష్యత్తులో ఆయన నాయకత్వంలో ఈ ప్రాంతంలో అనేక విద్యాసంస్థలు, యూనివర్సిటీలు వచ్చే అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గంలోని కోహెడ, చిగురుమామిడి, అక్కన్నపేట్, హుస్నాబాద్, భీమదేవరపల్లి, ఎల్కతుర్తి మండలాల నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థుల సమస్యల పరిష్కారమే
# "ఎన్ఎస్యూఐ" ఏజెండా



హుస్నాబాద్, ఏప్రిల్ 09, (తెలంగాణ పత్రిక):విద్యార్థుల యొక్క సమస్యల పరిష్కారమే ఏజెండాగా పెట్టుకొని ఎన్ఎస్యూఐ పని చేస్తుందని హుస్నాబాద్ నియోజకవర్గ అధ్యక్షులు సనత్ రెడ్డి అన్నారు. 55వ ఎన్ఎస్యుఐ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హుస్నాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ అధ్యక్షులు సనత్ రెడ్డి జెండా ఆవిష్కరించారు. కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణి చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సనత్ రెడ్డి మాట్లాడుతూ మొదట విద్యార్థుల సమస్యలే పరిష్కారంగా ఏజెండాగా పెట్టుకొని ఎన్ఎస్యూఐ ఆవిర్భవించిందని.. అదే విధంగా పని చేస్తున్న కార్యకర్తలకు, విద్యార్థులకు, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. విద్యార్థులను శక్తివంతం చేయడానికి దివంగత ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ ఆలోచన నుండి పుట్టిన నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా స్థాపనను జరుపుకుంటున్నందుకు ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. అలాగే అందరికీ నాణ్యమైన విద్య కోసం ఎల్లప్పుడు పోరాడుతూ భారతదేశ విద్యార్థుల గొంతుగా ఎన్ఎస్యుఐ నిలుస్తుందని తెలిపారు. దేశంలో అతి పెద్ద విద్యార్థి విభాగంగా పేరు గాంచిన ఎన్ఎస్యుఐ విభాగంలో అనేక మంది విద్యార్థి నాయకులుగా ఎదిగి నేడు పార్టీలో, ప్రభుత్వంలో క్రియాశీల పాత్ర వహిస్తున్నారని తెలిపారు. పదవుల్లో ఉన్న అనేక మంది నాయకులు ఎన్ఎస్యూఐ విభాగంలో పని చేసిన వారేనని గుర్తు చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభాగం అధ్యక్షుడిగా పనిచేసిన పొన్నం ప్రభాకర్ సారధ్యంలో స్థానికంగా మేము మా కార్యవర్గ సభ్యులు పనిచేయడం సంతోషంగా ఉందని... వారి అడుగుజాడల్లో ముందుకు సాగుతూ ప్రజాసేవలో కొనసాగుతామన్నారు. ఈ సందర్భంగా ఈ ప్రాంతంలో విద్యారంగ వ్యవస్థపై పొన్నం ప్రభాకర్ ప్రత్యేక దృష్టి పెట్టారని భవిష్యత్తులో ఆయన నాయకత్వంలో ఈ ప్రాంతంలో అనేక విద్యాసంస్థలు, యూనివర్సిటీలు వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గంలోని కోహెడ, చిగురుమామిడి, అక్కన్నపేట్, హుస్నాబాద్, భీమదేవరపల్లి, ఎల్కతుర్తి మండలాల నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత కాంగ్రెస్
# పార్టీ సీనియర్ నాయకులు డా సిద్ధం ఉజ్వల్ రెడ్డి




జహీరాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 09, (తెలంగాణ పత్రిక):రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డా సిద్ధం ఉజ్వల్ రెడ్డి గారు అన్నారు జైబాపు జైభీం జైసంవిధాన్ నినాదంతో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పిలుపు మేరకు జహీరాబాద్ మండలం చిరాగ్ పల్లి, బూర్దీపాడ్ గ్రామాల్లో పాద యాత్ర నిర్వహించారు డా సిద్ధం ఉజ్వల్ రెడ్డి గారు మాట్లాడుతూ డాక్టర్ అం బేద్కర్ రచించిన రాజ్యాంగానికి ముప్పు తెచ్చే విధంగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు.కేంద్ర ప్రభుత్వ విధానాలు రిజర్వేషన్లకు ముప్పు వాటిల్లే విధంగా ఉన్నాయన్నారుఅనంతరం జహీరాబాద్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి నర్సింహారెడ్డి గారు మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంగా పేరుగాంచిన భారతదేశంలో రాజ్యాంగాన్ని మార్చేందుకు కేంద్రం కుట్రలు పన్నుతోందని విమర్శించారు కేంద్రం కుట్రలను ప్రజలకు వివరించేందుకు రాహుల్ గాంధీ గ్రామ గ్రామాన పాదయాత్ర చేపట్టాలని నిర్దేశించారని చెప్పారు ఈకార్యక్రమంలో సిడిసి చైర్మన్ మహ్మద్ ముబీన్ జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి నర్సింహారెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సి సెల్ వైస్ చైర్మన్ భీమయ్య మాజీ సర్పంచ్ లు నర్సింహారెడ్డి జగన్మోహన్ మాజీ కౌన్సిలర్ శేఖర్ మాజీ యంపి టి సి లు హన్మంత్ రెడ్డి నాగి శెట్టి అశ్విన్ పాటిల్ నాథా నేయల్ మాజీ ఎఏంసి వైస్ చైర్మన్ అక్బర్ ఇమామ్ పటేల్ సునీల్ కుమార్ దిలీప్ కుమార్ మరియు మండల యూత్ కాంగ్రెస్ నాయకులు ఆయా గ్రామస్తులు యువకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఎన్ఎ ఎస్ యూ ఐ 55వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి విద్యార్థీ నాయకులకు కేకు తినిపించి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డా సిద్దంఉజ్వల్ రెడ్డి

జహీరాబాద్ ప్రతినిధి :ఏప్రిల్ 9( తెలంగాణ పత్రిక) జాతీయ కాంగ్రెస్ పార్టీ అనుబంధ విద్యార్థి విభాగమైన నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా 55వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జహీరాబాద్ పట్టణంలోని ఆదర్శనగర్ కాలనీ డా ఉజ్వల్ రెడ్డి నివాసంలో బుధవారం రోజున ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ వేడుకలకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డా సిద్ధం ఉజ్వల్ రెడ్డి హాజరయ్యారు వారు కేక్ కట్ చేసి ఎన్ ఎస్ యూ ఐ విద్యార్థి నాయకులు కేకు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు ఈకార్యక్రమంలో సిడిసి చైర్మన్ మూబీన్ జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పి నర్సింహారెడ్డి ఎన్ ఎస్ యూ ఐ అధ్యక్షులు విష్ణు వర్ధన్ రెడ్డి మాజీ సర్పంచ్ నర్సింహారెడ్డి అశ్విన్ పాటిల్ అక్బర్ ఇమామ్ పటేల్ నిజాం శ్రీకాంత్ రెడ్డి ప్రమోద్ మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు యూత్ కాంగ్రెస్ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు



# పేదలందరికీ ఆహార భద్రత కల్పించడమే ప్రభుత్వ ధ్యేయం
## సన్నబియ్యం పథకం పేదవారికి ఎంతో మేలు

### .జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 09, (తెలంగాణ పత్రిక)ధనవంతులు తినే బియ్యమే పేదవాళ్ళు తినాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చౌక ధరల దుకాణాల ద్వారా ఆహార భద్రత కార్డు దారులకు ఉచిత సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. బుధవారం మెదక్ జిల్లా టేక్మాల్ మండల పరిధిలో చంద్రు తండా గ్రామ పంచాయతీలో లంబాడా సామాజిక వర్గానికి చెందిన రమావత్ పీరియ ఇంట్లో ప్రభుత్వం అందించిన సన్నబియ్యం భోజనాన్ని వారి కుటుంబ సభ్యులు ఇతర జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ భోజనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉగాదిన ప్రారంభించిన సన్నబియ్యం పంపిణీతో ఇలాంటి పేదవారికి ఎంతో మేలు కలుగుతుందని తెలిపారు. సన్నబియ్యంతో భోజనం సంతృప్తిని ఇచ్చిందని తెలిపారు. పేదలందరికీ పూర్తి స్థాయిలో ఆహార భద్రత కల్పించడమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం ఆహార భద్రతా కార్డు దారులకు ఉచితంగా సన్న బియ్యం ఇస్తున్నట్లు తెలిపారు.సన్నబియ్యం పంపిణీతో పేదవారి కళ్ళలో ఆనందాన్ని స్వయంగా చూశానని కలెక్టర్ అన్నారు. సన్నబియ్యం లబ్దిదారుని కుటుంబ సభ్యులతో కలిసి సహపంక్తి భోజనం చేయడం చాలా సంతోషంగా ఉందని, సంతృప్తి ఇచ్చిందని అన్నారు. భోజన అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,రమావత్



పీరియ కుటుంబ సభ్యులకు శాలువా బహుకరించి స్వీట్స్ అందజేశారు. కుటుంబ సభ్యులయోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వ హిస్తున్నామని తెలిపారు.జిల్లాలోని అన్ని చౌక ధరల దుకాణాలకు సన్నబియ్యం స్టాకు చేరినట్లు తెలిపారు. ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య,తాసిల్దార్ తులసిరాం, ఎంపీడీవో విటల్ అధికారులు నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

## ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రిక అందజేత..



మెదక్ జిల్లాప్రతినిధిఏప్రిల్ 09(తెలంగాణ పత్రిక)మెదక్ జిల్లా నర్సాపూర్ పట్టణంలోఈనెల12 శనివారం నాడుజరిగే హనుమాన్ జయంతిని పురస్కరించుకుని పట్టణంలో జరిగే హనుమాన్ శోభాయాత్రలో పాల్గొనాలని ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి ని కలిసి హనుమాన్ ఉత్సవ కమిటీ సభ్యులు పట్టణ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సునితారెడ్డి కి ఆహ్వాన పత్రిక అందజేశారు, ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించిన కమిటీ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎర్ర గొల్ల సతీష్ యాదవ్ ,ఆంజనేయులు గౌడ్ , గున్నాల గోపి,కార్తీక్ వినయ్ సద్గుణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

## జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం



చేర్యాల (మద్దూర్), ఏప్రిల్ 09, (తెలంగాణ పత్రిక):జై భీమ్ జై బాపు జై సంవిధాన్ అనే నినాదంతో ఏఐసీసీ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ, జనగామ డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి సూచన మేరకు బుధవారం ధర్మారం గ్రామంలో మద్దూర్ మండల అధ్యక్షులు మేక మల్లేశం ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మద్దూరు మండల కోఆర్డినేటర్ ఆలేటి సిద్ధిరాములు, ముఖ్య అతిథిగా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కామెడీ జీవన్ రెడ్డి, మండల వైస్ ప్రెసిడెంట్ ముస్తాల మనోహర్, జిల్లా నాయకులు బోయిని శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షులు బొంగరం శేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ యాకూబ్, కృష్ణారెడ్డి, మండల్ నాయకులు ఎండి చౌకత్, గణేష్, ఇట్టబోయిన కనుక చంద్రం, శ్రీశైలం కనకయ్య కార్యకర్తలు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన చిన్నకోడూరు తహసిల్దార్ కిరణ్ కుమార్



చిన్నకోడూరు, ఏప్రిల్ 09,(తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా చిన్న కోడూరు మండలం రామంచ గ్రామంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ఆధ్వర్యంలో ఐకేపీ సెంటర్ ద్వారా వడ్ల కొనుగోలు కేంద్రాన్ని బుధవారం చిన్నకోడూరు తహసిల్దార్ కిరణ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ చిన్న కోడూరుతో సహా 11 సెంటర్లను ప్రారంభిస్తున్నామని, రైతులు ఎవరు అధైర్య పడవద్దని ఐకెపి సెంటర్ ద్వారానే వరి ధాన్యాన్ని అమ్ముకోవాలన్నారు. దళారుల చేతిలో మోసపోవద్దని చిన్నకోడూరు మండల రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ డిపిఎం కర్ణాకర్, ఏపీఎం ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమ్ము ఎల్లయ్య, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ చింతల దత్తు, మాజీ సర్పంచ్ పేర బోయిన శ్రీకాంత్ యాదవ్, దూది ఎల్లారెడ్డి, రాధారం కనకయ్య, ఏఈఓ సాత్విక, గ్రామ సెక్రటరీ శేఖర్ చారి, సీసీ కొమురయ్య, గ్రామ సంఘం అధ్యక్షులు, వివోఏలు రాజు, ఎల్లం, పలువురు రైతులు, గ్రామస్తులు, వివిధ పార్టీల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రేషన్ షాపులను కాంగ్రెస్ పార్టీ ఆఫీసులుగా మార్చారు

### .ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి.

మెదక్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 9(తెలంగాణ పత్రిక)మెదక్ జిల్లా నర్సాపూర్ లోప్రభుత్వం రేషన్ షాప్ ల దగ్గర కాంగ్రెస్ ఫ్లెక్సీలనుపెట్టి వాటిని కాంగ్రెస్ ఆఫీసులుగా మార్చారని ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి ఆరోపించారు, సన్న బియ్యం పేరుతో వాటిని కాంగ్రెస్ ఆఫీసులుగా మార్చారని అన్నారు,రేషన్ షాపుల దగ్గర కాంగ్రెస్ ఫ్లెక్సీలుపెట్టారని ఖండిస్తున్నట్లు కాంగ్రెస్ నాయకులు ప్రజా స్వామ్యా న్ని ఖూనీచేస్తున్నారని చెప్పారు,సన్నబియ్యం లో నూకలు వాటితోపాటు దొడ్డు బియ్యం వస్తున్నాయని అన్నారు, ప్రజాపథంలో ఎంపిక చేసిన లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని సునితారెడ్డి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైందని అన్నారు,కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని వాటిలో అన్ని సదుపాయాలు కల్పించాలని ,వడ్లు వెంటనే తూకం వేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ బల్దియా మాజీ అధ్యక్షులు అశోక్ గౌడ్ ,పట్టణ పార్టీ అధ్యక్షులు పంబళ్ళ బిక్షపతి, తంగేడు పల్లి ఆంజనేయులు,సీ.ప్రసాద్, తొంట వినయ్,సద్దాం సాయి ,సమీర్ ,సాకేత్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు..



# విభజన వాదంతో దేశ ఐక్యత, సమగ్రతలను దెబ్బతీస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ

### - డాక్టర్ అంబేద్కర్, మహాత్మా గాంధీ చిత్రపటాలతో ర్యాలీ- రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్, బాపూజీలను అవమానించిన బిజెపి- సంవిధాన్ యాత్రలో తూంకుంట నర్సారెడ్డి

గజ్వేల్ ప్రతినిధి, ఏప్రిల్ 09,(తెలంగాణ పత్రిక):దేశంలో విభజన వాదాన్ని పెంచి పోషిస్తూ, ప్రధాని నరేంద్ర మోడీ ప్రజల మధ్య చిచ్చు పెడుతున్నట్లు డీసీసీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి విమర్శించారు. బుధవారం గజ్వేల్ లో సంవిధాన్ పాదయాత్ర చేపట్టిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజాస్వామ్య హక్కులు, రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తున్న ఆర్ఎస్ఎస్ వారసులకు బుద్ధి చెప్పాలని, రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, దేశానికి స్వాతంత్రం తెచ్చిన మహాత్మా గాంధీని కూడా వారు విడిచిపెట్టలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా దేశంలో ఐక్యత, జాతీయ సమగ్రతను దెబ్బతీస్తున్న బిజెపి కులాలు, మతాలు, ప్రాంతాలు, వర్గాల పేరిట విడదీస్తూ రాజకీయ లబ్ది పొందుతున్నట్లు స్పష్టం చేశారు. అయితే తామే భగవంతుని వారసులుగా చెప్పుకోవడం సిగ్గుచేటు కాగా, ప్రతి మతానికి ఓ నమ్మకం అంటూ ఉంటుందని, వాటిని దెబ్బతీసే కుట్రలను ప్రజలే బహిర్గతం చేస్తారని చెప్పారు. సర్వ మతాలకు పుట్టినిల్లుగా దేశం విలసిల్లుతోందని, స్వాతంత్ర్య ఉద్యమంతో సంబంధంలేని బిజెపి అప్పటి నేతలు, జ్ఞాపకాలను గుర్తు చేస్తూ రెచ్చగొడుతోందని ఆరోపించారు. ముఖ్యంగా ఇక్కడి కేంద్ర మంత్రులు, ఎంపీలు రాష్ట్రానికి రావాల్సిన నిధులు సాధించాలన్నారు. మొదటగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మహాత్మా గాంధీ చిత్రపటాలను ర్యాలీలో



ప్రదర్శించి అనంతరం రాజ్యాంగాన్ని పరిరక్షించుకుందామని ప్రతిజ్ఞ చేశారు. మైనార్టీ సెల్ జిల్లా కాంగ్రెస్ నేత సమీర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగగా, గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు ఆంక్షారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కరుణాకర్ రెడ్డి, యాదగిరి, డాక్టర్ వహీద్, నర్సింహా రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మొనగారి రాజు, కార్యదర్శి రాములు గౌడ్, నాయకులు గుంటుకు శ్రీనివాస్, అంజి యాదవ్, గాడిపల్లి శ్రీనివాస్, రమేష్ గౌడ్, సారిక శ్రీనివాస్ రెడ్డి, రాజు గౌడ్, నేత నాగరాజు, చెప్పాల శేఖర్, డప్పు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## వృద్దులైన తల్లీ తల్లిదండ్రులకు రక్షణ కల్పించాలి

### యం యస్ పి జిల్లా కార్యదర్శి గంధగల్ల ప్రసాద్ మాదిగ



మెదక్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 9.(తెలంగాణ పత్రిక) హత్నూర మండల పరిధిలోని గుండ్ల మాచినూర్ గ్రామంలో గతకొద్దికాలం నుండీ తల్లిదండ్రులపై కన్నాకొడుకులే కాల యముడిలగ ప్రణాలు తీయాడానికైనా వెనుకడంలేదని యం యస్ పి జిల్లా కార్యదర్శి గంధగల్ల ప్రసాద్ మాదిగ ఆవేదన వ్యక్తంచేశారు. నవమాసాలు మోసి కానిపెంచి ప్రయోజకులను చేసిన తల్లిదండ్రులపైనె రాక్షసత్వన్ని చూపిస్తూన్నారని అన్నారు. ఎండ అనక వన అనక కాయకష్టము చేసి సంపాదించిన ఆస్తిపై కన్నీసిన కసాయి కొడుకులు కోడండ్లు వృద్ధ తల్లిదండ్రులపై మమకరన్ని మరిచిపోయి కన్నా పేగుబంధాన్ని మారిసి బుక్కెడు బువ్వ పెట్టకూడా ప్రతిరోజు మనోవేదనకుగురిజేస్తూ భయపెడుతూ ఉన్నా ఆస్తిని కొడుకుల పేరున రాయాలని తల్లిదంరులను కొడుతూ చివరికీ ప్రాణాలు తీయాడానికైన వెనుకడుతలేరని ఆవేదన చెంద్యారు. దాడికి గురైనా వృద్ధా తల్లిదండ్రులు పోలీసులను ఆశ్రాయించిన వారికి బరోస కల్పించడంలెదని ఈ వయసులో మా బాధలు ఎవరికీ చెప్పుకోవాలని బోరున విలపిస్తున్నారు ఇప్పటికైనా పోలీసులను ఆశ్రాయించిన వృద్దులకు రక్షణ కల్పించి దాడులకు పాల్పడ్డ కొడుకులాపై చాట్టా పరమైన కఠినచైర్యలు తీసుకొని తల్లిదండ్రులకుపై కొడుకులకు కౌన్సిలింగ్ కల్పించి ప్రేమ ఆప్యాయలతో ఆనందంగా ఉండేవిదంగా ప్రోత్సాహించాలని పోలీస్ యంత్రాంగాన్ని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో యం అర్ పీ యస్ మండల ఇంచార్జీ నల్లొల్ల మొగులయ్య మాదిగ చిలఫ్ చెడ్ మండల ఇంచార్జీ ఆశనోళ్ల దుర్గదాస్ మాదిగ తదితరులు పాల్గొన్నారు..

## ప్రభుత్వం ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలలో రైతులు ధాన్యం అమ్ముకోవాలి...

నంగునూరు, ఏప్రిల్ 09(తెలంగాణ పత్రిక):ప్రభుత్వం ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలలో రైతులు ధాన్యం అమ్ముకొని మద్దతు ధర పొందాలని నంగునూరు, పాలమాకుల పిఏసిఎస్ చైర్మన్లు కోల రమేష్ గౌడ్, ఎల్లంకి మహిపాల్ రెడ్డి అన్నారు. బుధవారం నంగునూరు, వ్యవసాయ మార్కెట్ సిద్దన్నపేట, బద్దిపడగ, దర్గపల్లి, జేపీ తండా, నాగరాజుపల్లి, ఖానాపూర్, మైసంపల్లి గ్రామాలలో యాసంగి సీజన్ వడ్ల కొనుగోలు కేంద్రాలను తహశీల్దారు సరితతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి దాన్యంను దళారులకు అమ్మి మోసపోకుండా ప్రభుత్వ మద్దతు ధర గ్రేడ్ ఏ 2320, గ్రేడ్ బీ 2300 రూపాయలకు అమ్ముకొని రైతులు లాభ పడేలా ప్రాధమిక వ్యవసాయ సహకార పరపతి సంఘము ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చెయ్యడం జరిగిందన్నారు. ప్రతి రైతు కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో నంగునూర్ మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ లింగం, ఏఈఓ



సాయి వర్మ, మాజీ ఎంపీటీసీ బెదురు తిరుపతి, పిఏసిఎస్ డైరెక్టర్లు దేవులపల్లి బాలరాజు, లక్కపల్లి నర్సింలు గౌడ్, వంగర మల్లారెడ్డి, సాదుల చంద్రమౌళి, రైతులు, హమాలి కార్మికులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువత మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి..

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు..

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్,9(తెలంగాణ పత్రిక):భూపాలపల్లి నియోజకవర్గంలోని నిరుద్యోగ సమస్యకు పరిష్కారం చూపాలనే ఉద్దేశంతో ఈ నెల 26వ తేదీన మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు, మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం భూపాలపల్లి కలెక్టరేట్ లోని ఐడివోసి కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే, టాస్క్ ప్రతినిధి ప్రదీప్ రెడ్డి మరియు అన్ని శాఖల జిల్లా, మండల అధికారులతో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడారు. ఈ నెల 26వ తేదీన భూపాలపల్లి లోని పుష్ప గ్రాండ్ కన్వెన్షన్ హాల్ లో నిర్వహించే మెగా జాబ్ మేళా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐటీ అండ్ ఇండస్ట్రియల్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హాజరుకానున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అధికారులకు పలు సూచనలు చేసి, జాబ్ మేళాకు హాజరయ్యే నిరుద్యోగ యువతకు వసతులు కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. జాబ్ మేళాకు హాజరయ్యే నిరుద్యోగులు రెజ్యూమ్, విద్యార్హత జిరాక్సులు, ఆధార్ కార్డు, పాన్ కార్డు, పాస్పోర్ట్ సైజ్ ఫోటో తీసుకురావాలని సూచించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశపెట్టినట్లు తెలిపారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే సీఎం



రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే అన్నారు. ఈనెల 26వ తేదీన భూపాలపల్లి లో జరిగే మెగా జాబ్ మేళాలో నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుండి వచ్చే నిరుద్యోగ అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కాంగ్రెస్ నాయకులకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సూచించారు. బుధవారం సాయంత్రం భూపాలపల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులకు ఎమ్మెల్యే పలు సూచనలు చేశారు. అన్ని గ్రామాల నుండి వచ్చే నిరుద్యోగ అభ్యర్థులకు రవాణా సౌకర్యంతో పాటు, మంచినీరు, భోజన ఏర్పాట్లలో ఎలాంటి లోటు రాకుండా చూసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని అన్ని మండల అధ్యక్షులు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ ముఖ్య నేతలు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నూతన విద్యుత్ ఉపకేంద్రాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నర్సంపేట ఏప్రిల్ 09 (తెలంగాణ పత్రిక) నర్సంపేట నియోజకవర్గం లోని గురిజాల,కొండాపూర్, నర్సంపేట పట్టణం ద్వరకపేటలలో మూడు నూతన 33/11 కెవి విద్యుత్ ఉపకేంద్రలకు శంకుస్థాపన చేసి పూజలు నిర్వహించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోని మూడు గ్రామాలలో 7.5 కోట్లతో నూతన విద్యుత్ ఉపకేంద్రలకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు..ప్రతి గ్రామంలో ప్రతి వాడలో ప్రతి ఒక్కరూ కూడా మీటర్ లు తీసుకొని విద్యుత్ అధికారులకు సహకరించాలని అన్నారు గిరిజన గ్రామాల్లో మౌలిక సదుపాయాలకు ముఖ్య ప్రాధాన్యత కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుంది అని అన్నారు.. అదే విధంగా గ్రామంలోకి అంతర్గత



రోడ్ల నిర్మాణానికి కృషి చేస్తాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్,విద్యుత్ శాఖ అధికారులు, ఎమ్మార్వో ,ఎంపిడిఓ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## వివాహా వేడుకల్లో పాల్గొన్న టీజిఎస్సీడీసీ మాజీ చెర్మెన్ వై నరోత్తం



జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి(ఏప్రిల్ 9)జహీరాబాద్ పట్టణంలోని పి వి ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ఈ రోజు జరిగిన చిన్న హైదరాబాద్ గ్రామం పి లక్ష్మణ్ కుమారుని వివాహా వేడుకల్లో మరియు హెూతి కె గదక్ తాండలో ఈ రోజు జరిగిన కిషన్ చౌహాన్ కుమార్తె వివాహా వేడుకల్లో టీజిఎస్సీడీసీ మాజీ చెర్మెన్ వై నరోత్తం గారు పాల్గొని నూతన వదువరు లను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసారు ఈ వివాహా వెడుకల్లో మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ రెడ్డి రైతు హక్కుల సాధన సమితి అధ్యక్షులు బాల్ రాజ్ యం జైపాల్ వీర్ సంగప్ప పాటిల్ పి జైపాల్ సంజీవ్ పి మహిపాల్ ప్రభు ఆర్ శ్రీనివాస్ పి బాల్ రాజ్ యూ అజిమ్ పటేల్ సంగన్న పి ఆంజనేయులు బిక్క రవి చౌహాన్ తదితరులు పాల్గొన్నారు

## బసవేశ్వర స్వామి జయంతిని అధికారికంగా నిర్వహించాలి!

### - వీర శైవ సమాజం నేత శివప్ప




సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 09 (తెలంగాణ పత్రిక): ఈ నెల 30న వీర శైవ సమాజం ఆరాధ్య దైవం బసవేశ్వర స్వామి జయంతి నిర్వహిస్తున్నట్లు నిర్వహుకులు శివప్ప తెలిపారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో వీరశైవ సమాజం నాయకులు మాట్లాడారు. బసవేశ్వర స్వామి జయంతి సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు విడుదల చేసి ఆయన జయంతిని అధికారికంగా జరపాలని కోరారు. బసవేశ్వర స్వామి జయంతి నీ కుల మత సంబంధం లేకుండా అందరూ పాల్గొని విజయవంతం చేయాలనీ కోరారు. గత ప్రభుత్వంలో ఆయన జయంతి నీ గత ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో ఆకుల బద్రప్ప, ప్రశాంత్, కర్నె నాగరాజు, బావుపల్లి యాదగిరి, గందే శివకుమార్, బావుపల్లి వీరేశం, గరుగుపల్లి పల్లి రాజమౌళి, శంకరశెట్టి శివలింగం, బద్రి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతి బాపులే 199వ జయంతోత్సవాన్ని విజయవంతం చేయాలి

మెదక్ జిల్లా ప్రతినిధిఏప్రిల్ 9,(తెలంగాణ పత్రిక)సామాజిక సంస్కరణాల నాందికర్త, మహిళలు, బలహీనవర్గాల విద్యాభివృద్ధికి రూపకర్త, సమ సమాజ స్థాపనకు స్ఫూర్తిదాత, మానవ హక్కుల అవిశ్రాంత యోధుడు మహాత్మా జ్యోతిభా పూలే 199వ జయంతోత్సవాన్ని ఈ నెల 11వ తేదీన అధికారికంగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీ రాహుల్ రాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. 11-04- 2025 శుక్రవారం ఉదయం 10-30 గంటలకు ధ్యాన్ చంద్ చౌరస్తా లో గల జ్యోతిభా పూలే విగ్రహానికి పుష్పామాలంకరణ గావించి అనంతరం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయం లోని ఆడిటోరియమ్ లో జ్యోతిభా పూలే చిత్రా పటానికి పుష్పామాలంకరణ, జ్యోతి ప్రజ్వలన గావించి ఘనంగా నివాళులు అర్పించటం జరుగుతుందన్నారు.ఇట్టి కార్యక్రమములో ప్రజా ప్రతినిధులు జిల్లాలోని బీసి, ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాలకు చెందిన నాయకులు, జిల్లాలోని ప్రజలు అధిక సంఖ్యాలో పాల్గొని ఇట్టి కార్యాక్రమాన్ని విజయవంతం చెయాలని జిల్లా కలెక్టర్ కోరారు..

## రాజీవ్ యువవికాసంపై అవగాహన..

(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి ఏప్రిల్ 9: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పతకంపై స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు ఎంపీడీవో హరిప్రసాద్ అధ్యక్షతన బుధవారం అవగాహన సమావేశం నిర్వహించారు. దీనికి ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాసరావు హాజరైవిధి విధానాలపై అవగాహన కల్పించారు.ఈనెల 14లోగా యువ వికాసానికి ఆన్లైన్ దరఖాస్తులు చేసుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. దరఖాస్తులు చేసుకున్న అనంతరం ఎంపీడీవో కార్యాలయం ప్రజా పాలన కేంద్రంలో ఫిజికల్ గా దరఖాస్తులను అందజేసే విధంగా వివరించాలని చెప్పారు.పథకం అమలులో షెడ్యూల్ ను అనుసరించాలని కోరారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు లక్ష్మీకాంత్, వేద రాజేశ్వర్,బొమ్మెర వాణి,ముఖేష్,వినోద్,అశోక్, జాఫర్,అనిల్,రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మురళి నాయక్ కు.. మంత్రి పదవి రావాలని పూజలు..

(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు ఏప్రిల్ 9: మానుకోట ఎమ్మెల్యే డా. భూక్య మురళి నాయక్ కు మంత్రి పదవి రావాలని కోరుతూ కాంగ్రెస్ నాయకులు బుధవారం హైదరాబాదు జూబ్లీహిల్స్ పెద్దమ్మ తల్లికి పూజలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నిత్యం ప్రజల మధ్య ఉండే ఎమ్మెల్యేకు మంత్రి పదవి వచ్చినట్లయితే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని ఆకాంక్షించారు. పూజలు చేసిన వారిలో మాజీ వైస్ ఎంపీపీ జెల్ల వెంకటేష్, దిరి మండల నాయకులు పేరుమాండ్ల రాజు గౌడ్, పెరుమాండ్ల మల్లేశం,నలమస మధు ఉన్నారు.



## ఈదురు గాలులతో తెగిన కరెంటు వైర్లు మరమ్మతు చేయించిన మాజీ కౌన్సిలర్..



నర్సంపేట ఏప్రిల్ 09 (తెలంగాణ పత్రిక)ఈదురుగాలతో మంగళవారం రాత్రి కురిసిన వర్షానికి పలుచోట్ల తెగిన కరెంటు వైర్లు ఇట్టి సమాచారాన్ని కరెంట్ ఏఈ కి లైన్మెన్ హర్షవర్ధన్ కి తెలియజేయగా...తాత్కాలిక మరమ్మతులు చేసి రాత్రి సమయంలో కరెంటు ఇవ్వడం జరిగింది...బుధవారం రోజు ఉదయాన్నే పూర్తిస్థాయిలో మరమతులు చేయుటకై ఏఈ ని %ఒ% హర్షవర్ధన్ కి ఫోన్ చేసి సంప్రదించగా వారు వెంటనే స్పందించి కరెంటు తీగలపై పడి ఉన్న చెట్ల కొమ్మలను తొలగించి తెగిపోయిన కరెంటు వైర్లను సరి చేసి,పట్ల చోట్ల కరెంటు వైర్లకూ అనుకొని ఉన్న చెట్ల కొమ్మలను కొట్టించి కరెంట్ అంతరాయం లేకుండా చేయడం జరిగింది...అదేవిధంగా 1వ వార్డులో పలు చోట్ల మిషన్ భగీరథ నల్ల పైపులు ఇళ్లల్లోకి కనెక్షన్ ఇవ్వకుండా బయటికి వదిలేయడంతో..సిసి రోడ్ల పైకి వచ్చి వాహనదారులు పైపులపై నుండి పోవడంతో పైపులు పగిలిపోయాయి...అట్టి పైపులు తొలగించి కొత్త పైపు వేయాలని పత్రిక ప్రకటనల ద్వారా తెలియచేయడం చేయడం జరిగింది..అదేవిధంగా మునిసిపల్ ఏ ఈ కి కూడా సమాచారం ఇవ్వడం తో..వారు మిషన్ భగీరథ కాంట్రాక్టర్ సంపత్ కుమార్ కి తెలియజేసి..పగిలిన పైపులను తొలగించి కొత్త పైపులు వేయాలని తెలియచేసినారు..

# ఎమ్మెల్యే దొంతి నల్లబెల్లి మండలం అభివృద్ధి పై దృష్టి సారించాలి

### మాజీ ఎంపీపీ డాక్టర్ బానోతు సారంగపాణి

నల్లబెల్లి ఏప్రిల్ 09 (తెలంగాణ పత్రిక) నల్లబెల్లి మండలం కొండాపూర్ గ్రామంలో నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి సబ్ స్టేషన్ శంకుస్థాపన చేయడం మంచిదే కానీ అన్నిరకాల అనుమతులు గత ప్రభుత్వంలో పొందిన ఈ సబ్ స్టేషన్ శంకుస్థాపన చేయడానికి 16 నెలల సమయం పట్టిందే అంటే అభివృద్ధి పై ఎంత ఆలోచన ఉందో అర్థమవుతుంది. గత ప్రభుత్వంలో మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి సాంక్షన్ చేపించిన సబ్ స్టేషన్ ను ఇన్ని 16 నెలలు గడిచిన తర్వాత ప్రారంభించడం అనేది దురదృష్టకరం. ఎమ్మెల్యే ని నల్లబెల్లి బీఆర్ఎస్ మండల పార్టీ తరఫున సూటిగా మేము అడగదలచుకున్నాం .గత ప్రభుత్వంలో నల్లబెల్లి మండలంలో 1100 మంది గిరిజన రైతులకు సర్వే చేయించి హద్దులు బేటాయించి, ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాలని ఇప్పించి అదేవిధంగా పట్టాలు పొందిన గిరిజన రైతాంగం కోసం ఉచితంగా కరెంటు కనెక్షన్ ఇప్పించడం కోసం 7.20, ఏడు కోట్ల ఇరవై లక్షల రూపాయలు ఆ రోజు మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సాంక్షన్ తీసుకొస్తే ఇప్పటివరకు ఇక్కడి గిరిజన రైతులకు కరెంటు కనెక్షన్ ఇచ్చిన దాఖలాలు లేవు.ఒకవేళ ఇచ్చిన ఒక పోలుకు పదివేల రూపాయల చొప్పున డబ్బులు వసూలు చేసే కార్యక్రమాన్ని ఈరోజు ఆ కాంట్రాక్టర్లు చేసి 16 నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు ఆ గిరిజన రైతులకు కరెంటు కనెక్షన్ ఇవ్వకపోవడం చాలా దుర్మార్గం, నల్లబెల్లి మండలంలో 14 బీటీ రోడ్లు శాంక్షన్ అయ్యి అగ్రిమెంటు అయ్యి పని ప్రగతిలో ఉన్న పనులు కూడా ఇప్పటివరకు పూర్తి కాకుండా ఉండడం అనేది కూడా సమంజసం కాదు తక్షణమే ఎమ్మెల్యే నల్లబెల్లి మండల అభివృద్ధి మీద దృష్టి సారించవలసిన అవసరం ఉంది. గత ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కష్టపడి మండల అభివృద్ధి కోసం వేల కోట్ల రూపాయల నిధులు తీసుకొస్తే ఇప్పటివరకు ఆ పనులు పూర్తిగా కాకుండా ఎక్కడవేసిన గొంగడి అక్కడే" అన్న చందంగా అన్ని పనులు ఆగిపోవడం అనేది ఎంత వరకు సమంజసం అనేది ఒకసారి ఆత్మ విమర్శ చేసుకోవాలి ఏ ప్రభుత్వమైనా అభివృద్ధి చేయాలని ఉద్దేశంతోనే ఉండాలి,ప్రజలు ఓట్లేసి ప్రభుత్వాలను ఏర్పాటు చేస్తారు, గత ప్రభుత్వంలో రాష్ట్రస్థాయిలో ప్రతిష్టాత్మకంగా హార్టికల్చర్ రీసర్చ్ స్టేషన్ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అప్పుడున్న ముఖ్యమంత్రి కేసీఆర్ దగ్గర ఉన్న తన పలుకుబడి తోటి రాష్ట్ర స్థాయి సంస్థను నల్లబెల్లి మండలంలో 54 ఎకరాల భూమిని కొండ లక్ష్మణ్ బాపూజీ యూనివర్సిటీకి ఇప్పిచ్చి ఆ రీసెర్చ్ సెంటర్ ను సాంక్షన్ చేపించి శంకుస్థాపన జరిగినా ఇప్పటివరకు కూడా పనులు ప్రారంభించకపోవడం అభివృద్ధికి అడ్డుపడడమే అనే విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాము.అదేవిధంగా మహిళా సంఘాలకు మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మహిళా భవనాలు కావాలని మహిళలు కోరుకుంటే ప్రతి గ్రామంలో మహిళ సంఘాలకు భవనాలు కూడా మంజూరి చేపించినా ఘనత పెద్ది సుదర్శన్ రెడ్డి కి దక్కుతుంది కానీ ఇప్పటివరకు ఆ పనులు ప్రారంభించకపోవడం అనేది ఇప్పటికీ ఆపేయడం అనేది సరైన పద్ధతి కాదు, నల్లబెల్లి గ్రామానికి నేషనల్ హైవే రోడ్ నుంచి నల్లబెల్లి గ్రామం వరకు సెంట్రల్ లైటింగ్ శాంక్షన్ చేపించిన ఆ పనులు ఇప్పటివరకు చేయకపోవడం అభివృద్ధిని అడ్డుకున్నట్టే అనే విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులుగా ఎమ్మెల్యే ని సూటిగా ఒకటే అడగదలచుకున్న... మండల అభివృద్ధికి గత ప్రభుత్వం నాటి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి వేలకోట్ల రూపాయలు తీసుకొస్తే ఇప్పటివరకు ఆ పనులు అయినా దాఖలాలు లేవు, కాబట్టి వెంటనే ఎమ్మెల్యే ,అధికారులను పిలిపించి ఆ పనులన్నీ వెంటనే ప్రారంభించాల్సిన అవసరం ఎంతైనా ఉంది ,ఎందుకంటే రైతులు బావుల కాడికి పోవాలంటే ప్రజలు రైతులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు, అగ్రిమెంట్ అయి మెటల్ పోసిన రోడ్లమీద పోవడానికి పశువులకు గాని, మనుషులకు గాని, చాలా ఇబ్బందులకు గురవుతున్నారు.



కావున వెంటనే నల్లబెల్లి మండలంలో 14 రోడ్డు పనులు సాంక్షన్ అయిన పనులను పూర్తిగానే ఉన్న వాటిని గుర్తించి ఆ పనులను కచ్చితంగా ప్రారంభించాల్సిన బాధ్యత నర్సంపేట శాసనసభ్యులుగా మీ మీద ఉందనే విషయాన్ని నేను గుర్తు చేస్తున్నాను.ఇప్పటికైనా 16 నెల తర్వాత గత ప్రభుత్వం మంజూరి ఇచ్చిన సబ్ స్టేషన్ను, మాజీ ఎమ్మెల్యే సాంక్షన్ చేయించిన సబ్ స్టేషన్ ను శంకుస్థాపన చేయడం అనేది మంచి ఆలోచన, కానీ పనులు కావడానికి ఎన్ని రోజులు పడుతుందో అనేది ఎదురు చూడాల్సిన అవసరం ఉంది. అదే విధంగా గిరిజన రైతులు కరెంటు విషయమై అనేక ఇబ్బందులు పడుతున్నారు ఆ కరెంటు సమస్యను కూడా పరిష్కరించవలసిన బాధ్యత ఎమ్మెల్యే మీద ఉంది ఇప్పటికైనా దయచేసి రాష్ట్రంలో మీ ప్రభుత్వం ఉంది గత ప్రభుత్వంలో సాంక్షన్ అయిన పనులు మొత్తం వెంటనే ప్రారంభించే విధంగా ప్రతి డిపార్ట్మెంట్ తోటి రివ్యూలు నిర్వహించి బీటీ రోడ్డు కాని, గ్రామాలలో సిసి రోడ్డు గాని, మహిళా సంఘాల భవనాలు గాని, హార్టికల్చర్ రీసర్చ్ సెంటర్ గాని, మూడు వ్యవసాయం చేసుకుంటున్నా గిరిజన రైతులకు కరెక్ట్ కలెక్షన్ గాని, ఇట్టి పనులను వెంటనే ప్రారంభించి నల్లబెల్లి మండలంలో అభివృద్ధికి మెందుకు తీసుకెళ్లాలని మేము పత్రిక ముఖంగా నర్సంపేట ఎమ్మెల్యే ని డిమాండ్ చేస్తున్నాము.డా. బానోత్ సారంగపాణి మండలపార్టీ అధ్యక్షులు బి.ఆర్.ఎస్. పార్టీ నల్లబెల్లి.

## కార్యకర్తల సమావేశం భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ వేడుకల పై దిశ నిర్దేశం

నర్సంపేట ఏప్రిల్ 09 (తెలంగాణ పత్రిక) భారతీయ జనతా పార్టీ నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి నర్సంపేట టౌన్ ఇన్చార్జిగా జిల్లా కౌన్సిల్ మెంబర్ దుంకదువ్వ రంజిత్ భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ కార్యక్రమాలపై) ఈ సమావేశం ఏర్పాటు చేయడమైనది. ఈ సమావేశంలో మాట్లాడుతు సంస్థాగతంగా బిజెపి అభివృద్ధి భారతీయ జనతా పార్టీ ఒక సిద్ధాంతం కలిగినటువంటి పార్టీ పార్టీలో కార్యకర్తలు గా ఉండడం గర్వకారణం అని భారతీయ జనతా పార్టీ ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీ మరియు క్రియాశీల సభ్యులతోనే పార్టీ బలోపేతం చెందుతుందని, పార్టీని బూత్ స్థాయిలో మరింత బలోపేతం చేయాలని రానున్న ఎన్నికల్లో నర్సంపేట నర్సంపేట మున్సిపాలిటీ మీద భారతీయ జనతా పార్టీ కాషాయం జండా ఎగరవేయాలని ప్రతి ఒక్క కార్యకర్త కంకణబద్ధులై ఉండాలని అన్నారు. భారత రాజకీయాల్లో బిజెపి తీసుకొచ్చిన పరివర్తన అసాధ్యమైన నిర్ణయాలను సుసాధ్యం చేస్తూ మోదీ ని మించిన నాయకుడు ప్రపంచంలోనే లేరు. భారతదేశంలోనే అత్యున్నతమైన స్థానం మహిళలకు చట్టసభల్లో కల్పిస్తూ మహిళా రిజర్వేషన్ 35% ద్రౌపదిముర్మ ని రాష్ట్రపతిని చేసిన ఘనత భారతీయ జనతా పార్టీకి దక్కుతుంది అంతేకాకుండా దేశ ఆర్థిక వ్యవస్థను ఒక మహిళా చేతిలో పెట్టిన ఘనత నరేంద్ర మోదీ గారిదే,నరేంద్ర మోదీ ప్రధాన మంత్రి నేతృత్వంలో గత 10 సంవత్సరాలలో వికసిత్ భారత్ దిశగా ప్రయాణం చేస్తుంది. ఈ



విధంగా కార్యకర్తలు అందరూ కలిసి కంకణ బద్ధులై పనిచేస్తూ రానున్న రోజుల్లో స్థానిక సంస్థా ఎలక్షన్లో విజయదుంకా మోగించాలని అన్నారు. ఈకార్యక్రమంలో......నర్సంపేట నియోజకవర్గ యువమోర్చా మాజీ కన్వీనర్ జూలూరి మనీష్ గౌడ్,బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కొంకిసా విగ్నేష్ గౌడ్, నర్సంపేట పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు మార్గా సంధ్యారాణి, నర్సంపేట పట్టణ బిజెపి నాయకులు ఠాకూర్ విజయ్ సింగ్, నూనె రంజిత్, కందికొండ శ్రీనివాస్, కాసుల నాగేంద్రబాబు, పొనుగోటి రవిందర్ చారి, ముత్యాల శ్రీనివాస్,ఘాటం నిశాంత్, వరంగంటి రాజ్ కుమార్,వేల్పుల విక్రమ్, యువ మోర్చా నాయకులు చిలువేరు అన్వేష్,కుసుమ భవాని శంకర్, తప్పేట్ల సతీష్ తదితరులు పాల్గొన్నారు

## 50 పడకల ఆసుపత్రిగా ఏటూరునాగారం ప్రభుత్వ ఆసుపత్రి

### రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ

ఏటూరునాగారం(ములుగు) ఏప్రిల్9 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాఫర్: 50 పడకల హాస్పిటల్ కు 22 కోట్ల నిధులు మంజూరుకు కృషి చేసిన మంత్రి సీతక్క కి ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపిన ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, వైద్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ కి,మంత్రి సీతక్క కి ప్రజల పక్షాన హృదయపూర్వక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల ప్రజానీకం ఏటూరునాగారం మండల ప్రజలకు ఏం కావాలో ప్రజా పాలన ప్రభుత్వానికి తెలుసు. ఏటూరునాగారం మండల అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపెడుతున్న మంత్రి సీతక్క కి ఎల్లప్పుడూ రుణపడి ఉంటాం... మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిటమట రఘు అధ్యక్షతన సమావేశం ఏర్పాటు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు ఎండీ ఖలీల్ ఖాన్,జిల్లా కార్యదర్శి గద్ద దేవేందర్,జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వావిలాల నరసింహారావు, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి వావిలాల చిన్న ఎల్లయ్య,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దొంగిరి మధుబాబు, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సరికొప్పుల



శ్రీనివాస్, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి ఎండి గౌస్ పాషా,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గద్దల నవీన్, టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బందారులక్ష్మి, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు చేల వినయ్, పిఏ సి ఎస్ డైరెక్టర్ వంగపండ్ల రవి యాదవ్,మండల సహాయ కార్యదర్శి ఉమ్మగాని రమేష్, మండల నాయకులు వీసం నర్సయ్య, మాదుగుల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ ,పలక చిన్నన్న, బీసి సెల్ మండల అధ్యక్షుడు కుడురుపాక శ్రీను, ఫిషరీస్ రాష్ట్ర కార్యదర్శి చింతకింది రాజు, కందుకూరి రతన్, మాజీ వార్డు నంబర్ రంజిత్ కుమార్,మండల కోఆర్డినేటర్ గికురు భాగ్య,కొప్పుల శ్రీను,ఎల్లేష్, రతన్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం దృష్టికి తీసుకు వెళ్తా.. నష్టం అంచనా వేయండి..ఎమ్మెల్యే



(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు ఏప్రిల్ 9: దెబ్బతిన్న పంటలకు నష్టాన్ని అంచనా వేయండి సీఎం దృష్టికి తీసుకు వెళ్లి పరిహారం అందేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే డా. భూక్య మురళి నాయక్ అధికారులను ఆదేశించారు.మండలంలోని రాజుల కొత్తపల్లి లో సోమవారం కురిసిన వడగండ్ల వానకు పొట్టదశ వరి, మామిడి,మొక్కజొన్న పంటలను ఎమ్మెల్యే బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆరుగాలం కష్టపడి చేతికందే సమయంలో ప్రకృతి వైపరీత్యాలవలంగా దెబ్బ తినడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు.అధైర్య పడవద్దని ప్రభుత్వం అండగా ఉంటుందని రైతులకు భరోసా కల్పించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు వ్యవసాయ శాఖ మంత్రి ని కలిసి ఆదుకునేలా చేస్తానన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సం.ల్లో జరిగిన పంట నష్టాలకు ఏ నాడు రైతులను పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు. కార్యక్రమంలో ఎఐ పేక్ యాస్మిన్,ఏఎంసీ వైస్ చైర్మన్ నరేందర్,భూపర్,కాంగ్రెస్ మండల అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్, సీనియర్ నేత నాయిని సత్యపాల్ రెడ్డి,బైరు అశోక్ గౌడ్,డీసిసి నాయకులు కాసం లక్ష్మారెడ్డి,బాణోత్ నాయక్, యూత్ విభాగం నాయకులు మద్ది రాజేష్, ఎల్లారెడ్డి,వెంకన్న,రామచంద్రారెడ్డి, వేల్పుల మల్లయ్య యాదవ్,లింగ్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటాపురం మండలంలో రాంజీ గోండు 165 వ వర్ధంతి టి బి ఏ ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు




వెంకటాపురం (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 9 ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో ఆర్‌ఎంబి గెస్ట్ హౌస్ నందు సోమవారం తెలంగాణ భూమిపుత్ర ఆదివాసి సంఘం టీబీఏఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో రాంజీ గోండ్ 165 వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు ఈ వర్ధంతి కార్యక్రమానికి టీబీఏఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పూనెం రామచంద్రరావు పాల్గొని రాంజీ గోండు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశ స్వతంత్ర పోరాటంలో ఆదివాసీల కోసం ఉద్యమించిన భారతదేశ ఆదివాసి తొలి తరం పోరాట నాయకులు రాంజీ గోండు అని ఆయన కొనియాడారు ఆయన 1836 సంవత్సరం నుండి 1860 సంవత్సరం వరకు ఆదివాసీల ఆత్మగౌరవం ఆదివాసీల భూభాగం ఆదివాసీల పై జరుగుతున్న అరాచకాలపై బ్రిటిష్ ప్రభుత్వం పై గెరిల్లా పోరాటాన్ని ఆదివాసీల సైన్యంతో కలిసి రాంజీ గోండ్ తీవ్రమైన పోరాటం చేసి ఏప్రిల్ 9న 1860 ఆయన వెయ్యి ఊడల మరి చెట్టు ఉరితాడును ముద్దాడిన మహావీరుడని ఆయన కొనియాడారు నేటి యువత ఆది వాసి తొలితరం ఉద్యమ నాయకులను పోరాట స్ఫూర్తిగా తీసుకొని పాలక ప్రభుత్వాలపై ఆదివాసీలకు జరుగుతున్న అన్యాయాలపై ఆదివాసీల హక్కులు చట్టాలు పరిరక్షణకై ఉద్యమించాల్సినటువంటి అవసరం ఉందని ఆయన అన్నారు ఈ సమావేశంలో వెంకటాపురం మండల కమిటీ టీ బి ఏ ఎస్ మండల అధ్యక్షులు తాటి లక్ష్మణ్ రావు ప్రధాన కార్యదర్శి కోరం ప్రసాద్ ఉండం రామచంద్ర ప్రసాద్ పొడెం రాజేష్ పూనెం పవన్ కుమార్ కంతి విజయ్ తదితరులు పాల్గొన్నారు

## ఎన్నిక ఏదైనా..ఎగిరేది బీఆర్ఎస్ జెండానే

### -మాజీ ఎమ్మెల్యే రమణన్న

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్,9(తెలంగాణ పత్రిక): ఈ నెల 27న జరుగున్న బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకలను జయప్రదం చేసే దిశగా ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశంలో భాగంగా నేడు మొగుళ్ళపల్లి మండలంలోని ఆకినపల్లి, ఇప్పలపల్లి, పోతుగల్, కొర్కిశాల ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి ఈ సందర్భంగా ఆకినపల్లి మాజీ సర్పంచ్ దూడపాక భద్రయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దూడపాక సమ్మయ్య మరియు యువత అబ్బాల కాంగ్రెస్ పార్టీని వీడి మాజీ ఎమ్మెల్యే రమణన్న సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకుని పార్టీలో చేరారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే రమణన్న మాట్లాడుతూ 2001 ఏప్రిల్ 27 నాడు కేసీఆర్ పదవికి రాజీనామా చేసి సమైక్య రాష్ట్రంలో తెలంగాణ ప్రజలకు జరుగుతున్నటువంటి అన్యాయాలను చూసి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కలిసి ఉంటే లాభం లేదు..తెలంగాణ రాష్ట్రం ఏర్పడితేనే ఈ ప్రాంతానికి న్యాయం జరుగుతుందన్న ఒక లక్ష్యం తోటి కేసీఆర్ పార్టీ పెట్టడం జరిగిందన్నారు. పార్టీ పెట్టి 24 సంవత్సరాలు పూర్తయి 25వ సంవత్సరాల్లో అడుగుపెడుతున్న సందర్భంగా పార్టీ రజతోత్సవ సభను నిర్వహించాలని చెప్పి నిర్ణయం చేసి, అది కూడా మనం నా భూతో నా భవిష్యత్ అనేలా పెద్ద సభను నిర్వహిస్తున్నామన్నారు. భవిష్యత్ లో ఇంత పెద్ద మొత్తంలో ఎవరూ నిర్వహించలేరని, ప్రజలు కూడా ఆవిర్భావ సభకు రావడానికి ఉత్సాహంగా ఉన్నారన్నారు. కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు ఏ స్కీమ్ అయితే అమలు అయినవో వాటినే అమలు చేస్తున్నారన్నారు. ఈరోజు పరిపాలన ఎట్లా ఉన్నదంటే అనుభవం లేని పరిపాలన, అసమర్థ పరిపాలన,



చేతగాని వ్యవహారంలా ఉందన్నారు. ప్రజలు కేసీఆర్ ఉన్నప్పుడు ఏ రకంగా మా యొక్క జీవితాలు అద్భుతంగా ఉన్నాయో..ఏ రకమైనటువంటి అభివృద్ధి జరిగిందో అని నేడు ప్రజలు పునరాలోచించుకుంటున్నారన్నారు. పాలు ఇచ్చే గేదెను కాదని దున్నపోతును తెచ్చుకున్నట్లు ఉందని అన్న చందంగా ప్రజలు చర్చించుకుంటున్నారన్నారు.రేపు ఎన్నిక ఏదైనా...ఎగిరేది బీఆర్ఎస్ జెండానే, గెలిచేది బీ ఆర్ఎస్ అభ్యర్థులేనని కార్యకర్తల్లో జోష్ నింపారు. ఏప్రిల్ 27న జరగబోయే మన సభ తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో పెనుమార్పులు సృష్టిస్తుందన్నారు. కదం కదం తొక్కి బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొడారి రమేష్ యాదవ్, మొగుళ్లపల్లి మాజీ జెడ్పిటిసి జోరుక సదయ్య, సర్పంచుల ఫోరం మాజీ మండల ఉపాధ్యక్షుడు దాసవేని రాములు, బీఆర్ఎస్ నాయకులు గడ్డం రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల పంటల మద్దతు ధర,రుణ విముక్తి చట్టంకై ఐక్య ఉద్యమాల ఉదృతం

**- రైతులకు ఉచిత ఉపకరణాలు ఇచ్చి ఉత్పత్తి ఖర్చులు తగ్గించాలి- ఢిల్లీ తరహా ఉద్యమాలను అన్ని రాష్ట్రాల్లో చేపట్టాలి- మే 20న దేశవ్యాప్త గ్రామీణ సమ్మె- ఏఐకేఎఫ్-జేకేఎస్ ఏకీకృతంకై ఏకగ్రీవ నిర్ణయం- ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్**

వరంగల్ జిల్లా ఏప్రిల్ 09 (తెలంగాణ పత్రిక) రైతుల పంటల మద్దతు ధర రుణ విముక్తి చట్టంకై రాజకీయాలకతీతంగా ఐక్య ఉద్యమాలను ఢిల్లీ సరిహద్దు ఉద్యమ తరహలో అన్ని రాష్ట్రాల్లో ఉధృతం చేయాలని ఏఐకేఎఫ్, జెకెఎస్ ఉమ్మడి జాతీయ సమావేశాల్లో నిర్ణయించినట్లు ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ తెలిపారు. అఖిలభారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్), జమ్హూరి కిసాన్ సభ (జేకేఎస్) ఉమ్మడి జాతీయ సమావేశాలు పంజాబ్ రాష్ట్రంలోని జలంధర్ పట్టణంలో గత రెండు రోజులపాటు జరిగాయి. ఈ సందర్భంగా కొలనూరు ప్రాంతంలో ఏర్పాటు చేసిన రైతు ఉద్యమ ముఖ్య కార్యకర్తల సభలో ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిస్తూ పాలకులు పెట్టుబడుదారుల కార్పొరేట్ శక్తుల దోపిడి విధానాల మూలంగా పంటల ఉత్పత్తి ఖర్చులు పెరిగి పండించిన పంటలకు కనీస మద్దతు మార్కెట్ వ్యవస్థను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించేందుకు నూతన మార్కెటింగ్ విధానాన్ని రూపొందించారని ఆందోళన వ్యక్తం చేశారు. రైతుల వ్యవసాయ లాభసాటిగా మారాలంటే ఉత్పత్తి ఖర్చులు తగ్గించి ఉచిత ఉపకరణాలు అందించి పంటలకు కనీస మద్దతు ధర రుణ విముక్తి చట్టాలను చేపట్టే విధంగా పాలకులు బుద్ధి మారాలని అందుకోసం చారిత్రాత్మక ఢిల్లీ సరిహద్దుల్లో చేపట్టిన రైతాంగ ఉద్యమం స్ఫూర్తితో దేశంలోని అన్ని రాష్ట్రాల్లో రాజకీయాలకు అతీతంగా రైతాంగాన్ని ఉద్యమాల్లోకి తీసుకురావాలని ఈ దిశలో ఏఐకేఎఫ్, జెకెఎస్



జాతీయ సమావేశాలు నిర్ణయం తీసుకున్నదని రాబోయే రోజుల్లో ఏకీకృతంగా ముందుకు సాగుతూ దేశవ్యాప్తంగా రైతాంగాన్ని నిర్మాణాత్మక పోరాటాల వైపు మళ్లించేందుకు కృషి చేస్తామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా రైతు వ్యతిరేక చట్టాలను విధానాలను ఉపసంహరించుకొని రైతు వ్యవసాయ రైతాంగ ఉద్యమానికి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని లేకపోతే తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ క్రమంలో సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో మే 20న దేశవ్యాప్త గ్రామీణ సమ్మె బంద్ పిలుపును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.తెలంగాణ రాష్ట్ర ప్రతినిధులు వరికుప్పల వెంకన్న తుకారాం నాయక్ లతో పాటు 15 రాష్ట్రాల ప్రతినిధులు హాజరయ్యారు.

# వేములవాడలో క్రికెట్ బాలు తగిలి బాలుడు మృతి

వేములవాడ,ఏప్రిల్,9, తెలంగాణ పత్రిక%చీ% వేములవాడ పట్టణంలోని కోరుట్ల బస్టాండ్ ప్రాంతంలో క్రికెట్ బాల్ తగిలి దారం అశ్విత్ రెడ్డి (10) బాలుడి మృతి. గురువారం స్నేహితులతో కలిసి క్రికెట్ ఆడిన అశ్విత్ రెడ్డి శుక్రవారం యధావిధిగా పాఠశాలకు వెళ్లాక తీవ్రంగా తలనొప్పుందని ఉపాధ్యాయులకు తెలిపాడు వెంటనే తల్లిదండ్రులకు సమాచారం అందించగా, తండ్రి శ్రీనివాస్ రెడ్డి ఆసుపత్రికి



తరలించడంతో తలలో రక్తస్రావం అవుతున్నట్లు గుర్తించి అత్యవసర వైద్య సేవ నిమిత్తం కరీంనగర్ తరలించారు. వైద్యులు చికిత్స నిమిత్తం హైదరాబాద్ తీసుకువెళ్లాలని సూచించారు. హైదరాబాదులోని అపోలో హాస్పిటల్ లో చికిత్స పొందుతూ బాలుడు మృతి. బాలుడు తండ్రి కరీంనగర్ జిల్లా గంగాధర మండలం రంగారావు పల్లి గ్రామానికి చెందిన శ్రీనివాస్ రెడ్డి గత పది సంవత్సరాలుగా వేములవాడలో మెడికల్ షాప్ నిర్వహిస్తున్నాడు.

# మల్లన్నపేట పాఠశాల విద్యార్థులకు ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ వితరణ చేసిన ప్రధానోపాధ్యాయురాలు జమునా దేవి

గొల్లపల్లి ఎప్రిల్ 09(తెలంగాణ పత్రిక)జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మల్లన్న పేట పాఠశాల విద్యార్థుల మంచినీటి సౌకర్యం కల్పన కోసం 40,000 విలువ చేసే ప్యూరి ఫైడ్ వాటర్ ప్లాంట్ ను బుదవారం మల్లన్న పెట పాఠశాల,ప్రధానోపాధ్యాయు రాలు %ఐ% మండల విద్యాధికారి జమునా దేవి అందజేశారు ఈ సందర్భంగా జమున దేవి మాట్లాడుతూ, తాను గత 10 సంవత్సరాలుగా మల్లన్న పేట పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలుగా పనచేస్తున్న సందర్భంలో వచ్చే జూన్ లో ఉద్యోగ పదవీ విరమణ చేయబోతున్న సందర్భంగా, తాను పనిచేస్తున్న పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు త్రాగు నీరు అందించాలనే సంకల్పంతో ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ ను అందించడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అమర్ నాథ్ రెడ్డి, కరుణాకర్, సుధాకర్, రాజేశం,



హరికృష్ణ, సత్య,రవీందర్, బాలచంద్రుడు, కుమారస్వామి, చంద్రశేఖర్, శరత్ చందర్, విజయ, స్రవంతి, నందయ్య, రాజనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# వివి రావు పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు బెంచీల వితరణ

మల్లాపూర్ ఏప్రిల్ 9 2025 /(తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండలంలోని వేంపల్లి వెంకటరావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు బైన ప్రశాంత్ కుమారుడు రుద్రక్ష్ జన్మదినం సందర్భంగా వి. వి రావుపేట్ లో లైబ్రరీ లో పిల్లలకు బెంచిల విషయంలో ఇబ్బంది పడుతున్న సందర్భంలో స్కూల్ పిల్లలకు పదివేల రూపాయల విలువ గల 8 బెంచీలు పాఠశాలకు అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు బైన ప్రశాంత్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు దత్తాత్రేయ, ఉపాద్యాయులు రాజశేఖర్, జలపతి రెడ్డి, ఆయేషా స్కూల్ పిల్లలు పాల్గొనడం జరిగింది!



# దమ్ముంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చెయ్

**- ప్రజా క్షేత్రంలో తేల్చుకుందాం.. భోగ శ్రావణి**

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 9 కమల నిలయంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బోగ శ్రావణి మీడియా సమావేశంలో మాట్లాడుతూ.జీవన్ రెడ్డి టీడీపీ నుంచి మంత్రి పదవికి ఎమ్మెల్యే పదవికి, పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయ్యారు.నేను నా చైర్మన్ పదవికి అధికార టీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి ప్రతిపక్ష బిజెపి పార్టీలో గౌరవప్రదంగా చేరాను.దొంగ రాత్రి పోయి కాంగ్రెస్ పార్టీలో చేరారు 2018లో లక్ష ఓట్లు వచ్చాయి అని గర్వంగా చెప్పుకున్నారు కదా, 2023 లో 40వేల ఓట్లు ఎందుకు తగ్గాయి కోట్లు ఖర్చు పెడితే 8% ఓట్ల తేడాతో గెలిచారు.మరి అప్పటికీ ఇప్పటికీ ఓట్ల శాతం ఎందుకు తగ్గింది.నడమంత్రపు సిరి వస్తే ఎగిరి పడుతారంటారు.నువ్వు అనుభవిస్తున్న రాజకీయ జీవితం ప్రజల బిక్ష, నిన్ను నమ్మిన కార్యకర్తల కష్టం. మిమ్మల్ని గెలిపించిన నాయకులు జైలులో ఉన్న వాళ్ళను మర్చిపోయి దొంగరాత్రి దొంగలెక్క పోయి బిల్లుల కోసం కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్ నీతులు మాట్లాడడం హాస్యాస్పదం.నిన్ను నమ్మిన వారి ఆత్మ గౌరవాన్ని పార్టీ కార్యకర్తల నమ్మకాన్ని కాంగ్రెస్ పార్టీకి తాకట్టు పెట్టావు.సంజయ్ కుమార్ ది తెరిచినా పుస్తకం కాదు రాక్షస పాలన.జగిత్యాల లో కక్ష సాధింపు రాజకీయాలు చేయడం మీతోనే సాధ్యం.2017లో భూమి పూజ చేసిన డబుల్ ఇల్లు ఎందుకు ఇప్పటివరకు పూర్తిస్థాయిలో పూర్తికాలేదు దానికి మీ బంధువులే కదా కాంట్రాక్టర్లు 4 వేల నుండి 43 వేల ఓట్లు మా



కార్యకర్తల కష్టం మరియు పార్టీ సపోర్ట్ ప్రజలు దీవించి ఇచ్చిన గౌరవప్రదమైన తీర్పు అది.స్థానం గురించి మాట్లాడుతున్నారు కదా ప్రజలు నీపై ఉన్న అభిప్రాయం ఇటీవల జరిగిన సర్వేలో మిమ్మల్ని 108వ స్థానంలో ఉంచారు అది గుర్తుపెట్టుకుని మాట్లాడండి. దమ్ముంటే మీ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయి.బిఆర్ఎస్ లేదా కాంగ్రెస్ ఏ పార్టీ నుండి టికెట్ తెచ్చుకుంటావో తెచ్చుకో నేను బిజెపి తరపున నిలుచుంటా పోటీ చేస్తా ప్రజాక్షేత్రంలో తేల్చుకుందాం రా. అన్ని ఇటీవల కొన్ని మీడియా పత్రికల్లో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ స్థాయి గురించి మాట్లాడినందుకు గాను డాక్టర్ బోగ శ్రావణి ఎమ్మెల్యే మాటలకు చురకలు అంటించారు.ప్రజలందరికి విజ్ఞప్తి చేస్తున్నాం జగిత్యాల ప్రజలు ఎమ్మెల్యేకి రాబోయే కాలంలో తగిన బుద్ధి చెబుతారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్ మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్ స్యూఐ అవిర్భావ వేడుకలు

కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 9:ఎన్ ఎస్ యూ ఐ 54వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి తాళ్ల సుమంత్ ఆధ్వర్యంలో కరీంనగర్ లోని గీతా భవన్ సర్కిల్ నుండి డిసిసి ఆఫీస్ వరకు ఎన్ ఎస్ యూ ఐ జిల్లా ప్రధాన కార్యదర్శులు బాడీ మెంబర్స్ తో బైక్ ర్యాలీ నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కరీంనగర్ జిల్లా సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి చే డీసీసీ ఆఫీస్ లో ఎన్ ఎస్ యూ ఐ జెండా ఆవిష్కరించి, కేక్ కట్ చేసి స్వీట్ల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా సుడా చైర్మన్ ఎన్ ఎస్ యూ ఐ గురించి మాట్లాడుతూ ప్రతి ఎన్ ఎస్ యు ఐ కార్యకర్త చాలా గొప్పవారుగా అవుతారని ఇప్పుడు పేరొందిన కాంగ్రెస్ అధికారులు ప్రతి ఒక్కరూ ఎన్ ఎస్ యు నుండి వచ్చిన వాళ్లని కష్టపడ్డ ప్రతి ఒక్క కార్యకర్తని




కాంగ్రెస్ పార్టీ మర్చిపోదని అందరూ బాగా కష్టపడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తేజాస్, కొత్తపల్లిఎన్ ఎస్ యూ ఐ మండల అధ్యక్షులు సాయి, మల్యాల మండల అధ్యక్షులు కోరేపు వెంకటేష్, కరీంనగర్ పట్టణ అధ్యక్షులు అజయ్, కొడిమ్యాల మండల అధ్యక్షులు తాళ్ల విక్రం గౌడ్ మరియు ఎన్ఎస్ఈఐ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

# కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశాం..





**- ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌లి**
**- బాల నగర్, చెక్కపల్లి, మల్లారం లో కొనుగోలు కేంద్రాల ప్రారంభం.**
**- హాజరైన అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్.**

వేములవాడ రూరల్, ఏప్రిల్,9, తెలంగాణ పత్రిక.రైతులు కష్టపడి పండించిన ధాన్యాన్ని సరైన మద్దతు ధరకు విక్రయించేందుకు రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ముందస్తుగానే కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తున్నామని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు.వేములవాడ పట్టణ పరిధిలో బాల నగర్, వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి, మల్లారం లో ఫ్యాక్స్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వ విప్, జిల్లా గ్రంధాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ,అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ తో కలిసి బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.రైతులు పండించిన పంటలకు మద్దతు ధర ఇస్తూ కొనుగోలు చేస్తున్నామని వివరించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళా తల్లులను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో రాష్ట్ర వ్యాప్తంగా 50 శాతం కొనుగులు కేంద్రాలను వారికి కేటాయించారని వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు పెద్ద పీట వేస్తున్నారని పేర్కొన్నారు. రైతులకు నాణ్యమైన విద్యుత్, ఎరువులు,మేలైన వంగడాలను ప్రభుత్వం తరుపున అందిస్తున్నామని తెలిపారు.రైతులకు ఏక కాలంలో రైతు ప్రయోజనాలు కోసం 21 వేల కోట్ల మేర రుణమాఫీ చేయడం జరిగిందని వెల్లడించారు.సన్న వడ్లు పండించే రైతులను ప్రోత్సహించాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి క్వింటాల్ కు అదనంగా రూ. 500 ఇస్తున్నదని తెలిపారుపేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. కలెక్టర్, అధికార యంత్రాంగం కొనుగోలు కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నారని వివరించారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.రైతులకు ఇబ్బంది లేకుండా అదనపు సెంటర్లు ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. ప్రజా ప్రభుత్వంలో నష్టపోయిన రైతులకు రూ.10,000 పరిహారం చెల్లించామని గుర్తు చేశారు.జిల్లాలో 248 సెంటర్లను ఏర్పాటు చేయనున్నామని, ఇందులో భాగంగా జిల్లా లో ఇప్పటి వరకు 35 సెంటర్లు ప్రారంభించామని తెలిపారుకొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వాహకులు చూడాలని, సరిపడా టార్పలిన్ కవర్లు, గన్ని సంచులు,ఇతర సామాగ్రి అందుబాటులో ఉంచాలని విప్ ఆదేశించారు. రైతులు పండించిన పంట చివరి గింజా వరకు కొంటామని పేర్కొన్నారు.కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వసంతలక్ష్మి, జిల్లా మేనేజర్ రజిత,జిల్లా సహకార అధికారి రామకృష్ణ, మార్కెట్ కమిటీ, ఫ్యాక్స్ ఛైర్మెన్ లు రోండి రాజు, ఏనుగు తిరుపతి రెడ్డి వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

# పలు గ్రామాలలో వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 9 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రం తోపాటు సముద్ర లింగాపూర్ గజసింగవరం గోరంటాల ముస్తఫానగర్ ముచ్చర్ల గ్రామాలలో బుధవారం రోజున ఇందిరా స్వశక్తి గ్రూప్ మహిళా సొసైటీల ద్వారా ఐకెపి వడ్ల కొనుగోలు కేంద్రాలను ఏఎంసి చైర్మన్ కొమిరిశెట్టి విజయ తిరుపతి వైస్ చైర్మన్ పాతూరు అంజిరెడ్డిలు కొబ్బరికాయ కొట్టి రిబ్బన్ కట్ చేసి కొనుగోలు కాంట ప్రారంభించడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో రాజేందర్ తహసిల్దార్ మారుతి రెడ్డి ఏపియం సుదర్శన్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కొమిరి శెట్టి తిరుపతి ఏఎంసి డైరెక్టర్ భూక్య విఠల్ పార్టీ సోషల్ మీడియా శంకర్, ఐకెపి సెంటర్ల మహిళ అధ్యక్షులు కమిటీ మెంబర్లు



మరియు పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులతో రైతులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# భారతీయ జనతా పార్టీ క్రియాశీల సభ్యుల సమావేశం

కథలాపూర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 9భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాల్లో భాగంగా ఈరోజు మండల అధ్యక్షులు మల్యాల మారుతి ఆధ్వర్యంలో కథలాపూర్ బిజెపి పార్టీ కార్యాలయంలో పార్టీ క్రియాశీల సభ్యుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశానికి ఇంచార్జ్ గా రాజన్న సిరిసిల్ల జిల్లా ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు నంద్యాడపు వెంకటేష్ గారు రావడం జరిగింది వారు మాట్లాడుతూ బీజేపీ పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలు మరియు క్రియాశీల సభ్యులు ప్రజల్లోకి తీసుకుపోవాల్సిన విషయాల్నింటిని క్లుప్తంగా వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు రాచమడుగు వెంకటేశ్వర్రావు,జిల్లా కౌన్సిల్ సభ్యులు కథలాపూర్ మహేష్, పిడుగు ఆనంద్ రెడ్డి,నరెడ్ల రవి,దయ్యా లక్ష్మి నర్సయ్య,జిల్లా సత్యం, అల్లకొండ నవీన్,పాలేపు,



రాజేష్,నరేష్,గంగామల్లయ్య, శ్రీధర్,శివ,వినయ్, నరేందర్,మహేష్,సంతారం, సాయిరెడ్డి,వినయ్,రాజేష్,రాజరెడ్డి శ్రీకాంత్ పాల్గొన్నారు.

# పెరిగిన సిలిండర్ ధరలకు నిరాసనగ సిపిఐ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కడారి రాములు ధర్నా

వేములవాడ,ఏప్రిల్,9, తెలంగాణ పత్రిక. వేములవాడ పట్టణంలో వేములవాడ బ్రిడ్జి పై పెరిగిన సిలిండర్ ధరలకు నిరసనగా సీపీఐ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జ్ కడారి రాములు ఆధ్వర్యంలో కేంద్ర బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానానికి నిరసనగా ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.పెంచిన ధరలు, జివిస్టి సుంకాలను తగ్గించని యెడల పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో వేములవాడ పట్టణ సీపీఐ కార్యదర్శి గాజుల.పోశెట్టి,ఎల్లదేవరాజ్,వండంగ.పోచమల్లు, పెంట.మల్లయ్య,శేఖర్,నర్సన్న తదితరలు సీపీఐ నాయకులు పాల్గొన్నారు.



# కేజీబీవీ ఉపాధ్యాయుల స్పాట్ బకాయిలు చెల్లించాలి

**- పిఆర్టియు జగిత్యాల జిల్లా శాఖవిజ్ఞప్తి**

ఏప్రిల్ 9 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణం గత సంవత్సరం జగిత్యాల జిల్లాలో ఎస్సెస్సి జవాబు పత్రాలు మూల్యాంకనం చేసిన కేజీబీవీ ఉపాధ్యాయుల బకాయిలను వెంటనే చెల్లించాలని జగిత్యాల జిల్లా విద్యాధికారి రాముకు పిఆర్ టియుటిఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయినపల్లి ఆనందరావు, యాల్ల అమర్ నాథ్ రెడ్డిలు విజ్ఞప్తి చేశారు. బుధవారం జిల్లా విద్యాశాఖాధికారి రామును కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో డెప్యూటీ క్యాంప్ ఆఫీసర్ దామోదర్ రెడ్డి, రాష్ట్రఅసోసియేట్ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డిలున్నారు



# బోనం ఎత్తుకున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



గంగాధర ఏప్రిల్ 09 (తెలంగాణ పత్రిక) :గంగాధర మండలం ఇస్లాంపూర్ లో నూతనంగా నిర్మించిన ఎల్లమ్మ దేవాలయంలో నిర్వహించిన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పాల్గొనీ ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఎమ్మెల్యేను సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ తెలంగాణ పండుగలు సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తాయని పేర్కొన్నారు. అనంతరం ఉప్పరమల్యాల లో నిర్వహించిన పోచమ్మ బోనాలలో ఎమ్మెల్యే పాల్గొనీ నెత్తిన బోనం ఎత్తుకొని గ్రామస్తులతో కలిసి పోచమ్మ ఆలయానికి తరలి వెళ్లారు. పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి మొక్కలు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో జాగిరపు శ్రీనివాస్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిర్మల్ రావు సింగిల్ విండో వైస్ చైర్మన్ వేముల భాస్కర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, ముద్దం జమున నగేష్ ,వంగ శ్రీధర్ గౌడ్, దోమకొండ మహేష్,కర్ర బాపు రెడ్డి, దోర్నాల శ్రీనివాస్ రెడ్డి, వేముల అంజి,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు దీకొండ మధు, పెంచాల చందు, ముచ్చె శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# నిఫా, దుర్గ్గ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్

కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 9:సంవేదన టు అంతర్జాతీయ రక్తదాన మహోత్సవంలో భాగంగా నిఫా , దుర్గ యూత్ అసోసియేషన్ రేకుర్తి కరీంనగర్ వారి ఆధ్వర్యంలో బుధవారం రోజున కరీంనగర్ ప్రభుత్వ సివిల్ ఆసుపత్రిలో మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్ ను చేపట్టారు. ఇట్టి కార్యక్రమానికి జిల్లా నీఫా అధ్యక్షులు గోల్లెతిరుపతి , ఫౌండర్ ప్రెసిడెంట్ దుర్గా యూత్ అసోసియేషన్ నిర్వహణలో జరిగిన ఈ మెగా బ్లడ్ డొనేషన్ ప్రోగ్రామ్ కి రాష్ట్ర నిఫా అధ్యక్షులు కన్నవేణి యాదవ్ రాజు ముఖ్య అతిథిగా హాజరై రక్తదానంలో పాల్గొన్న 40 మంది యువకులను ప్రశంసించి, వారికి ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదాన శిబిరాల వల్ల ఆపదలు ఉన్నటువంటి వ్యక్తులను ఆదుకోవడానికి ఎంతో దోహదపడతాయన్నారు. యువత తమ వంతు సామాజిక బాధ్యతగా ఈ రక్తదాన శిబిరంలో స్వయంగా పాల్గొనడం హర్షించదగ్గ విషయమన్నారు. నీఫా కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గొల్లె తిరుపతి మాట్లాడుతూ నిస్వార్థంతో ఎప్పుడైతే యువత ముందుకు వచ్చి ఈ సమాజాన్ని ఆదుకోవాలని ఆలోచన చేస్తుందో అప్పుడు సమాజంఎంతోబాగుపడుతుందన్నారు. సమాజానికి చేయతనివ్వడానికి యువత ఎప్పుడు ముందుండాలన్నారు. యువత సమాజానికి చేసే సేవ ఎప్పుడు వృధా కాదని , మంచి పనులు ఎప్పుడూ కూడా యువత చేయడానికి ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే ఫ్రీడమ్ ఫైటర్స్ రాజ్ గురు, భగత్ సింగ్ ,సుఖదేవుల యొక్క ఆనాటి స్వాతంత్ర సంగ్రామ స్ఫూర్తిని త్యాగాలను యువత గుర్తుంచుకోవాలన్నారు.. నీఫా రాష్ట్ర జనరల్ సెక్రెటరీ కరీంనగర్ ఒకటవ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్ ఈ సందర్భంగా యువతకు ప్రేరణ కల్పించే అంశాలపైవిలువైనసందేశాన్ని తెలియజేశారు. ఇట్టి మెగా బ్లడ్ డొనేషన్ పాల్గొన్నక్యాంపులో పాల్గొన్న యువతకు ప్రభుత్వ బ్లడ్ బ్యాంక్ కన్వీనర్ వెంకటేశ్వరరావు ప్రభుత్వం తరపున అందించే సర్టిఫికెట్ ను ప్రధానం చేశారు. ఇట్టి ప్రోగ్రాంలో నిఫా, దుర్గ యూత్ అసోసియేషన్ అసోసియేషన్ ప్రతినిధులు గోల్లే రాజశేఖర్, గొల్లె అరుణ్, దుర్గా యూత్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గడల వెంకటేష్, ప్రధాన కార్యదర్శి దుర్గం శేఖర్,గోల్లె ప్రవీణ్ ,దుర్గం శ్యామ్ బండారి వంశీ ,ఎం కుమార్ ఐలయ్య, యూత్ సభ్యులు, ఎన్నెసీ వాలంటీర్లు పాల్గొన్నారు.



# బిజెపి ఆవిర్భవ దినోత్సవ సందర్భంగా క్రియాశీల సభ్యుల సమావేశం

గంగాధర (తెలంగాణ పత్రిక ఏప్రిల్ 9) గంగాధర మండల అధ్యక్షులు పంజాల ప్రశాంత్ గౌడ్ ఆధ్వర్యంలో మండల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ల పల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఏకాత్మత మానవత వాదం, అంత్యోదయ స్ఫూర్తితో బిజెపి కొనసాగుతుందని, దేశంలో ఏ పార్టీకి లేని విధానం, సిద్ధాంతం బిజెపికే ఉన్నాయని, ఆ పార్టీ అనుసరించిన విధానాలు మార్గాలతోనే ప్రపంచంలోనే అత్యధిక కార్యకర్తలు కలిగిన నెంబర్ వన్ పార్టీగా భారతీయ జనతా పార్టీ అవతరించిందని తెలిపారు. బిజెపి ఆవిర్భావ దినోత్సవ అభియాన్ ప్రోగ్రాంలో భాగంగా బిజెపి క్రియాశీలక సభ్యులతో సమావేశం జరిగింది. దేశ హితం కోసం పనిచేసే ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ మాత్రమేనన్నారు. ఏకాత్మత మానవతావాదం , అంత్యోదయ భావనతో ప్రేరణ పొందిన బిజెపి, ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలో వివిధ రాష్ట్రాల్లోని సంకీర్ణ ప్రభుత్వాలతో కలిసి అంత్యోదయ మార్గంలో నిరంతరం ముందు కొనసాగుతుందన్నారు. చిట్ట చివరి పేదల సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా అంత్యోదయ విధానం తో ఏకత్మత మానవతావాదం ఆచరణగా , జాతీయ వాదమే సిద్ధాంతంగా కొనసాగుతున్న ఏకైక పార్టీ బిజెపి యే అన్నారు. 44 ఏళ్ల కటోర సినిమా పోరాటం త్యాగాలతో పార్టీ స్థాయికి ఎదిగిందని, ఈ స్థాయికి పార్టీని తీసుకురావడానికి ఎంతోమంది మహానుభావులు విశేష కృషి చేశారని, వారు పార్టీకి చేసిన సేవలు మరువలేనివన్నారు. సబ్ కా సాత్ , సబ్ కా వికాస్ ధ్యేయంగా పనిచేస్తున్న మోడీ ప్రభుత్వ పాలనపై దేశవ్యాప్తంగా ఉన్న ప్రజలందరికీ ఎంతో విశ్వాసం ఉందని, అందుకే వరుసగా మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చిందన్నారు. దేశవ్యాప్తంగా 16 రాష్ట్రాల్లో బిజెపి ప్రభుత్వాలు , ఆరు రాష్ట్రాల్లో భాగస్వామ్య పక్షాలతో కలిపి (ఎన్ డి ఏ) ప్రభుత్వాలు కొనసాగుతున్నాయని ఆయన ఈ సందర్భంగా తెలిపారు... ఈ కార్యక్రమంలో మాజీ మండలాధ్యక్షులు కోల అశోక్, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీపతి చంద్రశేఖర్, ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధి మల్యాల వినయ్ సాగర్, జిల్లా కౌన్సిల్ మెంబర్ సదల భాస్కర్, కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు సుద్దాల రవీందర్ రెడ్డి, జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ ఆకుల మనోహర్, మండల ప్రధాన కార్యదర్శి రెండ్ల శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు బొమ్మ కంట



రాజిరెడ్డి, ఒడ్నాల రాజు, ఎస్సీ మోర్ష మండల అధ్యక్షులు తాళ్ల రాజశేఖర్, మండల అధికార ప్రతినిధి సరువు శ్రీనివాస్, దాసరి ఆంజనేయులు, రేగుల భార్గవ్, పెద్దపెల్లి కొమురయ్య, భయం మండల అధ్యక్షులు దెయ్యాల ప్రణయ్, ఉపాధ్యక్షులు అనిల్, మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్, నరసింహారెడ్డి, కోళ్ల శ్రీనివాస్, విజయేందర్ రెడ్డి, కట్ల శ్రీను, మహేష్, కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.....

# విద్యార్థులకు ఉన్నత విద్య మరియు క్యాంపస్ ప్లేస్మెంట్స్ గురించి వ్యక్తిత్వ వికాస నిపుణులచే తరగతులు నిర్వహణ



మెట్టుపల్లి, ఏప్రిల్, 09, ( తెలంగాణ పత్రిక జ్ఞానోదయ డిగ్రీ కళాశాల మెట్టుపల్లి లో తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు పుప్పాల నవీన్ కుమార్ చేత క్యాంపస్ ప్లేస్మెంట్స్ మరియు విద్యార్థులకు భవిష్యత్తు కార్యాచరణ, ఉన్నత విద్య అనే అంశాలపై మోటివేషన్ క్లాసెస్ నిర్వహించడం జరిగింది. మోటివేషన్ లో భాగంగా క్యాంపస్ ప్లేస్మెంట్ కావాల్సినటువంటి స్కిల్ డెవలప్మెంట్ అంశాలు, ఉన్నత చదువులకు ఏ విధంగా ప్రిపేర్ కావాలి, ఆత్మవిశ్వాసం, స్వీయ ప్రేరణను పెంపొందించుకొనే పద్ధతులను మొదలగు అంశాలను విద్యార్థులకు తెలియజేశారు. ఇందులో భాగంగా పుప్పాల నవీన్ కుమార్ రాసిన ఓడిపోవడం అంటే ఆగిపోవడం కాదు పుస్తకాన్ని కళాశాల కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్ కి అందజేయడం జరిగింది. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సంతోష్, వైస్ ప్రిన్సిపాల్ రాజు,మరియు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# ఏసీపీ ని కలిసి కృతజ్ఞతలు తెలిపిన ఆలయ కమిటీ చైర్మెన్ ఇంగిలే రామారావు



హుజురాబాద్ ఏప్రిల్ 09 (తెలంగాణ పత్రిక) హుజురాబాద్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్ జి ని బుధవారం హుజరాబాద్ లోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపిన ఇల్లంతకుంట ఆలయ కమిటీ చైర్మన్ ఇంగిలే రామారావు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ అపర భద్రాద్రిగా పేరు పొందిన ఇల్లంతకుంట లోని సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక చొరవ తీసుకొని పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసిన శ్రీనివాస్ జీ ని మర్యాద పూర్వకంగా కలిసి వారిని శాలువాతో సన్మానించి స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించి కృతజ్ఞతలు తెలుపడం జరిగిందని రామారావు పేర్కొన్నారు. బ్రహ్మోత్సవాల ఏర్పాటు కోసం అహర్నిశలు కష్టపడ్డ పోలీసులకు తమ పాలకవర్గం నుండి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపానని బ్రహ్మోత్సవాల విజయవంతం కావడానికి పోలీస్ శాఖ అందించిన సహకారం మరువలేనిదని రామారావు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట ఆలయ ధర్మకర్తలు గోడిషాల పరమేష్, గోలి కిరణ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి సలీం తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా 13న ట్యాంక్ బండ్ పై మిలియన్ మార్చ్

**- సైఫ్ ఉల్లా ఖాలీద్, టిపిసిసి మైనారిటీ సెల్ వైస్ చైర్మన్ -**

కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 9:టీపీసీసీ మైనారిటీ సెల్ వైస్ చైర్మన్ సైఫ్ ఉల్లా ఖాలీద్ ఈ నెల 13న హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వక్ఫ్ బిల్లు కు నిరసనగా చేపట్టనున్న మిలియన్ మార్చ్ కు కరీంనగర్ ఉమ్మడి జిల్లాకు ఇంచార్జ్ గా నియమితులై ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండి తాజుద్దీన్ ఆధ్వర్యంలో నేడు కరీంనగర్ పట్టణంలో ఏర్పాటు చేసిన ఈ ప్రెస్ మీట్ పాల్గొన్న అనంతరం వారు కరీంనగర్, రాజన్న సిరిసిల్ల,పెద్దపల్లి,జిల్లాల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులతో పాటు పలువురు మైనారిటీ నేతలతో కలిసి జిల్లా కలెక్టర్ కి వక్ఫ్ సవరణ బిల్లును రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కరీంనగర్ జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందచేశారు. కరీంనగర్, సిరిసిల్ల, పెద్దపల్లి జిల్లాల మైనారిటీ సెల్ కాంగ్రెస్ అధ్యక్షులు మాట్లాడుతూ.. హిందూ సోదరులు మాకు అండగా ఉన్నారు, ట్రిబుల్ తలకు విషయంలో బీజేపీ ప్రభుత్వం వ్యవహరించిన తీరును హిందువులు ముస్లిం లు తీవ్రంగా వ్యతిరేకించారుకొంతమంది దాతలు మా దేవునికోసం వక్ఫ్ బోర్డు కోసం విరాళంగా ఇచ్చిన భూములను అన్యాయంగా బిజెపి కేంద్ర ప్రభుత్వం బలవంతంగా లాక్కోవాలని ప్రయత్నిస్తుంది. ఈ చర్యలను ఖండిస్తూ వక్ఫ్ బోర్డు కు భూములు దానంగా ఇచ్చిన వారి వారసులు తమ భూములకోసం భవిష్యత్తులో కోర్టు ను ఆశ్రయిస్తే మోడీ ఆ భూములను తిరిగి ఇస్తారా అని ప్రశ్నించారు. దానంగా ఇచ్చిన




భూములపై అందరికీ హక్కు ఉంటుంది, మా భూములను వదులుకోవడానికి పోరాటాలు చేస్తాం, ఈ దేశంలో రైతులు నల్ల చట్టాలపై పోరాటం చేసి రైతులు విజయం సాధించారు, వారి స్ఫూర్తితో మేము ఉద్యమం చేస్తాం. బ్యాలెట్ ఓట్ పెడితే బీజేపీ ఓటమి ఖాయం, ఈ దేశ స్వాతంత్ర్యం నుండి నేటి వరకు హిందూ ముస్లిం సోదరులు ఐకమత్యంగా ఉన్నారు, కానీ నేడు ఈ మతతత్వ బీజేపీ పార్టీ వల్ల ప్రజల మధ్య విద్వేషాలు సృష్టించాలని చూస్తున్నారు, వీటన్నిటినీ ప్రజలు గమనిస్తున్నారు. ఈ నెల 13 న సేవ్ వక్ఫ్ పేరుతో, కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ సవరణ బిల్ ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై సా. 4గం.కు రాష్ట్ర వ్యాప్తంగా పెద్దఎత్తున మిలియన్ మార్చ్ చేపట్టబోతున్నాము అని ఈ కార్యక్రమంలో తమకు మద్దతుగా రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున హిందూ ముస్లిం సిక్కు క్రిస్టియన్ మైనారిటీ వర్గాల ప్రజలు హాజరవుతారని అన్నారుఈ సమావేశంలో నాయకులు పెద్దపెల్లి కాంగ్రెస్ మైనారిటీ అధ్యక్షులు ఎస్. కె. అక్బర్ అలీ, సిరిసిల్ల కాంగ్రెస్ మైనారిటీ అధ్యక్షులు ఎస్. కె. సాహెబ్, జిల్లా ఉపాధ్యక్షులు నెహాల్ అహ్మద్, లఏక్ ఖాద్రి, నాయకులు ఖాజా ఖాన్, ఎండి కలిముద్దీన్, సయ్యద్ కరీం, ఎండి ఫెరోజ్, జమాలుద్దీన్, వికార్ అహ్మద్ ఖాన్, జహంగీర్, రఫీక్, హనీఫ్ షబానా మహమ్మద్ ఆరిఫ్ ఖాన్ షాకీర్ బషీర్ అల్తాఫ్ అహ్మద్ అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి విధానాలపై ఉద్యమాలకు సిద్ధం కండి...

**- సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి**

కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 9: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా దేశంలో బిజెపి ప్రభుత్వం పరిపాలన కొనసాగిస్తుందని, దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమాలకు సిద్ధం కావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి పిలుపునిచ్చారు. బుధవారం కరీంనగర్ లోని కోర్టు చౌరస్తా వద్ద గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మర్రి వెంకటస్వామి పూలమాల వేసి నివాళులర్పించి,బిజెపి విధానాలకు వ్యతిరేకంగా సీపీఐ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మర్రి వెంకటస్వామి మాట్లాడుతూ భారత దేశంలో కులం,మతం కన్నా దేశం ముఖ్యమని, విభిన్న జాతులు, సంస్కృతులు,భాషలు, మతాలు కలిసి ఉండాలని ఉద్దేశంతో స్వాతంత్ర్యం కోసం ప్రాణ త్యాగం చేసిన భగత్ సింగ్,రాజ్ గురు, సుఖ్ దేవ్ లాంటి అనేకమంది యువకులు తమ ప్రాణాలను సైతం దేశం కోసం తృణప్రాయంగా విడిచిపెట్టారని అలాంటి అమరవీరుల ఆశయాలకు బిజెపి ప్రభుత్వం తూట్లు పొడుస్తుందని, కులాల మధ్య మతాల మధ్య చిచ్చు పెట్టడానికి ప్రజల ఐక్యతను విచ్ఛినం చేయడానికి బిజెపి కుటిల ప్రయత్నం చేస్తుందని, ప్రజాస్వామ్య వ్యవస్థ పూర్తిగా దెబ్బతిన్నదని, ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు పెట్టి నిర్బంధాలకు గురి చేస్తున్నారని రాష్ట్రాల హక్కులను హరించి గవర్నర్ల జోక్యం పెరిగిపోయి ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలను ఇబ్బందులకు గురి చేస్తూ విఘాతం కలిగిస్తుందని, దక్షిణ ఉత్తర రాష్ట్రాల మధ్య వివక్షతను చూపుతుందని పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన పేరుతో రెండు ప్రాంతాల మధ్య విద్వేషాలు సృష్టిస్తుందని, ఆర్టికల్ 370 రద్దు, ట్రిపుల్ తలాక్ రద్దు, వక్ఫ్ చట్టం సవరణ లాంటి అనేక విషయాలలో అందరి అభిప్రాయాలను సేకరించకుండా ఏకపక్షంగా చట్టాలు చేస్తుందని, కార్మికులంతా ఏకమై పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను హరించే విధంగా నాలుగు లేబర్ యాక్ట్ లు అని తెచ్చి కార్మికుల ఉద్యోగ భద్రత లేకుండా బిజెపి ప్రభుత్వం చేస్తుందని, బలహీన వర్గాల పై దాడులు, దళితులు ,మైనార్టీలు, ఆదివాసీలు,మహిళలపై దాడులు రోజురోజుకు బిజెపి ప్రభుత్వం పరిపాలనలో పెరిగిపోయాయని వీటన్నిటిపై ప్రజలను చైతన్యపరిచి ప్రజా ఉద్యమాలు నిర్వహించడానికి సిపిఐ శ్రేణులు సిద్ధం కావాలని వెంకటస్వామి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ



రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి,జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్,నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు,కసిరెడ్డి మణికంఠ రెడ్డి,కిన్నెర మల్లవ్వ, బీర్ల పద్మ,కటికరెడ్డి బుచ్చన్న యాదవ్,మచ్చ రమేష్, బోనగిరి మహేందర్,సాయవేణి రాయమల్లు, కంది రవీందర్ రెడ్డి,నాయకులు కొట్టే అంజలి,మామిడిపెల్లి హేమంత్ కుమార్,సాంబరాజు,నగునూరి రమేష్,భూక్యా శారద,లక్ష్మీ, బీర్ల మంగ, సత్తవ్వ,అరుణ తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రంలో కాంగ్రెస్ తోనే అభివృద్ధి...



**- మాజీ కౌన్సిలర్ తోట రాజేంద్ర ప్రసాద్.**

హుజురాబాద్ ఏప్రిల్ 09 (తెలంగాణ పత్రిక)రాష్ట్రంలో ఏ అభివృద్ధి పనులు జరగాలన్న అది కాంగ్రెస్ తోనే సాధ్యమని మాజీ కౌన్సిలర్ తోట రాజేంద్రప్రసాద్ తెలిపారు. బుధవారం హుజురాబాద్ పట్టణం 30 వార్డులో గల గాంధీ నగర్ లో నూతన సిసి రోడ్డుకు 5 లక్షల రూపాయల నిధులను మాజీ కౌన్సిలర్ తోట రాజేంద్రప్రసాద్ అభ్యర్థన మేరకు హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ ఎస్.డి.ఎఫ్ (స్పెషల్ డెవలప్ మెంట్ ఫండ్) నిధుల నుండి ఐదు లక్షలు మంజూరు చేయించారు. ఈ నిధులతో రోడ్డును రామగిరి ప్లవన్ ఇంటి నుండి కడారి విజయ్ కుమార్ ఇంటి వరకు నిర్మిస్తుండగా మాజీ కౌన్సిలర్ తోట రాజేంద్రప్రసాద్ తో పాటు మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, ఏఈ సాంబరాజు లు కొబ్బరికాయ కొట్టి నూతన సిసి రోడ్డుకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్, ఏఈ, వర్క్ ఇన్స్పెక్టర్ మోటపోతుల వినయ్ నూతన రోడ్డు పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ తోట రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ... అడిగిన వెంటనే నా అభ్యర్థనను విని ఎస్.డి.ఎఫ్ నిధుల నుండి 5 లక్షలు మంజూరు చేయించిన ప్రణవ్ బాబుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇంకా మంచి పనులు జరగాలని, సిఎం రేవంత్ రెడ్డికి ప్రజల మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నూతన ఏఈ సుధాకర్ రెడ్డి, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, 30వ వార్డు కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్ర కుమార్, కేసరి మధుకర్ రావు, కాంట్రాక్టర్ సంతోష్, 30 వ వార్డు ఆఫీసర్ రమేష్, కాలనీవాసులు మాడుగుల విజయ్ కుమార్, అర్జున్, రోహిత్, దామోదర్, శివ, ఏకే పాల్, ఎర్ర చిన్న, రామగిరి ప్లవన్, శివ, రాజు, కడారి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంట మున్సిపల్ ఉద్యోగిపై విచారణ..



**- రీజినల్ డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ షాహిద్ మసూద్.**

హుజురాబాద్ ఏప్రిల్ 09 (తెలంగాణ పత్రిక)జమ్మికుంట పట్టణంలోని మున్సిపాలిటీలో ఫిట్టర్ గా పనిచేస్తున్న పోల్సాని సంపత్ రావు ఫేక్ సర్టిఫికెట్లతో ఉద్యోగం చేస్తున్నాడని పబ్బు శ్రీనివాస్ అనే వ్యక్తి మున్సిపల్ ప్రిన్సిపల్ సెక్రెటరీ కి ఫిర్యాదు చేయడం జరిగింది.ఆయన ఫిర్యాదు మేరకు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఉద్యోగానికి సంబంధించిన సర్టిఫికెట్స్ పై రీజినల్ డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ షాహిద్ మసూద్ ఆధ్వర్యంలో బుధవారం జమ్మికుంట పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో విచారణ చేపట్టారు. ఈ విచారణలో ఇరువురిని పలు ప్రశ్నలతో విచారించి తుది నివేదికను ఉన్నతాధికారులకు పంపించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. మొదటిసారిగా జమ్మికుంటకు వచ్చిన షాహిద్ మసూద్ ను జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ ఆయాజ్ షాల్వా తో ఘనంగా సన్మానించారు.

# 100 శాతం హాజరు సాధించిన విద్యార్థులకు బహుమతులు



కథలాపూర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 9 కథలాపూర్ మండలం బొమ్మెన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 100 శాతం తరగతులకు హాజరైన విద్యార్థులకు బుధవారం ఉపాధ్యాయులు బహుమతులు అందించినట్లు ఉపాధ్యాయులు తెలిపారు పాఠశాలలో చదువుతున్న 32 మంది విద్యార్థులు మార్చి నెలలు 100% హాజరైనట్లు గుర్తించమన్నారు వీరికి బహుమతులు అందించారు హెచ్ఎం అంబటి రవి, ఉపాధ్యాయులు సాయి రెడ్డి, శివకృష్ణ, రమేష్ లో ఉన్నారు

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలు -రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం...

**- రాజ్యాంగ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత...**

**- 6గ్యారంటీలను అమలు చేస్తూ ప్రజాపాలన సాగిస్తున్న కాంగ్రెస్..**

**- పాదయాత్రలో మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, మండల ఇన్చార్జి గడ్డం విలాస్ రెడ్డి..**

కరీంనగర్ తెలంగాణ పత్రిక :భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను,భారత రాజ్యాంగం పరిరక్షణ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, కరీంనగర్ అర్బన్ బ్యాంక్ చైర్మన్,మండల ఇన్చార్జి గడ్డం విలాస్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం లంబాడిపల్లే,రేకొండ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర రెండు గ్రామాల్లో పెద్ద ఎత్తున కొనసాగింది.ఈ సందర్భంగా అన్ని గ్రామాల్లో జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమంపై ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం వారు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని అత్యంత పవిత్రమైనదిగా ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగంగా భావిస్తామని,సార్వభౌమత్వ, సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాంగ నిర్మించుకోవడానికి సాంఘిక ఆర్థిక రాజకీయ న్యాయాన్ని ఆలోచన భావ ప్రకటనను అంతస్తులును అవకాశాల్లోనూ మానవత్వాన్ని కల్పించడానికి కులమాత ప్రాంత వర్మ లింగ ధనిక పేద లాంటి ఏ రకమైన భేదాలు లేకుండా అందరికీ సమాన హక్కులు బాధ్యతలు రాజ్యాంగము కల్పించిందన్నారు.ఇటీవల పరిమాణాలు రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ రాజ్యాంగ విలువలను కాలరాస్తూ సమాజంలో అసాధ్యులే నెలకొల్పుతున్నాయని,విభేదాలు సృష్టిస్తూ రాజకీయం మనగాడ కోసం విద్వేషాలు రెచ్చగొడుతున్నాయన్నారు.ఇలాంటి తరుణంలో శాంతి అహింసను మూల సూత్రాలుగా మనకు బోధించే మహాత్ముడి స్ఫూర్తిగా మనసులంతా ఒకటే అంటూ రాజ్యాంగంలో అందరికీ సమాన హక్కులు కల్పించడానికి డాక్టర్ బాబాసాహెబ్ ఆశయాలను




అమలు చేస్తూ రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి చిత్తశుద్ధితో అంకితభావంతో అహర్నిశలు కృషి చేయాలన్నారు.రాజ్యాంగాన్ని రచించింది కాంగ్రెస్ పార్టీ అని ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని రాజ్యాంగాన్ని పరిరక్షించేది కూడా కాంగ్రెస్ పార్టీ యేనన్నారు.అలాంటి కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న జై బాబు జై భీమ్ జై సమ్మిదాన కార్యక్రమాన్ని గ్రామ గ్రామాన ఇంటింటికి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు.రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని,కాబట్టి ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రతి గ్రామంలో ర్యాలీ నిర్వహిస్తున్నామని చెప్పారు.కాంగ్రెస్ పార్టీ అంటేనే పేద ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం కృషి చేసే పార్టీ అని అన్నారు కాంగ్రెస్ పార్టీ చేపట్టి అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు సైనికుల్లా కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమాలలో మాజీ జెడ్పిటిసి గీకురు రవీందర్,జిల్లా నాయకులు చిట్టుమల్ల రవీందర్, ఐరెడ్డి సత్యనారాయణరెడ్డి,దాసరి ప్రవీణ్ కుమార్ నేత,వంగర మల్లేశం,కాటం సంపత్ రెడ్డి,అర్బన్ బ్యాంకు డైరెక్టర్లు ముక్క భాస్కర్,నాగుల,సతీష్,మార్క రాజు, మాజీ సర్పంచులు పిట్టల రజిత శ్రీనివాస్,శ్రీమూర్తి రమేష్,గ్రామ శాఖల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# మామిడాలపల్లి ముద్దుబిడ్డ.. ముద్దసాని సేవలు మరువలేనివి..

**- ఉమ్మడి కరీంనగర్ జిల్లా అభివృద్ధికి విశేష కృషి..**

**- నివాళులు అర్పించిన పోలాడి రామారావు..**

తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, ఏప్రిల్ 9.రాజకీయాలకు కొత్త ఒరవడి నేర్పి,ప్రజా జీవితంలో డైనమిక్ గా వెలుగొందిన మాజీ మంత్రి స్వర్గీయ ముద్దసాని దామోదర్ రెడ్డి ఉమ్మడి కరీంనగర్ జిల్లా అభివృద్ధికి చేసిన సేవలు మరువలేనివని ప్రజా సంఘాల జాతీయ అధ్యక్షుడు, ముద్దసాని ప్రియ శిష్యుడు పోలాడి రామారావు కొనియాడారు.పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా చూసుకుంటూ,అర్ధ రాత్రి వరకు సామాన్య ప్రజలతో మమేకమై వారి సమస్యలు పరిష్కరానికికృషి చేసిన అరుదైన ఘనత దామోదర్ రెడ్డికే దక్కుతుందన్నారు. దామోదర్ రెడ్డి 13 వ వర్ధంతి సందర్భంగా నగరంలో సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నాయకుల తో కలిసి రామారావు ఘనంగా నివాళులు అర్పించారు.అప్పటి కమలాపూర్ నియోజకవర్గం , ఇప్పటి హుజురాబాద్ నుండి తెలుగుదేశం పార్టీ తరపున శాసనసభ్యుడిగా నాలుగుసార్లు వరుసగా గెలుపొంది దామోదర్ రెడ్డి చరిత్ర సృష్టించారని చెప్పారు.నారా చంద్రబాబు నాయుడు, టీడీపీ వ్యవస్థాపకులు, స్వర్గీయ నందమూరి తారక రామారావుల మంత్రివర్గంలో యువజన వ్యవహారాలు, పర్యాటక, రవాణా,సాంకేతిక శాఖల మంత్రిగా 3 సార్లు సమర్థవంతంగా విధులు నిర్వహించారని తెలిపారు. హుజురాబాద్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జిగా కూడా పనిచేసిన విషయాన్ని గుర్తు చేశారు.1985లో తొలిసారి టిడిపి నుండి పోటిచేసి కాంగ్రెస్ అభ్యర్థి రామచంద్రారెడ్డిపై విజయం సాధించిన దామోదర్ రెడ్డి ఆ తర్వాత రాజకీయాలలో వెనుతిరిగి చూసుకోలేదని చప్పారు.1989,1994,1999ఎన్నికలలో వరుస విజయాలు సాధించిన ఆయన 2004 ఎన్నికల్లో పరాజయం చవిచూసారని తెలిపారు.అయినప్పటికీ ఆయన కాలం చెల్లే వరకు ప్రజా సమస్యలపై, ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాటం చేసే వారని అన్నారు.ఉమ్మడి జిల్లా మంత్రిగా



జిల్లా అభివృద్ధికి ముఖ్యంగా రైతాంగ సమస్యల పరిష్కారానికి ఆయన చేసిన కృషి మరువలేనిది అన్నారు. దామోదర్ రెడ్డి హయాంలో నియోజకవర్గ వ్యాప్తంగా కాకతీయ కాలువ పరిధిలోని ఉప కాలువలు, డిస్ట్రిబ్యూటర్ లకు లైనింగ్ నిర్మాణ పనులను చేయించి కాలువల వెంట ఉన్న ఆయకట్టు గ్రామాలకు మానకొండూర్, శంకరపట్నం, వీణవంక, హుజురాబాద్, జమ్మికుంట, కమలాపూర్ మండలాల పరిధిలోని అన్ని గ్రామాలకు బీ టీ రోడ్లు నిర్మాణం చేయడం జరిగిందని చివరి ఆయకట్టు రైతులకు నీళ్ళు అందే విధంగా దామోదర్ రెడ్డి కాలువల వెంట నిరంతర పర్యవేక్షణ చేసి రైతు బాంధవుడిగా పేరు తెచ్చుకున్నారని అలాగే ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా రైతుల సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహించి రైతులకు అందించిన విశేష సేవలు మరువలేనివి పోలాడి రామారావు నివాళులు అర్పించారు.ఆయన గతంలో మే 12 న 2000 సం లో. నా ప్రత్యేక విజ్ఞప్తి మేరకు ముద్దసాని అప్పటి ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని మా స్వగ్రామమైన మాన కొండూర్ మండల పరిధిలోని మా వన్నారం గ్రామానికి రప్పించి చంద్రబాబు పర్యటన ఏర్పాటు చేశారని ఆ సభలో మా విజ్ఞప్తి మేరకు గట్టుదుద్దెన పల్లి హైవే నుంచి శెంశాబాద్, మా వన్నారం గ్రామం నుంచి ఎరడపల్లి, అర్కండ్ల, గంగారం, ఎలబాక, చల్లూర్ వరకు 14 కి. మీ. పక్కా బీ టీ రోడ్డు నిర్మాణమునకు చంద్రబాబు తో మంజూరు చేయించి దామోదర్ రెడ్డి పూర్తి చేయించారని దీంతో మానకొండూర్, శంకరపట్నం, వీణవంక, జమ్మికుంట, హుజురాబాద్ మండలాల పరిధిలోని రైతులకు ఎంతో మేలు చేకూరిందని పోలాడి రామారావు తెలిపారు. అధికారం లో ఉన్న, ప్రతిపక్షం లో ఉన్నా ఉమ్మడి జిల్లా ప్రజలకు, రైతులకు, సామాన్యుల సమస్యల పరిష్కారానికి విశేష కృషి చేసిన దామోదర్ రెడ్డి లాంటి నాయకులు నేడు అరుదు అని కొనియాడారు.

# కేంద్ర ప్రభుత్వం స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేయాలి

**- రాష్ట్ర ప్రభుత్వం రైతులకు 2లక్షల రుణ మాఫీ చేయాలి.**

**- కలెక్టరేట్ ముందు రైతు సంఘం నిరసన.**

**- తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి కాంతాల శ్రీనివాస్ రెడ్డి, కంది రవీందర్ రెడ్డి**

కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 9:కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయాలని,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులందరికీ రెండు లక్షల రుణం మాఫీ చేయాలనితెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో బుధవారం రోజున కరీంనగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన తెలపడం జరిగింది అనంతరం జిల్లా కలెక్టర్ పమెల సత్పతిని కలిసి రైతు సమస్యలపైవినతి పత్రం ఇవ్వడం జరిగిందని జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి కాంతాల శ్రీనివాస్ రెడ్డి,కంది రవీందర్ రెడ్డి లు తెలిపారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి కాంతాల శ్రీనివాస్ రెడ్డి,కంది రవీందర్ రెడ్డి లు మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలుకు వ్యతిరేకంగా, తక్షణమే స్వామినాథన్ కమిటీ సిఫార్సులను అమలు చేయాలని,





రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఎటువంటి షరతులు లేకుండా 2 లక్షల రూపాయల బ్యాంకు రుణాలు మాఫీ చేయాలన్నారు. పంటల బీమా పథకం అమలు చేయాలని, మిర్చి కింటాకు 25 వేల రూపాయల ధర చెల్లించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, పత్తికి కింటాకు 16 వేల రూపాయలు మద్దతు ధర కల్పించాలని, సన్న వడ్లకు ప్రభుత్వం ప్రకటించిన 500 బోనస్సు చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రధానమంత్రి రాతపూర్వకంగా ఇచ్చిన హామీ మేరకు పంటలకు కనీస మద్దతు ధరల గ్యారెంటీ చట్టం తీసుకురావాలని పేర్కొన్నారు. పిఎం కిసాన్ సంబంధించిన 6000 నుండి 18 వేలకు పెంచి అమలు చేయాలని కోరారు.వర్షాలు వడగళ్ల వానలకు నష్టపోయిన పంటల కు నష్టపరిహారం వెంటనే చెల్లించి రైతాంగని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ధాన్యం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించి కొనుగోలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం(ఏఐకేఎస్) జిల్లా గౌరవాధ్యక్షులు పొనగంటి కేదారి, జిల్లా అధ్యక్షుడు కాంతాల శ్రీనివాస్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి కంది రవీందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ రెడ్డి, రైతు సంఘం జిల్లా నాయకులు అందె తిరుపతి,గోలి బాపు రెడ్డి, బందెల శ్రీనివాస్, ఎం.డి.ఉస్మాన్ పాషా,భాషవేణి మహేందర్,కనుకయ్య, మల్లయ్య,రాజు తదితరులు పాల్గొన్నారు

# మాజీ సర్పంచ్ మృతి, పరామర్శించిన ఎమ్మెల్యే...

మల్యాల, మండలం తెలంగాణ పత్రిక ఏప్రిల్ 9మృతుడి కుటుంబాన్ని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పరామర్శించారు. మండలంలోని ముత్యంపేట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మల్యాల పోచయ్య బుధవారం ఉదయం గుండెపోటుతో మృతిచెందారు. ఎమ్మెల్యే వారి నివాసానికి వెళ్లి మృతుడు పోచయ్య భౌతిక కాయంపై పూలమాల సమర్పించి నివాళు ర్పించారు. ఆయన వెంట బత్తిని శ్రీనివాస్ గౌడ్,ముత్యం శంకర్, దారం ఆది రెడ్డి,మ్యాక లక్ష్మణ్, కనకట్ల జలంధర్,అల్లూరి రాజేశ్వర్ రెడ్డి,బాలే శ్రీనివాస్, కొండబత్తిని అనిల్,తాళ్ల హరినాథ్,చెవలమద్దిశ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.



# పోలీసుల ఆపరేషన్ టప్ప చబుత్తార్...



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-9నగరంలోపోలీసులు ఆపరేషన్ టప్ప చబుత్తార్ నిర్వహించారు. నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఆదేశాల మేరకు మంగళవారం రాత్రి ఐదో టౌన్ పరిధిలోని జిల్లా రోడ్డు శాంతినగర్ ప్రాంతంలో వాహనాల తనిఖీలు నిర్వహించారు. నిజామాబాద్ నార్త్ సీఐ కృష్ణ ఆధ్వర్యంలో ఐదో టౌన్ ఎస్సై గంగాధర్, మాక్లూర్ ఎస్సైల ఆధ్వర్యంలో అర్ధరాత్రి సంచరిస్తున్న యువకులను పిలిచి హెచ్చరించారు ఈ సందర్భంగా సరైన పత్రాలు లేని వాహనాలను గుర్తించి స్టేషన్ కు తరలించారు. పాత నేరస్తుల కదలికలతో పాటు అసాంఘిక కార్యక్రమాలకు అడ్డుకట్ట వేయడానికి ఆపరేషన్ టప్ప చబుత్తార్ నిర్వహించినట్లు అధికారులు తెలిపారు.

# కత్తితో పొడుచుకొని వ్యక్తి ఆత్మహత్యయత్నం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-9చికిత్స పొందుతూ మృతిఅనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసిన పోలీసులునిజామాబాద్ జిల్లా కేంద్రంలోకత్తులతో పొడిచి చంపడమే కాకుండా, బెదిరించడమే జరగడంతోపాటు, కత్తితో పొడుచుకొని ఆత్మహత్య చేసుకునే ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. జిల్లా కేంద్రంలోని అహ్మదుపుర కాలనీకి చెందిన షేక్ రఫత్ (45) తన ఇంటి వద్దనే మామిడి కాయలు కోసే కత్తితో పొడుచుకొని మంగళవారం ఆత్మహత్యయత్నం చేశాడు. కుటుంబ సభ్యులు జిల్లా జనరల్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ బుధవారం ఉదయం మృతి చెందాడు. లేబర్ పని చేసే రఫత్ గతంలో పలు వివాదాల్లో తలదూర్చినట్టు సమాచారం. ఈమేరకు కుటుంబ సభ్యులు రెండో టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నారు.

# వీడీసీ అక్రమ కార్యకలాపాలపై ఉక్కుపాదంతో అణచివేస్తాము..

**- పోలీస్ కమీషనర్ వెల్లడి**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-9 ఈ గ్రామాభివృద్ధి కమిటీలు గత 15 సంవత్సరాలక్రితం కొన్ని గ్రామాలలో గ్రామాభివృద్ధి కోసం గ్రామభివృద్ధికమిటీలు ఏర్పాటుచేసుకోవడం జరిగింది. గ్రామాలలో గ్రామాభివృద్ధి అవసరాలకు ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు పొందకుండా తమ అవసరాలను తీర్చుకోవడం కోసం గ్రామాభివృద్ధి కమిటీలను ఏర్పాటుచేసుకున్నారు. కాలక్రమేణ ఈ గ్రామాభివృద్ధి కమిటీ పేరుతో అభివృద్ధి కార్యక్రమాలను కాకుండా గ్రామాలలో జరిగే సివిల్ తగాదాలు, భూ తగాదాలు, వివాహ సంబంధ తగాదాలు అన్నదమ్ముల తగాదాలు, భార్యభర్తల తగాదాలలో వారిని పిలిపించి, అట్టి పంచాయితీలలో వారు విననియేడలవారికి దండుగా వేసి, చట్టం చేయవలసిన పనిని వారి చేతులోనికి తీసుకొని, వాళ్ళను పోలీస్ స్టేషన్ కు, న్యాయ స్థానాన్ని ఆశ్రయించకుండా గ్రామ ప్రజలను తాము చెప్పినవిధంగా వినాలని ఎవ్వరూకూడా పోలీస్ స్టేషన్, న్యాయస్థానాన్ని ఆశ్రయించరాదని లేనియెడల మా మాట వినని వారిని ఆ గ్రామం నుండి వెలివేస్తాము అని ,భయభ్రాంతులకు గురిచేసి, గ్రామంలో డబ్బులు వసూలు చేయడానికి గ్రామాభివృద్ధి కమిటి పేరుతో బెల్టుషాపులు, కూల్ డ్రింక్ షాపులు, కిరాణ షాపు మరియు కోడిగ్రుడ్డు ధర పై యాక్షన్ (వేలం వేయడం) వేయడంలో ఎవరు ఎక్కువధర చెల్లిస్తారో ఆ వ్యక్తి మాత్రమే ఆ గ్రామంలో ఆ వస్తువులను అమ్మేటట్లు నియమముగా పెట్టి డబ్బులు వసూళ్ళు చేస్తారు.ఆ గ్రామంలో ఎప్పుడైన పంచాయితీలు నిర్వహించినప్పుడు ఇరువర్గాల నుండి డబ్బులు వసూళ్లు చేసి పంచాయితీలను నిర్వహిస్తారు. అట్టి డబ్బును విచ్చలవిడిగా ఖర్చుచేస్తారు. కావున గ్రామాభివృద్ధి కమిటి నిర్వహించే కార్యకలాపాలు పూర్తిగా చట్టవ్యతిరేకం.భాతర దేశంలో గల ఏ వ్యక్తి అయిన భారత ప్రభుత్వం చట్టాలను గౌరవించి ఆ చట్టాలకు లోబడే తమ కార్యకలాపాలు నిర్వహించాలి. ఎవ్వరికైన ఎలాంటి సమస్యలు వచ్చిన సంబంధిత శాఖలను సంప్రదించి ఆ శాఖ నుండి సహయసహకారాలు పొందాలి. కాని గ్రామాభివృద్ధి కమిటి వారు వాళ్లు చెప్పిందే శాసనం అని, చట్టం అని చెప్పి ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి తప్పుద్రోవ పట్టిస్తున్నారు.ఎవ్వరికైనా ఈ గ్రామాభివృద్ధి కమిటీల వలన ఎలాంటి ఇబ్బందుల వచ్చిన వారు తమ దగ్గరలోని పోలీస్ స్టేషన్ అధికారిని సంప్రదించగలరు. కావున భవిష్యత్తులో ఎవ్వరయిని ఇలాంటి బహిష్కరణలు చేసినట్లయితే వారిపై చట్టరిత్య కఠిన మైన చర్యలు తీసుకోబడును, ఎవ్వరిని కూడా ఉపేక్షించేది లేదు అని హెచ్చరించనైనది.

# డిజిటల్ లైబ్రరీని ప్రారంభించిన కలెక్టర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-9 నిజామాబాద్ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో డిజిటల్ లైబ్రరీ విభాగాన్ని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు బుధవారం ప్రారంభించారు. పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్న విద్యార్థులు, నిరుద్యోగ యువత కోసం ఇంటర్నెట్ సేవలతో కూడిన డిజిటల్ లైబ్రరీ కోసం కలెక్టర్ ప్రత్యేకంగా రూ. 5లక్షలు సమకూర్చారు. ఇంటర్నెట్ సదుపాయంతో కూడిన పది కంప్యూటర్లతో డిజిటల్ లైబ్రరీ నెలకొల్పారు. ఈ కార్యక్రమంలో లైబ్రరీ అధ్యక్షుడు రాజారెడ్డి పాల్గొన్నారు.

# బిబిపేటలో ఘనంగా పాఠశాల వార్షికోత్సవం...









కామారెడ్డి, ఏప్రిల్ 9,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా బీబీపేట్ మండల కేంద్రంలోని వాణి విద్యాలయం హైస్కూల్ లో పాఠశాల ఆవరణంలో ఘనంగా పాఠశాల వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ ఉప్పునూతుల శ్యామ్ రాజ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాఠశాల చైర్మన్, ట్రస్మా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ఉప్పునూతుల నాగరాజ్ గౌడ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వివిధ క్రీడల్లో పాల్గొని విజయం సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవం చేశారు. అనంతరం డాక్టర్ నాగరాజ్ గౌడ్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భారత పౌరులని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు ఆటలు, పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలలో కూడా పాల్గొని శారీర, మానసిక ఆనందాన్ని పొందాలని అన్నారు. విద్యార్థులు చదువులో, క్రీడల్లో బాగా రాణించి తల్లిదండ్రులకు, తమ పాఠశాలకు, గ్రామానికి, మన రాష్ట్రానికి, తద్వారా మన దేశానికి పేరు తీసుకురావాలని అన్నారు. ప్రతి విద్యార్థి తమకు సాధ్యమైనంత మేరకు సామాజిక సేవా కార్యక్రమాలలో పాల్గొనాలని తెలిపారు. పాఠశాల ప్రిన్సిపల్ శ్యామ్ రాజ్, వైస్ ప్రిన్సిపల్ శ్రీదేవి మాట్లాడుతూ క్రీడల్లో పాల్గొని విజయం సాధించిన విద్యార్థి విద్యార్థులను అభినందించారు. కార్యక్రమం అనంతరం ప్రముఖ మెజీషియన్ సంతోష్ తన మ్యాజిక్ కార్యక్రమాలతో పిల్లలని, ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను అలరించారు. నర్సరీ విద్యార్థుల నుండి మొదలు అన్ని తరగతుల విద్యార్థిని, విద్యార్థులు వివిధ సినిమా, ఫోక్ పాటలపై డాన్స్ లు చేసి అందర్నీ అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్, ట్రస్మా రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు డాక్టర్ నాగరాజ్ గౌడ్ ఉప్పునూతుల, పాఠశాల గౌరవ అధ్యక్షురాలు లక్ష్మమ్మ, పాఠశాల ప్రిన్సిపల్ అండ్ డైరెక్టర్ శ్యామ్ రాజ్ , పాఠశాల వైస్ ప్రిన్సిపల్ ఉప్పునూతుల శ్రీదేవి, పాఠశాల డైరెక్టర్ నిశాంత్, ఇంచార్జ్ రవికిరణ్, పాఠశాల ఉపాధ్యాయులు స్రవంతి, సంధ్యా, స్వప్న, మహేశ్వరి, నిహారిక, మమత, రజిత, మౌనిక, రేణుక తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సమస్యలపై పోరాడే విద్యార్థి సంఘం ఎన్.ఎస్.యు.ఐ...

**-ఎన్ ఎస్ యు ఐ నాయకులు దత్తాద్రి**



నిజామాబాద్ జిల్లా( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) ఏప్రిల్ 9:ఎన్ఎస్ యు ఐ విద్యార్థి సంఘం యొక్క ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర నాయకులు దత్తాత్రి ప్రభుత్వ ఆసుపత్రిలో వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతూ చికిత్స పొందుతున్న వారికి బ్రెడ్ మరియు పండ్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా దత్తాత్రి మాట్లాడుతూ.. ఎన్ ఎస్ యు ఐ ఎప్పుడు విద్యార్థిని నిరుద్యోగులు పక్షాన పోరాటం చేస్తుందని విద్యార్థులకు ఎలాంటి సమస్య వచ్చినా ముందుండి ఎన్ ఎస్ యు ఐ నాయకులు పోరాడి ఆ సమస్య పరిష్కారమయ్యే వరకు విద్యార్థులకు అండగా నిలబడతారని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ చాలామంది నాయకులు ఎన్ ఎస్ యు ఐ విద్యార్థి సంఘం నుండి రాష్ట్ర జాతీయ నాయకులుగా ఎదిగారని కాంగ్రెస్ పార్టీలో ఎన్ ఎస్ యు ఐ విద్యార్థి విభాగానికి ప్రత్యేక స్థానం ఉంటుందని దానికి గల కారణం ఎం ఎస్ యు ఐ నాయకులు విద్యార్థి దశ నుండి నాయకత్వ లక్షణాలను అలవర్చుకొని సమాజంలోని పలు రకాల సామాజిక, రాజకీయ అంశాలపై అవగాహన పెంచుకొని ఎక్కడైనా సమస్య ఉంటే ఆ సమస్యలపై పోరాటం చేస్తారని ఆయన అన్నారు. ఎన్ ఎస్ యు ఐ అనేది క్రమశిక్షణ కలిగిన విద్యార్థి సంఘం అని దీనిలో నిజాయితీ నిబద్ధత క్రమశిక్షణతో సమర్థవంతంగా పనిచేసినవారు జీవితంలో వారు ఏ రంగానికి వెళ్లిన అందులో రాణిస్తారని ముఖ్యంగా రాజకీయాలలోకి రావాలనుకునేవారు యుక్త వయసులోనే విద్యార్థి దశ నుండి నాయకత్వం లక్షణాలను ఎన్ ఎస్ యు ఐ నేర్పిస్తుందని ఆయన అన్నారు. దేశంలో అనేక రకాల విద్యార్థి నిరుద్యోగ సమస్యలపై ఎన్ ఎస్ యు ఐ అలుపెరగకుండా పోరాటం చేస్తుందని కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు విద్యార్థులకు నిరుద్యోగులకు మధ్య ఎం ఎస్ యు ఐ వారధి లా నుండి విద్యార్థి నిరుద్యోగ సమస్యలను పరిష్కరించిందని ప్రస్తుతం రాష్ట్రంలో కూడా విద్యార్థులకు మరియు రాష్ట్ర ప్రభుత్వానికి మధ్యవర్తిత్వం వహిస్తూ విద్యార్థి సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి ఎన్ ఎస్ యు ఐ కృషి చేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ యు ఐ విద్యార్థి సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ సమక్షంలో 30లక్షల విలువ చేసే అంబులెన్సు అందచేసిన అథాంగ్ టోల్ ప్లాజా



నిజామాబాద్ జిల్లా( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) ఏప్రిల్ 9:ఈరోజు అథాంగ్ టోల్ ప్లాజా వారు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీ.ఎస్.ఆర్) కింద నిజామాబాదు జిల్లా మెడికల్ మరియు హెల్త్ డిపార్ట్మెంట్ వారికి 30 లక్షల విలువ చేసే అంబులెన్సు వాహనమును జిల్లా కలెక్టర్ అద్వర్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో అందచేయడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇట్టి అంబులెన్సు జిల్లా ప్రజలకి ఉపయోగ పడేలా వినియోగించుకోవాలని డి.ఎం.ఎచ్.ఓ కి తెలిపినారు . వీరి విధంగా మరిన్ని కంపెనీలు ముందుకు వచ్చి సీ.ఎస్.ఆర్ కింద ప్రజలకి ఉపయోగపడేలా కార్యక్రమాలు చేయాలని తెలిపినారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంత్ %xూూ% , జిల్లా రవాణా శాఖ అధికారి ఉమా మహేశ్వర్ , జిల్లా ఆరోగ్య శాఖా అధికారి రాజశ్రీ గారు , జిల్లా ఇన్ఫర్మాటిక్స్ అధికారి మధు , ఐరాడ్ మేనేజర్ వర్ష , టోల్ గేట్ మేనేజర్ అనిల్ మరియు వారి సిబ్బంది విరాజ్ , సతీష్ , తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ లక్ష్యంగా పాదయాత్ర



ఎల్లారెడ్డి, ఏప్రిల్ 9(తెలంగాణ పత్రిక)రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యమని,ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి రాహుల్ గాంధీ జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ నినాదానికి పిలుపునిచ్చినట్లు సదాశివనగర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు.బుధవారం మండలంలోని వజ్జేపల్లి గ్రామంలో జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ పాదయాత్రను అంబేద్కర్ విగ్రహం వరకు నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ..మన దేశ రాజ్యాంగం అమలులోకి వచ్చి 75సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.నేడు పేద,బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరటం లేదని,ప్రధానికి పేద ప్రజల కంటే బడాబాబులు ముఖ్యమన్నారు.రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదని,అంబేద్కర్,గాంధీ,పూలే లాంటి గొప్ప వాళ్ళ ఆలోచనలతో కూడిన ఒక పవిత్ర గ్రంథమన్నారు.ఈ కార్యక్రమంలో సేవాదళ్ జిల్లా అధ్యక్షులు లింగాగౌడ్,మండల పార్టీ అధ్యక్షులు సంగారెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి,రూపేందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ నర్సయ్య,యూత్ మండల అధ్యక్షులు అన్వేష్ గౌడ్,నాయకులు చిన్నన్న,శ్యామ్ రావు,దేవేందర్,చాకలి రాజయ్య,కమలాకర్ తదితరులు హాజరయ్యారు.

# మున్సిపల్ డంపింగ్ యార్డులో ప్రారంభమైన బయో మైనింగ్ మిషన్...

**- చెత్త బండి వచ్చినప్పుడు తడి చెత్త, పొడి చెత్త వేరు వేరుగా ఇవ్వాలని వినతి**



కామారెడ్డి ఏప్రిల్ 9,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి పట్టణ ప్రజలకు శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ఒక ప్రటక ప్రకటనలో మున్సిపల్ పరిధిలోని వార్డుల ప్రజలకు పలు సూచనలు సూచించారుకామారెడ్డి మున్సిపల్ పరిధిలోని క్యాసంపల్లి డంపింగ్ యార్డులో నూతనంగా బయో మైనింగ్ మిషన్ ప్రారంభించినట్టు కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ప్రకటనలో తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ డంపింగ్ యార్డులో నూతనంగా ప్రారంభమైన బయో మైనింగ్ మిషన్ ద్వారా ప్లాస్టిక్ వ్యర్థాలను వేరు చేసి వాటిని భూమిలో, వ్యర్థాలలో కలిసి పోకుండా మళ్ళీ పునర్వియోగంలోకి తెచ్చే ప్రయత్నం చేస్తున్నామని, కాబట్టి కామారెడ్డి పట్టణ ప్రజలు చెత్త బండి వచ్చినప్పుడు తడి చెత్త, పొడి చెత్త వేరు వేరుగా ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. దీని వల్ల పర్యావరణ కాలుష్యాన్ని అడ్డుకోవడమే కాకుండా పరిసరాలు కూడా శుభ్రంగా ఉంటాయనీ అన్నారు. బాధ్యతా యుతమైన కామారెడ్డి పట్టణ ప్రజలుగా ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.

# బార్ అసోసియేషన్స్ అధ్యక్షున్ని సన్మానించిన దోమకొండ మాజీ జెడ్పిటిసి



కామారెడ్డి , ఏప్రిల్ 9,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి కోర్ట్ బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా నందా రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా నంద రమేష్ ను బుధవారం దోమకొండ మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్ శాలువాతో ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఆడెపు శంకర్ రెడ్డి, డైరెక్టర్ గోపాల్ రెడ్డి, సీతారాం మధు న్యాయవాదులు దేవరాజ్ గౌడ్, రాజగోపాల్ గౌడ్ దితరులు పాల్గొన్నారు.

# చిన్నపాటి వర్షానికి కొట్టుకుపోతున్న డ్రైనేజీ ?

## స్లాపులు సైతం పగుళ్లతో దర్శనం ఇస్తున్న వైనం !
## కోట్ల రూపాయల ప్రజాధనం గంగ పాలేన ?
## నాణ్యత లోపాల వల్లే ఇటువంటి ఘటనలు అంటూ విమర్శలు !
## అధికారుల పర్యవేక్షణ లోపంతో ప్రజల సొమ్ము నీళ్ల పాలు !?
## పనుల నాణ్యతను పట్టించుకోని మండల డివిజనల్ అధికారి



అశ్వారావుపేట ఏప్రిల్ 9.(తెలంగాణ పత్రిక) రాష్ట్రంలో ప్రభుత్వ పనులు అంటే ఎవరికైనా చులకన భావన ఎక్కువే ! ఇటువంటి పనులలో నాణ్యత ప్రమాణాలను పాటించకపోవడంతో పనులు నిర్మాణ దిశలోనే శిథిలవ్యవస్థలకు చేరుకోవడం మనం చూస్తూనే ఉంటాం కోట్ల రూపా యల ప్రజాధనాన్ని కొందరు కాంట్రాక్టర్లు దురాశతో మింగేయాలని సంకల్పనతో పనులలో నిబంధనలను పట్టించుకోకుండా తమకు నచ్చిన రీతిలో నిర్మాణాలను కొనసాగిస్తూ అధికారులను సైతం ముడుపులతో కొనుగోలు చేసి తమదైన శైలిలో పనులు కొనసాగిస్తుంటారు ఇటువంటి సందర్భంలో పత్రికా ప్రతినిధులు ప్రశ్నిస్తే మీరు ఏమి రాసుకుంటారో రాసుకోండి మాకు ఒరిగేదేమీ లేదు అంటూ సమాధానాలు చెప్పటం సర్వసాధారణం దీనికి ప్రధాన కారణం అధికార యంత్రాంగం కాంట్రాక్టర్ల పక్షాన పని చేయటమే ప్రధానం అటువంటి సందర్భాల్లో కాంట్రాక్టర్లు తమకు నచ్చిన రీతిలో నిర్మాణాలు కొనసాగిస్తున్న వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఉన్నప్పటికీ వారి పక్షాన మాట్లాడటం వెంటే మీ కాదని ప్రజల వాదన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట పట్టణంలోని వేలకోట్ల రూపాయలతో ఆర్ అండ్ బి శాఖ పనులను ప్రారంభించి సుమారు సంవత్సరం కాలం పూర్తయి నప్పటికీ నేటికీ పూర్తిగా నిర్మాణ దిశకు చేరుకునే పరిస్థితి లేకుండా పోతుంది ఒకపక్క నిర్మాణం జరుగుతున్న మరోపక్క చిన్నపాటి వర్షానికి కోట్ల రూపాయల డ్రైనేజీ పడిపోవడం పట్టణంలో భారీ స్థాయిలో చర్చలు మొదలయ్యాయి అంతేకాకుండా డ్రైనేజీ పై కప్పు (స్లాపు) నిర్మాణం జరిగిన కొద్దిపాటి కాలం సుమారు ఒకటి రెండు నెలలు కావడంతో స్లాపులు సైతం పగుళ్ల తో కనిపిస్తున్న కొన్ని చాట్ల మాత్రం స్లాపులు సైతం విరిగిపోయి ప్రమాదాలను సూచిస్తున్నాయి ఇటువంటి నాశరక నిర్మాణాలకు అధికారులే కారుకులైనప్పటికీ వీరిని శిక్షించే విధానం లేకపోవడం వీరు కలిసి వచ్చిన వరంగా మారింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట పట్టణంలోని సుమారు 32కోట్ల రూపాయలతో నిర్మించిన డ్రైనేజీ వ్యవస్థ మరింత దుర్భర పరిస్థితిగా మారింది ఒకపక్క నిర్మాణాలు మరోపక్క కూలిపోవడం తో పాటు అస్తవ్యస్తగా మారటం తో అనేక అనుమానాలకు దారితీస్తుంది.

**ముతామేస్త్రిలే ఇంజనీర్లు ?**

అశ్వరావుపేట పట్టణంలోని అభివృద్ధి కోసం రహదారి ఇరువైపులా కోట్ల రూపాయల ప్రభుత్వ పనులపై కొందరు కాంట్రాక్టర్లు ముతామే స్త్రుల ద్వారా పనులను జరిపించడం కొనసాగించారు ఇటువంటి పనులకు పట్టణానికి చెందిన కొందరిని కాంట్రాక్టర్ ఎంచుకొని వారి ద్వారా పనులు కొనసాగించడంపై పనులు విమర్శలకు దారితీస్తున్నాయి పనులపై వారికి అవగాహన లోపం ఉందని పలుమార్లు పత్రిక రూపంగా కథనాలు రూపొందించినప్పటికీ అధికారులు సైతం పట్టించు కోకపోవడంతో కాంట్రాక్టర్ కు కలిసి వచ్చిన వరంగా మారింది. దీంతో కాంట్రాక్టర్ తమదైన శైలిలో పనులను జరిపించడం నాణ్యత లోపించటంధృఢత్వం కోల్పోవడం తో చిన్నపాటి వర్షానికే డ్రైనేజీ సైతం కుప్పకూలిపోవడం డ్రైనేజీ పై స్లాపులు సైతం పగుళ్ల దర్శనం ఇవ్వటం పలు అనుమానాలకు దారితీస్తుంది కోట్ల రూపాయల ప్రజా ధనాన్ని దుర్వినియోగంలో అధికారుల సైతం ప్రధాన పాత్ర వహిస్తున్న ప్రజాధనం నేలపాలి అని విమర్శలు లేకపోలేదు.

**డ్రైనేజీ పై స్లాపులు సైతం పగుళ్లే !**

కోట్ల రూపాయల ను వినియోగించి అభివృద్ధి పనులతో నిర్మిస్తున్న కాంక్రీట్ పనులు అంతా డొల్లె అని తేటతెల్లమవుతుంది నిర్మించిన కేవలం రెండు మూడు నెలలకే స్లాపులు పగుళ్ల ఏర్పడటం పైకప్పులు మూతలు ఇరిగి పోవడం పై పట్టణం ప్రజలు అధికారులు తీరును తప్పుపడుతున్నారు

ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడంలో అధికారు లు తమ పాత్ర పోషించడంలో దిట్ట అని ఏది ఏమైనా కాంట్రాక్టర్ కు సహకరించడంలో అధికార యంత్రాంగం అన్ని విధాలుగా సహకరిస్తు న్నారని ప్రజాధనాన్ని పందికొక్కుల మెక్కేస్తున్నారని విమర్శలు లేకపోలేదు. ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి కోట్ల రూపాయల డ్రైనేజీ పనులను పూర్తిస్థాయిలో పరిశీలన చేసి పగుళ్ళతో ఉన్న స్లాపను తొలగించి వాటి స్థానంలో కొత్త నిర్మాణం కొనసాగించాలని పట్టణం వాసులు కోరుకుంటున్నారు.

# సర్దార్ వల్లభాయ్ పటేల్‌కు నిజమైన వారసులం మేమే...!

## రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు..




తెలంగాణ పత్రిక బ్యూరో, ఏప్రిల్ 9 సర్దార్ వల్లభాయ్ పటేల్‌కు నిజమైన వారసులం తామేనంటూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సొంత గడ్డపై కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం నిర్వహించింది. దళిత, బ్రాహ్మణ,మైనారిటీ ఓటుబ్యాంక్ కోసం మనం కొట్టుమిట్టాడుతుంటే ఓబీసీలు పార్టీకి దూరమయ్యారని సమావేశంలో సంచలన వ్యాఖ్యలు చేశారు రాహుల్‌గాంధీ. గుజరాత్ రాజధాని అహ్మదాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ విస్తృత స్థాయి సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. దేశవ్యాప్తంగా పార్టీ బలోపేతంతో పాటు బీజేపీపై పోరాట వ్యూహాన్ని చర్చించారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్ బీజేపీ తీరుపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. సర్దార్ వల్లభాయ్ పటేల్,నెహ్రూ మధ్య విభేదాలు ఉన్నట్టు బీజేపీ ప్రచారం చేస్తోందని,ఆ ప్రచారాన్ని తిప్పి కొట్టేందుకే ఆయన మెమోరియల్ దగ్గర ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్టు కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ వెల్లడించారు. సర్దార్ పటేల్ , నెహ్రూకు మధ్య ఎంతో అనుబంధం ఉంది. వాళ్లిద్దరు ఆధునిక భారత నిర్మాతలు. మహాత్మాగాంధీ నేతృత్వంలో స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నారు. సర్దార్ పటేల్, జవహర్‌లాల్ నెహ్రూ మధ్య విభేదాలు ఉన్నట్టు తప్పుడు ప్రచారం చేశారని జైరాం రమేశ్ కొట్టిపారేశారు. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో రాహుల్‌గాంధీ సంచలన వ్యాఖ్యలు చేశారు. దళిత,ముస్లిం.బ్రాహ్మణ ఓట్ల కోసం మనం కొట్టుమిట్టాడుతున్నామని, కాని ఓబీసీ ఓటర్లు కాంగ్రెస్‌కు దూరమయ్యారని అన్నారు. ఉత్తరప్రదేశ్ దీనికి చక్కని ఉదాహరణ అని అన్నారు. 1991నుంచి యూపీలో అధికారానికి కాంగ్రెస్ దూరంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ తరచుగా ముస్లింలకు మద్దతిస్తుందని ప్రచారం జరుగుతోందని,దీనికి భయపడాల్సిన అవసరం లేదన్నారు. ముస్లింలకు, మైనారిటీలకు పార్టీ అండగా ఉండాల్సిందే అని స్పష్టం చేశారు. అహ్మదాబాద్‌లో సర్దార్ వల్లభాయ్ మెమోరియల్‌లో ఈ సమావేశాలను కాంగ్రెస్ పార్టీ వ్యూహాత్మకంగా నిర్వహించింది. సమావేశం ముగిశాక రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకొని నేతలంతా అభివాదం చేశారు. బాబాసాహెబ్ రాజ్యాంగాన్ని పరిరక్షిస్తామని నినాదాలు చేశారు. అహ్మదాబాద్‌లో సబర్మతి ఆశ్రమాన్ని కాంగ్రెస్ నేతలు సందర్శించారు. సర్దార్ పటేల్ 150వ జయంతి వేడుకలను కాంగ్రెస్ ఘనంగా నిర్వహిస్తుందన్నారు జైరాం రమేశ్,గుజరాత్‌లో ముఖ్యంగా అహ్మదాబాద్‌లో సిడబ్ల్యుసి,ఏఐసిసి విస్తృత స్థాయి సమావేశాలకు ప్రత్యేక కారణాలు ఉన్నాయన్నారు. ఆర్ఎస్ఎస్ భావజాలాన్ని పటేల్ తీవ్రంగా వ్యతిరేకించారని అన్నారు. బీజేపీ నేతలు మాత్రం పటేల్‌కు,నెహ్రూకు విభేధాలు ఉన్నట్టు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. సర్దార్ పటేల్ నిజమైన వారసులం తామేనని,నెహ్రూ,పటేల్ ఇద్దరు వ్యక్తులు ఆధునిక భారతదేశ నిర్మాతలు,వారు మహాత్మా గాంధీ నాయకత్వంలో దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడారన్నారు.

# తీసుకున్న డబ్బులు అడిగితే ప్రత్యర్థులు దాడులు !

## పథకం వేసి చాటు చూసి మరీ దాడి చేసిన వైనం ?
## చితకబాధి రోడ్డుపై వదిలేసిన అగంతకులు !
## చరవాణి సైతం గుంజుకొని చంపేస్తానని బెదిరింపులు !
## బాధితుడు స్టేషన్లో ఫిర్యాదు ఎఫ్ఐఆర్ నమోదు !





ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో ఏప్రిల్ 9 (తెలంగాణ పత్రిక) మానవ మనుగుడులో ప్రధానం డబ్బే ఎన్నో కుటుంబాలు జీవితాలను రోడ్డున పడేసిన సందర్భాలు లేకపోలేదు ఇటువంటి వాటికి మానవ సంబంధాలు సైతం మోకరించాల్సిందే ! ఓ కుటుంబాల్లో చిచ్చులు పెట్టి బంధుత్వాలను దూరం చేసే దాడులు నిర్వహించే స్థాయికి దిగజారటం దురదృష్టకారంగా మారుతుంది. ఇది మానవ జీవిత శైలిలో ఒక భాగమే అయితే కొందరు మాత్రం ప్రతిదీ డబ్బుతోనే కొనుగోలు చెయ్యవచ్చు అన్న ధ్యేమాతో జీవితాన్ని గడిపేస్తుంటారు. అటువంటి సందర్భంలోనే అనేక కుటుంబాలు రోడ్డున పడిన సందర్భాలు కనిపిస్తుంటాయి. ప్రభుత్వ ఉద్యోగి అయిన కటిక నిరుపేద అయిన డబ్బుతోనే పనులు జరిపించుకుంటూ జీవనశైలిని కొనసాగిస్తుంటారు. అలాంటి ఉదాంతంలోనే ఓ చిరు ఉద్యోగి పై దాడి చేసిన సంఘటన అందరిని కంటి తడి పెట్టిస్తుంది. ఖమ్మం జిల్లా ఏన్కూర్ మండలంలోని ఎర్ర బొండు తండా గ్రామస్తులైన బి. మల్సూర్ (ప్రభుత్వ ఉద్యోగి) సింగరేణి మండల పరిధిలోని ఫైల్ తండా గ్రామానికి చెందిన ఓ యువతని గత కొంతకాలం క్రితం వివాహం చేసుకోవటం వీరికి ఇరువురు సంతనం కూడా ఉన్నారు. వృత్తి విద్య నిమిత్తం మల్సూర్ ట్రైనింగ్ నిమిత్తం వేరే ప్రాంతానికి వెళ్లి విధులు నిర్వహించుకొని తిరిగి అత్తగారి ఊరు అయినా ఫైల్ తండా గ్రామానికి తమ అమ్మగారిని వెంటబెట్టుకొని వెళ్లి భార్యను తీసుకువెళతామని చెప్పి బయలుదేరి సమయానికి బంధువులైన అదే గ్రామానికి చెందిన అజ్మీర రాజేష్ మరియు అజ్మీర సతీష్ ఇరువురికి ఇంటి అవసరాల నిమిత్తం కొంత నగదును గత ఏడాది ఇవ్వటం జరిగిందని వాటి నిమిత్తం మందలించగా అజ్మీర సతీష్ ఆజ్మీర రాజేష్ భూక్య సీతారాములు అనే వ్యక్తులు దాడులకు తెగబడి విశక్ష రీతిగా గాయపరచడం అందర్నీ కంటతడి పెట్టిస్తుంది ఇటువంటి దాడులు వెనక పాత కక్షలు కారణమని కొందరు ప్రత్యక్ష సాక్షులు తెలిసినప్పటికీ బాధితుడు మాత్రం కావాలని కక్ష పూర్తికంగా దాడి చేశారని తెలుపుతున్నారు.

**నాడు అవసరం కోసం నగదు తీసుకొని నేడు చెల్లించమంటే దాడులు !**

ప్రభుత్వం ఉద్యోగి అయిన మల్సూర్ కి బంధుత్వం కలిగి ఉన్నవారికి ఇంటి అవసరాల నిమిత్తం గత ఏడాది ఓ 20 వేల రూపాయలను అప్పుగా ఇవ్వటం జరిగిందని ఏడాది నుండి ప్రత్యార్థులైన ఆజ్మీర రాజేష్ మరియు ఆజ్మీర సతీష్ భూక్య సీతారాములు తిరిగి నగదును చెల్లిస్తామని మాయమాటలు చెప్పి సంవత్సరం కావటంతో ఆగ్రహించిన మల్సూర్ సమయం తెలపాలని పరిశీలించగా మేము ఇస్తే ఇస్తాము లేకుంటే లేదని ఏం చేసుకుంటావో చేసుకోమని దాడికి ప్రయత్నించినట్లు ప్రభుత్వ ఉద్యోగి మల్సూర్ మీడియా ముఖంగా తెలపడం జరిగింది ఈ విషయంపై స్థానిక కారేపల్లి పోలీస్ స్టేషన్ నందు ప్రత్యార్థులపై ఫిర్యాదు చేయడంతో స్పందించిన పోలీస్ శాఖ తక్షణమే ప్రత్యర్థులపై ఎఫ్ఆర్ నమోదు చేసినట్లు తెలపడం జరిగింది

# సరికొత్త ఆధార్ యాప్ వచ్చేసింది..

## దీనివల్ల ఉపయోగాలు ఏమిటంటే..? - ఇక ఆధార్ కార్డుతో పనిలేదు..







తెలంగాణ పత్రిక బ్యూరో, ఏప్రిల్ 9 కేంద్ర ప్రభుత్వం సరికొత్త ఆధార్ మొబైల్ యాప్ ను అందుబాటులోకి తెచ్చింది. ఈ యాప్ ను కేంద్ర ఎలక్ట్రానిక్స్,ఐటీ మంత్రి అశ్విని వైష్ణవ్ ఆవిష్కరించారు. ఆధార్ వివరాలను డిజిటల్ గా పంచుకునే ప్రక్రియను సులభతరం చేయడంతోపాటు,ఆధార్ గోప్యతను పెంపొందించడమే లక్ష్యంగా కేంద్ర ఈ కొత్త ఆధార్ ధృవీకరణ యాప్ ను అందుబాటులోకి తీసుకొచ్చింది. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ 'ఎక్స్' వేదికగా ఈ సరికొత్త ఆధార్ యాప్ ఫీచర్ల గురించి వివరించారు. క్యూఆర్ కోడ్ తో తక్షణ వెరిఫికేషన్, రియల్ టైం ముఖ ధ్రువీకరణ వంటి ఫీచర్లు ఈ యాప్ లో ఉంటాయి. ఆధార్ తనిఖీ క్యూఆర్ కోడ్ ను ఆధార్ యాప్ తో స్కాన్ చేస్తే మన ధ్రువీకరణ అయిపోతుంది. ఇప్పుడు యూపీఐ చెల్లింపుకోసం క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేసినట్లే ఇదీ పూర్తవుతుంది. పూర్తి సురక్షితంగా,అత్యంత సులువుగా ఆధార్ తనిఖీ జరుగుతుందని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ పోస్టు చేశారు. కొత్త ఆధార్ యాప్ మన ఫోన్లో ఉంటే ఆధార్ కార్డు లేదా ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలను జేబులో పెట్టుకోవాల్సిన పనిఉండదు. హొటళ్ళు, రిటైల్ దుకాణాలు, విమానాశ్రయాలు,ఇతర పబ్లిక్ చెక్‌పోస్టులలో సాధారణంగా ఆధార్ జిరాక్స్ కాపీలను అందజేయాల్సి ఉంటుంది. కానీ,ప్రస్తుతం అందుబాటులోకి తెచ్చే ఆధార్ యాప్ ద్వారా అలాంటి పరిస్థితి ఉండదు. మన ఫేస్ ఐడీ ద్వారా మన ఆధార్ వివరాలను నమోదు చేస్తుంది. ప్రస్తుతం ఈ యాప్ బీటా వెర్షన్ టెస్టింగ్ దశలో ఉంది. ఫేస్ ఐడీ ప్రామాణికంగా ఒరిజనల్ కార్డులు,ఆధార్ జిరాక్స్ కాపీలతో ఎలాంటి అవసరం లేకుండా ఈ యాప్ చేస్తుందని కేంద్ర మంత్రి వైష్ణవ్ వివరించారు.

# భారత్‌లో పెరుగుతున్న బీపీ, షుగర్,ఫ్యాటీ లీవర్ బాధితులు..!

## కీలక రిపోర్ట్ విడుదల చేసిన అపోలో - ఇదో నిశబ్ధ మహమ్మరి - 25 లక్షలమందికి పైగా పరీక్షలు
## 49శాతం మందికి ఫ్యాటీ లీవర్ సమస్య



తెలంగాణ పత్రిక బ్యూరో, ఏప్రిల్ 9:ఈ రోజుల్లో ప్రతి ఒక్కరికి రకరకాల వ్యాధులు వెంటాడుతున్నాయి. మారుతున్న జీవనశైలి కారణంగా ఏదో ఒక విధంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. ఈ నేపథ్యంలో అపోలో ఆస్పత్రి విడుదల చేసిన హెల్త్ ఆఫ్ ద నేషన్ 2025 నివేదికలో కీలక విషయాలు వెల్లడయ్యాయి. హెల్త్ ఆఫ్ ది నేషన్ 2025 పేరిట అపోలో హాస్పిటల్స్ ఐదవ ఎడిషన్‌ని విడుదల చేసింది.

ఇందులో దేశ ప్రజల ఆరోగ్యానికి సంబంధించి కొన్ని కీలకమైన అంశాలు వెల్లడయ్యాయి. లక్షణాల కోసం ఎదురుచూడకండి,నివారణ ఆరోగ్యాన్ని మీ ప్రాధాన్యతగా చేసుకోండి అనే మెసేజ్‌తో ఈ నివేదికను విడుదల చేశారు. అపోలో దేశవ్యాప్తంగా 25 లక్షల మంది ఆరోగ్యాన్ని పరీక్షించి దీన్ని రూపొందించారు.

**ఇదో నిశబ్ధ మహమ్మరి**

ఈ నివేదిక ఒక నిశ్శబ్ద మహమ్మారి గురించి వెల్లడించింది. అయితే శరీరంలో ఎలాంటి లక్షణాలు కనిపించకపోయినప్పటికీ లక్షల మంది తెలియకుండానే వివిధ రకాల వ్యాధులతో జీవిస్తున్నారని తెలిపింది. ఈ నివేదికలో కీలక అంశాలను వెల్లడించింది. 26% మంది రక్తపోటు సమస్యతో, 23% మంది మధుమేహంతో బాధపడుతున్నట్లు తేలింది. ఆరోగ్య పరీక్షలు జరిపిన వారిలో 66% మందికి కొవ్వు కాలేయం సమస్యలు ఉండగా,వారిలో 85% మంది మద్యానికి దూరంగా ఉన్నారని నివేదిక తెలిపింది. అయినప్పటికీ వారికి ఎలాంటి లక్షణాలు కనిపించట్లేదు. 2019లో 10 లక్షల మంది ఆరోగ్య పరీక్షలు చేసుకోగా 2024లో 25 లక్షల మంది ఆరోగ్య పరీక్షలు నిర్వహించుకున్నారు.

**25 లక్షలమందికిపైగా పరీక్షలు**

దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో ఉన్న అపోలో ఆస్పత్రుల్లో 25 లక్షలమందికిపైగా వ్యక్తులకు చేసిన ఆరోగ్య పరీక్షల ఆధారంగా రూపొందించిన నివేదిక ఇది. అయితే ఈ నివేదిక ప్రకారం,తెలంగాణ రాష్ట్రంలోని పలు అపోలో ఆస్పత్రుల్లో 44,448మందికి పరీక్షలు చేయగా,వారిలో 10,427 మంది అధిక రక్తపోటుతో బాధపడుతున్నట్టు తేలింది. మరో 24,246మంది ప్రీహైపర్‌టెన్షన్ దశలో ఉన్నట్టు తేలింది. అలాగే 40,897 మందికిగాను 10,355మంది మధుమేహ బాధితులు ఉండగా,డయాబెటిస్ రావడానికి ముందు దశలో ఏకంగా 14 వేల మంది ఉన్నారని నివేదిక తెలిపింది. ఇక పరీక్షలు చేయించుకున్నవారిలో 63 శాతం మంది ఊబకాయంతో ఉండగా,19శాతం మంది అధికబరువుతో బాధపడుతున్నట్టు వెల్లడైంది. డిస్‌లిపిడెమియాతో బాధపడుతున్నవారు 47శాతం మంది ఉన్నారు. కుంగుబాటు,వ్యాకులత వంటి మానసిక సమస్యలతో బాధపడుతున్నవారు చెరో 3 శాతం మంది ఉన్నట్టు నివేదికలో తేలింది.

**49శాతం మందికి ఫ్యాటీ లీవర్ సమస్య**

ఇకకాలేయ సంబంధిత పరీక్షలు 32,333మందికి చేయగా,వారిలో 49 శాతంమంది గ్రేడ్ 1ఫ్యాటీ లివర్ సమస్యతో బాధపడుతున్నట్టు వెల్లడైంది. మరో 5శాతం మంది రెండో దశ ఫ్యాటీ లివర్‌తో,80మంది గ్రేడ్ 3, ఆరుగురు గ్రేడ్ 4ఫ్యాటీ లివర్ సమస్యతో బాధపడుతున్నట్టు తేలింది. నిత్యం కాసేపు ఎండలో ఉంటే ఉచితంగా వచ్చే డి విటమిన్ లోపంతో బాధపడుతున్నవారు ఏకంగా 82శాతం మంది ఉన్నట్లు తేలింది.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8341110 143

# జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం

- ఇచ్చోడ మండలం లోని కోకస్ మన్నూర్ గ్రామంలో పాదయాత్ర చేయడం జరిగింది.
- తెలంగాణ కాంగ్రెస్ కమిటీ ఇన్చార్జ్ వర్యులు మీనాక్షి నటరాజన్,తెలంగాణ ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి, తెలంగాణ టీపీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ ,బోథ్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్,ఆదేశాల మేరకు








తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ-ఏప్రిల్ 09 :- ఇచ్చోడ మండలం లోని కోకస్ మన్నూర్ గ్రామంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కి పూలమాలలు వేసి పాదయాత్ర ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ స్టేట్ ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ దేశంలో బిజెపి ఆర్ఎస్ఎస్ హింస సిద్ధాంతాలతో దేశాన్ని అధోగతి వైపు మళ్లిస్తూ రాజ్యాంగాన్ని అహింస వాదాన్ని అంబేద్కర్ ఇజాన్ని పక్కన పెట్టి మతం కులం పేరుతో విభజించు పాలిస్తున్న సిద్ధాంతంతో దేశాన్ని రావణ కాష్టాన్ని మారుస్తూ భారతదేశాన్ని హింసవాదంగా మారుస్తూ దేశాన్ని సర్వనాశనం చేస్తున్నారని దేశం అభివృద్ధి చెందాలంటే అహింస వాదంతో రాజ్యాంగాన్ని అనుసరించి ముందుకు వెళ్లాలని సూచించారు అందులో భాగంగానే ఇచ్చోడ మండలం లోని ప్రతి ఊరు ప్రతి వాడ బాపు అంబేద్కర్ రాజ్యాంగం ఫోటోలతో ముందుకు వెళ్లి దేశం సస్యశ్యామలంగా ఉండాలని ఉద్దేశంతో ముందుకు వెళ్తున్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఇచ్చోడ మండల అధ్యక్షులు కల్లెం నారాయణరెడ్డి, ఉపాధ్యక్షులు గోపాల శివ కుమార్,ఇచ్చోడ మార్కెట్ చైర్మన్ కొమరం కోటేష్,బోథ్ నియోజకవర్గ మైనార్టీ చైర్మన్ ముస్తఫా, బోథ్ నియోజవర్గ ఎస్సీ సెల్ చైర్మన్ కొత్తూరు లక్ష్మణ్, ఇచ్చోడ మండల ఎస్సీ సెల్ చైర్మన్ పట్ల గోవర్ధన్, ఇచ్చోడ మండల్ జనరల్ సెక్రెటరీ చోలే ప్రభాకర్, సీనియర్ కాంగ్రెస్ లీడర్ షేక్ షాదుల్లా, ప్రవీణ్,తుమ్మల వెంకట్ రెడ్డి, ఆశన్న, ఫారుక్, గోపాల శివకుమార్, షఫీ అహ్మద్, మేస్రం రెడ్డి, షేక్ మౌలానా, మజీద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఫేక్ న్యూస్ - నాణానికి మరోవైపు ...



బోథ్, ఏప్రిల్9, తెలంగాణ పత్రికప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో పత్రికలది ప్రత్యేకమైన స్థానం అందుకే పత్రిక రంగాన్ని ఫోర్త్ పిల్లర్ ఆఫ్ గవర్నమెంట్ గా పిలుస్తారు. పత్రికా వ్యవస్థ సమాజాన్ని ముందుకు తీసుకువెళ్లడంలో సమాజంలో జరుగుతున్న తప్పులను ఎత్తి చూపించి ప్రభుత్వాలకు మార్గ నిర్దేశం చేస్తూ ప్రజలకు అండగా నిలబడవలసిన గొప్ప బాధ్యతలు కలిగి ఉన్న గొప్ప వ్యవస్థ. సమాజంలో ఎంతో గొప్ప విలువతో కూడిన పత్రిక రంగం ఎన్నో గొప్ప విజయాలను కూడా సాధించింది ప్రభుత్వాలను కూడా గడగడలాడించిన గొప్ప చరిత్ర పత్రిక రంగానికి ఉంది. సమాజంలో జరుగుతున్న ఎన్నో తప్పులను నిర్భయంగా బయటపెట్టి తప్పు చేసేవారి శిక్షించేలా చేసింది.ఇది నాణానికి ఒకవైపు మాత్రమే ఇంకో వైపు చూస్తే కంచే చేనును మేసిందా అన్న చందంగా నేడు మెల్లిగా పరిస్థితులు మారుతున్నాయి.

**సమాజ హితం కోసం:-**

సమాజ భాగు కోసం ఎంతోమంది జర్నలిస్టులు విలేకరులు పాటుపడుతున్న మాట వాస్తవం కానీ ఇందులో కొందరు మాత్రం మేక వన్నె పులిగా మారి సంపాదనే ధ్యేయంగా కొందరు తప్పుడు ప్రచారాలు చేయడం లేదా డబ్బుల కోసం బ్లాక్ మెయిల్ చేయడం లాంటి పనులకు పాల్పడుతూ ఎంతో గొప్ప విలువలతో కూడిన పత్రిక రంగాన్ని, విలేకరులను అవహేళనకు గురి చేస్తున్నారు. ఇలాంటి వారి వల్లే నేడు సమాజం కోసం పాటుపడే విలేకరులకు, పత్రికలకు కూడా చెడ్డ పేరు తీసుకు వస్తున్నారు.

**అంత అయోమయం:-**

గత కొన్ని రోజులుగా సోషల్ మీడియా అంటు ఆన్లైన్ పత్రికలంటు ఇష్టం వచ్చిన వార్తలను, వారికి తోచిన వార్తలను రాస్తూ, తమ అభిప్రాయాలనే సమాజం యొక్క అభిప్రాయమని రాసేయడం తో నిజం ఏదో అబద్ధం ఏదో తెలియని పరిస్థితి ఏర్పడింది.నిజానికి అబద్ధానికి తేడా తెలియక ప్రజలు అయోమయపడుతున్నారు. దీంతో సమాజ బాగు కోసం ఎంతో పాటు పడుతున్న విలేకరులకు కూడ అదే సమాజంలో చిన్నచూపుకు గురుతున్నారు.సమాజం లో జర్నలిస్టులుగా గొప్ప పేరు తెచ్చువలసిన వారు శాడిస్టులుగా సమాజంలో ముద్ర వేసుకుంటున్నారు.

# సీసీ రోడ్డు ను ప్రారంభించిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్...

- 15 లక్షల రూపాయలతో పనులు ప్రారంభం ..



తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ-ఏప్రిల్ 09 :-బోథ్,ఇచ్చోడ మండలం కేంద్రంలోని మెయిన్ రోడ్ నుండి అయ్యప్ప ఆలయం వద్దకు 15 లక్షల రూపాయలతో రోడ్డు ను ప్రారంభించారు. అంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆయన్ని సన్మానించారు. ఆయన మాట్లాడుతూ ఆలయల అభివృద్ధి కి కృషి చేస్తానని అన్నారు. ఆయన వెంట మండల అధ్యక్షులు కల్లెం నారాయణరెడ్డి,ఏ ఎం సి చైర్మన్ సత్యవతి కోటేష్,మైనార్టీ చైర్మన్ ముస్తఫా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినయ్, షాదుల్లా, శివ కాంత్,గోవర్ధన్ ,ప్రభాకర్ ,ప్రవీణ్, ఆశన్న ,ఫరూక్, కార్యకర్తలు నాయకులు ఆలయ కమిటీ సభ్యులు ఉన్నారు.

# కడ్తాల్, సాకెర గ్రామాలలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాలు...

సోన్ మండలం ఏప్రిల్ 9.( తెలంగాణ పత్రిక)మండలంలోని సాకేర, కడ్తాల్ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రెసిడెంట్ మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాలు నిర్వహించారు. తొలుత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మహాత్మా గాంధీ విగ్రహాలకు పూల దండలు వేసి గ్రామ ప్రధాన వీధుల్లో పాదయాత్ర నిర్వహించి అవగాహన కల్పించారు. అనంతరం పార్టీ మండల ఇన్చార్జి మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి మతతత్వాన్ని పెంచి పోషిస్తున్నదని దుయ్యబట్టారు. కులాలు, మతాల మాటున యువతను పక్క త్రోవ పట్టిస్తున్నదని ఆరోపించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు కృష్ణవేణి, ట్రస్మా అధ్యక్షులు గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్, గంజాల్ మాజీ సర్పంచ్ మోహినుద్దీన్, కుమ్మరి లింగన్న మాజీ ఎంపీటీసీ, పిఎసిఎస్ వైస్ చైర్మన్ భర్త దాసు, మాజీ సర్పంచులు రాజ నర్సింహారెడ్డి, సుప్రజా శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ సిరిగిరి వెంకట నరసయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గడ్డం స్వామి, అంబేకర్ ప్రసాద్, ప్రేమ్ కుమార్, పుట్ట నరసయ్య తదితరులు పాల్గొన్నారు



# గోండ్ బెబ్బులి రాంజీ గొండ్ 165వ వర్ధంతి

- జల్.. జంగల్...జమీన్...!!
- కోసం బ్రిటిష్ పాలకుల కు వ్యతిరేకంగా తిరుగు బాటు చేసి ఉరికొయ్యాలను సైతం ముద్దాడిన
- యోధుడు రంజి గోండ్ కి జోహార్....!!




తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ-ఏప్రిల్ 09 :-బోథ్,ఇచ్చోడ మండల కేంద్రం కుంరం భీమ్ కాంప్లెక్స్ లో బ్రిటిష్ వాలతో వీరోచితంగా పోరాటము చేసిన గోండ్ బెబ్బులి రాంజీ గొండ్ పూలమాల వేసి 165వ వర్ధంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఆత్రం మహేందర్ తుడుం దెబ్బ డివిజన్ కార్యనిర్వాహక అధ్యక్షులు, మురళి కృష్ణ, నాగేందర్, వెంకటేష్, మల్లేష్, శుభాష్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమాలకు పాల్పడుతున్న కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలి

తెలంగాణ పత్రిక రెబ్బెన మార్చి9: బెల్లంపల్లి ఏరియాలోని గోలేటి సివిల్ టెండర్ లో దాదాపు 30 మంది కాంట్రాక్టు కార్మికులు,గత15,20, సంవత్సరాలు గా పనిచేస్తున్నా టెండర్ మారినప్పుడల్లా కాంట్రాక్టు కార్మికులకు ఇబ్బందులు తప్పడం లేదు అని కాంట్రాక్టు కార్మిక నాయకులు అన్నారు. ఏ కాంట్రాక్టర్ వచ్చినా పాత కార్మికుల వద్ద సుమారు 5.000వరకు వసూలు చేయడం లేదా కొత్త వారిని తీసుకుంటామని మీరు అవసరం లేదని వేధింపులకు దిగడం బెదిరింపు చర్యలకు పాల్పడడం షర మామూలుగా తయారైంది, ఈ విషయం తెలిసికూడా సివిల్ అధికారులు మామూలుగానే చేస్తున్నారని ఏఐటియుసి బెల్లంపల్లి రీజియన్ ప్రెసిడెంట్ బోగే ఉపేందర్,గోలేటి బ్రాంచ్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాయిల్ల నర్సయ్య అన్నారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ టెండర్ లోని మ్యాన్ పవర్ కంటే అదనంగా నియమించుకోవటం మూలంగానెలకు 26 మాస్టార్లు రావాల్సింది,కేవలం 17 మస్టర్లు మాత్రమే ఇస్తూ ఇష్టారీతిన అదనపు కార్మికులను నియమించుకొని కార్మికులకు తీవ్ర నష్టానికి గురి చేస్తున్నారు అని అన్నారు. ఎవరైనా ఇది సరైన పద్ధతి కాదని కార్మికులమైన మా కడుపులు కొట్ట వద్దని ఎంత ప్రాధేయపడిన వినకుండా, సివిల్ కాంట్రాక్టు కార్మికులకు కాంట్రాక్టర్ తీవ్ర అన్యాయం తలపెడుతున్నారు అని తెలిపారు వెంటనే ఈ అక్రమవసుల్లు మానుకోవాలని సింగరేణి ఏ టి యు సి సూచిస్తున్నదని ఈ విషయమై జీఎం గారు తగు విచారణ జరిపి, కాంట్రాక్ట్ కార్మికుల వద్ద అక్రమ వసూళ్లు, బెదిరింపు చర్యలకు పాల్పడుతున్న కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాల్సిందిగా డిమాండ్ చేసారు.లేనిపక్షంలో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు చేపట్టే ఆందోళన కార్యక్రమాలకు సింగరేణి యాజమాన్యం, కాంట్రాక్టర్లే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.



# భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలకు ఆదర్శం

- ఆడే గజేందర్
- వడ్డాడి గ్రామం నుండి జమిడి వరకు జై బాబు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్ర




తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ-ఏప్రిల్ 09:-ఏఐసీసీ పీసీసీ పిలుపు మేరకు తాంసి మండలంలోని వడ్డాడి గ్రామం నుండి జమిడి వరకు జై బాబు, జై భీమ్, జై సంవిదాన్ రాజ్యాంగ్ రక్షణ పాదయాత్ర నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని బోథ్ నియోజకవర్గం ఇంచార్జ్ ఆడే గజేందర్ డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగమని అలాంటి రాజ్యాంగాన్ని రక్షించుకోవడం మన అందరి హక్కు బాధ్యత అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కౌదాల నారాయణ మాజీ ఎంపీపీ శ్రీధర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కౌదాలసంతోష్, వకీ,ధనుంజయ్, రాజబలి, రామన్నయాదవ్, మంత్రి గంగారెడ్డి, వెంకన్న, బాపురెడ్డి, కేశవ రెడ్డి, సుభాష్ రెడ్డి, గడుగు గంగన్న, నవీన్, గంగాధర్, హనుమాన్లు, నరేశ్ కార్యకర్తలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్వాతంత్ర భారత దేశాన్ని కాపాడుకుందాం..

మందమర్రి టౌన్ ఏప్రిల్ 09 (తెలంగాణ పత్రిక) ఏఐసీసీ పిలుపు మేరకుఈరోజు మందమర్రి మున్సిపాలిటీలో జై బాపు, జై భీమ్, జై సంవిధన్, కార్యక్రమంలో భాగంగా చెన్నూర్ శాసనసభ్యులు డా" గడ్డం, వివేక్ వెంకటస్వామి ని ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించి ర్యాలీలో పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం, వంశీకృష్ణ గారు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# తాళ్ల రాంపూర్ విడిసి సభ్యులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి

- గ్రామ అభివృద్ధి కమిటీల ఆగడాలను అరికట్టాలి.
- రాష్ట్ర కార్యదర్శి విఠల్ గౌడ్ డిమాండ్.



కోటగిరి తెలంగాణ పత్రిక ఏప్రిల్ 10. కోటగిరి మండల కేంద్రంలో తాహసిల్దార్ కార్యాలయం ముందు తెలంగాణ రాష్ట్ర గీత పనివారి సంఘం ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ ధర్నా సందర్భంగా రాష్ట్ర గీత పని వాళ్ళ సంఘం కార్యదర్శి అంబటి విట్టల్ గౌడ్ మాట్లాడుతూ... ఎర్గట్ల మండలం తాళ్ల రాంపూర్ గ్రామంలో గౌడ కులస్తులపై గ్రామ అభివృద్ధి కమిటీ దౌర్జన్యాలకు నిరసనగా ధర్నా నిర్వహించారు. కుల వృత్తిని నమ్ముకుని 15 కుటుంబాలు జీవనం కొనసాగిస్తూ రోజువారీగా చెట్లు గీసుకొని కల్లు అమ్ముకున్ని కుటుంబాలు జీవనం కొనసాగుతున్నారు. వారిపై వీడీసీ డబ్బులు ఇస్తేనే కల్లు అమ్మాలని హుకుం జారీ చేస్తూ గీత కార్మికుల కుటుంబాలకు తరచూ ఇబ్బందులు గురిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీడీసీ ఆగడాలు గీత నేత మచ్చ శౌర వర్గంగి రజక కుల వృత్తులపై ఒత్తిడి చేస్తూ దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. శ్రీరామనవమి రోజున కుంకుమ అర్చన, ప్రత్యేక పూజ కార్యక్రమానికి గౌడ ఆడబిడ్డలు మందిరానికి వెళ్లినప్పుడు లోపలికి రావద్దని గ్రామ అభివృద్ధి కమిటీ ఆదేశాలని ఆడబిడ్డలను మందిరం నుండి పూజారి పంపించడం పట్ల సమాజానికి సిగ్గుచేటన్నారు. వీడిసి సభ్యులపై పీడీయాక్టు చట్టాన్ని తీసుకురావాలని, వీడీసీ వ్యవస్థను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమస్య పై పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ స్పందించి గీత కార్మికుల కుటుంబాలకు న్యాయం చేయాలన్నారు. వెంటనే వారిపై కేసులు నమోదు చేసి కల్లుగీత కార్మికుల కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గౌడ కులస్తులు గీత కార్మికులు ప్రకాష్ గౌడ్ కృష్ణాగౌడ్ సాయికృష్ణ గౌడ్ టిపిసిస్ ఉపాధ్యక్షులు అరుణ్ కుమార్ గౌడ్ రమేష్ గౌడ్ శ్రీనివాస్ గౌడ్ రాజాగౌడ్ యాదగిరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఐవిఎఫ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 9 ( తెలంగాణ పత్రిక ) బుధవారం రామంతాపూర్ లోని టీవీ స్టూడియో మెయిన్ రోడ్ రహదారిపై ఐవిఎఫ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్తా, రామంతాపూర్ బిజెపి 9%ష్ట% డివిజన్ అధ్యక్షుడు వంగాల సంతోష్ గుప్తా చలివేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఐ వి ఎఫ్ మెంబర్స్ మేడ్చల్ జిల్లా ఐ.వి.ఎఫ్ అధ్యక్షుడు సంబు పాండయ్య గుప్తా, కొత్తపల్లి రమేష్ గుప్తా ఊరో నాగేష్ గుప్తా, భువనగిరి శ్రావణ్, రామంతాపూర్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మహేష్ గుప్తా, విశ్వనాథ్ మంజునాథ్ గుప్తా, వెంకటేష్ గుప్తా,ఉప్పు మాణిక్యం, ఎర్రం శ్రీనివాస్ గుప్తా,తిరుపతి గుప్తా, ప్రసాద్,పోల వెంకటేష్ గుప్తా, రామంతాపూర్ సీనియర్ సిటిజన్ ముఖ్య సలహాదారుడు పెండ్యాల నారాయణ గుప్తా, బిజెపి బిజెవైఎం వైస్ ప్రెసిడెంట్ మైసిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ,సీనియర్ లీడర్ మామిండ్ల సుధాకర్ యాదవ్, గొట్టేటి మల్లేష్ యాదవ్, ఈ కార్యక్రమానికి ఆర్యవైశ్యులు, అలాగే సీనియర్ సిటిజన్ మెంబర్స్ , ఐ వి ఎఫ్ మెంబర్స్, మహిళా ఐ వి ఎఫ్ లీడర్స్ కూడా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది



# శ్రీ పెద్దమ్మ పెద్దిరాజులకు ప్రత్యేక పూజలు చేసిన కేటీఆర్



- కళ్యాణ మహోత్సవ వార్షికోత్సవానికి ముందస్తు హాజరు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 9 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని శ్రీ పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవ 50వ వార్షికోత్సవానికి ముందస్తుగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు కల్వకుంట్ల తారక రామారావు హాజరయ్యారు అనంతరం పెద్దమ్మ పెద్దిరాజులకు ముందస్తు ప్రత్యేక పూజలు నిర్వహించారు ముదిరాజ్ కుల బాంధవులు కేటీఆర్ కు ముందుగా శాలువాతో సన్మానించి పూలమాలతో ఆలయంలోకి ఆహ్వానించారు ఆలయంలో అర్చకుల చేత కేటీఆర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు అందరం అర్చకులు కేటీఆర్ కు తీర్థ ప్రసాదాలు అందించారు అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ తెలంగాణ పండుగలు సంస్కృతి సంప్రదాయాలకు ప్రతికగా నిలుస్తాయని పేర్కొన్నారు కేటీఆర్ ముదిరాజ్ కుల బాంధవులకు కళ్యాణ వార్షికోత్సవ ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు శ్రీ పెద్దమ్మ పెద్దిరాజుల ఆశీర్వచనాలతో తెలంగాణ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్టు తెలిపారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య మండల అధ్యక్షులు పాపగారి వెంకటస్వామి గౌడ్ సెస్ డైరెక్టర్ నారాయణరావు గంభీరావుపేట పట్టణ అధ్యక్షులు పెద్దవేని వెంకట యాదవ్ మండల ప్రధాన కార్యదర్శి గంద్యడపు రాజు మాజీ



ఎంపీటీసీలు ఎగదండి స్వామి. గోగు లింగంయాదవ్. చిట్టంపల్లి రాజు. మైనార్టీ నాయకులు మహబూబ్ అలీ. వహీద్. నాయకులు సింగారపు నాగరాజు గౌడ్ చేరాల వెంకటస్వామి గౌడ్. పాపగారి శ్రీనివాస్ గౌడ్. కలకుంట్ల బాలకిషన్ రావు. బరిగల అభిలాష్. కొలనూరి వేణు. చెవుల మల్లేశం. బండ రమేష్. చిట్టంపల్లి బిక్షపతి పటేల్. నగేష్ ముదిరాజ్ కుల బాంధవులు పిట్ల నర్సింలు. పిట్ల బాబు. ఇరబోయిన శివయ్య. నాగారపు దేవయ్య. ఇరవేణి సంజువ్. సుతారి బాలవ్వ. శ్రీమతి.దండవేని మీను తోపాటు బిఆర్ఎస్ నాయకులు ముదిరాజ్ కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు

## పిహెచ్సిలలో క్షయ వ్యాధిపై అవగాహన



### - సముద్ర లింగాపూర్ లింగన్నపేట ఎసిఎఫ్ క్యాంప్

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 9రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యాధికారి డాక్టర్ వేణు గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో క్షయ వ్యాధి అవగాహన ఏసిఎఫ్ క్యాంప్ ను సముద్రలింగాపూర్ లింగన్నపేట ఉప ఆరోగ్యకేంద్రములో నిర్వహించారు టీబీ సూపర్వైజర్ (ఎస్ టిఎస్) మహిపాల్ మాట్లాడుతూ షుగర్, క్యాన్సర్, దీర్ఘకాలిక వ్యాధులు, పొగాకు తీసుకునే వారిలో క్షయ వ్యాధికి గురయ్యే అవకాశం ఉన్నాయని, క్షయ లక్షణాలు ..రెండు వారాలు మించి దగ్గు,జ్వరం, ఆకలి లేకపోవడం, రాత్రిపూట చెమటలు పట్టడం, బరువు తగ్గడం ..వున్న వారు తేమడ పరీక్షలు చేయించుకోవాల్సిందిగా సూచించారు, ఈ క్యాంపు లో 50 మంది పైగా టిబి స్క్రీనింగ్ చేశామని 20 మంది అనుమానితుల నుండి తేమడ నమూనాలను సేకరించి ల్యాబ్ కి పంపించమన్నారు. క్షయ వ్యాధి నిర్ధారణ అయినా వారికి 6 నెలల పాటు పూర్తి ఉచితంగా పరీక్షలు, మందులు ఇస్తామన్నారు అలాగే నిక్ష్యయ్ పోషన్ ద్వారా వ్యాధిగ్రస్తుతులకు నెలకి 1000/- రూ. పౌష్టికాహారం కోసం ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లో డా. వేణుగోపాల్ రెడ్డి మరియు సి హెచ్ ఓ రమేష్, టి.బి సూపర్వైజర్ మహిపాల్, నోడల్ సూపర్వైజర్ అమరావతి, ఏఎన్ఎంలు రాణి, ఎం ఎల్ హెచ్ పి అనూష, మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

# గ్రామ గ్రామాన కన్నుల పండుగ గా కొనసాగుతున్న రాజ్యాంగ పరిరక్షణ యాత్ర..

### - వీణవంక మండల కాంగ్రెస్ అధ్యక్షులు రఘుపాల్ రెడ్డి ...

తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, ఏప్రిల్ 9. వీణవంక మండలం లో ఏఐసిసి ఆదేశాల మేరకు , గ్రామ గ్రామాన జై బాపు , జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించే కార్యక్రమంలో భాగంగా, కిష్టంపేట, రెడ్డిపల్లి, కనపర్తి, వల్భాపూర్, నర్సింగాపూర్ గ్రామాలలో రాజ్యాంగ పరిరక్షణ యాత్ర జరగగా,ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి హాజరయ్యారు. గ్రామ గ్రామాన ప్రతిజ్ఞ చేసిన అనంతరం వారు మాట్లాడుతూ..దేశానికి స్వతంత్రం తెచ్చిన గాంధీజీ కలల స్వరాజ్యాన్ని , బడుగు బలహీన వర్గాల కోసం రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్ ఆశయాలను నిజం చేసేందుకు, కాంగ్రెస్ చేస్తున్న రాజ్యాంగ పరిరక్షణ యాత్రను గ్రామ గ్రామాన ప్రజలను మేల్కొల్పుతోందని, రాజ్యాంగ పరిరక్షణ మనందరి బాధ్యత అని, బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తుందని, పేదల రిజర్వేషన్లను రద్దు చేయాలని చూస్తుందని,రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తూ,మాట్లాడన్ని ఖండిస్తూ, దేశవ్యాప్తంగా గ్రామ గ్రామాన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, గ్రామ గ్రామాన రాజ్యాంగ పరిరక్షణకై, కులమతాల అతీతంగా మన హక్కులను, భారతదేశానికి స్వాతంత్రం సాధించిన




గాంధీజీని,రాజ్యాంగం రచించిన అంబేద్కర్ ఆశయాలను దేశ ప్రజలందరం కాపాడుకోవాలని అన్నారు. గ్రామ గ్రామాన రాజ్యాంగ పరిరక్షణ ప్రతిజ్ఞ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రఘుపాల్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు శ్రీపతి రెడ్డి,సునీల్, సతీష్, రషీద్, ఇల్లంతకుంట దేవస్థాన ధర్మకర్త మధుకర్ రెడ్డి,మాజీ కాంగ్రెస్ అధ్యక్షులు సాహెబ్ హుస్సేన్, నల్ల కొండల్ రెడ్డి,మాజీ సర్పంచులు తిరుపతి రెడ్డి, చిన్నాల ఐలయ్య యాదవ్, మేకల ఎల్లారెడ్డి,యువ నాయకులు కొమ్మిడి రాకేష్ రెడ్డి, పత్తి సమ్మిరెడ్డి, జైపాల్ రెడ్డి,శ్రీనివాస్ యాదవ్, పంజాల సతీష్ యాదవ్, దేవేందర్,మండల యూత్ అధ్యక్షులు శీలం సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ యూత్ ఉపాధ్యక్షులు సతీష్ యాదవ్, ప్రశాంత్ పటేల్, పల్లెర్ల కిరణ్, విద్యాసాగర్,పైడి కుమార్, సంపత్, ఉయ్యాల రాజు,జగన్ రెడ్డి, అనిల్ రెడ్డి, హరీష్ రెడ్డి, రాంగోపాల్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు ఉయ్యాల నాగరాజు,శ్రీపాల్ రెడ్డి,ఓరేం శ్రీనివాస్, సతీష్, లక్ష్మణ్, కాంగ్రెస్ మహిళల నాయకులు మాజీ వార్డు సభ్యులు సుకాశి సౌందర్యమ్మ,కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పెట్రోల్ ,డీజిల్ ,గ్యాస్ పై పెంచిన ధరలు వెంటనే తగ్గించాలి



తెలంగాణ పత్రిక ప్రతినిధి,వీణవంక, ఏప్రిల్ 9.పెట్రోల్ డీజిల్ గ్యాస్ సిలిండర్ పై పెంచిన ధరలకు నిరసనగా బుధవారం మండలంలోని రెడ్డిపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎక్కటి రఘుపాల్ రెడ్డి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం డిజిల్ పెట్రోల్ 2రూ..గ్యాస్ సిలిండర్ 50 రూ .. పెంచడం వల్ల ప్రజలకు నిత్యవసర సరుకులు ధరలు పెరిగే ప్రమాదం ఉందని దీంతో సామాన్య ప్రజల్లో కుటుంబ పై భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పెంచిన ధరలు వెంటనే తగ్గించాలని లేనియెడల ప్రజల తగిన గుణపాఠం చెప్పే రోజులు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలోఎండి సాహెబ్ హుస్సేన్ , గంగాడి తిరుపతి రెడ్డి, నల్ల కొండల్ రెడ్డి , కొమ్మిడి రాకేష్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు ఉయ్యాల నాగరాజు,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సునీల్,సతీష్, యూత్ కాంగ్రెస్ నాయకులు శీలం సురేందర్ రెడ్డి, చింతల హరీష్ రెడ్డి, పోతరవేన సతీష్ యాదవ్, ఈదునూరి పైడి కుమార్ ,సుకాసి యాదగిరి,వోరేం శ్రీనివాస్, అడిగొప్పల సంపత్, ఉయ్యాల రాజు, జగన్ రెడ్డి, మోటం శ్రీనివాస్ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# పార్టీ కోసం బిజెపి నాయకులు ప్రతినిత్యం శ్రమించాలి..

### - జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు..

తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, ఏప్రిల్ 9.బీజేపీ పార్టీ ఆవిర్భావ వేడుకలు సందర్భంగా బీజేపీ వీణవంక మండలం అధ్యక్షులు బత్తిని నరేష్ ఆధ్వర్యంలో క్రియాశీల సభ్యుల సమావేశం నిర్వహించారు.ముఖ్య అతిథిగా కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు పాల్గొన్నారు.వారు మాట్లాడుతూ.. పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా వారం రోజులపాటు సేవ కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు.నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయిన తర్వాత పేద ప్రజల కోసం సంక్షేమ పథకాలు తీసుకొచ్చారన్నారు.దేశభద్రత , రక్షణ విషయంలో రాజి లేకుండా శక్తిసామర్థ్యాలను ప్రపంచానికి చాటి చెప్పారన్నారు.ఈ దేశం కోసం సమాజం కోసం 18 గంటలు నేర్విరామంగా కష్టపడుతూ దేశాన్ని ఉన్నతమైన స్థితికి తీసుకురావడానికి సాయ శక్తుల కష్టపడుతున్నారని తెలియజేశారు. అదే విధంగా మహనీయుల స్ఫూర్తి తీసుకొని నాయకులు కార్యకర్తలందరూ కష్టపడి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన సంక్షేమ పథకాలు ప్రజల వద్దకు తీసుకెళ్లి సమాయత్తం చేస్తే కచ్చితంగా రానున్న వీణవంక గ్రామపంచాయతీ ఎన్నికలలో కాషాయ జెండా ఎగురుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండలం అధ్యక్షులు బత్తిని నరేష్ జిల్లా కార్యదర్శి నరసింహ రాజు.మాజీ మండలం అధ్యక్షులు ఆదిరెడ్డి,వినోద్, మాడుగురి సమ్మి రెడ్డి,ఆలేటి శ్రీనివాస్ రెడ్డి,ముత్యాల రవీందర్, బొంగిని సదానందం, మహకాలి శ్రీనివాస్,రాజు, దేవాల్ రెడ్డి,రమణ రెడ్డి, అనిల్,గోపి,సదానందం, వీరాస్వామి,ఉడుత కుమార్, నాని,కొండల్ రెడ్డి,స్వామి,



తిరుమల్,రాజిరెడ్డి,మంతెన శ్రీనివాస్,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పెంబట్ల అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్వడా కార్యక్రమం




సారంగాపూర్ (తెలంగాణ దినపత్రిక)ఏప్రిల్9ఐ.సి.డి.స్ ఆధ్వర్యం లో ఏప్రిల్ 8 నుండి 22 వరకు జరిగే పోషణ పక్వడా కార్యక్రమం సారంగాపూర్ మండలం పెంబట్ల గ్రామంలో ప్రోగ్రాం చేయడం జరిగింది. ఇందులో భాగంగా 1000 రోజుల ప్రాముఖ్యత గురించి గర్భిణీ బాలింతల పౌష్టిక ఆహారం పిల్లల పెరుగుదల పర్యవేక్షణ గురించి తల్లులకు వారి కుటుంబ సబ్యులకు అవగాహనా కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామపంచాయత్ కార్యదర్శి తిరుపతి , ఐ.సి.డి.స్ సూపెర్వైసర్ లత , ఏఎన్ఎం ఏ.ఎన్.ఎం అరుణ , ఎం.ఎల్పి.హెచ్ సంపూర్ణ , ఆశ వర్కర్స్ సుజాత, లక్ష్మి,అంగన్వాడీ టీచర్స్ నర్సమ్మ, మీనా మరియు స్కూల్ టీచర్స్ శ్రీనివాస్, వాసవీ గర్భిణీలు బాలింతలు తల్లులు పిల్లలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# డిటిఎఫ్ సిరిసిల్ల మండల అధ్యక్షులుగా గణేష్, ప్రధాన కార్యదర్శిగా మహేందర్‌ల ఎన్నిక...




ప్రధాన కార్యదర్శిగా మహేందర్, అధ్యక్షులుగా గణేష్

సిరిసిల్ల టౌన్ ఏప్రిల్ 9(తెలంగాణ పత్రిక) సిరిసిల్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో బుధవారం మధ్యాహ్నం డిటిఎఫ్ సిరిసిల్ల మండల అధ్యక్షుడు సుద్దాల రమేష్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా డిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అవురం సుధాకర్ రెడ్డి హాజరై మాట్లాడారు. విద్యారంగ ఉపాధ్యాయ రంగ సమస్యల పరిష్కారానికి మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో విద్యారంగ ఉపాధ్యాయ రంగ సమస్యల పరిష్కారాలను ఆహ్వానించామని కానీ ప్రభుత్వం ఏర్పడ్డాక ఇప్పటికీ సమస్యల పరిష్కారం పట్ల చొరవ చూపడం లేదని అన్నారు. ఐదు పెండింగ్ డీఏలు, పిఆర్సి అమలు, పెన్షనర్ల పెండింగ్ బకాయిలు, సిపిఎస్ రద్దు, తరగతికి ఒక ఉపాధ్యాయుడు వంటి సమస్యలు పరిష్కరించాల్సి ఉందన్నారు. మండల ప్రధాన కార్యదర్శి మారం వేణు సంఘ కార్యక్రమాలపై సమీక్ష చేశారు.అనంతరం జిల్లా ఉపాధ్యక్షులు వెంకట రమణారెడ్డి ఎన్నికల అధికారిగా, జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ రెడ్డి ఎన్నికల పరిశీలకులుగా డిటిఎఫ్ సిరిసిల్ల మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన సిరిసిల్ల మండల డిటిఎఫ్ అధ్యక్షులుగా కేశవరాజు గణేష్, ఉపాధ్యక్షులుగా ఆర్ రాజు, పరమేశ్వరి, ప్రధాన కార్యదర్శిగా గొర్రె మహేందర్, కార్యదర్శిగా ఏ జగన్, టీ పద్మజ, వేణుగోపాల్ రెడ్డి, జిల్లా కౌన్సిలర్లుగా ఏ రాజేశ్వరరావు, సిహెచ్ శ్రీనివాస్, సిహెచ్ ఉమాదేవి, ఈ వెంకట్ రాములు, ఎండి సలావుద్దీన్, టి సురేష్, ఆడిట్ కమిటీ కన్వీనర్ గా పారిపెల్లి సోమ్య లు ఎన్నికయ్యారు.

## పెంచిన గ్యాస్ సిలిండర్ ధర తగ్గించాలని మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన



కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 9: కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండలం లోని లక్ష్మీపూర్ మల్కాపూర్ గ్రామంలో వంట గ్యాస్ సిలిండర్ 50 రూపాయలు కేంద్రప్రభుత్వం పెంచినందున కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న రెడ్డి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టినారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం 500 రూపాయలకే వంట గ్యాస్ సిలిండర్ అందజేస్తే మోడీ గారు ఏమో ధరలు పెంచుకుంటూ పోతున్నారు కేంద్రప్రభుత్వం మహిళలను ఎప్పుడు చిన్న చూపు చూస్తుంది. పెంచిన ధరలను వెంటనే తగ్గించాలి అని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పురమల్ల శ్రీనివాస్,కొత్తపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు స్వామి గౌడ్ ,ఎస్ టీ సెల్ అధ్యక్షులు శ్రవణ్ నాయక్,కొత్తపల్లి మండల కిసాన్ సెల్ అధ్యక్షులు నాగ ప్రసాద్,మహిళా నాయకులు సుజాత,రజితా రెడ్డి,హసీనా,కవితా,స్వప్న,రమ తదితరులు పాల్గొన్నారు

# అంగన్వాడి కేంద్రాలలో పోషణ పక్షం కార్యక్రమాలు

**- గర్భస్థ శిశువు నుండి పిల్లలు పుట్టిన 2 సంవత్సరముల వరకు1000 రోజుల ప్రాముఖ్యత**

**- ఐసిడిఎస్ సూపర్వైజర్ మల్యాల ప్రాజెక్టు సుధారాణి**

కొడిమ్యాల ఏప్రిల్ 09తెలంగాణ పత్రిక.కొడిమ్యాల మండల కేంద్రం పూడూరు గ్రామంలో పోషణపక్షం కార్యక్రమాలను ఐసిడిఎస్ మల్యాల ప్రాజెక్టు వారి ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రాలలో ప్రారంభించడం జరిగింది.మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణ పక్షం కార్యక్రమాలు ప్రారంభం ఈ కార్యక్రమంలో భాగంగా 1000 రోజుల ప్రాముఖ్యత అనగా గర్భస్థ శిశువు నుండి పిల్లలు పుట్టిన రెండు సంవత్సరముల వరకు 1000 రోజులు అంటారు.ఈ 1000 రోజులలో పిల్లల అభివృద్ధి పెరుగుదలను గూర్చి 80/. పిల్లలలో జరిగే అభివృద్ధిలను తెలియజేయడం జరిగింది పిల్లలు మరియు గర్భిణీల బరువులు తీయడం జరిగింది పెరుగుదల అనేది



పిల్లలలో ఎలా జరుగుతుంది పోషణ స్థితి పిల్లలలో ఎలా ఉంది అనేది తెలియజేయడం జరిగింది అలాగే గర్భిణీల ఇంటికి వెళ్లి గృహ సందర్శన చేసి వారికి తగు సలహాలు సూచనలను తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సుధారాణి, అంగన్వాడీ టీచర్లు ఎం.పద్మ తల్లిదండ్రులు గర్భిణీలు హాజరు కావడం జరిగింది.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భారత రాజ్యాంగం పై సర్టిఫికెట్ కోర్స్ ప్రారంభం...

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 9 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో "భారత రాజ్యాంగ%శీ%" అను అంశం పైన సర్టిఫికెట్ కోర్సును కళాశాల అధ్యాపకులు పాక ధర్మపురి ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి విజయలక్ష్మి మేడం అధ్యక్షతన ప్రారంభించారు ఇట్టి కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ భారత రాజ్యాంగము అనేది భారతదేశ పౌరుడు తెలుసుకోవాల్సిన అతి ముఖ్యమైన అంశమని పౌరులు తమ హక్కులు విధుల గురించి తమ దేశ రాజకీయ, ప్రభుత్వ కార్యకలాపాల గురించి తెలుసుకొని ఒక ఉన్నతమైన బాధ్యతాయుతమైన పౌరునిగా సుస్థిరమైన దేశ అభివృద్ధి కోసం కృషి చేయవలసి ఉంటుంది గా తెలియజేశారు. రాజనీతి శాస్త్ర అధ్యాపకులు మాట్లాడుతూ బాధ్యతాయుతమైన పౌరునిగా ఉండడమే కాకుండా జాతీయ, రాష్ట్రస్థాయిలో నిర్వహించే పోటీ పరీక్షలు అయిన యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్, తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ మరియు ఇతరత్రా నిర్వహించే పోటీ పరీక్షలలో రాజ్యాంగం పట్ల క్షుణ్ణమైన అవగాహన కలిగి ఉన్నట్లయితే పోటీ పరీక్షలను నెగ్గడం ఈజీగా ఉంటుందని తెలియజేశారు. రాజ్యాంగంలోని ప్రవేశిక నిబంధనలు, షెడ్యూలు,



భాగాలు అధ్యాయాల గురించి క్షుణ్ణంగా వివరించడం జరుగుతుందని ఇట్టి సదా అవకాశాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలని కోరారు ఇట్టి కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం ప్రభాకర్ ఐక్యుఏసి కోఆర్డినేటర్ ఆంజనేయులు, టీఎస్ కేసి కోఆర్డినేటర్ డాక్టర్ శ్రావణ్, డాక్టర్ ఆదివిష్ణువు డాక్టర్ బిక్షమయ్య, మనోహర్, సుచరణ్, కృష్ణ ప్రసాద్, శ్రీనివాస్ భార్గవి, శైలజ తదితర అధ్యాపక అధ్యక్షులు బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# మిత్రుడు కుటుంబానికి అండగా పూర్వ స్నేహితులు

**- సృష్టిలో స్నేహాన్ని మించింది మరొకటి లేదు.**

**- ఆపదలో ఉన్న తోటి మిత్రుడు కుటుంబానికి అండగా మేమున్నాం.**

**- కుటుంబానికి బాసటగా నిలిచారు చిన్ననాటి స్నేహితులు.**

హుజురాబాద్ ఏప్రిల్ 09 (తెలంగాణ పత్రిక)జమ్మికుంట మండలంలోని కోరపల్లి గ్రామంలోని పాఠశాలలో కల్లేపల్లి మురళి బాల్య మిత్రులతో కలిసి పదవ తరగతి వరకు విద్యాభ్యాసం చేశాడు. తన తోటి స్నేహితులు వివిధ వృత్తుల్లో స్థిరపడి ఉండగా చిన్ననాటి స్నేహితుడైన కల్లేపల్లి మురళి ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుడికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. గతంలో మురళి భార్య సైతం మృతి చెందడంతో ఆ కుటుంబ పరిస్థితి ఆగమ్యగోచరంగా తయారైంది. విషయం తెలుసుకున్న బాల్యమిత్రులు తమకు తోచిన విధంగా డబ్బులను జమ చేసి దాదాపు 18,500 కుటుంబ



సభ్యులకు అందజేశారు. అంతేకాకుండా చిన్ననాటి మిత్రుడు పిల్లలకు తామంతా అండగా ఉన్నామని కష్ట కాలంలో ఆదుకుంటామని హామీ ఇవ్వడంతో పాటు ఆ పిల్లలకు మార్గదర్శకం చూపే విధంగా ఆలోచనలు చేస్తూ అండగా ఉంటున్నారు. చిన్ననాటి మిత్రుడికి మేమంతా అండగా ఉన్నామంటూ చేయూతని అందించడం గొప్పదనమని స్థానికులు కొనియాడారు.

# సమస్యలను త్వరలో పరిష్కరిస్తాం...

**-ఎమ్మెల్యే ధన్ పాల్**

నిజామాబాద్ జిల్లా( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) ఏప్రిల్ 9: 8 వ డివిజన్ లలిత నగర్, సాయిరాం నగర్, సాయి నగర్ కాలనీలో ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్ తో కలిసి పర్యటించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే .... మాట్లాడుతు గత ప్రభుత్వం 10 ఏళ్ల నిర్లక్ష్యం కారణంగా ఇందూర్ నగరం సమస్యల వలయంగా మారిందన్నారు.ఇందూర్ అర్బన్ నియోజకవర్గం పరిధిలో ఉన్న అన్ని డివిజన్లో సమస్యలను పరిశీలించడం జరుగుతుందని వాటిని త్వరలో పరిష్కరించేల అధికారులతో కలిసి చర్యలు తీసుకుంటాం అని తెలియజేసారు ఎనిమిదో డివిజన్ లో ముఖ్యంగా రోడ్లు, డ్రైనేజీ సమస్య కీలకంగా ఉందని వర్షాకాలంలో స్టామ్ వాటర్, డ్రైనేజీ కారణంగా ప్రజలు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండ తగు చర్యలు తీసుకోవాలన్నారు.వర్షాకాలం రాకముందే బీటీ రోడ్స్, సీసీ రోడ్స్, లింక్ రోడ్ల నిర్మాణాలు చేపట్టాలని, డ్రైనేజీ కాలువల నిర్మాణం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తి చేయాలని కమిషనర్ కి సూచించారు.నగరంలో ఇప్పటికే డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వ నిధులతో అమృత్ - 2 కింద అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభం అయ్యాయని తెలిపారు.ఎలక్ట్రిక్ స్తంబాలు, వీధి ద్వీపాల కోరత ఉన్నందున అవసరం ఉన్న చోట వీలైనంత త్వరగా



వాటిని ఏర్పాటు చేయాలనీ సంబంధిత అధికారులను ఆదేశించడం జరిగింది.డివిజన్ వాసులకు ఆహ్లాదకరమైన పార్క్, ఓపెన్ జీమ్ తో కూడిన నిర్మాణం చేపట్టాలని సూచించడం జరిగింది.వీధుల్లో కోతులు, కుక్కల బెడద ఎక్కువగా ఉందని, చిన్న పిల్లలపై, వృద్ధులపై దాడులు జరుగుతున్నాయి అని స్థానికులు ఎమ్మెల్యేకి విన్నవించుకోగ ఎమ్మెల్యే స్పందించి వాటి నివారణకు తగు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కు సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ %జుజు% మురళి మోహన్ రెడ్డి, అడిషనల్ మున్సిపల్ కమీషనర్ జయకుమార్,%ూజు% భూమేష్, బిజెపి నాయకులు మఠం పవన్,నాగరాజు అంబాదాసు,బుస్సాపూర్ శంకర్, చంద్రశేఖర్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డిపై ఏపీ మంత్రి సత్యకుమార్ యాదవ్ తీవ్ర ఆగ్రహం

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ మంత్రి సత్యకుమార్ యాదవ్ తీవ్రంగా స్పందించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీని రేవంత్ రెడ్డి గాడ్సేతో పోల్చుతూ చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. రేవంత్ రెడ్డి తన ఎన్నికల హామీలను నెరవేర్చలేని అసమర్థ ముఖ్యమంత్రి అని విమర్శించారు. తన చేతకానితనాన్ని కప్పిపుచ్చుకునేందుకే ఆయన మోదీని గాడ్సేతో పోల్చారని అన్నారు. తుమ్మితే ఊడిపోయే పదవిని కాపాడుకోవడం కోసం ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు.ఇలాంటి వ్యాఖ్యలతో ప్రజల దృష్టిని మరల్చడం రేవంత్ రెడ్డికి అలవాటుగా మారిందని అన్నారు. ముఖ్యమంత్రి పదవిని కాపాడుకోవడం కోసం ఆయన స్థాయికి మించి అర్థంపర్థం లేని మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. బీజేపీని అడ్డుకోవడం నెహ్రూ-ఇందిరా-రాజీవ్-సోనియా-రాహుల్ గాంధీ కుటుంబానికే సాధ్యం కాలేదని, ఇక గాంధీ కుటుంబం మోచేతి నీళ్లు తాగే రేవంత్ వల్ల ఏమవుతుందని ఎద్దేవా చేశారు.

# "ప్రజా పండవగా బిఆర్ఎస్ రజతోత్సవం"

**-మాజీ మంత్రి వేముల ప్రశాంత్**

ఎల్లారెడ్డి, ఏప్రిల్ 9(తెలంగాణ పత్రిక):బీఆర్ఎస్ పార్టీ గత 25 ఏళ్ళుగా తెలంగాణ ప్రజల ఆశయాలకు అంకితమై పని చేస్తుందని మాజీ మంత్రి బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా..రాబోయే రజతోత్సవ మహాసభలను పురస్కరించుకొని సదాశివనగర్ మండల కేంద్రంలో బుధవారం సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశనికి ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథిగా ప్రశాంత్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ....తెలంగాణ ప్రజల ఆకాంక్షలను మొదటినుండి కాపాడుకుంటూ వస్తున్న బిఆర్ఎస్ పార్టీయే ఈ సమాజానికి రాజకీయ రక్షణ,పాలన పరిరక్షణను అందించగలదని పునరుద్ఘాటించారు.తెలంగాణ సమాజంలో 17నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ద్వారా ప్రజల్లో నెలకొన్న అసంతృప్తి మరోసారి స్పష్టమైందని అన్నారు.ఎన్నికల ముందు కాంగ్రెస్ ఆశపెట్టిన గ్యారెంటీలను వాగ్ధానాలను నమ్మిన ప్రజలు ఇవాళ రాష్ట్ర ప్రభుత్వ నిజస్వరూపాన్ని తెలుసుకున్నారని,ఇక ఎప్పుడు ఎన్నికలు వచ్చినా కారు పార్టీకి బ్రహ్మరథం పట్టేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు.పార్టీ సాధించిన విజయాలు ప్రతి కార్యకర్త గర్వపడేలా ఉన్నాయని పేర్కొన్నారు.వరంగల్ రజతోత్సవ మహాసభలు ప్రతి కార్యకర్తకు పండుగలా మారాలని,ఎల్కతుర్తిలో జరిగే ఈ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.వేసవికాలం దృష్టిలో ఉంచుకొని సభకు హాజరయ్యే ప్రతి కార్యకర్త కోసం మజ్జిగ ప్యాకెట్లు,తాగునీరు,భోజన సదుపాయాలు ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా భావించి సభలో పాల్గొని పార్టీ ఐక్యతను చాటాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండలం పార్టీ అధ్యక్షులు





మహేందర్ రెడ్డి,మాజీ జడ్పీటీసీలు నర్సింలు,రాజేశ్వర్ రావు,సొసైటీ చైర్మెన్ కమలాకర్ రావు,డీసీసీబీ డైరెక్టర్ కపిల్ రెడ్డి,మాజీ ఏఎంసి చైర్మెన్ సత్యంరావు,మాజీ ఎంపీపీ దశరథ్ రెడ్డి,మాజీ జడ్పీ కోఆప్షన్ సభ్యుడు మొయినుద్దీన్,మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి,రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు భాస్కర్,సీనియర్ నాయకులు గైని రమేష్,సాయగౌడ్,రమేష్ రావు,రాంరెడ్డి,రమేష్ నా య ౦ క , న ౦ న య ౦ య , న తీ ష , ఉమర్,దత్తురావు,రాజు,శ్రీనివాస్,విక్రమ్,మైపాల్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ వ్యక్తికి జైలు శిక్ష...

కోటగిరి తెలంగాణ పత్రిక ఏప్రిల్ 10.కోటగిరి మండల కేంద్రంలోని ఎస్సై సందీప్ ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తున్న సమయంలో నాందేడ్ జిల్లా దేగ్లూర్ గ్రామానికి చెందిన ఎండి ఇలియాస్ తండ్రి మాలాంగ్ అను వ్యక్తి మద్యం సేవించాడని నిర్ధారణ కావడంతో ఎండి ఇలియాస్ కు సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ శేష తల్పసాయి ముందు హాజరు పరచగా ఆయనకు 2రోజులు జైలు శిక్షతోపాటు 2 వేల రూపాయలను ఫైన్ విధించడం జరిగిందని కోటగిరి ఎస్సై సందీప్ తెలిపారు.

# రేషన్ కార్డుల దరఖాస్తులను వెరిఫికేషన్ చేయాలి

**- కామారెడ్డి జిల్లా కలెక్టర్**

కామారెడ్డి , ఏప్రిల్ 9,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) రేషన్ కార్డుల కోసం ప్రజాపాలన, మీ సేవా కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకున్న వాటిని రెవిన్యూ, పంచాయతీ, మున్సిపల్ సిబ్బంది, అధికారులు వెరిఫికేషన్ చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ నుండి మండల స్థాయి అధికారులతో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, ధరణీ, ఎల్.ఆర్.ఎస్., రాజీవ్ యువ వికాసం అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కొత్త రేషన్ కార్డుల కోసం ప్రజాపాలన, మీ సేవా కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకున్న వాటిని రెవిన్యూ, పంచాయతీ, మున్సిపల్ అధికారులు ఆయా దరఖాస్తులను పరిశీలించి, అర్హతల మేరకు ఉన్నతాధికారుల లాగిన్ కు పుష్ చేయాలని సూచించారు. ఏమైనా సాంకేతిక సమస్యలు ఉంటే జిల్లా పౌర సరఫరాల అధికారినీ సంప్రదించాలని తెలిపారు. ఆయా ఆర్డీఓ లు, సబ్ కలెక్టర్ పర్యవేక్షించాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు వెరిఫికేషన్ చెయ్యాలని, పరిశీలన చేసిన వాటి యొక్క సంతకంతో కూడిన ప్రతులను ఉన్నతాధికారులకు సమర్పించాలని తెలిపారు. అర్హత కలిగిన వారికి మార్క్ అవుట్ ఇవ్వాలని తెలిపారు. ఇండ్ల నిర్మాణాలు చేసుకోలేని నిరుపేద కుటుంబాలకు స్వయం సహాయక బృందాల నుండి రుణాలు ఇప్పించాలని తెలిపారు. ఇప్పటి వరకు నిర్మాణాలు చేపట్టని లబ్ధిదారుల రీమార్కులు పంచాయతీ కార్యదర్శులు నమోదు చేయాలని తెలిపారు. బేస్మెంట్ స్థాయి వరకు నిర్మించుకున్న వారి రిపోర్టులు, ఫోటోలు యాప్ లో అప్లోడ్ చేయాలని, మొదటి దశ క్రింద నిధులు విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు సమర్పణలు దరఖాస్తు దారులకు ఆదాయ, కుల ధృవీకరణ



పత్రాలను తహసీల్దార్లు వెంటనే పరిశీలన చేసి సర్టిఫికెట్స్ అందించే ఏర్పాటు చేయాలని, ఇప్పటివరకు పెండింగులో ఉన్న వాటికి వెంటనే సర్టిఫికెట్స్ అందించే ఏర్పాటు చేయాలని అన్నారు. ధరణీ లో పెండింగులో ఉన్న వాటిని పరిశీలించి పుష్ చేయాలని, ఫార్వర్డ్ చేసిన వాటి ఫైల్స్ ను పంపించాలని తెలిపారు.రాజీవ్ యువ వికాసం దరఖాస్తు దారులు పలు సమస్యలకు జిల్లా కేంద్రం నకు సంప్రదిస్తున్నారని, ప్రతీ మండలంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగిందని, అట్టి హెల్ప్ డెస్క్ ద్వారా సమస్యలు నివృత్తి చేయాలని తెలిపారు. ఆన్లైన్ చేసిన దరఖాస్తు హార్డ్ కాపీలను ఎంపీడీఓ, మున్సిపల్ కార్యాలయంలో సమర్పించాలని విస్తృత ప్రచారం చేయాలని తెలిపారు. మండల ప్రత్యేక అధికారులు మండలాల్లో పర్యటించి పర్యవేక్షించాలని తెలిపారు. ఈ నెల 14 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని, 15 వ తేదీ నుండి వెరిఫికేషన్ ప్రారంభించాలని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చందర్ నాయక్, ఆర్డీఓ వీణ, జిల్లా పౌర సరఫరాల అధికారి మల్లికార్జున్ బాబు, పలు శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

# తప్పిపోయిన బాలుడ్ని అరగంటలోనే కుటుంబీకులకు అప్పజెప్పిన కామారెడ్డి పోలీసులు

కామారెడ్డి ,ఏప్రిల్ 9,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి కొత్త బస్టాండ్ లో తప్పిపోయిన బాలుడ్ని అరగంటలోనే వెతికి పట్టుకొని కుటుంబీలలకు అప్పజెప్పిన పోలీసుల సంఘటన కామారెడ్డి జిల్లాలో బుధవారం జరిగింది సాయంత్రం 4 గంటల 30 నిమిషాలకు కామారెడ్డి పట్టణంలోని కొత్త బస్ స్టాండ్ వద్ద పోతారం గ్రామం, మాచారెడ్డి మండలానికి చెందిన వల్లపు నర్సవ్వ అను ఆమె, ఆమెతో పాటుగా మనమడు అయిన ఈశ్వర్, వయసు 4 సంవత్సరాలు గల అబ్బాయిని తీసుకుని వచ్చి, ఆ అబ్బాయిని అక్కడే బస్ స్టాండ్ లో కూర్చోబెట్టి, ప్రక్కన గల షాప్ కి త్రాగడానికి జ్యూస్ తీసుకుని వద్దామనీ వెళ్ళి, తిరిగి ఒక 5 నిమిషాల తర్వాత వచ్చి చూడగా, అక్కడ కూర్చోబెట్టిన అబ్బాయి కనబడకపోయేసరికి, వెంటనే పోలీస్ స్టేషన్ కి వచ్చి, జరిగిన విషయం చెప్పగా, వెంటనే స్పందించిన కామారెడ్డి పట్టణ పోలీస్ వారు బస్ స్టాండ్లో సిసి కెమెరాలు పుట్టే జీల్లను పరిశీలించి, అక్కడే బస్ స్టాండ్ వద్ద డ్యూటీ లో శిరీష కి అలెర్ట్ చేయగా, చుట్టూ



ప్రక్కల వెతికి అశోక్ నగర్ ఎక్స్ రోడ్ వద్ద ఆ అబ్బాయిని గమనించి, అతడిని తీసుకు స్థానిక పోలీస్ కి రావడం జరిగింది.. ఆ అబ్బాయిని అతని తండ్రి ఆలకుంట ఎల్లయ్య అమ్మమ్మ నర్సవ్వ లకు అప్పగించడం జరిగింది.. కేవలం అర్థ గంట వ్యవధిలోనే తప్పిపోయిన అబ్బాయిని కుటుంబ సభ్యులకు అప్పగించడం తో, వారు చాలా ఆనందించడం జరిగింది..త్వరగా స్పందించిన శిరీషను అభినందించిన పట్టణ సీఐ చంద్రశేఖర్ రెడ్డి అభినందించారు

# ఏప్రిల్ 24న టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో పిపిటి టాలెంట్ టెస్ట్...

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ-ఏప్రిల్ 09:- తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ తలమడుగు మండల అధ్యక్ష ,ప్రధానకార్యదర్శులు శంకర్, గంగాధర్ మాట్లాడుతూ హైదరాబాదులోని ప్రగతి నగర్ లో వందలాదిమంది తల్లిదండ్రులు లేని లేదా గ్రామీణ నిరుపేద కుటుంబాలకు చెందిన పిల్లలకు ఇంగ్లీష్ మీడియం లో ఉచిత విద్యను అందిస్తున్న సంస్థ పీపుల్స్ ప్రోగ్రెసివ్ ట్రస్ట్ . ఈ సంస్థ ఆధ్వర్యంలో ఇప్పటికే ఐదవ తరగతి నుండి డిగ్రీ వరకు వందలాది మంది విద్యార్థులు హాస్టల్ సౌకర్యంతో పాటు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచేత నాణ్యమైన విద్య ఉచితంగా అందిస్తోంది. ఈ సంస్థ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యుటీఅఫ్)సహకారంతోలిఆదిలాబాద్ లో 24 ఏప్రిల్ 2025 రోజున.ఉదయం 9:30 గంటలకు ప్రస్తుత విద్యా సంవత్సరంలో 4, 5, మరియు 6 తరగతులకు చెందిన విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించబడుతుంది. ఈ టెస్ట్ లో ప్రతిభ చూపిన విద్యార్థులకు 5,6,మరియు 7 తరగతులకు ప్రవేశంలిలో ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. పరీక్ష రాసే వారు ప్రస్తుతం చదువుతున్న తరగతికి సంబంధించిన తెలుగు, ఇంగ్లీష్, గణితం మరియు పరిసరాల విజ్ఞానం నుండి లి20 ప్రశ్నల చొప్పున మొత్తం 80 ప్రశ్నలు మల్టిపుల్ ఛాయిస్ మరియు ఏకవాక్య సమాధానాలు రూపంలో మొత్తం 80 మార్కులకు నిర్వహించబడుతుంది.ఈ పరీక్షలో విద్యార్థులు పొందిన మార్కుల ప్రాతిపదికన వెయ్యి మందిని ఎంపిక చేస్తారు. ఎంపిక క్రమంలో మార్కులతో పాటు అనాథ పిల్లలు లేదా తల్లి గాని తండ్రి గాని లేని పిల్లలు మరియు నిరుపేద కుటుంబాల పిల్లలకు ప్రాధాన్యత కల్పించబడుతుంది. ఈ పరీక్ష కేవలం ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మాత్రమే వర్తిస్తుంది. విద్యకు దూరమయ్యే పరిస్థితి రాకుండా అనాథ పిల్లలను ఆదుకోవాలని ఒక మంచి ఉద్దేశంతో నిర్వహిస్తున్న ఈ టాలెంట్ టెస్ట్ ను ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు ఎక్కువ మంది విద్యార్థులతో రాయించడానికి ప్రయత్నించాలని విజ్ఞప్తి చేస్తున్నాం. పరీక్ష కోసం దరఖాస్తులు ఆన్లైన్ గూగుల్ ఫామ్ ద్వారాష్ట్రిజూం://టశీతీఎం.స్త్రశ్రీవ/బష్త్రఇ్ఞణ4ణయి8శీఎఇ్ఞవీఖనూవీ% 7 అప్లై చేసుకోవాల్సి ఉంటుంది. పరీక్ష నిర్వహణ మరియు పరీక్ష కేంద్రం వివరాల కోసం జిల్లాలోని (టీఎస్ యుటీఅఫ్)తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా బాధ్యులను, మండల బాధ్యులను సంప్రదించాలని కోరుతున్నాం.దరఖాస్తులు సమర్పించడానికి చివరి తేదీ ఏప్రిల్ 18 సాయంత్రం 8 గంటల వరకు.ఫలితాలు మరియు ఇతర వివరాల కోసం సంప్రదించండి సెంటర్ ఎక్కడ అనేది ఏప్రిల్ 15వ తేదీ తర్వాత తెలియచేయటం జరుగుతుంది. ఈ యొక్క అవకాశాన్ని అర్హులైన ప్రతి ఒక్క విద్యార్థి వినియోగించుకోవాలని కోరుతున్నాం.

**సంప్రదించగలరు:**

**అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శి**

**కొల్లూరి శంకర్ : 6301330224**

**కే.గంగాధర్ : 9182371792**

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



మంచాల ఏప్రిల్ 09 (తెలంగాణ పత్రిక):-మంచాల మండల పరిధిలోని జాపాల గ్రామానికి చెందిన లట్టుపల్లి చంద్రశేఖర్ రెడ్డికి టీపీసీసీ సభ్యులు,ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి సహకారంతో తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి సిఫార్సుతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బుధవారం జాపాల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సోప్పరి దశరథ ముదిరాజ్ ఆధ్వర్యంలో లబ్ధిదారుడికి 60000/- రూపాయల చెక్కును అందజేయడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మంచాల మండల మాజీ వైస్ ఎంపీపీ ఆవుల మల్లేష్,వర్కింగ్ ప్రెసిడెంట్ లింగమయ్య గౌడ్,ప్రధాన కార్యదర్శి ఓరుగంటి మహేష్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు సయ్యద్ అస్గర్,పరమేష్ యాదవ్,అక్బర్ సిపిఎం పార్టీ నాయకులు పాపిరెడ్డి,సిపిఐ పార్టీ నాయకులు నర్ల శ్రీశైలం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# సాయి సుదర్శన్ విజృంభణ...

ఓపెనర్ సాయి సుదర్శన్ వీరవిహారం చేయడంతో గుజరాత్ టైటాన్స్ భారీ స్కోరు నమోదు చేసింది. రాజస్థాన్ రాయల్స్ తో మ్యాచ్ లో మొదట బ్యాటింగ్ చేసిన గుజరాత్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 217 పరుగులు చేసింది. అహ్మదాబాద్ లోని నరేంద్ర మోదీ స్టేడియంలో జరుగుతున్న ఈ మ్యాచ్ లో టాస్ గెలిచిన రాజస్థాన్ బౌలింగ్ ఎంచుకుంది. దాంతో గుజరాత్ టైటాన్స్ మొదట బ్యాటింగ్ కు దిగింది. ఓపెనర్ గా వచ్చిన కెప్టెన్ శుభ్ మన్ గిల్ (2) త్వరగా అవుటైనప్పటికీ, లెఫ్ట్ హ్యాండ్ బ్యాట్స్ మన్ సాయి సుదర్శన్... జోస్ బట్లర్ తో కలిసి దూకుడుగా ఆడాడు. సాయి సుదర్శన్, బట్లర్ రెండో వికెట్ కు 80 పరుగులు జోడించారు. సాయి సుదర్శన్ 53 బంతుల్లో 8 ఫోర్లు, 3 సిక్సులతో 82 పరుగులు చేశాడు. మైదానం నలుమూలలా షాట్లు కొట్టిన సాయి సుదర్శన్ తన పవర్ హిట్టింగ్ తో అలరించాడు.బట్లర్ 36,

# ఆస్తి కోసం సొంత తమ్ముడిని హత్య చేసిన నిందితునికి జీవిత ఖైదు 5000/- రూపాయల జరిమాన విధింపు

### - నిందితునికి శిక్ష పడేలా కృషి చేసిన అధికారులను అభినందించిన జిల్లా ఎస్పీ శ్రీ యం. రాజేష్ చంద్ర

కామారెడ్డి ఏప్రిల్ 9,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి ) కామారెడ్డి జిల్లా పిట్లం గ్రామంలో ఇంటి స్థలం కోసం గొడవపడి సొంత తమ్ముడిని హత్య చేసిన నిందితుడికి కోర్టు జీవిత ఖైదీతో పాటు 5000 జరిమానా విధించినట్లు కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు కేసు వివరాలు ఇలా ఉన్నాయి 15.05.2021 రోజు సబేర బేగం భర్త మహమ్మద్ కాజా ముస్లిం, వృత్తి కూలి పిట్లం గ్రామంలో వెయ్యి గజాల ప్లాటు కలదు అని ఇట్టి వెయ్యి గజాల ప్లాటు ఆస్తికి సంబంధించిన తన వాటాను పంచి ఇవ్వమని తన రెండవ కుమారుడు అయిన మహమ్మద్ షాదుల్ షాదుల్లా (నిందితుడు) గత నాలుగు సంవత్సరాల నుండి నాతో గొడవ పడుతూ ఉన్నాడు అదే విషయంలో తన చిన్న కొడుకు మహమ్మద్ ముజీబ్(మృతుడు) అతనితో గొడవలు వద్దని ఎప్పుడు నచ్చజెప్పుతు ఉండేవాడు. ఆస్తి విషయంలో చిన్న తమ్ముడు అయినా ముజీబ్ ఎప్పుడు అడ్డు వస్తున్నాడని మనస్సులో పెట్టుకొని ఎట్లైనా అతడిని అడ్డు తొలగించుకోవాలని ఉద్దేశంతో చంపాలని అనుకోని రంజాన్ పండగ కు సబేర బేగం అందరినీ ఇంటికి పిలవగా ఇదే అణువుగా చేసుకొని తేదీ14.05.2021 నా షాదుల్లా ఆస్తి కోసం గొడవ పడి తన వెంట తీసుకువచ్చిన కత్తితో ముజీబ్ ని ఎడమచేత్తో గట్టిగా పట్టుకొని కుడి చేతిలో ఉన్న కత్తితో ముజీబ్ కడుపులో ఒక్కసారిగా పొడవుగా ముజీబ్ అక్కడే కింద పడిపోయినాడు. అది చూసి తల్లి అతని అన్నలు కలసి ముజీబ్ ను పిట్లం ఆసుపత్రికి, మెరుగైన చికిత్స కోసం బాన్సువాడ ఆసుపత్రికి తరలించగా అక్కడ డాక్టర్ చనిపోయినాడు అని చెప్పినాడు ఇట్టి విషయంలో ఫిర్యాది మేరకు పిట్లం పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించడం జరిగినది.పరిశోధనలో భాగంగా మృతుని ఇంటి వారిని, గ్రామస్తులను, విచారించి మహమ్మద్ షాదుల్ షాదుల్లా ను నేరస్తునిగా గుర్తించి అరెస్టు



చేయడం జరిగిందిఇట్టి విషయములో సాక్షులను విచారించి, సరియగు సాక్షాలను సేకరించి నేరస్తుడిపై కోర్టు యందు అభియోగ పత్రం వేయడం జరిగింది. కేసులో సాక్షులను విచారించి, సాక్షాదారాలను పరిశీలించి కేసు రుజువు కావడం జరిగినదని న్యాయ మూర్తి కామారెడ్డి మొదటి అదనపు జిల్లా జడ్జి గౌరవ లాల్ సింగ్ శ్రీనివాస్ నాయక్ జీవిత ఖైదు 5000/- రూపాయల జరిమాన విధిస్తూ మరియు బలమైన తీర్పు ఇవ్వడం జరిగినది. పోలీసు తరపున వాదనలు వినిపించిన పీపీలు దామోదర్ రెడ్డి మరియు సూర్య ప్రసాద్, ఈ కేసును సరియగు పద్ధతిలో విచారణ చేసిన అప్పటి బాన్స్ వాడ సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రశేకర్ , యస్ ఐ రంజిత్ , ప్రస్తుత బాన్స్ వాడ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజేష్, యస్ఐ రాజు. కోర్టు లైజనింగ్ ఆఫీసర్ ఎస్సై మురళి, %జణూ% కిషన్ గార్లులను జిల్లా ఎస్పీ అభినందించారు

# ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పనులలో నిర్లక్ష్యం చేయొద్దన్న బిజెపి నాయకులు

**- కారిడార్ పనుల జాప్యంతో ప్రజలకు రోడ్డుపై భద్రత లేదన్న నాయకులు**

**- త్వరలో పూర్తి చేసి ప్రజలకు రోడ్డు ను అందుబాటులో తెస్తామన్న ప్రభుత్వం ?**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 9 ( తెలంగాణ పత్రిక )ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పనులు జాప్యంపై సంబంధిత అధికారులను హెచ్చరించిన ఈటల రాజేందర్ ( పనులు వేగవంతం చెయ్యని పక్షంలో దీక్షకు దిగుతాను అన్న ఈటల ) ఉప్పల్ డివిజన్లోని ప్రధాన సమస్య ఎలివేటెడ్ కారిడార్ విషయంలో బుధవారం ఉప్పల్ డివిజన్ బిజెపి అధ్యక్షులు మార్నెని ఫణిందర్ ఆధ్వర్యంలో బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు అందరూ కలిసి ఎంపీ ఈటెల రాజేందర్ ను కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది సమస్యపై వెంటనే స్పందించిన ఈటల రాజేందర్ సంబంధిత అధికారులతో మాట్లాడడం జరిగింది కారిడార్ సంబంధించి పనులు ప్రారంభం కానీ పక్షంలో దీక్ష చేపడతానని అధికారులని హెచ్చరించడం జరిగింది వెంటనే కింద ఉన్న రోడ్లు అయినా వెడల్పు చేసి ట్రాఫిక్ సమస్య లేకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు షామీర్పేట్



ధర్మారెడ్డి బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ శిల్పా రెడ్డి బిజెపి సీనియర్ నాయకులు బలవంత చారి తీగ విఠల్ రావు ముదిరాజ్ , శ్రీధర్ గుప్తా షామీర్పేట్ హనుమంత్ రెడ్డి ఆదిలక్ష్మి ఈగల లక్ష్మణ్ శ్రవణ్ కుమార్ గౌడ్ దువ్వాళ రమేష్ ఎల్లగొని శ్రీనివాస్ గౌడ అంజి రెడ్డి అడెపు రమేష్ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ నరసింహారెడ్డి,మద్దెల పద్మ, నామ అనిత,శారద,మైత్రి స్వామి గౌడ్ సతీష్ గౌడ్ భాగ్యరాజ్ రాహుల్ వెంకట్ వినయ్ నిశాంత్ శుభం రాజ్ లక్ష్మణరావు అనిల్ విజయ్ అభినయ్ రవికాంత్ శశిధర్ నవీన్ తదితరులు పాల్గొన్నారు

# నూతన గృహప్రవేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ఏప్రిల్ 9 (తెలంగాణ పత్రిక)రామ్ రెడ్డి నగర్ లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హబ్సి గూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బాలయ్య నూతన గృహ ప్రవేశానికి హాజరై శుభాకాంక్షలు తెలియజేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పసుల ప్రభాకర్ రెడ్డి,%దీ=ూ% పార్టీ నాయకులు సోమి రెడ్డి డాక్టర్ చారీ కాలేరు నవీన్, కైలాష్ పతి గౌడ్, దినేష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# పీర్జాదిగూడ%-%కచవని సింగారం రోడ్డుపై అభివృద్ధి పనులను పరిశీలించిన తుంగతుర్తి రవి

**- కాంట్రాక్టర్లకు సూచనలు, పనులలో జాప్యం, నాణ్యత ను దృష్టిలో పెట్టుకొని పని చేయాలి,**

**- పనులు జరుగుతున్నప్పుడు ప్రజలకు అసౌకర్యంగా ఉండడానికి వీల్లేదు,**

**- పనులను నిర్ణీత కాలంలో పూర్తి చేయండి,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 9 ( తెలంగాణ పత్రిక)పీర్జాదిగూడ నుండి కచవని సింగారం వరకు నిర్మాణంలో ఉన్న ప్రధాన రహదారిపై జరుగుతున్న అభివృద్ధి పనులను పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత కాంట్రాక్టర్లతో సమావేశమై, ప్రజలకు అసౌకర్యం కలగకుండా, పనులను వేగంగా, నాణ్యతతో పూర్తి చేయాలని



సూచనలు చేశారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు సకాలంలో పూర్తవడమే ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే మార్గమని రవి పేర్కొన్నారు. అంతేకాక, పనుల పురోగతిపై నిరంతర పర్యవేక్షణ ఉండాలనీ, పనుల తీరుపై ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులకు తక్షణమే స్పందించాలనీ సూచించారు.

# సీతారామచంద్రస్వామి ఆలయంలో శ్రీరాముని పట్టాభిషేకం



**- ముఖ్యఅతిథి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 9 ( తెలంగాణ పత్రిక )బుధవారం ఉప్పల్ లోని సీతారామచంద్రస్వామి ఆలయంలో శ్రీ రామా చంద్ర మూర్తి పట్టాభిషేక మహొూత్సవం ఉదయము 10:30 గంటలకు ఘనంగా జరిగింది, ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ నియోజకవర్గ%శీ% ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి బీఆర్ఎస్ నాయకులు, స్థానికులు పాల్గొనడం జరిగినది.

# ఔషపూర్ గ్రామంలో వైయస్ రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో చలివేంద్రన్ని ప్రారంభించిన ఏనుగు సుదర్శన్ రెడ్డి






మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 9 ( తెలంగాణ పత్రిక ) సమాజంలో నిస్సహాయులకు అండగా ఏడాది పొడవునా వైఎస్ రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము..గ్రామంలో యువత వృద్ధులు మొదలుకొని నిరుపేదల వరకు వారి అవసరాలను తీరుస్తూ నిరంతరం సహాయ సహకారాలు అందిస్తూ వారి జీవితాల్లో తోడుగా ఉండడం మా అదృష్టంగా భావిస్తాం.ప్రతి సంవత్సరం వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు చేస్తున్న విధంగానే ఈ ఏడాది కూడా చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది.వేసవి కాలంలో మనిషి శరీరంలోని నీరు తొందరగా హరించుకుపోవడం వల్ల వారు అలసటకు గురవడం,శరీరంలోని నీటి సాంద్రత తగ్గడం వల్ల ఇబ్బందులకు గురయ్యే అవకాశం ఉంటుంది, అందుకు పరిష్కారంగా నీటిని ఎక్కువ మోతాదులో తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ కార్యక్రమంలో ఔషాపూర్ మాజీ సర్పంచ్ ఏనుగు కావేరి ముచ్చంద రెడ్డి,నాయకులు లక్ష్మారెడ్డి,వెంకట్ రెడ్డి, రాజశేఖర్, పెద్దోళ్ల సాయిలు, చిలకమర్రి మహేష్,లక్ష్మణ్ యాదవ్,కంచర్ల వెంకట్ రెడ్డి పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# దోమకొండ లో మూడో రోజు కొనసాగిన ఎన్ఎస్ఎస్ వేసవి కాల ప్రత్యేక శిబిరం

కామారెడ్డి ,ఏప్రిల్ 9,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) తెలంగాణ యూనివర్సిటీ దక్షిణ ప్రాంగణం జాతీయ సేవా పథకం యూనిట్ -5 యూనిట్ -6 ఆధ్వర్యంలో చేపట్టిన వేసవికాల ప్రత్యేక శిబిరం మూడవ రోజులో భాగంగ ఎన్ఎస్ఎస్ దోమకొండ పోర్ట్ ట్రస్ట్ వారు ఇచ్చిన చెత్త బుట్టలను దోమకొండ పట్టణంలో ఉన్న వివిధ దుకాణాలకు (షాప్స్) కి దాదాపు 200 చెత్త బుట్టలను పంచారు అంతకుముందు జరిగి నా ఎన్ఎస్ఎస్ వేసవికాల ప్రత్యేక శిబిరం రెండవ రోజు జరిగిన కార్యక్రమంలో ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు ఎంసెట్ మెటీరియల్స్ పంపిణీ చేశారు. అలాగే ఈరోజు జరిగిన చెత్త బుట్టల పంపిణీ కార్యక్రమంలో దోమకొండ పట్టణ ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ , గ్రామ పంచాయతీ సెక్రెటరీ శ్రీ యాదగిరి , మాజీ జెడ్పిటిసి తిరుమల గౌడ్ మాజీ సర్పంచ్ నల్లపు అంజలి శ్రీనివాస్ దోమకొండ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అనంత రెడ్డి , శంకర్ రెడ్డి గోపాల్ రెడ్డి మధుసూదన్ పార్టీ కార్యకర్తల. షమీ బుర్రి రవి , ట్రస్ట్ చైర్మన్ బాబ్జి అలాగ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ అయినా డాక్టర్ బి.అంజయ్య డాక్టర్ హరిత మేడం ట్రస్టు కోఆర్డినేటర్ నేతుల గణేష్ యాదవ్ పాల్గొన్నారు. ఈ శిబిరంలో పర్సనల్ డెవలప్మెంట్ స్కిల్స్ కింద దక్షిణ ప్రాంగణం వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రాజేశ్వరి మేడం విచ్చేసి యువత మరియు ఆరోగ్యం పై అవగాహన కల్పించారు.

## అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ..



(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి ఏప్రిల్ 9: భారతరత్న అంబేద్కర్ నూతన విగ్రహం ఏర్పాటు కోసం మండల కేంద్రం ఇనుగుర్తి పెద్ద బస్టాండ్ లో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో బుధవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు పప్పుల వెంకన్న(108) మాట్లాడుతూ.. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ కాంస్య విగ్రహం త్వరలో ప్రతిష్టాపన చేయనున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో స్థానిక నాయకులు అంబేద్కర్ యువజన సంఘం ప్రతినిధులు తమ్ముడ పల్లి యాదగిరి,దార్ల రామ్మూర్తి, గుజ్జునూరి,బాబురావు పింగిలి శ్రీనివాస్, చిన్నాలకట్టయ్య, బేతమల్ల చంద్రయ్య,పప్పుల వెంకన్న(టీచర్) తదితరులు పాల్గొన్నారు.

## కాయలు రాలిన మామిడి తోటలు పరిశీలన..



(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి ఏప్రిల్ 9: మండల కేంద్రం ఇనుగుర్తి తో పాటు అయ్యగారిపల్లిలో గాలి దుమారం వడగండ్ల వానకు కాయలు రాలిన మామిడి తోటల ను వ్యవసాయ విస్తరణ అధికారి భాస్కర్ బుధవారం క్షేత్రస్థాయిలో సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నష్టపోయిన తోటల సందర్శనలో భాగంగా మామిడి తోటలను సందర్శించినట్లు చెప్పారు.నష్ట పరిహారం కోసం వివరాలు సేకరించి అధికారులకు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మామిడి రైతు పెండెం వెంకన్న పటేల్ ఉన్నారు.

## బైక్ అదుపుతప్పి కారో భార్ మృతి



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ ,9 (తెలంగాణ పత్రిక): బైక్ అదుపుతప్పి కారోబార్ మృతి చెందిన సంఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలో చోటు చేసుకుంది. ఎస్ఐ జి శ్రావణ్ కుమార్ కథనం ప్రకారం మండలంలోని నవాబుపేట గ్రామానికి చెందిన జిల్లెల్ల కుమార్ అనునతను ఈనెల 8న తాను కైలాపూర్ గ్రామపంచాయతీ నందు కారోబార్ గా పనిచేస్తూ..ఉపాధి హామీ పనుల నిమిత్తం..శాంతినగర్ లో జరుగుతున్న పనుల వద్దకు వెళ్లారు. అక్కడ చేస్తున్న కూలీ పనుల వివరాలు తీసుకుని చిట్యాల మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో రిపోర్టు వివరాలు తెలియజేసి, అలాగే చిట్యాలలో ఉన్న పనులను చూసుకుని రాత్రి 10:45 గంటలకు తన మోటార్ సైకిల్ బజాజ్ డిస్కవర్ పై నవాబుపేటకు వెళ్తూ..మార్గమధ్యలో సివిల్ సప్లై గోదాం మూల మలుపు వద్ద ప్రమాదవశాత్తు బైక్ అదుపుతప్పి ఎదురుగా ఉన్న తాటి చెట్టుకు ఢీ కొట్టగా..తలకు బలమైన గాయాలు తగలడంతో..మృతుడు అక్కడికక్కడే చనిపోయాడు. బుధవారం ఉదయం బుర్ర రఘుగౌడ్ తాటి చెట్టు ఎక్కడానికి వెళ్లి మృతుడిని చూసి కుటుంబ సభ్యులకు సమాచారం అందించాడని, తదుపరి చర్యల నిమిత్తం మృతుడి భార్య జిల్లెల్ల కృప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ జి శ్రావణ్ కుమార్ తెలిపారు. మృతుడికి ఇద్దరు కుమారులున్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్నిపరిశీలించిన బిజెపి నాయకులు

కల్లూరు, ఏప్రిల్ 09 (తెలంగాణ పత్రిక)కల్లూరు మండలం పేరువంచ గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం భారతీయ జనతా పార్టీ ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు, కల్లూరు మండలం అధ్యక్షులు గుమ్మా రామకృష్ణ లు పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి కేంద్ర ప్రభుత్వం అందించే గన్ని బ్యాగులు అందరికీ అందుతున్నాయా లేదా, మిల్లర్ల నుంచి రైతులకు ఎదురయ్యే సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మంగళవారం రాత్రి వచ్చిన గాలి దుమారం, అకాల వర్షం వల్ల ధాన్యం తడిచాయ అని రైతులను అడిగి తెలుసుకున్నారు. రైతులు చెప్పిన సమస్యలు విని జిల్లా కలెక్టర్ తో మీ సమస్యలపై మాట్లాడుతానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు ఆనందగి నరసింహారావు, ఎస్సీ మోర్చా నాయకులు కల్లేపల్లి భీమరాజు, కల్లూరు మండల ప్రధాన కార్యదర్శులు మండవ వెంకటరామిరెడ్డి, గుండపునేని అనిల్ కుమార్, నాగేశ్వరరావు, ఇతర బిజెపి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



## సేవాలాల్ బంజారా సంఘం ఆధ్వర్యంలో

# నిరాహార దీక్ష కార్యక్రమం విజయవంతం

కొత్తగూడెం టౌన్ ఏప్రిల్ 09( తెలంగాణ పత్రిక) సేవాలాల్ బంజారా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన చలో హైదరాబాద్ ఇందిరా పార్క్ ధర్నా చౌక్ నందు నిరాహార దీక్ష కార్యక్రమం విజయవంతం అయిందని సేవాలాల్ బంజారా సంఘం జాతీయ అధ్యక్షుడు కొర్ర మోతీలాల్ నాయక్ ఆధ్వర్యంలో సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లావుడియా ప్రసాద్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ లంబాడ ఎమ్మెల్యేలు మంత్రివర్గంలో స్థానం కల్పించాలని కోరుతూ ఈరోజు ఇంద్ర పార్క్ ధర్నా చౌక్ వద్ద నిరాహార దీక్ష చేపట్టడం జరిగింది ఈ దీక్షను ఉద్దేశించి మాట్లాడుతూ ఎమ్మెల్యేలను మంత్రివర్గంలో తీసుకోకపోతే రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీని లంబాడి సామాజిక వర్గం బహిష్కరిస్తుందని రానున్న స్థానిక సంస్థ సైనికల్లో కాంగ్రెస్ పార్టీ ఓటమి కోసం పనిచేస్తామని కాంగ్రెస్ పార్టీ నాయకులను గ్రామాల్లో తిరగనివ్వమని అన్నారు ఈ రిలే నిరాహార దీక్షతో కాంగ్రెస్ పార్టీ పునారాలోచన చేసుకొని లంబాడ సామాజిక వర్గాన్ని మంత్రివర్గంలో తీసుకోవాలి లేని పక్షంలో రానున్న రోజుల్లో సీఎం



రేవంత్ రెడ్డి ఇల్లు ముట్టడి గాంధీభవన్ ముట్టడిస్తామని ప్రకటించారు ఒక్కరోజు ధర్నా నిరాహార దీక్ష కార్యక్రమంలో సేవాలాల్ బంజారా సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు నునావత్ రాంబాబు నాయక్ జిల్లా కార్యదర్శి ధారావత్ నాగరాజు నాయక్ రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ నాయక్ సుజాతనగర్ మండల అధ్యక్షుడు బాలాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# మణుగూరు 100 పడకల ఆసుపత్రిని సందర్శించిన ఐటీడీఏ పీఓ రాహుల్

### ఆసుపత్రిలోని పరిస్థితులను సమీక్షించిన అధికారి

పినపాక, ఏప్రిల్ 9(తెలంగాణ పత్రిక)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరులోని 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని బుధవారం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి (పీఓ) రాహుల్ ఆకస్మికంగా సందర్శించారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలను సమీక్షిస్తూ, రోగుల స్థితిగతులను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్‌ను పిలిపించి ప్రస్తుతం ఆసుపత్రిలో చేరిన రోగుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎన్ని బెడ్లు ఉన్నాయో, వాటిలో ఎంతమంది రోగులు ఉన్నారో, ఏవేవి వ్యాధులతో రోగులు చేరినారో వంటి వివరాలను సమీక్షించారు. అంతేకాకుండా, ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న వైద్యుల పనితీరు గురించి పీఓ రాహుల్ విచారణ జరిపారు. రోగులకు చికిత్సకు సంబంధించి ఎలాంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయా అని తెలుసుకునేందుకు వారితో ప్రత్యక్షంగా మాట్లాడారు. అలాగే ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న భోజన సౌకర్యం, నాణ్యత గురించి పీఓ రాహుల్ ప్రత్యేకంగా దృష్టి సారించారు. రోగుల నుంచి వారి అభిప్రాయాలను అడిగి



తెలుసుకుంటూ, తాము పొందుతున్న సేవలపై సంతృప్తిగా ఉన్నారా? లేక ఏవైనా సమస్యలున్నా యా? అనే ప్రశ్నలు వేశారు. ఈ సందర్శన అనంతరం పీఓ రాహుల్ మాట్లాడుతూ, "ప్రతి ఒక్కరికీ మెరుగైన వైద్యం అందించే లక్ష్యంతోనే ఈ విపులంగా సమీక్షిస్తున్నాం. అవసరమైతే మరింత మెరుగుదల కోసం చర్యలు తీసుకుంటాం" అని తెలిపారు. ఈ సందర్శనలో ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# దళిత, గిరిజన, బహుజన ఉద్యమంలో ముందుంటా

### - మాల మహానాడు ఖమ్మం జిల్లా అధ్యక్షులు దాసరి శ్రీను

### - వీర నారీ మణుల ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో సన్మానం

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా ఏప్రిల్ 9): ఖమ్మం: డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్, మహాత్మా జ్యోతి రావ్ పూలే, సావిత్రి భాయి పూలేల స్ఫూర్తితో దళిత, గిరిజన, బహుజన ఉద్యమంలో ఎప్పుడూ ముందుంటానని మాల మహానాడు ఖమ్మం జిల్లా అధ్యక్షులు దాసరి శ్రీను అన్నారు. ప్రధానంగా ఈ వర్గాల మహిళలపై జరుగుతున్న లైంగిక దాడులు, అణచి వేత, నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా సాగించే పోరాటాల్లో తన వంతు పాత్ర పోషిస్తానని చెప్పారు. నూతనంగా మాల మహానాడు జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన శ్రీనును బుధవారం వీర నారీ మణుల ఆశయ సాధన సమితి, బీసీ మహిళా రిజర్వేషన్ వేదిక ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దాసరి శ్రీను మాట్లాడుతూ కుల, లింగ వివక్షతో నేడు దళిత, గిరిజన,బహుజన మహిళలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, వాటికి వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం వుందన్నారు. మహిళల సమస్యలు, ఇబ్బదులను అధిగమించేందుకు ప్రభుత్వాలు వారికి సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలులో మరింత ప్రాధాన్యమివ్వాలని కోరారు. మహిళలు రాజకీయాల్లో రాణించేందుకు పార్టీలు కూడా ప్రోత్సహించాలని శ్రీను ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో



వీర నారీ మణుల ఆశయ సాధన సమితి, బీసీ మహిళా రిజర్వేషన్ వేదిక జిల్లా అధ్యక్షులు భూక్య ఉపేంద్ర బాయ్, ప్రధాన కార్యదర్శి భూక్య జ్యోతి, కార్యదర్శి స్పందన, సహాయ కార్యదర్శులు విజయ, లక్ష్మి, కార్యాలయ ఇంచార్జి త్రివేణి, అధికార ప్రతినిధి లక్ష్మి, గౌర సలహాదారుడు భవాని తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్.ఎస్.యూ.ఐ 55వ ఆవిర్భావ వేడుకలు

### - భూక్యా సురేష్ నాయక్



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా ఏప్రిల్ 9): ఎన్.ఎస్.యూ.ఐ 55వ ఆవి %దీజీ%ర్భావ దినోత్సవాన్ని ఖమ్మం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఖమ్మంపట్టణంలోని సంజీవ్ రెడ్డి కార్యాలయంలో ముఖ్య అతిథులుగా పాల్గొన ఖమ్మం జిల్లా ప్రెసిడెంట్ పువాళ్ళ దుర్గాప్రసాద్ మరియు ఖమ్మం నగర అధ్యక్షుడు పి సీ సీ సభ్యులు మొహమ్మద్ జావేద్ కలిసి ఖమ్మం సంజీవ్ రెడీ భవనంలో ఎన్ ఎస్ యూ ఐ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా ఎన్ ఎస్ యూ ఐ ప్రెసిడెంట్ వేగినేటి ఉదయ్ మరియు ఖమ్మం నగర అధ్యక్షుడు పేరం యశ్వంత్ వర్ధన్ మాట్లాడుతూ, "ఎన్.ఎస్.యూ.ఐ 55 ఏళ్ల చరిత్రలో విద్యార్థుల హక్కుల కోసం, సామాజిక సేవల కోసం ఎన్నో పోరాటాలు చేసింది. ఆ తత్వాన్ని అనుసరిస్తూ మనం యువతగా సమాజంలో మార్పు తీసుకురావాలి," అన్నారు. అలాగే, విద్యా రంగంలో విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ఎన్.ఎస్.యూ.ఐ ఎల్లప్పుడూ ముందుండిందని, నిరుద్యోగ సమస్య, ఫీజుల భారం, విద్యా నాణ్యత వంటి అంశాలపై పోరాటం కొనసాగుతుందని పేరం యశ్వంత్ వర్ధన్ తెలిపారు. "ఎన్.ఎస్.యూ.ఐ ఒక్క రాజకీయ వేదిక కాదు, ఇది ప్రతి విద్యార్థి కోసం ఉన్న న్యాయ పోరాట వేదిక," అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా బి సి సెల్ అధ్యక్షులు పుచ్చకాయలు వీరభద్రం,జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్,వన్ టౌన్ నాయకులు పజాల్, టౌన్ నాయకులు గణేష్, త్రినేశ్, యశ్వంత్, రఫీ, పండు పతదితరులు పాల్గొన్నారు..

## శ్రీనివాసగిరి శ్రీ వెంకటేశ్వరస్వామి (గుట్ట)

# దేవాలయంలో వైభవంగా 16 రోజుల పండుగ

### ప్రత్యేక పూజల్లో పాల్గొన్న రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్,మాజీ చైర్మన్ కొత్వాల

కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 9 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. పాల్వంచ,శ్రీనివాస కాలనీ శ్రీనివాసగిరి శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో (గుట్ట) శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి వార్షిక కళ్యాణం అనంతరం 16 రోజుల పండుగను, ఘనంగా నిర్వహించారు. బుధవారం దేవాలయం,పూజారులు తోలేటి నగేష్ కుమార్, ఆరుట్ల ఫణికుమారాచార్యులు, ఆధ్వర్యంలో పుష్పాభిషేకం వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ప్రత్యేక పూజల్లో,రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్,మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు, సతీమణి విమలాదేవి దంపతులు పాల్గొన్నారు. పూజారులు పట్టు కండువాతో,కొత్వాల,ను సత్కరించి, ఆశీర్వచనం తెలిపారు. ఈ సందర్భంగా దేవాలయం కమిటీ సభ్యులను,కొత్వాల, అభినందించారు. ఈ కార్యక్రమాల్లో,కమిటీ సభ్యులు కందుకూరి రామకృష్ణ, ఊకే భద్రయ్య, ఆరుట్ల లక్ష్మణ్, బండి అంబేద్కర్, ధర్మపురి రాము, కంఠాల వెంకన్న, పసుమర్తి



వెంకటేశ్వరరావు, మేదరమెట్ల శ్రీను, కాంగ్రెస్ నాయకులు వై,వెంకటేశ్వర్లు, పైడిపల్లి మహేష్, ఉండేటి శాంతివర్ధన్. తదితరులుహాపాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి కార్యాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే జారె



తెలంగాణ పత్రిక దమ్మపేట ఏప్రిల్ 9:హైదరాబాద్ తెలంగాణ సెక్రటేరియట్ ముఖ్యమంత్రి సహాయనిధి విభాగంలో అశ్వారావుపేట నియోజకవర్గం అశ్వారావుపేట దమ్మపేట ములకలపల్లి అన్నపురెడ్డిపల్లి చంద్రుగొండ మండలాల నుంచి సీయంఆర్ఎఫ్ సహాయం కోసం వచ్చిన దరఖాస్తులను సంబందిత అధికారికి అందజేస్తున్న శాసనసభ్యులు

## దశదినకర్మలో పాల్గొన్న. ఎమ్మార్పీఎస్. మరియు. దళిత - ప్రజాసంఘాల నాయకులు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.భద్రాచలం పట్టణంలో పడిశాల ఉపేందర్ ప్రమాదవశాత్తు మరణించగా బుధవారం నాడు ఆయన స్వగృహంలో లంబాడీ కాలనీ నందు ఆయన కుటుంబ సభ్యులుదశదిన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ దళిత ప్రజా సంఘాల నాయకులు పాల్గొని వారి కుటుంబాన్ని సందర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు నిస్సహాయ సందర్భంలో వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా గౌరవ అధ్యక్షులు. కొత్తపెల్లి సోమయ్య మాదిగ. ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు. చెంగల గురునాథం మాదిగ. మరియు మండల కమిటీ దళిత నాయకులు పాల్గొన్నారు..

## కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థిక సహాయం

వైరా,తెలంగాణ పత్రిక ఏప్రిల్ 9:తనతో పాటు ఉద్యోగం చేస్తూ అకాల మరణం చెందిన తన మిత్రుడు కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి తమ మిత్ర బంధాన్ని తెలుపుకున్నారు.ఖమ్మం నగరంలో నివాసముంటు నేలకొండపల్లి పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న బండి కృష్ణ గత పది రోజుల క్రితం ఖమ్మంలో రైలు కింద ప్రమాదవశత్తు మృతి చెందాడు . మృతుని సొంత గ్రామం వైరా మండలం రెబ్బవరం గ్రామానికి చెందిన బండి కృష్ణ దశదిన కర్మ రోజు మృతుని కుటుంబ సభ్యులకు రెండు లక్షల రూపాయల 2009 సివిల్ కానిస్టేబుల్ బ్యాచ్ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆర్థిక సహాయం అందజేసిన వారిలో కమిటీ సభ్యులు. బాల్య, బాలాజీ, విజయ్, రామారావు, నరసింహారావు, శ్రీకాంత్, లౌడ్య రమేష్, సురేష్, జూలూరుపాడు పోలీస్ సిబ్బంది రమేష్, బాగి రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐకమత్యంతో ముందుకు కొనసాగి ఆపదలో ఉన్న మన మిత్రులకు ఆర్థికంగా, అన్ని విధాలుగా సహాయ సహకారాలు, అందిస్తామని వారు తెలిపారు. అలాగే బండి కృష్ణ కుటుంబానికి అందుబాటులో ఉండి ఏ సమస్య వచ్చినా ముందుంటామని వారు తెలిపారు.

## కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షల శిబిరం



కొత్తగూడెం టౌన్ ఏప్రిల్09( తెలంగాణ పత్రిక)జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఆదేశాల మేరకు కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీస్ అధికారి రెహమాన్ సూచనలతో కొత్తగూడెం పట్టణంలోని ఐఎంఏ ఫంక్షన్ హాల్ నందు సబ్ డివిజన్ పరిధిలోని పోలీస్ అధికారులు సిబ్బంది మరియు వారి కుటుంబాలకు ఉచితంగా కంటి పరీక్షల శిబిరాన్ని ఏర్పాటు చేశారు. శరత్ మాక్సివిజన్ కంటి ఆసుపత్రి వారి సహకారంతో పోలీస్ అధికారులు మరియు సిబ్బంది కొరకు ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మనిషికి శరీరంలోని అన్ని అవయవాలలో కళ్ళు చాలా ప్రధానమైనవి అని అన్నారు. ఎలాంటి సమస్యలు తలెత్తకుండా కంటిచూపును ఎప్పటికప్పుడు సరిగా కాపాడుకోగలిగితేనే మన దైనందిన కార్యక్రమాలను సరిగ్గా చేసుకోగలమని తెలిపారు. పోలీసు అధికారులు,సిబ్బంది మరియు కుటుంబ సభ్యులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్కరు కంట పరీక్షలు చేయించుకోవాల్సిందిగా కోరారు. అనంతరం ఈ కార్యక్రమంలో సుమారుగా 300 మందికి పైగా కంటి పరీక్షలు (స్క్రీనింగ్,డిస్టెన్స్ విజిబిలిటీ టెస్ట్) చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో చుంచుపల్లి సిఐ వెంకటేశ్వర్లు, కొత్తగూడెం వన్టౌన్ సిఐ కరుణాకర్, 2టౌన్ సీఐ రమేష్, 3టౌన్ సీఐ శివప్రసాద్,జూలూరుపాడు సీఐ ఇంద్రాసేనారెడ్డి,ఆర్ఐలు సుధాకర్, కృష్ణారావు,నరసింహారావు మరియు తదితరులు పాల్గొన్నారు.



## వేసవికాలంలో జాగ్రత్తలు తప్పనిసరి ప్రభుత్వ వైద్యాధికారిణి దుర్గ భవాని.



పినపాక, ఏప్రిల్ 9(తెలంగాణ పత్రిక) ఏప్రిల్, మే నెలల్లో ఎండలు విపరీతంగా ఉండే అవకాశం ఉన్నందున మండల ప్రజలందరూ వేసవి కాలపు జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి దుర్గాభవాని తెలిపారు. ఈ మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆమె మాట్లాడుతూ ఉదయం - సాయంత్రం వేళల్లో ప్రయాణాలు చేసే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని, కొబ్బరి నీళ్లు, ఓ ఆర్ ఎస్ ద్రావణాలు, మజ్జిగ నీళ్లు పండ్ల రసాలు సేవించాలని, నల్లటి వస్తువులు శరీరంపై ధరించకుండా చూసుకోవాలని, ఎర్రటి ఎండలో వడదెబ్బ తగిలే అవకాశం ఉన్నందున నీటి శాతం ఎక్కువగా ఉన్న పదార్థాలను తీసుకోగలిగితే ఆరోగ్యానికి చాలా శ్రేయస్కరం అని అన్నారు. పిల్లలు, వృద్దులలో వేడిని తట్టుకునే సామర్థ్యం తక్కువగా ఉంటుంది కావున వీరికి ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటే మంచిది అని తెలిపారు. విపరీతంగా చెమటలు పట్టడం, వాంతులతో పాటు ఇతర లక్షణాలు కనిపిస్తే, పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకువస్తే సరైన వైద్యాన్ని అందించి వడదెబ్బ తీవ్రతను తగ్గించి ప్రాణాపాయ స్థితి నుంచి కాపాడుకోవచ్చని ఆరోగ్య కేంద్రంలో అన్ని రకముల మందులు, వైద్య సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

## చిరంగీ శ్రీను సేవలు మరో లేనివి...... వనమా



కొత్తగూడెం టౌన్ ఏప్రిల్ 09( తెలంగాణ పత్రిక) బుధవారం రోజు ఎస్ ఎస్ ఫంక్షన్ హాల్ లో ఉమ్మడి ఖమ్మం జిల్లా పోలీస్ ఆఫీసర్స్ జిల్లా అధ్యక్షుడిగా మరియు ఎస్బి ఎస్సై గ 42 సంవత్సరాలుగా విశిష్ట సేవలందించి పదవీ విరమణ పొందిన సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు శ్రీ వనమా వెంకటేశ్వర రావు పాల్గొని శ్రీనివాస్ దంపతుల ను సత్కరించి అభినందనలు తెలియజేశారు. పోలీస్ విధి నిర్వహణలో విశిష్ట సేవలు అందించి పలువురు మన్ననలను పొంది పదవి విరమణ చేసిన పోలీస్ శాఖలో చిరస్థాయిగా నిలిచిపోతారు. చిరంగి శ్రీనివాస్ దంపతులను తాజ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి మరియు సీనియర్ తాజా మాజీ35వార్డు కౌన్సిలర్ రుక్మాంగదర్ బండారి శాలువాలతో ఘనంగా సత్కరించారు. వీరి శేష జీవితం ఆయురారోగ్యాలతో గడపాలని ఆకాంక్షిస్తున్న అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాల చైర్మన్ దిండిగాల రాజేందర్ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి కాపు సీతాలక్ష్మి మాజీ కౌన్సిలర్ రుక్మాంగదర్ బండారి, గోపాలకృష్ణ, నాగేశ్వరరావు, సుంకు సత్యనారాయణ, కందుకూరి గణేష్, సైడ్ల రాజు, మేకల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి పర్యటన విజయవంతం చేయండి : చీకటి కార్తీక్



కొత్తగూడెం టౌన్ ఏప్రిల్09( తెలంగాణ పత్రిక) కొత్తగూడెం ( ) యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఈ నెల 11 న జిల్లా పర్యటనకు వస్తున్న సందర్భంగా యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొనాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్ పిలుపునిచ్చారు. బుధవారం భద్రాద్రి కొత్తగూడెం విద్యానగర్ లోని రెవిన్యూ మంత్రి పొంగులేటి కార్యాలయంలో జరిగిన ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న చీకటి కార్తీక్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి పర్యటన తాలూకు వివరాలు వెల్లడించారు.

## ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి క్యాంప్ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా ఏప్రిల్ 9): ఖమ్మం ప్రైవేటు, కార్పొరేట్ హాస్పిటళ్లలో అత్యవసర వైద్య చికిత్సలు పొందిన పేదలను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్ ) చెక్కులను ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి నగరంలోని గట్టయ్య సెంటర్ లో గల క్యాంప్ కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. ఎంపీ సిఫారసు మేరకు ఖమ్మం నియోజకవర్గానికి సంబంధించి మొత్తం 50 మందికి రూ. 17.23 లక్షల మేరకు లబ్ధి చేకూరింది. ఈ సందర్భంగా ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ..సీఎంఆర్ఎఫ్ పేదల పాలిట వరం లాంటిదని, అందుకే వేగవంతంగా ప్రభుత్వం చెక్కులు మంజూరు చేస్తోందని అన్నారు. అర్హులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు స్వామి రమేష్, కొప్పుల చంద్రశేఖర్, నాయకులు ముస్తఫా, మిక్కిలినేని నరేందర్, మాజీద్, గౌసుద్దీన్, షరీఫ్ పాల్గొన్నారు.



## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే రైతులకు
# ప్రత్యేక బడ్జెట్ ఏర్పాటు చేయాలి

**- కేంద్ర ప్రభుత్వం స్వామినాథన్ కమిటీ సిఫార్సులను తక్షణమే అమలు చేయాలి - షరతులు లేకుండా రైతుల 2 లక్షల బ్యాంకు రుణాలను మాఫీ చేయాలి- తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ముత్యాల విశ్వనాథం- తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం( ఏఐకేఎస్ ) ఆధ్వర్యంలో జిల్లా కార్యాలయం ఎదుట ధర్నా కలెక్టర్కు వినతి పత్రం అందజేత**



కొత్తగూడెం టౌన్ ఏప్రిల్( తెలంగాణ పత్రిక) కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే రైతులకు ప్రత్యేకంగా బడ్జెట్ ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం( ఏఐకేఎస్ ) రాష్ట్ర ఉపాధ్యక్షులు ముత్యాల విశ్వనాథండిమాండ్ చేశారు. ఏ ఐ కే ఎస్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా బుధవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమితి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రైతులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలకుల రైతు వ్యతిరేక విధానాల వలన వ్యవసాయ రంగం దెబ్బతిని సంక్షోభంలో ఉందని ఆరోపించారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం కార్పొ రేట్ శక్తులు అనుకూలంగా మూడు నల్ల చట్టాలు తీసుకొచ్చి దొడ్డి దారిన అమలు చేయడా నికి ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. వ్యవసాయ రంగం దెబ్బతింటే అన్ని రంగాలు మీద నష్టాలు జరిగే ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వాలు గమనించి స్వామినాథన్ సిఫార్సులు తక్షణమే అమలు చేసి రైతాంగ వ్యవసాయ రంగాన్ని కాపాడాలని కోరారు. వ్యవసాయ రంగం బలంగా ఉంటేనే అన్ని రంగాలు బాగా ఉంటాయని తెలిపారు. పంటలు మద్దతు గ్యారెంటీ చట్టం అమలు చేస్తే తప్ప వ్యవసాయంలో రైతు నిలబడగలుగుతాడని పేర్కొన్నారు. మిర్చి కింటాకు 25 వేల రూపాయల ధర చెల్లించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, పత్తికి కింటాకు 16 వేల రూపాయలు మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. రైతులు తమ సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా శక్తివంతమైన ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఎన్నికల ముందు రుణమాఫీ రైతు భరోసా ఇస్తామని రైతులకు ఇచ్చిన హామీని సంపూర్ణంగా అమలు చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో సాగునీరు ప్రాజెక్ట్ ప్రాధాన్యత కల్పించి పంటలకు సాగునీరు అందించే విధంగా పాలకులు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. గతంలో వ్యవసాయ యంత్రాలకు సబ్సిడీ ఇచ్చి రైతులకు ఇచ్చేవారని గత పదిహేళ్లుగా టిఆర్ఎస్ ప్రభుత్వం సబ్సిడీని ఎత్తివేసిందని నేటి కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే వ్యవసాయ యంత్రాలకు సబ్సిడీ ఇచ్చి రైతులకు యంత్రాలను అందించాలని కోరారు. అనాదిగా పోడు సాగు చేసుకుంటున్న రైతులకు రాష్ట్ర ప్రభుత్వం పట్టాలు ఇవ్వాల్సిందేనని, ఫారెస్ట్ అధికారులు కవ్వింపు చర్యలకు పాల్పడద్దని, రైతులు పోడు సాగుదారులు పట్ల గత ప్రభుత్వం వ్యవహరించిన విధంగానే నేటి కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తే పోరాటాలు చేయక తప్పదని హెచ్చరించారు. జిల్లా అధ్యక్షుడు చంద్ర నరేంద్రే కుమార్ అధ్యక్షతన జరిగిన ధర్నాలో రైతు సంఘం జిల్లా నాయకులు కల్లూరి వెంకటేశ్వర్లు, చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, నారాటి రమేష్, సపవట్ రవి, విజయలక్ష్మి, సుబ్బారెడ్డి, సీతారాం రెడ్డి, కుమారి హనుమంతరావు, వై ఎస్ గిరి, గుగులోత్ రామచందర్, భూక్య దసురు, గుండుపిన్ను వెంకటేశ్వర్లు, ఇమ్మానుయేల్, లక్ష్మీపతి, నునావత్ గోవింద్, బండి నాగేశ్వరరావు, యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కాంట్రాక్టు కార్మికుల పనివేళలో మార్పులు చేసిన యాజమాన్యం

### కృతజ్ఞతలు తెలియజేసిన ఏఐటియుసినాయకులు

సుజాతనగర్ మండల్ ఏప్రిల్ 9( తెలంగాణ పత్రిక): సింగరేణిలో సివిక్, సివిల్ విభాగాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు తీవ్ర ఎండల నేపథ్యంలో పనివేళలో మార్పులు చేయాలని సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్-%ూ×ఖజ% విజ్ఞప్తి మేరకు బుదవారం నుండి మార్పులు చేశారని, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేస్తున్నారని అందుకు ఏఐటీయూసీ తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్టుగా సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ -ఏఐటియుసి కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య,ఉపాధ్యక్షులు కే డబ్ల్యూ కిష్టాఫర్లు తెలిపారు. బుధవారం నాడు కార్పొరేట్ లోని వాటర్ సప్లై బర్మా క్యాంపు, హాస్పటల్ ఏరియా, బంగ్లోస్ పని ప్రదేశాలలో కాంట్రాక్ట్ కార్మికుల జనరల్ బాడీ సమావేశాలను ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొని నాయకులు మాట్లాడుతూ వేసవి ఎండలు మండుతున్న నేపధ్యంలో పనివేళలో మార్పులు చేయడం కాంట్రాక్ట్ కార్మికులకు కొంత ఉపష మనం కలుగుతుందని తెలిపారు. వడదెబ్బకు గురికాకుండా పూర్తిస్థాయిలో రక్షణ చర్యలను చేపట్టాలని కోరారు. సింగరేణి ఫారెస్ట్ విభాగంలో పనిచేస్తున్న నర్సరీ,గార్డెనింగ్ కాంట్రాక్ట్ కార్మికులకు కూడా పనివేళలో మార్పులను తక్షణమే చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు విజయకృష్ణ, వినోద్ ,వెంకటస్వామి, రమణ,బాలాజీ,లక్ష్మి, అప్పారావు,భాస్కర్, విక్రం, గణేష్,రంజిత్, కృష్ణమూర్తి, రాజు,చుక్కయ్య,రాము తదితరులు పాల్గొన్నారు.



## అన్నారుగూడెంలో... నేడు అంకమ్మ జాతర ప్రారంభం...

**- ఐదు రోజులపాటు అంబరాన్ని తాకేలా మహా జన జాతర...- అమ్మవార్ల ఊరేగింపు ప్రత్యేక వాలంటీర్ టీం నిఘా పర్యవేక్షణలో జరుగును ....- సుదూర ప్రాంతాల నుండి వేలాది మంది భక్తులు జాతరకు హాజరు...- దేవాలయ కమిటీ చైర్మన్ దొడ్డ శ్రీనివాసరావు వెల్లడి...**



తల్లాడ ఏప్రిల్ 09 (తెలంగాణ పత్రిక) తల్లాడ మండలం, అన్నారుగూడెం గ్రామంలో అంకమ్మ,మద్దిరావమ్మ, మహాలక్ష్మమ్మల మహా జాతర. నేటి నుండి ప్రారంభమని దేవాలయ కమిటీ చైర్మన్ దొడ్డ శ్రీనివాసరావు ఒక ప్రకటనలో వెల్లడి చేశారు. ఈనెల 10 వ తారీకు నుండి 14 వ తారీకుఖు వరకు గురు,శుక్ర,శని,ఆది,సోమ వారాలలో జరగనుందని ఈ జాతర మహోత్సవాలకు సుదూర ప్రాంతాల నుండి అనగా ఆంధ్రప్రదేశ్,తెలంగాణ రాష్ట్రాల నుండి ముఖ్యంగా హైదరాబాద్, విజయవాడ,కంచికచర్ల, భద్రాచలం,వాజేడు, కుక్కునూరు,కూనవరం ఇల్లందు,మహబూబాద్, వరంగల్,కొత్తగూడెం, సత్తుపల్లి,తిరువూరు, ఖమ్మం,కోదాడ,మధిర, ఎర్రుపాలెం,జూలూరుపాడు, చంద్రుగొండ,కారేపల్లి, కామేపల్లి,ఏన్కూర్ తదితర ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఐదు రోజులు పాటు జరిగే ఈ జాతర మహోత్సవాలు కని,విని ఎరగని రీతిలో జరుగుతాయని. అనేక సాంస్కృతిక కార్యక్రమాలు, అమ్మవార్లకు ప్రత్యేక అభిషేక పూజా కార్యక్రమాలు ఉంటాయని. జాతరలో ఎటువంటి అవాంతరనీయమైన సంఘటనలు జరగకుండా ప్రత్యేక వాలంటీర్స్ బృందాలను ఏర్పాటు చేశామని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. అంతేకాకుండా 12,13,14 ఈ మూడు రోజులు పాటు మహా అన్నదాన కార్యక్రమం ఉంటుందన్నారు. భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక హెల్ప్ డెస్క్, హెల్త్ క్యాంపు తదితర ఏర్పాట్లు చేసామని ప్రతి ఒక్కరు ఈ సదుపాయాలను వినియోగించుకోవాలని భక్తులను ఆయన కోరారు. బుధవారం ముందస్తుగా జాతర ఏర్పాట్లను ఆయన పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం జాతర షెడ్యూల్ ను పత్రికా విలేకరులకు ఆయన తెలియజేశారు. గురువారం ఉదయం ఆలయ ప్రధాన అర్చకులు సుబ్రహ్మణ్యేశ్వర శర్మ మంత్రోచ్ఛారణతో ఆలయ ప్రాంగణం తోరణపాకులతో అలంకరణ చేయబడుతుందని అదేవిధంగా అమ్మవార్లకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఉంటాయన్నారు. గురువారం సాయంత్రం 6.0 గంటల నుండి శుక్రవారం సాయంత్రం 8.0 గంటల వరకు దాదాపు 24 గంటలకు పైగా అమ్మవార్ల మహా ఊరేగింపు కార్యక్రమం నిర్విరామంగ భారీ భక్త జన సందోహంతో పెద్ద ఎత్తున జరుగుతుందని,తదుపరి షెడ్యూల్ యధావిధిగా ఉంటాయని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు,జాతర కమిటీ వాలంటీర్స్,అంకమ్మ తల్లి భక్త బృందం,గ్రామ పెద్దలు,కుల మతాలకతీతంగా అన్ని వర్గాల ప్రజలు, పాల్గొన్నారు..

## దివ్యాంగుల నూతన కమిటీ ఎన్నిక

### అధ్యక్షునిగా తూముల రామకృష్ణ చారి ఉపాధ్యక్షుడిగా అంగోతు శివలాల్ ప్రధాన కార్యదర్శి బానోత్ బిచ్చ

తెలంగాణ పత్రిక ఖమ్మం జిల్లా ప్రతినిధి (ఏప్రిల్ 9) ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం కేంద్రంలో రైతు వేదికలో దివ్యాంగుల నూతన కార్యవర్గ సమావేశానికి తెలంగాణ దివ్యాంగుల సేవా సమితి (టిడిజెఏసి) చైర్మన్ పి.వి.చలమయ్య పాల్గొన్నారు సమావేశంలో మండల నూతన కార్యవర్గ ఎన్నికల బాధ్యులుగా (టిడిజెఏసి)రాష్ట్ర సలహాదారుడు గడిపూడి భాస్కరరావు, నిర్వహించారు రఘునాథపాలెం (టిడిజెఏసి)మండల నూతన అధ్యక్షునిగా తూముల రామకృష్ణ చారి, సలహాదారుడిగా షేక్ యాకుబ్ మియా, ఉపాధ్యక్షుడిగా ఆంగోతు శివలాల్, కార్యదర్శిగా బానోత్ బిచ్చ, సహాయ కార్యదర్శి జి.మంగయ్య, కోశాధికారి యం. ఉపేంద్రయ్య, మెంబర్స్ :పి.నాగరాజు, షేక్. నజియ, బి.లాల్ సింగ్, టి.పవన్ ను ఎన్నిక చేయడం జరిగినది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగుల అందరూ ఆత్మగౌరంతో జీవించాలి అలా జీవించేందుకు సంఘం మీకు ఎంతగానో కృషి చేస్తుంది. త్వరలో గ్రామ కమిటీలు కూడా వేయాలని మీకు ఏ సమస్య వచ్చినా వెన్నంటే ఉంటానని తెలియజేశారు అనంతరం కమిటీ సభ్యులతో ప్రమాణం చేయించడం జరిగింది



## విధినిర్వహణలో అంకితభావంతో పనిచేసే ప్రభుత్వ ఉద్యోగులకు సమాజంలో గుర్తింపు.:మాజీ చైర్మన్ కొత్వాల



కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 9 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. ఉమ్మడి ఖమ్మం జిల్లా పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సూరిశెట్టి శ్రీనివాస్ ఉద్యోగ విరమణ చేసిన సందర్భంగా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. బుధవారం లక్ష్మీదేవిపల్లి మండలంలోని చాతకొండ రోడ్ లో ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన అభినందన మహోత్సవంలో రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావులి పాల్గొని, సూరిశెట్టి ని శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా,కొత్వాల, మాట్లాడుతూ,సూరిశెట్టి గత 42 సంవత్సరాలుగా పోలీస్ శాఖలో పనిచేసి,రాష్ట్ర, జిల్లా స్థాయి సేవా పతకాలు అందుకున్నారన్నారు. వివిధ హోదాలలో,పోలీస్ సంఘం లో 25 సంవత్సరాలు పనిచేసి మన్ననలులి పొందారని,కొత్వాల, అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వై,వెంకటేశ్వర్లు, పైడిపల్లి మహేష్, ఉండేటి శాంతివర్ధన్, కందుకూరి రాము, పులి సత్యనారాయణ, దారా చిరంజీవి, తదితరులుహాపాల్గొన్నారు.

## దమ్మపేటలో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే మెచ్చ



అశ్వారావుపేట(నియోజకవర్గం), దమ్మపేట(మండలం), మందలపల్లి(గ్రామం)లో కోటగిరి కృష్ణ (స్పైనల్ కార్డ్ )సంబంధింత వైద్యం చేయించుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా ఈరోజు వారి నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని పరామర్శించారు. అనంతరం దమ్మపేట పట్టణంలో గాజుబోయిన రాంబాబు కుమారుడు కార్తీక్ వివాహ వేడుకలో పాల్గొని నవ దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు లిఅశ్వారావుపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జీ, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు లి. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు దారా యుగంధర్,మాజీ వైస్ ఎంపిపి దారా మల్లికార్జున రావు,మండల బిఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దొడ్డ రమేష్,కొయ్యల అచ్యుత్ రావు,ఉపాధ్యక్షులు గాజుబోయిన ఏసు,మాజీ సర్పంచ్ ఉయ్యాల చిన్న వెంకటేశ్వర్లు,అబ్దుల్ జిన్నా, వేలుగోటి మహేష్,కొల్లి శేఖర్,బలుసు గోపి,కాశీని శ్రీను,యార్లగడ్డ శ్రీను,మద్దెల పుల్లారావు,మాడిపల్లి పోలారావు,దండాబత్తుల కాంతారావు,గాజుబోయిన శ్రీను(ఆటో శ్రీను),బెక్కం వెంకటేశ్వరరావు, పండురీ వీర బాబు,తదితరులు ఉన్నారు.

## శ్రీ స్వామి వారికీ నిత్యకళ్యాణం



మఠంపల్లి, ఏప్రిల్ 9,(తెలంగాణ పత్రిక)సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండల పరిధిలో గల శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానం మట్టపల్లి మహాక్షేత్రం నందు బుధవారం శ్రీ స్వామి వారికి నిత్య కళ్యాణం దేవాలయ అర్చకులు తూమాటి శ్రీనివాసాచార్యులు , పద్మనాభా చార్యులు, లక్ష్మీనరసింహ మూర్తి వార్లచే శాస్త్రోతముగా నిర్వహించబడినది.

## మహాత్మా జ్యోతిబా పూలే జయంతి ఏర్పాట్లను పరిశీలించిన నాయకులు



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 09ఈనెల 11న భువనగిరి జిల్లా కేంద్రంలో జరిగే మహనీయులు మహాత్మా జ్యోతిబా పూలే 198వ జయంతి వేడుకల పనులను జిల్లా బిసి సంక్షేమ అధికారి యాదయ్య , మహాత్మా జ్యోతిబా పూలే జయంతి వేడుకల కమిటీ, బిసి సంఘాల నాయకులతో కలిసి బుధవారం పరిశీలించారు. భువనగిరి జిల్లా కేంద్రంలోని జగదేవ్ పూర్ చౌరస్తాలో గల మహాత్మా జ్యోతిభా పూలే విగ్రహానికి రంగుల పనులను, స్టేజి ఏర్పాట్లను పరిశీలించారు, ట్రాఫిక్ కు ఇబ్బంది జరగకుండా చూడాలని ఆయన కోరారు. ఎండాకాలం కావడంతో టెంట్ ఏర్పాట్లు, మంచినీటి సరఫరా, కూలర్లు ఏర్పాటు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ వెంకటేష్, మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకల కమిటీ సభ్యులు కొడారి వెంకటేష్, కాత్త బాలరాజు,కొత్త నర్సింహ స్వామి,సిరికొండ శివ కుమార్,చిన్నగారి కృష్ణ,జూకంటి ప్రవీణ్ కుమార్, చొల్లేటి గోవర్ధన్ చారి తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కొత్తగూడెం ఏరియా
# వర్క్ షాప్ నందు ఈద్ మిలాప్ కార్యక్రమం

కొత్తగూడెం టౌన్ ఏప్రిల్ 09( తెలంగాణ పత్రిక)సింగరేణి కొత్తగూడెం ఏరియా వర్క్ షాప్ నందు బుధవారం రోజు ఈద్ మిలాప్ కార్యక్రమం వర్క్ షాప్,హెచ్.ఓ.డి, టీ.శ్రీకాంత్ అధ్యక్షతన వర్క్ షాప్ ఉద్యోగుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డీ.జీ.ఎం పర్సనల్ శ్రీ శివకేశవరావు, ఐ.ఈ.డి, హెచ్ ఓ డి యోహన్, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, జమాతే ఇస్లాం హింద్ రామవరం, రుద్రంపూర్, అధ్యక్షులు అబ్దుల్ బాసిత్, అబ్దుల్ సలాం (విజయవాడ) వర్క్ షాప్ ఇంజనీర్స్ బి.శంకర్, టి అనిల్, ఏ ఉపేందర్ బాబు, ఎం మురళి డి.వై.పీ.ఎం, పర్సనల్, ఐఎన్టియుసి ఫిట్ కార్యదర్శి ఎండి సత్తార్ పాష, బి ఎం ఎస్ కార్యదర్శి ఎస్. రామచంద్ర రావు, పాల్గొన్నారు, వక్తలు మాట్లాడుతూ పవిత్ర దైవ గ్రంథం ఖురాన్ రంజాన్ మాసంలో అవతరించిందని రంజాన్ మాసంలోనే రంజాన్ కు మరో పేరు ఈదుల్ ఫితర్ అని పిలవడం జరుగుతుంది, ఈ నెల మాసంలో ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో నెల రోజులపాటు ఉపవాసాలు ఉంటూ, ఫిత్రా, జకాత్, పేదవారికి దానధర్మాలు చేయడం జరుగుతూ ఉంటుంది, క్రమశిక్షణ దాతృతం, ధార్మిక చింతనలే ఈ రంజాన్ యొక్క ప్రత్యేకత, ఏరియా వర్క్ షాప్ నందు హిందూ, ముస్లిం, క్రిస్టియన్, సోదరుల కలయికతో ఉద్యోగులందరూ కలిసి మత భేదాలు లేకుండా దసరా, రంజాన్, క్రిస్టమస్, పండుగలను భారీ ఎత్తున సంబరాలతో నిర్వహించుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి పేరు పేరునా ఈద్ ముబారక్ (ఈద్ మిలాప్) శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో సూపర్వైజర్స్ వై రవి, బి. వెంకట్ రామ్, భానుచందర్,



రోషన్, పి కృష్ణ, యాకుబుద్దీన్,ఆఫీస్ సూపెరడెంట్ సూర్య ప్రభ, జూనియర్ అసిస్టెంట్ జాన్ కేనేడీ, నాయకులు ఎం అశోక్, సంఘవిర ఐమంత్స్, జయరాజ్, ముస్లిం సోదరులు ఖాజా పాషా, అలీ బేగ్, ఆధార్, బాబర్ పాషా, గౌస్ మమ్మద్, అస్గర్ అలీ, రియాజ్, ముజాహిద్, రహీం, కరీం, హనీఫ్, అల్తాఫ్, సముద్రాల శ్రీనివాస్, బాబుద్దీన్, బి గోపాల్, ప్రభాకర్, సామెల్ సుధాకర్, వెంకటస్వామి, సత్యనారాయణ, కిషన్, మోహన్, ప్రవీణ్, మహేష్, కె.వి రావు, టిఆర్ఎస్ రాజు,కొప్పుల కుమార్, కిరణ్, హరీష్, కరుణాకర్, దుర్గ,రాజయ్య, సుందర్ రాజ్, కట్ట నరసింహారావు, నరేష్, రమేష్, రామకృష్ణ, ఇస్మాయిల్, ప్రవీణ్, సేవాగ్, ఆల్ ట్రేడ్ అప్రెంటిస్, ఉద్యోగులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## రాజీవ్ యువ వికాస పథకాని
# యువత సద్వినియోగం చేసుకోవాలి

### దరఖాస్తు చేసుకునేందుకు ఈనెల 14 చివరి తేదీ- గ్రామాలు, మున్సిపల్ పట్టణ ప్రాంతాలలో టామ్ టామ్ నిర్వహించాలి -జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

తెలంగాణ పత్రిక,నల్లగొండ ఏప్రిల్ 9: రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబిసి ,ఈడబ్ల్యుఎస్ వర్గాలలోని నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కింద ఆర్థిక సహాయం అందించేందుకుగాను ఉద్దేశించి అమలు చేయనున్న రాజీవ్ యువ వికాస పథకానికి ఏప్రిల్ 14 లోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు. యువత ఈ పథకానికి దరఖాస్తు చేసుకునేందుకుగాను, గ్రామాలు, మున్సిపల్ పట్టణ ప్రాంతాలలో టామ్ టామ్ నిర్వహించాలని ఆమె అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ జిల్లా, మండల స్థాయి అధికారులతో వివిధ అంశాలపై నిర్వహించిన టెలికాన్ఫరెన్స్ సందర్భంగా, రాజీవ్ యువ వికాస పథకం పై మాట్లాడుతూ ఈ పథకం కింద వ్యవసాయ అనుబంధ రంగాల పథకాలకు 21 నుండి 60 సంవత్సరాల వయస్సు ఉన్నవారు దరఖాస్తు చేసుకోవచ్చని, వ్యవసాయేతర పథకాలకు దరఖాస్తు చేసుకునేందుకు 21 నుండి 55 సంవత్సరాల వరకు వయస్సున్నవారు అర్హులని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో 1,50,000 వార్షిక ఆదాయం, మున్సిపల్ పట్టణ ప్రాంతాలలో 2 లక్షల వార్షిక ఆదాయం ఉన్న వారు ఈ పథకానికి అర్హులని వెల్లడించారు.ఈ పథకం కింద యూనిట్ పరిమితి 50 వేల నుండి 4 లక్షల వరకు ఉందని,50 వేల యూనిట్ కు దరఖాస్తు చేసుకున్న వారికి 100% సబ్సిడీ వస్తుందని, 50వేల ఒక రూపాయి నుండి లక్ష రూపాయల వరకు 90% సబ్సిడీ ఉంటుందని, 10% బ్యాంకు రుణం ఉంటుందని, లక్ష 1 రూపాయి నుండి 2 లక్షల రూపాయల వరకు 80% సబ్సిడీ, 20% బ్యాంకు రుణం ఉంటుందని, రెండు లక్షల నుండి నాలుగు లక్షల రూపాయల వరకు యూనిట్లకు 70 శాతం సబ్సిడీ ,30% బ్యాంకు రుణం ఉంటుందని తెలిపారు. చిన్ననీటిపారుదల పథకాలకు 100% సబ్సిడీ ఉంటుందని ,అత్యంత దుర్భల సమూహాలకు లక్ష రూపాయలవరకు 90% సబ్సిడీ వస్తుందని ఆమె వెల్లడించారు.అభ్యర్థులు దరఖాస్తు తో పాటు, ఆయా యూనిట్లకు సంబంధించి ఆధార్ కార్డు ,రేషన్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, పట్టాదారు పాస్ బుక్, సదరం ధ్రువీకరణ పత్రం, పాస్పోర్ట్ సైజ్ ఫోటో, దుర్భల సమూహాలైతే అలాంటి ధృవపత్రం జత చేయాల్సి ఉంటుందని తెలిపారు.



ఒక కుటుంబానికి ఐదేళ్ల కాలంలో ఒకే సంక్షేమ పథకానికి మాత్రమే ఈ పథకం వర్తిస్తుందని ,మొదటిసారి ఈ పథకం కింద దరఖాస్తు చేసుకున్న వారికి ,మహిళలు, దివ్యాంగులు, తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వారు, ఎస్సీ, ఎస్టీ ఉపకులాల వారికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు పూర్తి చేసిన దరఖాస్తు ఫారాలను ధృవపత్రాలతో జత చేసి సంబంధిత ఎంపిడిఓ కార్యాలయాలలో మున్సిపల్ పట్టణ ప్రాంతాలలో అయితే మున్సిపల్ కార్యాలయంలోని ప్రజాపాలన సేవా కేంద్రాలలో అందజేయాలని పేర్కొన్నారు. గతంలో ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న వారు అన్ని పత్రాలను జత చేసి దరఖాస్తులను ఎంపీడీవో కార్యాలయం లేదా మున్సిపల్ కార్యాలయాలలోని ప్రజాపాలన సేవా కేంద్రాలలో ఇవ్వాలని తెలిపారు. రాజీవ్ యువ వికాస పథకానికి వచ్చిన దరఖాస్తులు అన్నింటిని పరిశీలించిన మీదట మండల స్థాయి కమిటీ జాబితాను ఎంపిక చేసి జిల్లా స్థాయికి పంపిస్తుందని, జిల్లా స్థాయి కమిటీ జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జాబితాను పరిశీలించిన అనంతరం లబ్ధిదారులను ఎంపిక చేస్తుందని ఆమె తెలిపారు. జిల్లాలోని అర్హత ఉన్న ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మైనార్టీ ఈబిసీ వర్గాల వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## నూతన ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం
# భవన నిర్మాణం వేగవంతం చేయాలి

### అన్ని రకాల వైద్య సేవలు పిహెచ్సి ద్వారానే అందించాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



తెలంగాణ పత్రిక,నల్లగొండ ఏప్రిల్ 9:నిడమనూరు ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం నూతన భవన నిర్మాణాన్ని సాధ్యమైనంత త్వరగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్ ను ఆదేశించారు.బుధవారం ఆమె నల్గొండ జిల్లా, నిడమనూరు ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.పి హెచ్ సి పాతబడిపోయి, పెచ్చులు ఊడిపోతున్నందున నూతన భవన నిర్మాణాన్ని చేపట్టిన విషయం తెలిసిందే. సాధ్యమైనంత త్వరగా ఈ భవన నిర్మాణం పూర్తయితే కొత్త భవనంలోకి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని మార్చవచ్చని, అందువలన ఈ నెలలోనే భవన నిర్మాణాన్ని పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని ఆమె కాంట్రాక్టర్ ను ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నూతన భవన నిర్మాణ పనులను తనిఖీ చేశారు.అంతకుముందు జిల్లా కలెక్టర్ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి ఓపి, ఇన్ పేషెంట్, ఏ ఎన్ సీ రిజిస్టర్ లను, హై రిస్క్ చార్టును తనిఖీ చేసి అన్ని సక్రమంగా ఉండడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.

మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి నిడమనూరు 25 కిలోమీటర్ల దూరంలో ఉన్నందున అన్ని వైద్య సేవలను పి హెచ్ సి ద్వారా అందించేందుకు డాక్టర్లు కృషి చేయాలని ఆమె సూచించారు. ప్రసవాల సంఖ్యను పెంచాలని చెప్పారు.ప్రస్తుతం నిడమనూరు పి హెచ్ సి ద్వారా అందిస్తున్న వైద్య సేవలను ఆమె డాక్టర్ అరవింద్ ద్వారా అడిగి తెలుసుకున్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి నూతన రేషన్ కార్డులకు వచ్చిన దరఖాస్తులు, ధరణి దరఖాస్తుల పై ఆరా తీశారు.నూతన రేషన్ కార్డులకు పెద్ద మొత్తంలో దరఖాస్తులు వచ్చేందుకు అవకాశం ఉన్నందున ఎప్పటి దరఖాస్తులు అప్పుడే పరిశీలించి విచారణ పూర్తి చేయాలని ఆమె తహసిల్దార్ కృష్ణయ్యను ఆదేశించారు.అంతేకాక రబీ ధాన్యం కొనుగోలు కు ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలు, వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు .రైతులకు ఇబ్బంది కలగకుండా అన్ని కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని, కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించడమే కాకుండా, జాప్యం లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేసి ఎప్పటికప్పుడే మిల్లులకు పంపించాలని సూచించారు.

# శ్రీ చైతన్య పాఠశాల గ్రాడ్యుయేషన్ డే సంబరాలు



నేరేడుచర్ల తెలంగాణ పత్రిక ఏప్రిల్ 9నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో శ్రీ చైతన్య పాఠశాలలో ప్రీ పైమరి మరియు ప్రైమరీ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థుల తల్లిదండ్రులకు పాఠశాల ప్రిన్సిపాల్ దేవరశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ యూ.కే.జీ మరియు ఐదవ తరగతి పూర్తి చేస్తున్న విద్యార్థులు పరస్పరం ఈ ఉత్సాహాన్ని ఏర్పాటు చేసుకున్నారని దీని యొక్క ప్రాముఖ్యతను వివరించారు .యూ.కే.జీ పూర్తి చేసుకుని ప్రీ ప్రైమరీ నుండి ప్రైమరీకి ప్రమోట్ అవుతున్న సందర్భంగా మరియు ఐదవ తరగతి నుండి ఆరో తరగతికి అంటే ప్రైమరీ నుండి హై స్కూల్ విద్యను అభ్యసించే అవకాశం పొందిన విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్లను అందజేశారు.ఇందులో భాగంగా విద్యార్థులు ప్రొఫెషనల్ దుస్తులను ధరించడం వలన విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు అమితానందాన్ని పొందారని , ఈరోజు విద్యార్థులకు మరి తల్లిదండ్రులకు మరువలేని తీపి జ్ఞాపకం గా వారి విద్యాదశలో చిరకాలం గుర్తుండి పోతుందని తెలియజేశారు,శ్రీ చైతన్య అకాడమిక్ ప్రోగ్రాంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని మా పాఠశాలలో విద్యాభ్యసించే విద్యార్థులకు సర్వతో ముఖాభివృద్ధి పొందుతారని తెలియజేశారు .ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యా సంస్థల చైర్మన్ శ్రీధర్ ,శ్రీవిద్య ,డీజీఎం సుధాకర్ ,ఆర్ఐ సుజిత, కోఆర్డినేటర్లు నాగేశ్వరరావు, రమేష్, మహేశ్వరి మేడం, ప్రి ప్రైమరీ ఇన్చార్జి శైలజ మేడం ,ప్రైమరీ ఇన్చార్జి శిరీష మరియు హై స్కూల్ డిన్ విజయ్ కృష్ణ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## పెంచిన వంట గ్యాస్ ధరను
# వెంటనే ఉపసంహరించుకోవాలి

మఠంపల్లి, ఏప్రిల్ 9,(తెలంగాణ పత్రిక)కేంద్ర ప్రభుత్వం ఇటీవల పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని సి పి ఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా మఠంపల్లి తహసీల్దార్ కార్యాలయం వద్ద బుధవారం నిరసన తెలిపి ఆర్ ఐ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా పార్టీ జిల్లా కమిటీ సభ్యులు భూక్యా పాండు నాయక్, మండల పార్టీ కార్యదర్శి మాలోతు బాలునాయక్ మాట్లాడుతూ : కేంద్ర ప్రభుత్వం గ్యాస్ బండపై పెంచిన రూ. 50ని వెంటనే ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2016లో పీఎం ఉజ్వల యోజన పథకాన్ని ప్రారంభించిన సందర్భంలో ప్రధానమంత్రి మాట్లాడుతూ కట్టెల పొయ్యిలో వంట చేసే మా తల్లులకి గౌరవంగా జీవించాలన్నదే మా ఉద్దేశం అని చెప్పిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వంట గ్యాస్ ధర రూ 50కి పెంచడం మూలంగా గ్యాస్ ధర876 నుండి905 పెరగడం వలన పేద, మధ్యతరగతి ప్రజలపై తీరని భారం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే అనేక నిత్యవసర వస్తువులు ధరలు పెరిగి పెరిగిన ధరలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలపై ములిగే నక్కపై తాటి పండు పడ్డ చందంగా ధరల మీద ధరల తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలపై గ్యాస్ బండ మోపటం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. అంతర్జాతీయ



వ్యాప్తంగా ఆయిల్ ధరలు తగ్గుముఖం పట్టినప్పటికీ దానికి అనుగుణంగా పెట్రోల్,డీజిల్, గ్యాస్ ధరలను తగ్గించాల్సిన మోడీ ప్రభుత్వం ఆయిల్ కంపెనీల లాభాల కోసం ప్రజలపై భారాలు మోపుతుందని ఆరోపించారు. పెంచిన గ్యాస్ ధరలను తగ్గించేంతవరకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు సయ్యద్ రన్ పొడిచెట్టి రాము. వెంకటేశ్వర్లు, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ ఎస్ యు ఐ ఆవిర్భావ
# దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ...

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 09యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఎన్ ఎస్ యు ఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఎన్ ఎస్ యు ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి సురుపంగ చందు ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించడం జరిగింది.బాబు జగ్జీవన్ చౌరస్తా వద్ద భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారి చేతుల మీదుగా ఎన్ ఎస్ యూ ఐ జెండా ఆవిష్కరించి, విద్యార్థి సంఘం స్థాపనకు కృషి చేసిన ఇందిరా గాంధీ గారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు మాట్లాడుతూ ఎన్ ఎస్ యు ఐ నిరంతరం విద్యార్థుల సమస్యల పట్ల పనిచేస్తూ వారికి అండగా నిలబడుతూ దేశంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘంగా అవతరించిందని అన్నారు.విద్యార్థుల హక్కులను వారికి తెలుపుతూ,విద్యారంగంలో న్యాయం, %శ్రీ%సమాన హక్కుల కోసం పోరాటం చేస్తూ, వివిధ సమస్యలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తు ముందుకు వెళుతున్న ఎన్ ఎస్ యు ఐ కార్యకర్తలకు, నాయకులకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం కార్యకర్తలకు స్వీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి. అవేస్ చిస్తి,మార్కెట్ కమిటీ చైర్మన్ కనకుంట్ల రేఖ బాబురావు,మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, పిసిసి డెలిగేట్ తంగేళ్లపల్లి



రవికుమార్,మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మంగ ప్రవీణ్,అసెంబ్లీ అధ్యక్షులు బద్దం వాసుదేవరెడ్డి,ఎన్ ఎస్ యూ ఐ అసెంబ్లీ అధ్యక్షులు బొల్లెపల్లి వినయ్, జిల్లా కార్యదర్శి ఎండి. మసూద్, ఎండి. అసద్, భువనగిరి మండల అధ్యక్షులు భువనగిరి ఉపేందర్,కొండోజు రోహిత్,ఎండి.అబెద్,పోతరాజు శివ సాయి, నల్లమాస రాకేష్,చిదరకంటి నవీన్,ఊగ్గి ప్రసాద్,మాజీ ఎన్ ఎస్ యూ ఐ సీనియర్ నాయకులు దొనకొండ రాములు,బీసుకుంట్ల సత్యనారాయణ,పిట్టల బాలరాజు,తాడురి నరసింహా,ఎండి.సలావుద్దీన్, గుర్రాల శ్రీనివాస్, పోకల యాదగిరి,బర్రె నరేష్,కొల్లూరి రాజు,విట్టల్ వెంకటేష్, కొండమడుగు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యతతో కూడిన ధాన్యాన్ని కొనుగోలు సెంటర్లకు తీసుకొచ్చేలా రైతులకు అవగాహన కల్పించాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి-పాథమిక సహకార భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే-వేముల వీరేశం

తెలంగాణ పత్రిక,నల్లగొండ ఏప్రిల్ 9: తేమ, తాలు లేకుండా నాణ్యతా ప్రమాణాలతో ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేలా రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.బుధవారం ఆమె నల్గొండ జిల్లా, చిట్యాల మండలం, వెలిమినేడు, పెదకాపర్తి గ్రామాలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రబీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. అంతేకాక వెలిమినేడులో 22 లక్షల రూపాయల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సొంత నిధులతో నిర్మించిన భవనాన్ని స్థానిక శాసనసభ్యులు వేముల వీరేశం తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రబీ ధాన్యం కొనుగోలులో భాగంగా 384 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని,అన్ని కొనుగోలు కేంద్రాలలో తాగునీరు,ఓఆర్ఎస్ పాకెట్లు ,టెంటు, కుర్చీలు వంటి అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేశామని, అధికారులు, సిబ్బంది సమన్వయంతో ధాన్యం కొనుగోలు కేంద్రాలను విజయవంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. నకిరేకల్ నియోజకవర్గంలో మొత్తం 50 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయగా, 45 దొడ్డు ధాన్యం కేంద్రాలు, తీసుకువచ్చి ప్రభుత్వం సాధారణ ధాన్యం రకానికి ప్రకటించిన మద్దతు ధర 2300/-రూపాయలు, గ్రేడ్ "ఏ" రకానికి క్వింటాలుకు 2,320/- రూపాయలతో పాటు, సన్న ధాన్యానికి 500 రూపాయల బోనస్ ను పొంది సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులు తాలు, తేమ లేకుండా ధాన్యాన్ని తీసుకువచ్చి కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. కొనుగోలు కేంద్రాలకు



వచ్చిన ధాన్యాన్ని నిర్వాహకులు ఎప్పటికప్పుడు కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని, రైతులకు రెండు, మూడు రోజుల్లో ధాన్యం అమ్మిన డబ్బులు వారి బ్యాంకు ఖాతాలలో జమ అయ్యే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు.నాణ్యతా ప్రమాణాలతో ధాన్యాన్ని తీసుకువచ్చే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని, నాణ్యత ప్రమాణాలతో కూడిన ధాన్యానికి సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులు ధ్రువపత్రాలు ఇవ్వాలని అన్నారు. రైస్ మిల్లర్లు, రైతులకు తాలు ,తేమ సమస్యలు రాకుండా ఆటోమేటిక్ ప్యాడి క్లీనింగ్ మిషన్లు ఏర్పాటు చేశామని, అంతేకాక మాన్యువల్ ప్యాడీ క్లీనింగ్ మిషన్లను ఏర్పాటు చేశామని వెల్లడించారు. నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, జిల్లా సహకార అధికారి పత్యానాయక్, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు హాజరయ్యారు.

# పెంచిన గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలి

### సిపిఐ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి

నేరేడుచర్ల తెలంగాణ పత్రిక ఏప్రిల్ 9 అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధర భారీగా తగ్గినందున భారతదేశంలో పెట్రోలియం ధరలు తగ్గించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బుధవారం నాడు ఆయన నేరేడుచర్ల లోని సిపిఐ కార్యాలయం ప్రజా భవన్ లో సిపిఐ ముఖ్య నేతలతో కలిసి పార్టీ సమావేశంలో మాట్లాడుతూ, అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు తగ్గుతున్నప్పటికీ దేశీయంగా పెట్రోలు డీజిల్ తదితర పెట్రోలియం ఉత్పత్తుల ధరలను తగ్గించేందుకు కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపట్టకపోగా మరింతగా పెంచడం విచారకరమని ఆయన అన్నారు. గడచిన నాలుగేళ్లలో మొట్టమొదటిసారిగా ముడిచమురు బ్యారెల్ ధర 65 డాలర్లకు పడిపోయిందని అంతర్జాతీయ మార్కెట్లో డిమాండ్కు మించి సరఫరా జరగడం వల్ల రోజు రోజుకు ముడి చమురు ధరలు తగ్గుతున్నాయని గతంలోనూ అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు తగ్గినప్పటికీ భారత్ లో మాత్రం పెట్రోల్ డీజిల్ ధరలు ఏ మాత్రం తగ్గలేదని ఉత్పత్తి రవాణా ఖర్చులు భారీ స్థాయిలో ఉన్న కారణంగా దేశంగా చమురు ధరలు అధికమవుతున్నాయని పెట్రోలియం డీజి ధరలను జిఎస్టి పరిధిలోకి తేవాలని తద్వారా లీటరు 50 రూపాయలకే డీజిల్ పెట్రోల్ ప్రజలకు అందు బాటులో ఉంచవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు పెట్రోలు డీజిల్ ధరలు తగ్గితే ప్రజలకు నిత్యజీవితావసర వస్తువులు మరియుకూరగాయలు పళ్ళు లాంటి వాటితో సహా ధరలు తగ్గి ప్రజలకు ఉపశమనం



లభిస్తుందని కానీ విలాసవంతమైన జీవితాలు అనుభవిస్తున్న మంత్రులకు ఎంపీలకు ప్రజల ఈతి బాధలు పట్టవని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచంలోని అన్ని దేశాల్లో పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గుముఖం పడుతుంటే భారతదేశంలో ఎందుకు తగ్గుముఖం పట్టడం లేదో అందుకు బాధ్యులు ఎవరో... చైతన్యవంతమైన ప్రజలు ఆలోచన చేసి వారికి సమయం వచ్చినప్పుడు తగు బుద్ధి చెప్పాలని ఆయన కోరారు సమావేశానికి రావుల సత్యం అధ్యక్షత వహించగా.... మండల సిపిఐ కార్యదర్శి యల్లబోయిన సింహాద్రి పట్టణ సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను ఉన్నారు.

## పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి:బిఆర్ఎస్ పార్టీ



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక ) ఏప్రిల్ 09నిత్యం ధరలు పెంచుతూ పేదలపై బిజెపి ప్రభుత్వం పెనుబారాలు మోపుతుందని బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు, జె వై జి ఫౌండేషన్ అధినేత జడల యశిల్ గౌడ్ అన్నారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం పేదల వాడుకునే గ్యాస్ నిత్యవసర సరుకుల్ని రోజురోజుకు పెంచుతూ సామాన్యుల జీవితాలను చిన్నాభిన్నం చేస్తుందని అన్నారు.ఎన్నికలు రాగానే ధరలు తగ్గించడం, అయిపోగానే పెంచడం బీజేపీ ప్రభుత్వానికి పరిపాటిగా మారిందని అన్నారు. వెంటనే పెంచిన గ్యాస్, పెట్రోల్ ధరలను తగ్గించాలని లేని పక్షంలో పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు.

## చలివేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



తుర్కపల్లి, ఏప్రిల్ 9 (తెలంగాణ పత్రిక)చలివేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తుర్కపల్లి గ్రామ స్పెషల్ ఆఫీసర్, ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి కోరారు. బుధవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎండాకాలం దృశ్య ప్రయాణికులకు, ప్రజలకు అవసర నిమిత్తం చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి శైలజ, కారోబార్ బోరెడ్డి యాదిరెడ్డి, పలుగుల రమేష్ ,వాటర్ మెన్ ఆంజనేయులు, గ్రామపంచాయతీ కార్మికులు, పాల్గొన్నారు.

## శూన్య పహాడ్ గ్రామంలో (ఐకెపి) ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం




పాలక వీడు తెలంగాణ పత్రిక ఏప్రిల్ 9రైతుల శ్రేయస్సే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం రోజున పాలకీడు మండలంలోని, శూన్య పాడు గ్రామంలో(%×ఖా%) ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మార్వో కమలాకర్ మరియు ఎంపీడీవో ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల పార్టీ ప్రెసిడెంట్ ఎన్ వి సుబ్బారావు మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు 2 లక్షల పంట రుణమాఫీ చేసిందన్నారు. పెట్టుబడి కోసం రైతు భరోసా అందించడంతోపాటు సన్న వడ్లకు 500 బోనస్ ఇస్తుందని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శూన్యపహాడ్ గ్రామ అధ్యక్షులు మరియు మాజీ ఎంపీటీసీ నిమా, మరియు ముఖ్య కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మఠంపల్లి, ఏప్రిల్ 9(తెలంగాణ పత్రిక )సూర్యాపేట జిల్లా మఠంపల్లి ఫీడర్ లో చెట్లు కొట్టిస్తనందువల్ల వల్ల విద్యుత్ సరఫరాలో గురువారం ఉదయం 8గంటల నుండి 11 గంటల వరకు అంతరాయం కలుగుతుందని వినియాగదారులు గమనించాలని మఠంపల్లి ఏ ఇ తెలిపారు.

## ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను కలిసిన యాదగిరిగుట్ట డిపో మేనేజర్



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 09 యాదగిరిగుట్ట ఆర్టీసీ డిపో మేనేజర్ మురళీకృష్ణ బుధవారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.ఈ సందర్భంగా డిపో పరిస్థితులను ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అడిగి తెలుసుకున్నారు.ఆలేరు నియోజకవర్గంలోని అన్ని మారుమూల గ్రామాలకు కూడా ఆర్టీసీ సేవలు అందించాలని తెలిపారు.

## రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థులు

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 09రాజాపేట గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో నాలుగో సంవత్సరం చదువుతున్న విద్యార్థినిల ఆధ్వర్యంలో బుధవారం జీవ ఎరువులైన ట్రైకోడెర్మా వాడకం, వాటి ఉపయోగాలు, వాటి ప్రాముఖ్యతను తెలియజేసారు.ఈ కార్యక్రమంలో విద్యార్థినీలు కె. స్ఫూర్తి, జి. స్రవంతి, టి. నిషిత, నజ్రానా, గ్రామ రైతులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రైతులు సంతోషం వ్యక్తం చేశారు.రైతుల అనుమానాలను విద్యార్థులు నివృత్తి చేశారు.



# ధరణి దరఖాస్తులు పెండింగ్ లో లేకుండా పరిష్కరించాలి : జిల్లా కలెక్టర్



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 09ప్రజలు చేసుకున్న దరఖాస్తులు పెండింగ్ లేకుండా,ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా పరిష్కరించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.బుధవారం రాజాపేట , తుర్కపల్లి,యాదగిరిగుట్ట మండలాల తాహశీల్దార్ కార్యాలయాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...ధరణిలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.ధరణి లో తప్పుడు రిపోర్ట్ పంపిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.మండల సర్వేయర్ వద్ద సర్వే కోసం వచ్చిన అప్లికేషన్ లను వెంటనే పూర్తిచేయాలని ఆదేశించారు.మీసేవ ద్వారా వచ్చిన దరఖాస్తులను పెండింగ్ ఉంచకుండా వెంట వెంటనే పరిష్కరించి ప్రజలకు అందించాలన్నారు.రేషన్ కార్డు ల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులను త్వరితగతిన ఎంక్వయిరీ చేసి దరఖాస్తుదారులకు అందించే విధంగా చూడాలని ఆదేశించారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు త్వరగా పూర్తి చేసి అర్హులైన లబ్ధి దారులకు అందించే విధంగా చర్యలు చేపట్టాలని ఎంపీడీఓ కి ఆదేశాలు జారీ చేశారు.ఇందిరమ్మ ఇండ్లలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. నాణ్యత ప్రమాణాలు లోపిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస పథకం ఈ నెల 14 వ తేదిన గడువు ముగియునందున్న ప్రజలకు అవగాహన కల్పించి లబ్ధిపొందేలా చూడాలన్నారు.కార్యక్రమంలో తహసిల్దార్ దేశ్యా నాయక్,సంబంధిత అధికారులకు పాల్గొన్నారు

# "బెట్టింగ్, ఆన్లైన్ గేమింగ్" లకు అలవాటు పడి యువత ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు

### - బెట్టింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు- ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి



ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 09, (తెలంగాణ పత్రిక):జిల్లాలో ఎవరైన క్రికెట్, మరే ఇతర బెట్టింగ్‌లకు పాల్పడినా.. ప్రోత్సహించినా.. వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తామని మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. బుధవారం ఎస్పీ మీడియాతో మాట్లాడుతూ ఇటీవల కాలంగా రాష్ట్రంలో సులభంగా డబ్బు సంపాదించాలనే ఆలోచనతో యువత అధికంగా క్రికెట్ బెట్టింగ్ యాప్‌ల మోజులో పడి వారి బంగారు భవిష్యత్తును అంధకారం చేసుకోవడమే కాకుండా అప్పుల పాల్కె ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని అన్నారు. ముఖ్యంగా ప్రస్తుత రోజుల్లో ప్రపంచ వ్యాప్తంగా సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి సాధించడంతో ప్రతి ఒక్కరికి ఇంటర్‌నెట్ అందుబాటులోకి రావడంతో పాటు, సోషల్ మీడియా సైతం యువతకు మరింత చేరువ అయిందన్నారు. తద్వారా మోసగాళ్ళ మోసపూరితమైన ప్రకటనలు, సందేశాలకు యువత ఆకర్షితుల్కె సులభంగా డబ్బు సంపాదించాలనే లక్ష్యంగా ఆన్‌ల్కెన్ బెట్టింగ్ యాప్ ద్వారా క్రికెట్ బెట్టింగ్ తో పాటు, ఇతరత్రా బెట్టింగ్‌ల వైపు యువత తొంగిచూడమే కాకుండా ఇంటి సభ్యులకు తెలియకుండా వీటిల్లో పెట్టుబడులు పెట్టి ఆర్థికంగా పూర్తిగా నష్టపోవడంతో పాటు కొన్ని సందర్భాల్లో యువత బలవన్మరణాలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. ఈ బెట్టింగ్ భూతాన్ని కట్టడి చేయాల్సిన బాధ్యత మనందరిపై వుందని స్పష్టం చేశారు. ముఖ్యంగా ప్రస్తుతం దేశంలో ఐపియల్ సీజన్ ప్రారంభం అయిందని, ఇది దృష్టిలో వుంచుకొని తల్లిదండ్రులు సైతం తమ పిల్లలపై నిఘా పెట్టాలని, ముఖ్యంగా వారు క్రికెట్ మ్యాచ్‌లు ప్రసారం అయ్యే సమయాల్లో వారి ప్రవర్తతో పాటు, వారు సెల్‌ఫోన్లలో మాట్లాడే సంభాషణపై తల్లిదండ్రులు దృష్టి పెట్టాలని, పిల్లల ప్రవర్తనను గమనిస్తూ ఉండాలని సూచించారు. జిల్లా పరిధిలో బెట్టింగ్‌లను కట్టడి చేసేందుకు గాను పెద్దఎత్తున చర్యలు చేపట్టడం జరిగిందని, ఇందుకోసం ప్రస్తుతం పోలీసులకు అందుబాటులో వున్న టెక్నాలజీని వినియోగించుకోవడంతో పాటు, టాస్క్‌ఫోర్స్‌తో పాటు ఇతర ప్రత్యేక బృందాలను వినియోగించుకోవడం జరుగుతోందని తెలిపారు. జిల్లాలో ఎవరైన బెట్టింగ్‌లను పాల్పడిన, పోత్సహించిన వారి పట్ల కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని ఎవరైన బెట్టింగ్‌లకు పాల్పడినట్లుగా సమాచారం అందితే తక్షణమే స్థానిక పోలీసులకుగాని లేదా డయల్ 100కు జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712657888 సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని పేర్కొన్నారు.

## పూరి గుడిసెలకు కూడా చేరిన సన్నబియ్యం..లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం..



కొండపాక, ఏప్రిల్ 09,(తెలంగాణ పత్రిక):పూరి గుడిసెలో జీవించే ప్రతి పేదవారికి కూడా సన్నబియ్యం చేరాయని కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షులు కొమ్ము విజయకుమార్ అన్నారు. కొండపాక మండలం అంకిరెడ్డిపల్లి గ్రామంలో తలారి రాములు ఇంట్లో విజయ్ కుమార్ తో పాటు యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అనీల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు ఏర్పుల మల్లేశం, గ్రామ ఉపసర్పంచ్ నర్సింగారావులతో కలిసి సన్న బియ్యం తో భోజనం చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల కడుపు నింపాలనే దృఢ సంకల్పం తో సన్న బియ్యం కార్యక్రమం చేపట్టిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేద ప్రజలందరికీ వరంలా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో దండుగుల లక్ష్మణ్, చెంద్రం, గౌడలక్ష్మి, దండుగుల రాజు, నక్క రమేష్, నర్సింలు, మహిపాల్, తిమ్మారెడ్డిపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు బ్రహ్మం, సీనియర్ నాయకులు నాగరాజు, యువజన కాంగ్రెస్ గజ్వేల్ నియోజక వర్గ ఉపాధ్యక్షులు నందకుమార్, ఎన్ఎస్యుఐ జిల్లాకార్యదర్శి కొమ్ము భాను చందు, యువజన కాంగ్రెస్ మర్కుక్ మండల ఉపాధ్యక్షులు ప్రభు, సీనియర్ నాయకులు మహబూబ్, జప్తి నాచారం ఇందిరమ్మ కమిటీ మెంబర్ కిషన్, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవ బూతు స్థాయిలో పార్టీ జెండా ఆవిష్కరణ





పట్టణ అధ్యక్షులు ఏ రాజశేఖర్ గౌడ్వనపర్తి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 09 తెలంగాణ పత్రిక: భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా రాష్ట్ర పార్టీ ప్రతి బూతు స్థాయిలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరుపుకోవాలని నిర్ణయించడం జరిగింది ఈ మేరకు వనపర్తి మున్సిపాలిటీలో భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ అధ్యక్షుడు ఎ.రాజశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు డి.నారాయణ విచ్చేసి వనపర్తి మునిసిపాలిటి 11, 15, 14 17 32 వ వార్డు వివేకానంద చౌరస్తా కూడలిలో బిజెపి జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ముఖ్య అతిథి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఏప్రిల్ 6 నుండి వరకు వనపర్తి నియోజకవర్గం మొత్తం మీద అనేక వార్డులలో, గ్రామాలలో పార్టీ కార్యకర్తల ఇంటిపై భారతీయ జనతా పార్టీ జెండా ఎగరవెస్తు నియోజకవర్గ స్థాయిలో ఈ కార్యక్రమాలు చెప్పట్టడం జరిగిందన్నారు. 15వ వార్డు మారెమ్మ కుంటలో బిజెపి పట్టణ కార్యవర్గ సభ్యుడు ఉందేకోటి వెంకటేశ్ ఆధ్వర్యంలో జండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. 11వ వార్డులో కాటమొని కృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో జెండావిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబిరెడ్డి వెంకటరెడ్డి రాష్ట్ర మహిళా మోర్చా జాయింట్ ట్రెజరర్ నారాయణదాసు జ్యోతి రమణ ఎస్టీ మోర్చా వనపర్తి పట్టణ ప్రెసిడెంట్ శంకర్ నాయక్ బోడ భాస్కర్ రాణా ప్రతాప్ శివ గౌడ్ లింగేశ్వర్ ఆ వార్డులో పాల్గొనడం జరిగింది. 14వ వార్డు బ్రహ్మంగారి వీధిలో బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి దంతోజు నవీన్ ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు గోకం రామకృష్ణ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ జడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి విచ్చేసి కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. 17వ వార్డులో సీనియర్ నాయకులు యువ మోర్చా పట్టణ అధ్యక్షుడు రాజుభాయ్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ పాల్గొనడం జరిగింది మండ్ల వెంకటేష్ నాయుడు సుగుర్ రాములు శ్రీనివాసులు సూర్యవంశం శీను శ్రీను దేవర్ల రవి గౌడ్ చిరంజీవి, రఘు, వారు వార్డులో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. 32 వ వార్డులో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎ.సీతారాములు ఆధ్వర్యంలో బిజెపి మైనారిటీ మోర్చా మాజీ జిల్లా అధ్యక్షులు ఖాజా జండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబి రెడ్డి వెంకట్ రెడ్డి, పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో గోవిందు సుదర్శన్ కాజా శ్రీను వసంత్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, చిన్నారెడ్డి రాజు, రాములు, లక్ష్మణ్ చారి, పట్టణ ప్రధాన కార్యదర్శిలు నవీన్, నల్లవతుల అరవింద్, యువ మోర్చా పట్టణ అధ్యక్షుడు రాజు నాయుడు, ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షుడు అగపోగు చాణక్య, ఎస్టి మోర్చా పట్టణ అధ్యక్షుడు శంకర్ నాయక్, పట్టణ ఉపాధ్యక్షులు అశ్విని గోవింద్, వసంత్ కుమార్ రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్, వంశీ పట్టణ కార్యవర్గ సభ్యులు ఉందేకోటి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## కూలీలకు ఉపాధి పనులు కల్పించాలి





మునగాల – ప్రతినిధి, ఏప్రిల్ 9, (తెలంగాణ పత్రిక) ఉపాధి పనుల్లో అవకతవకలు జరగొద్దని మునగాల మండల ప్రత్యేక అధికారిని డిప్యూటి డిఈఓ శిరీష అన్నారు. బుధవారం మండల ఎంపిడిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆమె పాల్గొని మట్లాడుతూ అన్ని గ్రామాల్లో ఉపాధి పనులు చేపట్టాలని కూలీల వివరాలు, మస్టర్ అటెండెన్స్, వివరాలు నమోదు చేయాలన్నారు. వేసవి సమీపిస్తున్న వెల నర్సరీలో మొక్కలకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో చేపట్టే ఉపాధి పనులను గుర్తించి చేపట్టాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పారదర్శకంగా చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపిడిఓ రమేష్ దీన్ దయాళ్, ఏపీఓ శైలజ, కల్యాణి, అన్ని గ్రామాల సెక్రటరీ లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 09 యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే కార్యాలయంలో ఆలేరు నియోజకవర్గం లోని ఎనిమిది మండలాలకు చెందిన 470 మంది లబ్ధిదారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు.అంతే కాకుండా వచ్చిన లబ్ధిదారులకు కడుపు నిండ భోజనం చేయించి దూర ప్రాంతాల నుండి వచ్చిన వారికి రవాణా సౌకర్యం కోసం ఖర్చులను కూడా అందజేశారు.ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ..ప్రభుత్వ పథకాలు నేరుగా లబ్ధిదారులకే అద్దుతా యని మధ్యలో ఏ దళారులను నమ్మవద్దని అన్నారు అందుకే నేను దగ్గరుండి ఈ సీఎం రిలీఫ్ ఫండ్స్ చెక్కులను పంపిణీ చేస్తున్నామన్నారు.

## రాజపేట తాసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించిన జిల్లా కలెక్టర్

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 09 రాజపేట లోని తహసిల్దార్ కార్యాలయాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ బుధవారం సాయంత్రం ఆకస్మికంగా సందర్శించారు.

ఈ సందర్భంగా ఆయన కార్యాలయ ఉద్యోగులు సిబ్బంది హాజరు వివరాలను అడిగి తెలుసుకున్నారు.రిజిస్ట్రేషన్ల ప్రక్రియ, మండలంలోని రెవెన్యూ సమస్యల వివరాలను తహసిల్దార్ ఇంద్రకర్ అనిత,నాయబ్ తహసిల్దార్ షేరి వెంకటేశ్వర్లు రెడ్డి, ఆర్ఐ నరసింహులు ద్వారా అడిగి తెలుసుకున్నారు. పలు సూచనలు ఇచ్చారు. కార్యాలయంలో గైర్హాజరుగా ఉన్న వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కోసం జిల్లాలో 515 కేంద్రాలను ఏర్పాట్లు చేసినట్లు, అందులో భాగంగా రాజపేట మండలంలో 17 ధాన్యం కొనుగోలు కేంద్రాలు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు త్వరలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను ప్రారంభించనున్నట్లు కలెక్టర్ వివరించారు.సర్వర్ లో సమస్యలు కారణంగా రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ఆలస్యంగా జరుగుతున్న విషయాన్ని కలెక్టర్ దృష్టికి వచ్చింది.

## కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి

మునగాల – ప్రతినిధి, ఏప్రిల్ 8, (తెలంగాణ పత్రిక) మునగాల మండల కేంద్రంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మునగాల గ్రామ కమిటీ ఆధ్వర్యంలో అండర్పాస్ వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది. గ్యాస్ బండపై పెంచిన 50 రూపాయలను వెంటనే ఉపసంహ రించుకోవాలని సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు దేవరం వెంకటరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు ధరలు తగ్గించేంతవరకు పార్టీ ఆధ్వర్యంలో పోరాటాల నిర్వహిస్తామన్నారు వంట గ్యాస్ ధర 50 రూపాయలు పెంచడం వలన ప్రస్తుతం ఉన్న 876 నుండి 905 రూపాయలకు పెరగడంతో పేద మధ్యతరగతి ప్రజల పై అధిక భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికే అనేక రకాల నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలపై అధికభారాలు పడతాయన్నారు అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గినప్పటికీ దానికి అనుగుణంగా పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు తగ్గించాల్సిన మోడీ ప్రభుత్వం ఆయిల్ కంపెనీల లాభాల కోసం ప్రజలపై భారాలు మోపుతుందని విమర్శించారు ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శిలు వెంకన్న గడ్డం వినోద్ బోళ్ళ మంగారెడ్డి ఉప్పల పిచ్చమ్మ లవంగి గోపాలం తదితరులు పాల్గొన్నారు

## వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం

కుకునూరుపల్లి, ఏప్రిల్ 09,(తెలంగాణ పత్రిక):కుకునూరుపల్లి మండలం మెదినీపూర్ గ్రామంలో బుధవారం వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఉమ్మడి మెదక్ జిల్లా డీసీసీబీ అధ్యక్షులు చిట్టి దేవేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ సుజాత, కొండపాక ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, ఎఈఒ గోవిందరాజు, కుకునూరుపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు విరుపాక శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మంచాల కనకరాములు, రమేష్ రెడ్డి, సీసీ లింగం తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎలక్షన్లో బిజెపి

# పెబ్బేర్ ను కైవసం చేసుకుంటుంది

### - బిజెపి రాష్ట్ర నాయకులు మెంటపల్లి పురుషోత్తమ రెడ్డి - రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ హేమారెడ్డి



పెబ్బేరు వనపర్తి జిల్లా( తెలంగాణ పత్రిక)09 ఏప్రిల్పెబ్బేరు పట్టణ కేంద్రంలో, టౌన్ బిజెపి పార్టీ పూర్తి కమిటీ ఏర్పాటుకు ప్రత్యేక పరిశీలకునిగా బుధవారం రోజు వచ్చిన రాష్ట్ర నాయకులు మెంటెపల్లి పురుషోత్తం రెడ్డి రావడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో పెబ్బేరు మున్సిపాలిటీ నీ బిజెపి కైవసం చేసుకోబోతుందని, దీనికి సూచన మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో పెబ్బేరు ప్రజలు బిజెపి పార్టీకి భారీ మెజార్టీ ఇవ్వడమే ఒక సుభసూచకమనీ చెప్పారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎలక్షన్లలో అసంబద్ధ వాగ్దానాలు చెప్పి వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమై ప్రజల్లో ఆ పార్టీ పట్ల పూర్తి వ్యతిరేకత వ్యక్తం అవుతుంది. మరో ప్రక్క నరేంద్ర మోడీ నాయకత్వం పై ప్రజల్లో ప్రగాఢ విశ్వాసం నెలకొన్నది . దేశంలో అవినీతిరహిత, సుపరిపాలన అందిస్తున్న కేంద్ర ప్రభుత్వంపై ప్రజల్లో సానుకూల దృక్పథం ఏర్పడ్డది . కారణం కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు ప్రత్యక్షంగా స్వయంగా అవినీతి రహితంగా చేరడం వల్ల ప్రజల్లో చాలా సంతృప్తితో ఉన్నారు. రేపు జరిగే ఎన్నికల్లో ఇక్కడి అధికార పార్టీ , ప్రతిపక్షాలు ఎన్ని అబద్ధపు గ్లోబల్ ప్రచారాలు చేసిన ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని చెప్పడానికి మొన్న జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లె ఒక ఉదాహరణగా చెప్పవచ్చు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిలింగ్ నెంబర్ వేమారెడ్డి , టౌన్ పార్టీ నూతన అధ్యక్షుడు కె క్రాంతి నాయుడు , మాజీ అధ్యక్షుడు ఆంజనేయులు నాయుడు , డిస్టిక్ కౌన్సిలింగ్ నెంబర్ రంగస్వామి గౌడ్ సీనియర్ నాయకులు రామకృష్ణ , సర్వేశ్వరరావు గౌడ్, అన్నె శ్రీకాంత్ , నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# పన్నుల సేకరణలో వనపర్తి పురపాలిక సిబ్బంది పనితీరు బెష్

### ఎన్ వెంకటేశ్వర్లు మున్సిపల్ కమిషనర్ వనపర్తి



వనపర్తి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 09 తెలంగాణ పత్రిక: గతేడాదితో పోలిస్తే భారీగా పన్నుల వసూళ్లు ఫలితంగా పెరిగిన మున్సిపాలిటీ ఆదాయం 2023–24 ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 2024–25 లో రూపాయలు కోటికి పైగా అదనంగా వసూలు చేసిన సిబ్బంది. 2023–24 లో రూ. 4.43 కోట్లు ఆస్తి పన్ను వసూలు కాగా, 2024–25 లో రూ. 5.55 కోట్లు వసూళ్లు కాబడినవి, మున్సిపాలిటీ ఆదాయం పెంచడంలో శ్రమించిన సిబ్బంది జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అభినందన. వనపర్తి మున్సిపాలిటీ పరిధిలో పన్నుల వసూలులో సిబ్బంది 2024–25 ఆర్థిక సంవత్సరంలో మెరుగైన పనితీరు కనబరిచారు. 2023–24 ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 2024–25 లో ఆస్తి పన్నులు రూపాయలు కోటికి పైగా అదనంగా వసూలు చేసి మున్సిపాలిటీ ఆదాయం పెంచారు. అదేవిధంగా నిర్దేశించిన లక్ష్యంలో 50.78% లక్ష్యాని సాధించగలిగారు. నల్ల పన్నుల విషయానికి వస్తే 2023–24 లో రూ. 35.63 లక్షలు వసూలు కాగా, 2024–25 లో రూ. 1.27 కోట్లు వసూళ్లు చేసి, మొండి బకాయిలను రాబట్టారు. మొత్తంగా చూస్తే సెల్ఫ్ అసెస్మెంట్లు, ఆస్తి పన్ను, నీటి పన్ను, ట్రేడ్ లైసెన్స్, తై బజార్ వేలం, దుకాణాల అద్దెలు, భవన అనుమతులు, మొత్తం కలిపి రూ. 11.29 కోట్ల వసూలు చేసి మున్సిపాలిటీకి ఆదాయాన్ని సమకూర్చారు. ఈ ఏడాది పన్నుల వసూళ్లు చేయడంలో వార్డ్ ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, మిగతా మున్సిపల్ సిబ్బంది బాగా శ్రమించారు. 19 బృందాలను ఏర్పాటు చేసి పన్నుల బకాయి దారులు అందరికీ నోటీసులు అందజేయడం, మైక్ ఆటోల ద్వారా అనౌన్స్మెంట్ చేయించడం, వినియోగదారుల ఫోన్లకు బల్క్ మెసేజ్లు పంపించడం వంటివి చేయడం జరిగింది. ఇవే కాకుండా పట్టణం యందు ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం, శానిటేషన్ వాహనాల ద్వారా పన్ను చెల్లింపుల గురించి ప్రజల్లో అవగాహన కల్పించడం జరిగింది. పన్నుల వసూళ్లలో వార్డ్ ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు ఉదయం నుంచి రాత్రి దాకా బాగా శ్రమించడం జరిగింది. వారికి అభినందనలు.

## వరి ధాన్యం కొనుగోలు


# కేంద్రాలను సందర్శించిన అదనపు కలెక్టర్



వనపర్తి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 09 తెలంగాణ పత్రిక: వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యంలో తేమశాతం నిర్దేశించిన స్థాయిలో వచ్చిన వెంటనే తూకం వేసి లోడ్ చేయాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు ఆదేశించారు. బుధవారం కొత్తకోట మండల కేంద్రంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ సందర్శించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యంలో తేమశాతం నిర్దేశించిన స్థాయిలో వచ్చిన వెంటనే తూకం వేసి లోడ్ చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బందులు కలగకుండా టెంట్ వేసి, ఫ్లెక్సీ కట్టడంతో పాటు అన్ని రకాల ఏర్పాట్లు చేయాలన్నారు. ధాన్యం క్లీనింగ్ విషయంలో రైతులకు అవగాహనా కల్పించాలని ఇంచార్జి లకు, వ్యవసాయ అధికారులకు సూచించారు. ఒక కేంద్రంలో ఒకే రకమైన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, దొడ్డు, సన్నాలు ఒకే దగ్గర కొనుగోలు చేయడానికి అనుమతించేది లేదని చెప్పారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో ధాన్యంలో తాలు లేకుండా చేసేందుకు ఫ్యాన్లు, సహా సరిపడు గన్ని బ్యాగులు, టార్పాలిన్ కవర్లు కచ్చితంగా ఉండాలని, లేని పక్షంలో మార్కెటింగ్ అధికారిని సంప్రదించాలని సూచించారు. ధాన్యం కొనుగోలు చేసేటప్పుడు తేమ శాతాన్ని చెక్ చేయడంతో పాటు, తాలు లేకుండా చూసుకోవాలని సూచించారు. ఎఫ్.ఏ.క్యూ నిబంధనల ప్రకారం ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సూచించారు. ధాన్యాన్ని కొనుగోలు చేసిన తర్వాత, వెనువెంటనే లోడింగ్ జరిగి అన్లోడ్ చేసుకుంటేనే రైతులకు నగదు పడుతుందని, కాబట్టి డేటా నమోదు వేగంగా జరగాలన్నారు. అనంతరం వెల్టూర్లో ఉన్న ఏఎంసి ధాన్యం గోడౌన్ సందర్శించి పరిశీలించారు. ధాన్యం స్టోర్ చేయడానికి కావాల్సిన పరిస్థితులపై ఆరా తీశారు. సివిల్ సప్లై డిఎం జగన్, కొత్తకోట తహసిల్దార్ వెంకటేశ్వర్లు, పీపిసి ల ఇంచార్జీలు, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు

## ప్రత్యేక ఇమినేషన్, ట్రైనింగ్

## కార్యక్రమాన్ని సందర్శించిన వనపర్తి జిల్లా వైద్యాధికారి



వనపర్తి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 09 తెలంగాణ పత్రిక: ప్రత్యేక ఇమినేషన్ కార్యక్రమం ట్రైనింగ్ ను వనపర్తి జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, ఆరోగ్య పర్యవేక్షకులు, డాటా ఎంట్రీ ఆపరేటర్లకు వనపర్తి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి అల్లే డాక్టర్ శ్రీనివాసులు, వనపర్తి జిల్లా ఇమ్యూనియేషన్ అధికారిని డాక్టర్ పరిమిల ఈ ప్రత్యేక వ్యాక్సిన్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం మొదటి దశ ఏప్రిల్ 21 నుంచి 28 వరకు, రెండవ దశ మే 21 నుంచి 28 వరకు, మూడవ దశలో జూన్ 23 నుంచి 30 వరకు నిర్వహిస్తారని వారు తెలిపారు. తప్పిపోయిన క్రమం తప్పకుండా వ్యాక్సిన్లు పొందని పిల్లలను ఇంటింటిని సందర్శించి వారి వివరాలను సేకరించి, వ్యాక్సిన్లు పొందని గర్భవతులకు, పిల్లలకు వ్యాక్సిన్ అందించుటకు కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమం రూపకల్పన చేయాలని వనపర్తి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి అల్లే డాక్టర్ శ్రీనివాసులు ఆదేశించారు.

# ఈవియం గోదాము పరిరక్షణ జాగ్రత్తగా నిర్వహించాలి

### వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



వనపర్తి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 09 తెలంగాణ పత్రిక: వనపర్తి జిల్లాలోని ఈవియం గోదాము పరిరక్షణ జాగ్రత్తగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. ఈ.వి.యం గోదాము నెలవారీ తనిఖీలో భాగంగా బుధవారం అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు తో కలిసి పరిశీలించారు. నిరంతర నిఘా కొరకు ఎంతమంది పోలీసుకు విధులు నిర్వహిస్తున్నారనే వివరాలు అడిగి రిజిస్టరు ను పరిశీలించారు. గోదాముకు నిరంతరం పోలీస్ భద్రత, సీసీ కెమెరాలతో పర్యవేక్షణ కల్పించడం జరుగుతుందని పోలీస్ సిబ్బంది తెలియజేశారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు, ఆర్డీఓ సుబ్రమణ్యం, తహసిల్దార్ రమేష్ రెడ్డి, పాండు నాయక్, ఇతర సిబ్బంది కలెక్టర్ వెంట ఉన్నారు.

# నిధుల లేమితో తప్పని అవస్థలు

# రోడ్ల మరమ్మతుకు వానాకాలం ముప్పు



కరీంనగర్: గతేడాది ఉమ్మడి జిల్లాలో భారీ వరదల కారణంగా రోడ్లు, కల్వర్టులు పెద్ద మొత్తంలో ధ్వంసమయ్యాయి. పంచాయతీరాజ్ (పీఆర్) విభాగం పరిధి రోడ్లు కోతలకు గురయ్యాయి. రహదారులు భవనాల (ఆర్అండ్బీ) శాఖ పరిధిలోని మార్గాలకు నష్టం వాటిల్లింది. అప్పట్లోనే అధికారులు నష్టాన్ని అంచనా వేసి అత్యవసరంగా మరమ్మతులు చేయాల్సిన వాటికి నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పీఆర్ విభాగం పరిధిలో 173.70 కి.మీ.ల రోడ్లు దెబ్బతిన్నాయని.. ఇందుకోసం రూ.188 కోట్లు అత్యవసరంగా మంజూరు చేయాలని నివేదికను అందించారు. కొన్ని పనులకు మాత్రమే నిధులు విడుదలవగా.. మిగతా పనులకు మోక్షం లభించలేదు. అక్కడక్కడా ఎమ్మెల్యేల చొరవతో తాత్కాలిక పనులు చేపట్టడంతో 20శాతం మేర నష్ట నివారణ చర్యలు పూర్తయ్యాయి. మిగతా చోట్ల ఎక్కడి పరిస్థితి అక్కడే అన్నట్లు ఉంది. ఆర్అండ్బీశాఖ పరిధిలో దాదాపుగా 80కి.మీ.లకుపైగా రోడ్లు పాడవగా..ఇందుకు రూ.100కోట్లు అవసరమని తేల్చినా.. ఇంకా మరమ్మతులు లేవు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఆర్అండ్బీ శాఖపరిధిలో తక్షణం మరమ్మతులు చేయాల్సిన రోడ్ల వివరాలు సేకరించింది. ఇలా కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, సిరిసిల్ల జిల్లాల్లో ఇప్పటికిప్పుడు 500 కి.మీ.ల రోడ్లను బాగు చేయాలని ఇందుకోసం రూ.199 కోట్లు అవసరమని లెక్క తేల్చింది. కరీంనగర్ సర్కిల్లో 200 కి.మీ.ల మార్గానికి రూ.99 కోట్లు, జగిత్యాల సర్కిల్కు 300 కి.మీ.ల దారి బాగుకు రూ.109 కోట్లు అవసరమని అంచనాలు సిద్ధం చేశారు. త్వరలో వీటికి నిధులు విడుదల చేసేందుకు జీవోని సిద్ధం చేస్తున్నారు. పీఆర్ విభాగంలోనూ ఉమ్మడి జిల్లాలో దాదాపుగా 600 కి.మీ.ల మేర మరమ్మతులు చేయాల్సి ఉంది. వీటి కోసం దాదాపుగా రూ.200 కోట్లకుపైగా నిధులవసరమని సంబంధిత విభాగం అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం మరమ్మతులు చేపట్టినా వానలు వస్తే తారు చెదిరిపోయే పరిస్థితి ఎదురవుతుందని పేర్కొంటున్నారు. పరిశీలనలు, అంచనాలు, ప్రతిపాదనలతోనే ఆలస్యం జరుగుతుంటే.. ఇక పనులను చేపట్టే టెండర్ల విషయంలోనూ విపరీతమైన జాప్యం జరుగుతోంది. కొన్ని చోట్ల గుత్తేదారులు బిల్లులు సక్రమంగా రావడం లేదనే కారణంతో పనులను చేపట్టడానికే జంకుతున్నారు. లేదా ఒక్క గుత్తేదారే అయిదారు చోట్ల పనులను చేపడుతుండటం వల్లా జాప్యం జరుగుతోంది. ఉమ్మడి జిల్లాలో 2022–23 ఆర్థిక సంవత్సరం చివరినాటికే దాదాపుగా రోడ్లకు సంబంధించి 210 టెండర్లను పిలిస్తే అందులో 168 పనులకే గుత్తేదారులు ఆసక్తి చూపించారు. అప్పటికే దెబ్బతిన్న 506 కి.మీ.ల మార్గానికి రూ.192 కోట్లతో పనులు చేపట్టాలని భావించారు. ఇందులో బీటీఆర్ (బ్లాక్ టాప్ రోడ్డు), ఎఫ్డీఆర్ (ఫ్లడ్ డ్యామేజీ రోడ్డు)లున్నాయి. ప్రతి ఆర్థిక సంవత్సరం నిర్ణీత వ్యవధిలో నిధులు రావడం లేదు.. ఒకవేళ వచ్చినా సకాలంలో టెండర్లు జరగడం లేదు. ఒకవేళ గుత్తేదారు ముందుకొచ్చినా పనులు పక్కాగా పూర్తవడం లేదు. పనులు పూర్తయినా బిల్లులు చేతికందడం లేదు. ఇలా భిన్నమైన కారణాలతో రోడ్ల మరమ్మతులు పక్కాగా జరగడం లేదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# గనుల వేలం రద్దు చేయాల్సిందే..



కొత్తగూడెం : రాష్ట్రానికే తలమానికమైన సింగరేణి బొగ్గు గనులను వేలం వేసే ప్రక్రియను కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని తెలంగాణ సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు. సింగరేణి సంస్థకు పూర్వవైభవం తేవడం కోసం రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.కొత్తగూడెంలోని పీవీకే 5 షాఫ్ట్ గని వద్ద తెలంగాణ సింగరేణి కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ నాయకులు గేట్ మీటింగ్ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి చెందినబొగ్గు శాఖ మంత్రి కిషన్రెడ్డికి బాధ్యతలు అప్పగించడం చూస్తుంటే.. బొగ్గు గనుల ప్రైవేటీకరణకు కేంద్ర ప్రభుత్వం ఎంత దూకుడుగా వ్యవహరిస్తుందో అర్థమవుతుందన్నారు. ఇప్పటికైనా రాష్ట్రాన్ని పాలిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.. కేంద్ర ప్రభుత్వ విధానాలను అడ్డుకోవడంలో ముఖ్య భూమిక పోషించాలన్నారు. బీజేపీ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను విరమించుకునే విధంగా ఒత్తిడి పెంచాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి,వేతన కమిటీ సభ్యులు రియాజ్ అహ్మద్, కామెర గట్టయ్య, ఎల్.విశ్వనాథం, ఇఫ్టూ నాయకుడు గౌని నాగేశ్వరరావు, టీజేఎస్ రాష్ట్ర కార్యదర్శి మల్లెల రామనాథం, చార్వాక, మిట్టపల్లి కుమార్,నీరటి రాజన్న, రమేశ్, అనిల్రెడ్డి, ఆంజనేయులు, పార్వతి, రాజిరెడ్డి,మల్లికార్జున్రావు, అలీమొద్దీన్, బోనాల శ్రీనివాస్, రాజ్కుమార్, ఎం.అశోక్, యూసుఫ్,బాబా,మంచాల సమ్మయ్య పాల్గొన్నారు.

# వ్యాధుల కాలం.. జర పైలం



భద్రాద్రి కొత్తగూడెం : ప్రతి ఏటా వానకాలం సీజన్ వచ్చిందంటే చాలు మన్యంపై వ్యాధుల పంజా విసురుతూనే ఉంది. వైద్య శాఖ ఎంత అప్రమత్తంగా ఉన్నా ఏజెన్సీ జనం రోగాలబారిన పడక తప్పడం లేదు.ఆరోగ్య శాఖ ముందస్తు చర్యలు తీసుకోకపోతే ప్రజలు ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఉంటుంది. జనం కూడా పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రతపై జాగ్రత్తలు తీసుకోవాలని ఆరోగ్య శాఖ అధికారులు సూచిస్తున్నారు. గత ఏడాదితో పోల్చితే జ్వరాలు తగ్గుముఖం పట్టినప్పటికీ గ్రామాలు, పట్టణాల్లో మురుగునీరు నిల్వ ఉంటూనే ఉంటుంది. మురికి కాలువల్లో నీరు నిల్వ ఉండి దోమలు స్వైరవిహారం చేయడంతో వైరల్ జ్వరాలు వెంటాడుతున్నాయి. దీంతో పేదలు ప్రైవేటు ఆసుపత్రులపాలై జేబులకు చిల్లు పెట్టుకోవాల్సిన పరిస్థితి దాపురిస్తున్నది. వైద్యారోగ్య శాఖ ఎన్ని ప్రయత్నాలు చేసినా జ్వరాలను నిలుపుదల చేయడంలో ఒకడుగు వెనక ఉన్నట్లే తెలుస్తుంది. ప్రస్తుతం వానలు పడుతున్నాయి.. ఆరోగ్య శాఖ ముందస్తు చర్యలు తీసుకోకపోతే ప్రజలు ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఉంటుంది. జనం కూడా పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రతపై జాగ్రత్తలు తీసుకోవాలని ఆరోగ్య శాఖ అధికారులు సూచిస్తున్నారు. మరి ఈ ఏడాది వైద్యారోగ్య శాఖ వ్యాధులు ప్రబలకుండా ఎలాంటి చర్యలు తీసుకుంటుందో వేచిచూడాలి. పంచాయతీలు, మున్సిపాలిటీల్లో డ్రైనేజీలు మురుగుకూపాలుగా దర్శనమిస్తున్నాయి. పాల్వంచ, కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోనికాలువల్లో మురుగు పేరుకుపోయింది. పాఠశాలల్లో తాగునీరు ట్యాంకుల పరిస్థితి దారుణంగా ఉంది.ట్యాంకుల వద్ద అపరిశుభ్రత ఉన్నా సంబంధిత ఉపాధ్యాయులు దానిపై దృష్టిపెట్టడం లేదనే విమర్శలు ఉన్నాయి. పల్లెల్లో పశువుల కొట్టాలు, మేకలు, గొర్రెల పాకలు మురికి కూపాలకు అడ్డాలుగా మారుతున్నాయి.

# ఖాళీల భర్తీతోనే బోధన గాడిన పడేది!



పాల్వంచ:తాజాగా చేపట్టిన బదిలీలు, పదోన్నతుల ప్రక్రియతో ఉమ్మడి జిల్లాలోని ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత తీరినట్లయ్యింది. వీటివల్ల ప్రాథమిక పాఠశాలల్లో ఏర్పడిన ఖాళీలను త్వరలో డీఎస్సీ ద్వారా భర్తీ చేయనున్నట్లు ప్రభుత్వం ఇప్పటికే వెల్లడించింది. ఇవికాకుండా అన్నిస్థాయిల్లోని పాఠశాలల్లో ఏళ్లుగా భర్తీకి నోచని పోస్టులను నింపితే బోధనా వ్యవస్థ బలోపేతం అవుతుంది. భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల ఉపాధ్యాయ పదోన్నతుల ప్రక్రియ ముగిసింది. ఉమ్మడి ఆరోగ్య శాఖ అధికారులు సూచిస్తున్నారు. గత ఏడాదితో పోల్చితే జ్వరాలు తగ్గుముఖం పట్టినప్ప టికీ గ్రామాలు, పట్టణాల్లో మురుగునీరు నిల్వ ఉంటూనే ఉంటుంది. మురికి కాలువల్లో నీరు నిల్వ ఉండి దోమలు స్వైరవిహారం చేయడంతో వైరల్ జ్వరాలు వెంటాడుతున్నాయి. దీంతో పేదలు ప్రైవేటు ఆసుపత్రులపాలై జేబులకు చిల్లు పెట్టుకోవాల్సిన పరిస్థితి దాపురిస్తున్నది. వైద్యారోగ్య శాఖ ఎన్ని ప్రయత్నాలు చేసినా జ్వరాలను నిలుపుదల చేయడంలో ఒకడుగు వెనక ఉన్నట్లే తెలుస్తుంది. ప్రస్తుతం వానలు పడుతున్నాయి.. ఆరోగ్య శాఖ ముందస్తు చర్యలు తీసుకోకపోతే ప్రజలు ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఉంటుంది. జనం కూడా పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రతపై జాగ్రత్తలు తీసుకోవాలని ఆరోగ్య శాఖ అధికారులు సూచిస్తున్నారు. మరి ఈ ఏడాది వైద్యారోగ్య శాఖ వ్యాధులు ప్రబలకుండా ఎలాంటి చర్యలు తీసుకుంటుందో వేచిచూడాలి. పంచాయతీలు, వజిల్లాలోని ప్రాథమిక పాఠశాలల్లో పనిచేస్తూ స్కూల్ అసిస్టెంట్ (ఎస్ఏ),లోఫిమేల్ లిటరసీ ప్రధానోపాధ్యాయులు (ఎల్ఎఫ్ఎల్ హెచ్.ఎం.)గా పదోన్నతి పొందిన వారు కొత్త స్థానాల్లో చేరారు. దీంతో ప్రాథమిక పాఠశాలల్లో సెకండరీ గ్రేడ్ టీచర్స్ (ఎస్జీటీ) పోస్టులు ఖాళీ అయ్యాయి. వీటితోపాటు అంతకు ముందే గుర్తించిన మరికొన్ని పోస్టుల భర్తీకి ప్రభుత్వం కార్యాచరణ రూపొందించింది. జులైలో మెగా డీఎస్సీ ద్వారా పలు ఖాళీలు భర్తీ చేయనున్నట్లు ప్రకటించింది. ప్రాథమిక పాఠశాలలతో పాటు ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత లేకుండా చూస్తేనే బోధన కుంటుపడకుండా ఉంటుంది. ప్రాథ మిక స్థాయిలో పిల్లల అభ్యసనా సామర్థ్యాలు మరింతగా మెరుగుపరిచే ప్రయత్నం జరగాలని విద్యార్థుల తల్లిదండ్రులు అభిలషిస్తున్నారు. గత ఏడాదితో పోల్చితే జ్వరాలు తగ్గుముఖం పట్టినప్ప టికీ గ్రామాలు, పట్టణాల్లో మురుగునీరు నిల్వ ఉంటూనే ఉంటుంది. మురికి కాలువల్లో నీరు నిల్వ ఉండి దోమలు స్వైరవిహారం చేయడంతో వైరల్ జ్వరాలు వెంటాడుతున్నాయి. దీంతో పేదలు ప్రైవేటు ఆసుపత్రులపాలై జేబులకు చిల్లు పెట్టుకోవాల్సిన పరిస్థితి దాపురిస్తున్నదివచ్చే నెలలో జరగనున్న మెగా డీఎస్సీలో అంతకు ముందుకు గుర్తించినవే కాకుండాఅన్ని రకాల ఖాళీలను చేర్చాలన్నది నిరుద్యోగ అభ్యర్థుల డి మాండ్.ప్రస్తుతం జిల్లాలోని పాఠశాలల్లో ఖాళీలగుర్తింపు, భర్తీ ప్రక్రియను రాష్ట్ర ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చేపడుతున్నాం. మండలాల వారీగాఅన్ని పాఠశాలల్లోని ఖాళీల వివరాలను ఎంఈఓల ద్వారా తెలుసుకుంటున్నాం. త్వరలో డీఎస్సీ ద్వారా కొన్ని పోస్టులు భర్తీకానున్నాయి. ఇంకా ఎక్కడైనా కొరత ఉంటే విద్యార్థులకు సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులను సర్దుబాటు చేసి సమస్యల్లేకుండా చూస్తాం.